ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం fb.com/vaartha
PUBLISHED FROM SRIKAKULAM, VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM
20-8-2022 శనివారం సంపుటి : 28 సంచిక : 201, పేజీలు : 10+6 వెల : 6.50

గాంధీ ఆత్మకథ అందరూ చదవాలి
పిహెచ్‌సిలకు చేరని మందులు
3లో

# పంచాయతీల్లో డిజిటల్ లైబ్రరీలు



## యుద్ధ ప్రాతిపదికన నిర్మాణం
## మరింతగా వర్క్‌ఫ్రంహోమ్
## ఇంటర్నెట్ అందుబాటులోకి రావడంతో పల్లెల్లో ప్రగతి: సీఎం జగన్

**విజయవాడ,ఆగస్టు19,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ లైబ్రరీ వ్యవస్థను బలోపేతం చేసే దిశలో ఏపీ ప్రభుత్వం కార్యచరణను ముమ్మరం చేసింది.వీటి ద్వారా పల్లెల్లోనే ఆధునీక సాంకేతిక సమాచార వ్యవస్థను అందుబాటులో తీసుకువస్తోంది.ఈ డిజిటల్ లైబ్రరీలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులకు సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు.అన్ని సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు.డిజిటల్ లైబ్రరీల నిర్మాణంతో వర్క్ ఫ్రమ్ హోమ్ సాధ్యమగుతుందన్నారు.అవసరమైన చోట్ల డిజిటిల్ లైబ్రరీలను నిర్మించాలని సూచించారు.వైఎస్సాఆర డిజిటల్ లైబ్రరీలపై సీఎం జగన్మోహనరెడ్డి అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు.సీఎం జగన్మోహనరెడ్డి అధికారులతో మాట్లాడుతూ రాష్ట్రంలో 12.979 పంచాయతీల్లో వైఎస్సార్ విలేజీ డిజిటల్ లైబ్రరీలు నిరా ్మణం చేపడుతున్నామన్నారు.తొలివిడుతలో 4530 విలేజీ డిజిటల్ లైబ్రరీల నిరా ్మణం చేపడుతున్నట్లు తెలిపారు..విలేజీ డిజిటల్ లైబ్రరీకి బ్యాండ్ విడ్త్ ఇంటర్నెట్ వ్యవస్థను ఏర్పాటు చేయడం వలన తాజా వస్తున్న టెక్నాలజీని వినియోగించవచ్చునన్నారు.అనంతపురం, చిత్తూరు, విశాఖపట్టణంతో పాటుగా తూర్పుగోదావరి జిల్లాలో డిజిటల్ లైబ్రరీల నిర్మాణంపై దృష్టి పెట్టాలని అధికారులకు సీఎం జగన్ సూచనలు చేసారు.ఈ నాలుగు జిల్లాల కలెక్టర్లు ప్రత్యేక దృష్టిని పెట్టాలన్నారు.లైబ్రరీలు పూర్తయ్యే సమయంలో కంప్యూటర్లు,ప్రింటర్లు,స్కానరులతో పాటుగా ఇతర మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టాలన్నారు.ప్రతి డిజిటల్‌లైబ్రరీలో డెస్క్‌టాప్ కంప్యూటర్ పరికరాలతోను,సిస్టం, ప్లాస్టిక్ చైర్లు.ఫ్యాన్లు, ట్యూబులైట్లు,ఐరన్ రాక్స్,పుస్తకాలు,మేగజైన్లు తప్పని సరి అంశంగా ఉండాలన్నారు.గామీణ సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందన్నారు.పల్లెల ప్రగతికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తూ చేపడుతున్న ప్రతి సంక్షేమ పథకాని న్ని అర్హులకు కచ్చితంగా అందించే దిశలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్యలు నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తోందన్నారు.ఇందులో భాగంగానే క్షేత్రస్థాయి కార్యచరణ ప్రణాళికను అమలు చేస్తోందిప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రతి సంక్షేమ కార్యక్రమాలపై అమలు, వాటి ఫలితాలు, లబ్ది తదితరంశాలపై సీఎం జగన్ అధికారులకు ప్రత్యేకాదేశాలు జారీ చేసారు. ఆయా విభాగాల వారిగా పలు సూచనలు చేసారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాల అమలులో అధికారయంత్రాంగం ఇస్తున్న సహకారం మరువలేనిదన్నారు.రాష్ట్రంలో ఎవ్వరికి అన్యాయం జరుగకూడదనే ఉద్దేశంతో సోషల్ ఆడిట్‌నే ఏర్పాటు చేసామన్నారు.ఏ సంక్షేమ పథకంమైనా ఆ పరిధిలోకి వచ్చే లబ్దిదారుల జాబితాను గ్రామ సచివాలయాల్లో ప్రదర్శిస్తున్నామన్నారు.తద్వారా సామాజిక తనిఖీకి అవకాశం కల్పిసు ్తన్నామన్నారు. అర్హత ఉండి ఈ సంక్షేమపథకం ప్రయోజనం లభించలేదనే వారు లేకుండా ఈ ప్రక్రియ ద్వారా అవకాశం కల్పిస్తున్నామన్నారు.గ్రామాల్లో ఇంటర్నెట్,డిజిటల్ లైబ్రరీ సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకుని వస్తున్న క్రమంలో ఆ సదుపాయాలు ఒక నిర్దిష్ట వ్యవధిలో పూర్తి కావాలన్నారు డిజిటలక్ష లైబ్రరీల నిర్మాణ పనుల్లో పురోగతిని సీఎం అధికారులకు వివరించారు.ఫేజ్-1లో 4,530 గ్రామాల్లో లైబ్రరీల ఏర్పాటు లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు వెల్లడించారు. తొలిదశలో నిర్మిస్తున్న లైబ్రరీలకు అవసరమైన నెట్ కనెక్టవిటీ పూర్తవతుందని సీఎం వైఎస్ జగన్మో హనరెడ్డి తెలిపారు. ఈ ఏడాది జూన్ నాటి కల్లా తొలిదశ పనులు పూర్తయ్యేలా చూడాలని అధికారులు సీఎం జగన్మో హనరెడ్డి ఆదేశించారు.డిజిటల్ లైబ్రరీల నిర్మాణంతో వర్క్‌ఫ్రమ్ హోమ్ సాధ్యమగుతుం ≫2



తిరుమల ఆలయంలో శుక్రవారం ధ్వజస్తంభానికి మొక్కుతున్న జస్టిస్ రమణ దంపతులు

# తిరుమలేశుని సన్నిధిలో సిజెఐ ఎన్వీరమణ

**తిరుమల,ఆగస్టు 19ప్రభాతవార్తప్రతినిధి:** ఇష్టదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామిచెంత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వి రమణ దంపతులు స్వామివారి సేవకులుగా దర్శనం చేసుకున్నారు. ఆద్యంతం భక్తిభావంతో సాంప్రదాయ దుస్తులు ధరించి కుటుంబసభ్యులతో కలసి జస్టిస్ రమణ శుక్రవారం ఉదయం తిరుమలేశుని సేవలో పాల్గొన్నారు. రెండురోజుల తిరుపతి జిల్లా పర్యటనలో గురువారంరాత్రి తిరుమలకు చేరుకున్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రమణ దంపతులు,కుటుంబసభ్యులతో కలసి శుక్రవారం వేకువజామున సుప్రభాతసేవలో, అభిషేకంలో పాల్గొన్నారు. అనంతరం విఐపి బ్రేక్‌దర్శన సమయంలో ఆలయం వద్దకు చేరుకున్న జస్టిస్ రమణ దంపతులకు ఆలయం మహాద్వారం వద్ద టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి,టిటిడిఇఓ ఎవి ధర్మారెడ్డి ఆలయ సంప్రదాయంతో స్వాగతం పలికారు. ≫2

# చక్కెర ఫ్యాక్టరీలో పేలుడు
## ఇద్దరు మృతి, ఒకరికి తీవ్రగాయాలు

**కాకినాడ,ఆగస్టు 19,ప్రభాతవార్త బ్యూరో:** కాకినాడ రూరల్ మండలం వాకలపూడి గ్రామ పంచాయతీ పరిధిలోగల ప్యారీ షుగర్స్ (పంచదార ప్రాసెసింగ్,ప్యాకింగ్ యూనిట్)లో శుక్రవారం ఘోర ప్రమాదం సంభవించింది. ఫ్యాక్టరీలో పని చేస్తున్న ఇతర సిబ్బంది, ప్రమాద సమయంలో సంఘటన స్థలంలో ఉన్న ఇతర కార్మికులు తెలిపిన వివరాల ప్రకారం ఫ్యాక్టరీలో గల 34లో లోడింగ్ యూనిట్ నందు ప్రమాద సమయంలో దాదాపు 10 మంది కార్మికులు లారీలో లోడ్ చేస్తున్నారని,



కార్మికులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి కన్నబాబు, పోలీసులు అధికారులు

లోడ్‌కు ఉపయోగించే బెల్ట్ వద్ద విద్యుత్ సరఫరా చేసే వైర్ ఒక్కసారిగా పేలడంతో, వైరుకు సమీపంలో ఉన్న ఇద్దరి కార్మికుల శరీర బాగాలు ముక్కలుగా విడిపోవడంతో మృతి చెందారని,వీరితోపాటుసంఘటనాస్థలంలో గాయాలైనవారికి హుటాహుటిన స్థానిక ఆస్పత్రికి తరలించారు.వీరిలో కొత్తపల్లి మండలం కొండెవరం గ్రామానికిచెందిన రాయుడు వీర సత్యనారాయణ (36),సామర్లకోట మండలం వేట్లపాలెంగ్రామానికి చెందిన వీరమళ్ళ రాజేశ్వరరావు (45)లుమృతి చెందినట్లు,ఒకరి పరిస్థితి విషమంగాఉందని అధికారులు తెలిపారు.**హుటాహుటిన సంఘటనా స్థలానికిచేరుకున్నఎమ్మెల్యే కన్నబాబు,** ≫2

### కరోనా సమాచారం

**ప్రపంచంలో**
మొత్తం బాధితులు 59.92 కోట్లు
మరణాలు-64.67 లక్షలు

**దేశంలో**
తాజా కేసులు - 15,754
మరణాలు - 47

**తెలంగాణలో**
తాజా కేసులు- 450
మృతులు -0



ప్రారంభం కానున్న విజయవాడ నూతన సివిల్ కోర్టుల భవన సముదాయం

# విజయవాడలో కొత్త సివిల్ కోర్టు భవనాలు
## నేడు ప్రారంభించనున్న సిజెఐ రమణ, సిఎం జగన్

**విజయవాడ క్రైం,ఆగస్టు 19,ప్రభాతవార్త:** కక్షిదారులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న విజయవాడ నూతన సిటీసివిల్ కోర్టుల భవన సముదాయాన్ని నేడు సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎన్వి రమణ,రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డిలు ప్రారంభించనున్నారు. సుమారు రూ.100కోట్ల వరకు ఈ భవన సముదాయానికి ఖర్చు చేసినట్లు సమాచారం. మాజీ బార్ అధ్యక్షులు చేకూరి శ్రీపతి రాష్ట్ర హైకోర్టులో ప్రజాప్రయోజనాల వాజ్యం దాఖలు చేసిన నేపథ్యంలో నత్తనడకన సాగుతున్న భవన నిర్మాణపనులు ఊపందుకున్నాయి. నిర్మాణం పూర్తయిన ఈ బహుళ అంతస్తు ≫2



మనీశ్ సిసోడియా



రామచంద్ర పిళ్లై

# అధికారం ముసుగులో లిక్కర్ దందా!
## ఢిల్లీ డిప్యూటీ సిఎం సిసోడియా సహా 15 మందిపై ఎఫ్ఐఆర్
### ఢిల్లీ,హైదరాబాద్‌లో రోజంతా సోదాలు జరిపిన సిబిఐ
### ఎ-1 సిసోడియా, ఎ-2 అర్వా గోపికృష్ణ
### అభియోగాలకు గురైనవారిలో రామచంద్ర పిళ్లై, అర్జున్ పాండే, ఆనంద్ తివారి ప్రభృతులు

**న్యూఢిల్లీ, ఆగస్టు 19:** దేశ రాజధాని ఢిల్లీలోని ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వంలో మరోసారి సిబిఐ సోదాలు కలకలం రేపుతున్నాయి. ఢిల్లీ ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి మనీశ్ సిసోడియా నివాసంలో శుక్రవారం సిబిఐ అధికారులు సోదాలు నిర్వహిచారు. మద్యం విధానంపై దాఖలైన కేసు విచారణలో భాగంగా ఈ తనిఖీలు చేస్తున్నారు. సిసోడియా నివాసంతో పాటు ఢిల్లీ ఎన్‌సిఆర్ ప్రాంతంలోని 21 చోట్ల ఈ సోదాలు జరుపుతున్నట్లు అధికారుల వెల్లడించారు. అంతేకాకుండా ఢిల్లీ అబ్కారీ విధానంలో మొత్తం 15 మందిని నిందితులుగాచేర్చారు. వీరిలో ఎక్సైజ్ ఉన్నతాధికారులు, డిప్యూటి సిఎంతోపాటు పలువురు ప్రైవేటు కంపెనీలప్రతినిధులు కూడా ఉన్నారు. అప్పటి ఎక్సైజ్ ≫2

# సిపిఎస్‌ను రద్దు చేయాలి
## పాత పెన్షన్ విధానం అమలు చేయాల్సిందే
## ఎపి ఉద్యోగ సంఘాల పట్టు
## తెరపైకి జిపిఎస్



మంత్రుల కమిటీతో ఉద్యోగసంఘాల సమావేశం

**విజయవాడ,ఆగస్టు 19,ప్రభాతవార్త ప్రతినిధి:** సీపీఎస్ అమలుపై గతంలో ముఖ్యమంత్రి జగన్, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానానికి కట్టుబడి ఉండాలని ఏపీ ఉద్యోగ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. సీపీఎస్ స్థానంలో జీపీఎస్‌ను అమలు చేస్తామన్న ప్రభుత్వ వాదనను వ్యతిరేకిస్తున్నాయి.గతంలో వాగ్దానం చేసినట్లే పాత పెన్షన్ విధానం(ఓపీఎస్)ను అమలు చేయాలని కోరుతున్నాయి.ఈ నేపథ్యంలో ఉద్యోగ సంఘాలతో మంత్రుల కమిటీ నిర్వహించిన చర్చలు కొలిక్కిరాలేదని,ఓపీఎస్ అమలునే తాము కోరుతున్నామని ఉద్యోగ సంఘాలు స్పష్టం చేసారు.ఈ విషయంపై ప్రత్యక్ష కార్యచరణకు దిగుతామని వారు హెచ్చరిస్తున్నారు.ఓపిఎస్‌పై ప్రభుత్వ ఉద్యోగుల డిమాండ్‌చేస్తున్న క్రమంలో నిన్న ఉద్యోగుల కంట్రిబ్యూటర్ పెన్షన్ స్కీం అంశంపై రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యన్నారాయణ,రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిల అధ్వర్యంలో వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించింది. సాయంత్రం ఆరంభమై రాత్రి పొద్దుపోయే వరకు సుదీర్ఘంగా సుమారు 5 గంటల పాటు జరిగిన ఈ చర్చల్లో అన్ని ఉద్యోగ సంఘాల ప్రతినిధులు సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛన్ విధానంనే అమలు చేయాలని మంత్రుల కమిటీకి స్పష్టం చేశారు. ఉద్యోగులకు అన్ని విధాలుగా మేలు చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం ఉందని మంత్రుల కమిటీ స్పష్టం చేసింది. అయితే పలు దఫాలుగా చర్యలు జరిపి ఈ సమస్యకు త్వరలోనే ఒక ముగింపు పలకాలని ఇరుపక్షాలు నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యన్నారాయణ మాట్లాడుతూ సిపిఎస్ విధానం నుండి పాత పింఛన్ విధానాన్ని అమలు చేస్తే ప్రభుత్వంపై భవిష్యత్తులో ఎంత మేరకు ఆర్థిక భారం పడుతుందనే దానిపై అధికారులు కసరత్తు చేశారని, ఆ అంశాలను ఉద్యోగులతో సంప్రదించేందుకు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసామని తెలిపారు. ఒక్క రోజులో సిపిఎస్‌పై నిర్ణయం తీసుకునేంఆదుకు అవకాశం లేదని పలు దఫాలుగా ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో చర్చించిన మీదాట ఏమి చేయాలనే దానిపై ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకుంటుందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగులకు ఎంత మాత్రం వ్యతిరేకంకాదని కాని రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు అన్నివర్గాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ అంశంపై తగిన నిర్ణయం తీసుకుందన్నారు. ఇందుకు అన్ని ఉద్యోగ సంఘాలు కూడ ప్రభుత్వానికి పూర్తిగా సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి(హెచ్ఆర్) చిరంజీవి చైదరి, ఆర్థికశాఖ కార్యదర్శి ఎన్.గుల్జార్, జిఎడి కార్యదర్శి(సర్వీసెస్, హెచ్ఆర్)హెచ్ అరుణ్ కుమార్,ప్రభుత్వ(సలహాదారు ఉద్యోగుల సంక్షేమం) ఎన్.చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.ఉద్యోగ సంఘాల తరపున ఏపీ ఎన్జీవో అసోసియేషన్ అధ్యక్షులు బండి శ్రీనివాసరావు,ఏపి సెక్రటేరియట్ అసోసియేషన్ అధ్యక్షులు వెం కట్రామిరెడ్డి,ఏపీ రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షులు వైవి రావు, ఎపిజిఇఏ తరపున ఎల్వి యుగంధర్,ఎపి సిపిఎస్ ఉద్యోగుల సంఘం తరపున సతీష్‌కు మార్, ఎపి టిఎఫ్, యుటిఎఫ్, ఎస్టియు, తదితర ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, ఇతర ≫2

# పవర్ ఎక్ఛేంజిపై రాష్ట్రానికి అనుమతి
## బకాయిలు చెల్లించడంతో లావాదేవీలకు అంగీకారం

**హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** బకాయిలు చెల్లించడంతో ఆంధ్రప్రదేశ్‌తో సహా ఆరు రాష్ట్రాలకు పవర్ ఎక్స్ఛేంజ్‌లో విద్యుత్ కొనుగోలు చేసేందుకు కేంద్రం అనుమతి నిచ్చింది. పవర్ ఎక్స్ఛేంజ్ ఫ్లాట్‌ఫారమ్‌లో కొనుగోలు, అమ్మకం నుండి తెలంగాణతో సహా 13 రాష్ట్రాలను నిషేధించిన ఒక రోజు తర్వాత అందులో 6 రాష్ట్రాలు బకాయిలను చెల్లించడంతో యధావిధిగా కరెంటు కొనుగోలుకు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ అంగీకారం తెలిపింది. ఈ ఆరు రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్, ఛత్తీసగఢ్, మహారాష్ట్ర, బీహార్, జార్ఖండ్, మణిపూర్ ఉన్నాయి. అయితే తెలంగాణ డిస్కంలు బకాయిలను చెల్లించకపోవడంతో పవర్ ఎక్స్ఛేంజ్ నుండి విద్యుత్ కొనుగోలు విషయంలో నిషేధం అమల్లో ఉంది. విద్యుత్ ఉత్పత్తి సంస్థలకు (జెన్‌కో) తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో సహా 13 రాష్ట్రాలకు చెందిన విద్యుత్ పంపిణీ సంస్థలు (డిస్కంలు) 5,085 కోట్ల రూపాయలు మేర బకాయిలు ఉండడం తెలిసిందే. దీంతో వీటిని పవర్ ఎక్స్ఛేంజ్ నుండి విద్యుత్ కొనుగోలు చేసే విషయంలో గురువారం అర్థరాత్రి నుండి నిషేధం విధించింది. ఈ నేపథ్యంలో ఈ 13 రాష్ట్రాల్లోని ఆరు రాష్ట్రాలకు చెందిన విద్యుత్ పంపిణీ సంస్థలు శుక్రవారం తమ బకాయిలను చెల్లించాయి. వీటిలో ఆంధ్రప్రదేశ్ 412.69 కోట్ల రూపాయలు, మహారాష్ట్ర 381.66 కోట్ల రూపాయలు, జార్ఖండ్ 214.47 కోట్ల రూపాయలు, బీహార్ 173.50 కోట్ల రూపాయలు, మణిపూర్ 29.94 కోట్ల రూపాయలు, ఛతీస్‌గఢ్ రాష్ట్ర డిస్కంలు 27.49 కోట్ల రూపాయలను చెల్లించాయి. దీంతో ఆయా రాష్ట్రాలకు యధావిధిగా విద్యుత్ కొనుగోలుకు కేంద్రవిద్యుత్ మంత్రిత్వ శాఖ అనుమతినిస్తూ తక్షణం ఈ నిర్ణయం అమల్లోకి వచ్చేలా అనుమతినిచ్చింది. అయితే పవర్ ఎక్స్ఛేంజీల ద్వారా కొనుగోలు చేసిన విద్యుత్ కోసం జనరేటర్లకు ఎటువంటి డబ్బు చెల్లించలేదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుక్రవారం పేర్కొనడం గమనార్హం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంధన శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ మాట్లాడుతూ మొత్తం 350 కోట్ల రూపాయలను చెల్లించినట్లు తెలిపారు. కేవలం సమాచారంలో గ్యాప్ వచ్చిన కారణంగా ఆంధ్రప్రదేశ్ బకాయిలను చెల్లించాల్సి న గడువు ముగిసినట్లు తెలిపిందని అన్నారు. కాగా బకాయిలు చెల్లించాల్సి న ఏడు రాష్ట్రాల్లో తెలంగాణ రాష్ట్ర డిస్కంలు 1,380.96 కోట్ల రూపాయలు, తమిళనాడు 926.16 కోట్ల రూపాయలు,రాజస్థాన్ 500.66 కోట్లు, జమ్మూ కశ్మీర్ 434.81 కోట్లు కర్నాటక 355.20 కోట్లు, మధ్యప్రదేశ్ 229.11కోట్లు, మిజోరం రాష్ట్ర డిస్కంలు 17.23 కోట్ల రూపాయలను చెల్లించాల్సి ఉండడంతో వాటికి విద్యుత్ కొనుగోలు విషయంలో నిషేధం అమల్లో ఉంది.



పాదయాత్రకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

# సెప్టెంబర్ 7 నుండి రాహుల్ పాదయాత్ర
## కాంగ్రెస్ బలోపేతమే లక్ష్యం
### ఎఐసిసి జాతీయ కార్యదర్శి మయప్పన్

**తిరుపతి ప్రెస్‌క్లబ్,ఆగస్టు 19 ప్రభాతవార్త:** దేశంలో బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడమే ప్రధాన లక్ష్యంగా సెప్టెంబర్ 7 నుండి కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు రాహుల్ గాంధీ చారిత్రాత్మక పాదయాత్ర సాగుతుందని ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ(ఏఐసిసి) జాతీయ కార్యదర్శి మయప్పన్ తెలిపారు. శుక్రవారం నగరంలోని ఓ ప్రైవేట్ హోటల్‌లో రాష్ట్ర స్థాయి యువజన కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం రాష్ట్ర అధ్యక్షుడు రాకేష్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జాతీయ యువజన కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ కృష్ణ ఆలవారు,ఏఐసిసి కార్యదర్శి క్రిస్టఫర్ తిలక్‌లు విచ్చేశారు.కార్యక్రమంలో ముందుగా మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం తాజాగా రాష్ట్రంలో నిర్వహించిన ఆజాదికా గౌరవ్ పాదయాత్రలో ప్రజల నుండి సేకరించిన అభిప్రాయాలను వివిధ జిల్లాల ప్రతినిధులు వివరించారు. అలాగే వారి ≫2




రాజీవ్ గాంధీ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న నేతలు

# సెప్టెంబర్ 7 నుండి రాహుల్ పాదయాత్ర

నుండి కాంగ్రెస్‌ను ఎలా బలోపేతం చేసుకోవాలో సలహాలు,సూచనలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం ముఖ్య అతిథులు మాట్లాడుతూ దేశంలోని యువజన కాంగ్రెస్‌ను పెద్ద కాంగ్రెస్ కంటే బలోపేతం చేయడానికి క్రియాశీలకంగా బూత్ స్థాయి నుండి తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ పార్టీ నడుం బిగించిందన్నారు. అనంతరం యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు రాకేష్‌రెడ్డి మాట్లాడుతూ మోడీ,జగన్ ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడమే తమ పాదయాత్ర ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఓ పక్కన నిరుద్యోగం,ఇంకో పక్కన పెరిగిన డీజిల్,పెట్రోల్,నిత్యవసర ధరలను ఖండిస్తూ దేశాన్ని అప్పుల కుప్పగా తయారు చేసిన మోడీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తామన్నారు.ముఖ్యంగా గత కాంగ్రెస్ పాలనలో దేశాభివృద్ధి,ఇప్పటి బిజెపి పాలనలో ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్‌సంస్థలకు కట్టబెడుతున్న విధానాన్ని ప్రజలకు అర్థమయ్యేలా తెలియచేస్తామన్నారు.తమ పార్టీలో కూడా వర్గపోరు ఉందని, అలా కాకుండా కుల,మత,ప్రాంతాలకు అతీతంగా అన్ని వర్గాల కార్యకర్తలు,నాయకులను ఒక్క తాటి పైకి తీసుకొచ్చి పార్టీని సంస్థాగతంగా దేశ వ్యాప్తంగా బలోపేతం చేయడానికి యూత్ కాంగ్రెస్ పాటుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్‌రాష్ట్ర ఇన్‌ఛార్జ్ రక్షా రామయ్య, కార్యదర్శి సాగరికరావు, ఉపాధ్యక్షుడు ఫిరోజ్,వర్కింగ్ ప్రెసిడెంట్ సత్యధర్,అలాగే వివిధ జిల్లాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# పంచాయతీల్లో డిజిటల్ లైబ్రరీలు

దన్నారు. ప్రతి డిజిటల్ లైబ్రరీలో డెస్క్‌టాప్. యూపీఎస్, ఇంటర్నెట్ కనెక్షన్‌తో పాటుగా డెస్క్ టాప్ టెబుల్స్,సిస్టం చెయిర్స్,ఫ్యాన్లు ,ట్యూబ్ లైట్లు, ఐరన్ ర్యాక్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఫేజ్-1లో మిగిలిపోయిన డిజిటల్ లైబ్రరీలు నిర్మాణాలను పేజ్-2లో నిర్మిస్తారన్నారు. ఈ పనులు రాష్ట్రంలోని అన్ని సంక్షేమ హాస్టళ్ళలో నాడు-నేడు అమలుచేసి, వాటి పరిస్థితులను పూర్తి స్థాయిలో మార్చాలనేది ప్రభుత్వ సంకల్పమ.అక్కడ విద్యార్థులకు ఆత్మీయతతో కూడిన ఇంటివాతావరణం ఉండాలన్నారు.సంక్షేమ హాస్టళ్ళ విషయంలో అధికార యంత్రాంగం కీలకంగా దృష్టి పెట్టాలన్నారు.ఆయన సంక్షేమశాఖల పరిధిలో పనిచేస్తున్న ఈ వసతి గృహాల స్థితిగతులపై అవగాహనను అధికారులు కలిగి ఉండాలన్నారు.ఆయా హాస్టల్స్ పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. నాడు-నేడులో భాగంగా హాస్టళ్ళలో పూర్తి వసతులు కల్పిస్తామన్నారు. అన్ని హాస్టళ్ళలో నాణ్యమైన ఆహారం, పరిశుభ్రత (శానిటేషన్), చక్కటి వాతావరణం, విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులు ఉండాలన్నారు. బెల్టులు, దుప్పట్లు, అల్మరాలు, మంచాలు, ఇతర కనీస వసతులు కల్పించాలన్నారు. ముఖ్యంగా పిల్లలకు మంచి పౌష్టికాహారం అందించాలన్నారు.రాష్ట్రంలో సాంఘిక, గిరిజన, బిసి, మైనారిటీ సంక్షేమశాఖలకు సంబంధించి 4,472 హాస్టళ్ళలో 4,84,862 మంది విద్యార్థులున్నారన్నారు, విద్యవ్యవస్థలో అమ్మఒడి ఒక కార్యక్రమం విప్లవాత్మక మార్పులకు నాంది పలికిందన్నారు.అనేక విధాలుగా విద్యవ్యవస్థను పటిష్టం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గ్రామాల్లో వర్క్ ఫ్ర ం హోం కాన్సెప్ట్‌లె భాగంగా ఇంటర్నెట్,డిజిటల్ లైబ్రరీ వ్యవస్థ అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాలనుంచి పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న యువతకు విలేజీ లైబ్రరీలు ఉపయోగపడాలన్నారు.వీటిని సక్రమంగా నిర్వహించేందుకు అధికారులు ప్రణాళిక యుతంగా చర్యలు చేపట్టాలన్నారు.డిజిటల్ లైబ్రరీలు ఏర్పాటు చేసే భవనాల నిర్మాణం పూర ్తయితే వచ్చే ఉగాది నాటికి ఫేజ్-1లో కంప్యూటర్,ప్రింటర్లు,కంప్యూటర్లు ఇతర పరికరాలతో కూడిన పూర్తి స్థాయి డిజిటల్ లైబ్రరీలు అందుబాటులోకి వస్తాయన్నారు.డిసెంబరు 2022 నాటికి ఫేజ్-2,జూన్ 2023 నాటికి మూడవ దశ డిజిటల్ లైబ్రరీల నిర్మాణం లక్ష్యంగా నిర్దేశించుకుని పూర్తి చేయాలన్నారు.తద్వారా రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ అన్‌ఇంటరెప్టడ్(అవరోధాలులేని) బా ్యండ్ విడ్త్‌తో కూడిన ఇంటర్నెట్ సదుపాయం అందుబాటులోకి వస్తుందన్నారు,గ్రామీణ ప్రాంతాలతో పాటుగా నగరాలు,పట్టణాల్లో డివిజన్,వార్డు స్థాయిలో అందుబాటులోకి తీసుకుని వచ్చే దిశలోను ప్రభుత్వం చర్యలు చేపట్టింది.



టిటిడి ఛైర్మన్ సుబ్బారెడ్డి నుంచి వెంకన్న ప్రసాదాలు అందుకుంటున్న జస్టిస్ రమణ దంపతులు

# తిరుమలేశుని సన్నిధిలో సిజెఐ ఎన్వీరమణ

తొలుత ఆలయంలోనికి చేరుకున్న జస్టిస్ రమణ దంపతులు ధ్వజస్తంభానికి మొక్కారు. ఆనంద నిలయంలోనికి చేరుకుని ఏడుకొండలస్వామిని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఓ ఏవి ధర్మారెడ్డి శ్రీవారి తీర్థప్రసాదాలు, శేషవస్త్రం బహుకరించారు. వీరివెంట తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్‌భుయన్, హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ఏవి రవీంద్రబాబు, దప్పాల వెంకటరమణ, చక్రవర్తి, తిరుపతి జిల్లా ఇన్‌ఛార్జి న్యాయమూర్తి జస్టిస్ కొంగర విజయలక్ష్మి, చిత్తూరుజిల్లా ప్రిన్సిపల్ న్యాయమూర్తి జస్టిస్ భీమ్‌రావు, తిరుపతి అదనపు న్యాయమూర్తి జస్టిస్ వీర్రాజు, ఆలయ డిప్యూటీ ఇఓ రమేష్ బాబు,సివిఎస్ఓ నరసింహకిశోర్, అర్చకులు ఉన్నారు.

# పవర్ ఎక్ఛేంజిల నిషేధం ఎపికి వర్తించదు

## ఇంధన శాఖ ప్రత్యేక కార్యదర్శి కె.విజయానంద్



**విజయవాడ,ఆగస్టు19,ప్రభాతవార్తప్రతినిధి:** పవర్ ఎక్స్ఛేంజీల ద్వారా కొనుగోలు చేస్తున్న విద్యుత్తుకు ఆం ధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎటువంటి బకాయిలు లేదని ఏపీ ఇంధన శాఖ ప్రత్యేక కార్యదర్శి కె. విజయా నంద్ స్పష్టం చేసారు. ఏపీ,తెలంగాణలతో సహా పలు రాష్ట్రాలో విద్యుత్తు పంపిణీ సంస్థలు(డిస్కం) ఇంధన ఎక్స్ఛేం జీల నుంచి జరిపే రోజు వారి కరెంటు కొనుగోళ్ళపై కేంద్రప్రభుత్వం నిషేదం విధించింది.13 రాష్ట్రా లకు చెందిన 27 డిస్కమ్‌లకు నోటీసులను కేంద్రం జారీ చేసింది.వీటిలో మన రాష్ట్రానికి చెందిన ఎస్పీ డీసీఎల్,ఈపీడీసీఎల్,సీపీడీసీఎల్‌కుడా ఉన్నాయి.కేంద్రం లెక్కలను అనుసరించి ఏపీ రూ.412 కోట్లు బకా యిపడినట్లు కేంద్రంవిడుదల చేసిన జాబితాలో తెలిపింది. దీనిపై ఇంధనశాఖ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ మాట్లాడుతూ కేవలం సమాచారలోపం వల్లే విద్యుత్తు క్రయ,విక్రయాల నిషేదిత జాబితాలో ఏపీని చేర్చారని చెప్పారు. విద్యుత్తు క్రయ,విక్రయాల విషయంలో కేంద్రం విధించిన నిషేదం ఏపీకి వర్తించదన్నారు. ఏపీ డిస్కమ్‌లు చెల్లించాల్సిన రూ.350 కోట్లు ఇప్పటికే చెల్లించేసాయన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నుంచి సమాచారం వెళ్ళడంతో ఆ జాబితా నుంచి ఏపీని తొలిగించారని తెలిపారు.

# విజయవాడలో కొత్త సివిల్ కోర్టు భవనాలు

భవంతిలో గ్రౌండ్ ఫ్లోర్‌తో పాటు 8 అంతస్థులను నిర్మించారు. ఏడు అంతస్థుల్లోనూ నాలుగేసి న్యాయస్థానాలు పనిచేస్తాయి. గ్రౌండ్ ఫ్లోర్‌లో కొంత మేర పార్కింగ్,క్యాంటిన్, బ్యాంకు, పోస్టాఫీస్‌లకు కేటాయించనున్నట్లు తెలియవచ్చింది. ఒక అంతస్థులో కాన్ఫరెన్స్ హాలు ఏర్పాటు చేశారు. ఈ బహుళ అంతస్థు భవనంలో 29 కోర్టులు ఏర్పాటు కానున్నట్లు సమాచారం. ఏడు లిఫ్టులు ఏర్పాటు చేస్తుండగా,వీటిలో న్యాయమూర్తులకు ప్రత్యేకంగా కొన్ని లిఫ్ట్‌లను కేటాయించనున్నట్లు తెలియవచ్చింది. ప్రతి అంతస్థు లోను న్యాయవాదులకు విశ్రాంతి గదులు కేటాయించారు. మధ్యాహ్న భోజనం చేసేందుకు ప్రతి ఫ్లోర్‌లోను గదులను కేటాయించినట్లు సమాచారం. ఈ బహుళ అంతస్థుల భవన సముదాయం చుట్టూ ఉన్న పాత క్రిమినల్ కోర్టు భవనం,మెట్రోపాలిటన్ సెషన్స్ కోర్టు భవనంలను తొలగించి ఆ ప్రదేశంలో వాహ నాల పార్కింగ్‌కు ఏర్పాట్లు చేయాలని అధికారులు యోచిస్తున్నారు. రైల్వే కోర్టు,మున్సిపల్ కోర్టు మాత్రం ప్రస్తుతం ఉన్న ప్రాంతంలోనే పని చేస్తాయని తెలుస్తోంది. భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రాతో పాటు పలువురు హైకోర్టు న్యాయమూర్తులు కూడా రానున్నట్లు సమాచారం. పోలీసు అధికారులు భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

# చక్కెర ఫ్యాక్టరీలో పేలుడు

**ఎస్పీ రవీంద్రనాథ్‌బాబు :** ప్యారీ షుగర్స్‌లో ప్రమాదం జరిగిన విషయాన్ని తెలుసుకున్న రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు, జిల్లా ఎస్పీ రవీంద్రనాథ్‌బాబు, డీఎస్పీ భీమారావులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు.ప్రమాదం జరిగిన వివరాలను తెలుసుకున్నారు.ఎస్పీ మాట్లాడుతూ ప్రమాదంపట్ల విచారం వ్యక్తం చేస్తూ ,ప్రమా దం జరగడానికి గత కారణాలపై దర్యాప్తు చేస్తామని,ప్రమాదానికి సంబందించినంత వరకు చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

**చాలా బాధాకరం : ఎమ్మెల్యే కురసాల:** ప్రమాదం పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తున్నానని,ప్రమాదానికి గత కారణాలపై దర్యాప్తు జరిపించి, మృతుల కుటుంబాలకు, క్షతగాత్రులకు న్యాయం చేస్తామని తెలిపారు.

**భద్రతా ప్రమాణాలులేవు...కార్మికులకు న్యాయం చేయండి:** ప్యారీ షుగర్ ఫ్యాక్టరీలో కనీస భద్రతా ప్రమాణాలు పాటించడంలేదని,ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు సమాచారం ఇవ్వకుండా మృతదేహాలను తరలించారని కార్మికులు,కార్మిక సంఘనాయకులు ఆరోపించారు.

**టీడీపీ నాయకులు డిమాండ్ :** ప్యారీ షుగర్ ఫ్యాక్టరీలో దుర్ఘటన జరిగిన విషయాన్ని తెలుసుకున్న టీడీపీ జిల్లా కార్యదర్శి పిల్లి సత్యనారాయణ సంఘటనా స్థలానికి చేరుకుని మృతుల కుటుంబాలకు దైర్యం చెప్పారు.సంఘటనపై తీవ్ర దిగ్భ్రాంది వ్యక్తం చేస్తూ,ఫ్యాక్టరీ యాజమాన్యం మృతుల కుటుంబాలకు రూ.కోటి,క్షతగాత్రులకు రూ.25 లక్షలు నష్టపరిహారంచెల్లించాలని డిమాండ్ చేసారు.

**మృతుల కుటుంబాలకు, క్షతగాత్రులకు న్యాయం చేయాలి: వివిధరాజకీయపార్టీలు,కార్మిక సంఘాలు:** ప్యారీ షుగర్ ఫ్యాక్టరీలో జరిగిన దుర్ఘటనను తెలుసుకున్న వివిద రాజకీయ పార్టీల నాయకులు ఫ్యాక్టరీ వద్దకు చేరుకుని కార్మికులు న్యాయం చేయాలని డిమాండ్ చేసారు.బీజేపీ రూరల్ మండలం అధ్యక్షుడు కాళ్ళ ధనరాజు, మీడియా ప్రతినిధి యనిమిరెడ్డి మాలకొండయ్య, రంబాల వెంకటేశ్వరరావు,బీఎస్పీ,సీపీఎం,సీపీఐ పార్టీలు బాధితులకు, కార్మికులకు అండగా నిలిచారు.

# తెలంగాణలో కొత్తగా 450 పాజిటివ్ కేసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు19:** రాష్ట్రంలో కరోనా పాజటీవ్ కేసులు మళ్లీ పెరుగుతున్నాయి. శుక్రవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 450కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,31,265పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 30,212మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,71,36,513 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,24,360మంది కోలుకోగా (99.17శాతం) శుక్రవారం 476 మంది కోలుకున్నారు,మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 2794కు చేరింది.శుక్రవారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో 220 కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. ఆదిలాబాద్‌లో5,భద్రాద్రి కొత్తగూడెంలో5,జగిత్యాలలో8,జనగామ్‌లో9,జయశంకర్ భూపాలపల్లిలో0,జోగులాంబ గద్వాలలో0, కామారెడ్డిలో3, కరీంనగర్‌లో10, ఖమ్మంలో11, కొమురంభీమ్ ఆసిఫాబాద్‌లో2, మహబూబ్ నగర్‌లో10, మహబూబాబాద్‌లో5, మంచిర్యాలలో7, మెదక్‌లో9, మేడ్చల్ మల్కాజిగిరిలో 25, ములుగులో 0 కేసులు నమోదయ్యాయి.

# సిపిఎస్‌ను రద్దు చేయాలి

ఉద్యోగ సంఘాల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నట్లు సమాచారం. అయితే సమావేశంలో సమస్యపై ప్రభుత్వం తీసుకునే తుది నిర్ణయం పాత పెన్షన్ విధానం అమలు మాత్రమే కావాలని ఉద్యోగ సంఘాలు గట్టిగా పట్టుబడుతున్నాయి.

**SINGAM KUIL ORANGE FRIDAY**
DrawDate on:19/08/22

DAY - SINGAM SERIES Dr No:148
1st Prize Rs.100000/- 372186
2nd Prize Rs.7000/- 27981
3rd Prize Rs.3500/-
04372 12541 17359 27027 39018
42139 42989 46153 46855 65582
4th Prize Rs.200/-
2015 2295 3547 3575 3843 3861 6477
6757 6829 8113
5th Prize Rs.100/-
0973 2002 2494 2650 6634 6763 7311
8654 9116 9327
6th Prize Rs.50/-
0033 1524 2962 4224 5807 7058 8880
0355 1553 2967 4280 5876 7305 8889
0512 1566 3165 4523 5958 7499 9250
0724 1592 3266 4662 5973 7605 9410
0776 1821 3366 4756 5997 7633 9506
0866 1850 3390 4923 6060 7721 9772
0996 1868 3507 4960 6182 7930 9796
1020 2418 3514 4988 6188 8166 9883
1101 2436 3552 5025 6292 8359 9892
1181 2617 3708 5292 6466 8374 9940
1237 2722 3718 5309 6545 8631
1260 2820 3839 5316 6603 8710
1273 2834 3872 5322 6753 8734
1366 2910 3993 5439 6999 8778
1417 2958 4055 5642 7007 8853

DAY - KUIL SERIES Dr No:148
1st Prize Rs.100000/- 824695
2nd Prize Rs.7000/- 82280
3rd Prize Rs.3500/-
03709 28478 40828 62817 69510
79053 80228 84874 89212 93247
4th Prize Rs.200/-
0694 1847 5373 5426 6485 6706 6709
6869 9348 9637
5th Prize Rs.100/-
0512 1422 1773 4196 4637 5900 6737
6911 7047 7185
6th Prize Rs.50/-
0021 1327 3035 4983 6587 7986 8883
0029 1350 3045 5012 6588 8122 9153
0030 1382 3134 5083 6628 8130 9189
0283 1508 3143 5166 6667 8138 9194
0309 1602 3236 5215 6675 8184 9252
0400 1688 3252 5306 7000 8264 9327
0430 1885 3260 5502 7050 8336 9410
0508 1903 3263 5518 7236 8352 9540
0565 2324 3384 5681 7468 8394 9829
0746 2381 3483 5773 7615 8482 9881
0763 2400 4004 5929 7648 8673
0831 2496 4329 6006 7649 8780
0858 2523 4423 6431 7670 8827
1125 2561 4685 6446 7880 8866
1185 2630 4967 6462 7968 8881

**ROSA DEER GOLD FRIDAY**
DrawDate on:19/08/22

DAY - ROSA SERIES Dr No:148
1st Prize Rs.100000/- 696537
2nd Prize Rs.7000/- 44594
3rd Prize Rs.3500/-
01431 14431 24351 35460 35950
36847 59330 73106 81727 89279
4th Prize Rs.200/-
1634 3068 3537 4738 5497 6495 7453
8628 9355 9775
5th Prize Rs.100/-
0494 0817 2363 2386 3654 4946 5821
7403 7848 8572
6th Prize Rs.50/-
0064 1707 3152 5183 6277 7409 8574
0140 1767 3172 5194 6437 7414 8703
0276 2015 3332 5236 6464 7513 8758
0387 2099 3385 5416 6723 7569 9047
0398 2253 3429 5483 6757 7576 9054
0450 2279 3457 5494 6788 7620 9179
0524 2280 3524 5514 6869 7759 9259
0637 2305 3601 5516 7128 7780 9499
0790 2563 4551 5627 7181 7808 9508
0855 2789 4619 5790 7207 7860 9835
1108 2864 4635 5878 7216 7920
1164 2913 4693 6136 7221 8157
1398 2918 4818 6200 7304 8171
1471 3042 4917 6229 7313 8204
1475 3133 4970 6268 7367 8278

DAY - DEER SERIES Dr No:148
1st Prize Rs.100000/- 186611
2nd Prize Rs.7000/- 52616
3rd Prize Rs.3500/-
15600 39100 39646 41120 46424
49198 50584 54925 65269 89327
4th Prize Rs.200/-
0569 1741 2879 3520 3755 3928 6214
6894 8883 9597
5th Prize Rs.100/-
0938 0966 2202 3471 6008 6843 7038
8165 8639 8663
6th Prize Rs.50/-
0299 1333 2467 4211 5943 7372 8958
0488 1353 2480 4379 5951 7410 8999
0545 1368 2733 4424 6069 7562 9287
0596 1504 2965 4486 6385 7595 9338
0692 1571 2988 4549 6416 7770 9429
0701 1592 3066 4804 6513 8072 9661
0733 1615 3103 5011 6615 8107 9674
0856 1789 3166 5124 6746 8182 9762
0881 2103 3493 5353 6811 8280 9946
0962 2113 3667 5391 7005 8414 9997
1078 2155 3675 5396 7091 8471
1133 2174 3908 5644 7112 8629
1198 2242 4047 5764 7142 8795
1221 2378 4135 5836 7244 8798
1279 2445 4183 5916 7362 8830

**THANGAM VAIRAM CHARM FRIDAY**
DrawDate on:19/08/22

DAY - THANGAM SERIES Dr No:148
1st Prize Rs.100000/- 765382
2nd Prize Rs.7000/- 01370
3rd Prize Rs.3500/-
30221 36704 36774 48390 61376
62716 71496 75087 76412 95437
4th Prize Rs.200/-
0235 1385 1423 2140 3049 4781 4856
5627 8426 9987
5th Prize Rs.100/-
1137 1578 2054 3252 5482 5701 8280
8551 9269 9680
6th Prize Rs.50/-
0148 1737 2941 4991 6193 7331 8853
0183 1885 3025 5050 6312 7476 8878
0222 1994 3358 5095 6404 7591 8911
0258 2004 3523 5110 6443 7680 8970
0339 2038 3624 5120 6650 7816 9178
0523 2074 3805 5134 6674 7908 9199
0635 2291 3927 5166 6675 7989 9265
0661 2295 3963 5207 6777 8206 9406
0747 2431 4093 5330 6852 8270 9512
0882 2530 4101 5334 6927 8276 9647
1037 2556 4170 5449 6962 8299
1098 2669 4308 5454 7032 8437
1174 2671 4690 5578 7179 8566
1467 2699 4744 6019 7255 8621
1586 2727 4973 6164 7321 8827

DAY - VAIRAM SERIES Dr No:7
1st Prize Rs.50000/- 562749
2nd Prize Rs.7000/- 15001
3rd Prize Rs.3500/-
09871 14870 19659 32198 38652
40429 56815 90964 92707 97073
4th Prize Rs.200/-
3848 4072 4181 4801 7742 8041 8420
8461 9057 9077
5th Prize Rs.100/-
0467 1289 1643 4879 6040 6432 7397
8665 8896 9475
6th Prize Rs.50/-
0137 1424 2789 4336 5649 7856 8658
0358 1465 2856 4444 6005 7862 8876
0445 1501 2862 4595 6267 7982 8966
0690 1606 2929 4607 6439 8015 9056
0704 1794 2956 4654 6478 8071 9172
0735 1810 3096 4787 6521 8084 9202
0816 1890 3169 4888 6546 8112 9325
0845 2025 3359 5044 7214 8117 9623
0869 2115 3447 5119 7230 8173 9736
0894 2143 3550 5134 7253 8209 9901
0927 2271 3647 5242 7273 8448
1037 2329 3835 5334 7463 8550
1076 2671 3922 5347 7561 8578
1112 2743 4290 5382 7643 8583
1248 2758 4327 5463 7762 8612

**NALLANERAM MANI CHARM FRIDAY**
DrawDate on:19/08/22

DAY - NALLANERAM SERIES Dr No:148
1st Prize Rs.50000/- 118150
2nd Prize Rs.7000/- 26407
3rd Prize Rs.3500/-
10303 12417 15375 19843 24114
45296 52927 77268 86109 94302
4th Prize Rs.200/-
0695 0696 1507 1946 2272 5521 7026
7413 7454 8900
5th Prize Rs.100/-
0026 0121 1973 2726 3350 3749 4456
4996 5857 6991
6th Prize Rs.50/-
0035 1438 2799 4500 5675 7497 9402
0392 1588 2918 4520 5767 7508 9425
0431 1687 2928 4661 5785 7829 9509
0437 1738 2983 4663 6120 7953 9603
0469 1936 3131 4979 6198 8130 9636
0487 1944 3230 5042 6323 8133 9787
0613 1966 3252 5055 6563 8310 9907
0693 2090 3415 5243 6721 8330 9955
0745 2177 3505 5259 6903 8334 9967
0804 2283 3561 5332 7149 8615 9989
0806 2503 3664 5343 7185 8676
1108 2524 3927 5463 7224 8920
1155 2694 4034 5533 7228 9018
1209 2708 4170 5598 7364 9073
1436 2753 4208 5628 7369 9386

DAY - MANI SERIES Dr No:7
1st Prize Rs.50000/- 687569
2nd Prize Rs.7000/- 06409
3rd Prize Rs.3500/-
01287 10802 12822 23925 52023
53735 54514 65970 80248 86808
4th Prize Rs.200/-
0766 0798 1269 5216 6007 6868 7319
7419 8237 9156
5th Prize Rs.100/-
0173 0324 2898 3679 3862 4129 4865
5944 7216 9457
6th Prize Rs.50/-
0016 0982 3014 3811 5295 6892 8672
0042 1056 3051 3828 5342 6919 9192
0217 1125 3065 3949 5398 7152 9248
0275 1661 3135 3954 5595 7396 9381
0316 1730 3159 4159 5608 7415 9438
0335 1741 3186 4210 5659 7424 9523
0506 2031 3208 4312 5661 7546 9637
0507 2146 3214 4453 5688 7588 9718
0597 2345 3305 4608 5853 7833 9836
0699 2456 3317 4869 6159 7865 9987
0814 2617 3324 4871 6363 8013
0857 2662 3439 5061 6618 8047
0889 2938 3528 5095 6714 8225
0910 2951 3563 5175 6724 8253
0946 3006 3671 5217 6873 8488

**KUMARAN VISHNU STORM FRIDAY**
DrawDate on:19/08/22

DAY - KUMARAN SERIES Dr No:148
1st Prize Rs.50000/- 354581
2nd Prize Rs.7000/- 75665
3rd Prize Rs.3500/-
00904 04422 11486 20232 47184
59916 69353 73581 81296 96536
4th Prize Rs.200/-
1029 1890 3050 4231 4373 6019 6176
6438 6732 8426
5th Prize Rs.100/-
1194 2295 2392 3567 4156 5215 6122
8012 8061 8794
6th Prize Rs.50/-
0045 1642 2904 4378 5782 6963 8498
0196 1656 3220 4426 5808 7010 8531
0293 1934 3391 4446 5847 7171 8673
0364 2191 3492 4619 5914 7265 9102
0397 2226 3559 4839 5991 7469 9315
0554 2340 3678 4864 6081 7548 9529
0642 2378 3693 4944 6124 7560 9564
0829 2461 3717 5157 6327 7674 9729
0871 2476 3836 5180 6383 7718 9792
1202 2507 3848 5219 6533 7788 9817
1231 2587 3931 5347 6562 7895
1365 2603 3958 5444 6621 8212
1519 2683 4011 5529 6762 8247
1532 2756 4119 5662 6914 8404
1609 2890 4343 5698 6941 8429

DAY - VISHNU SERIES Dr No:148
1st Prize Rs.50000/- 253283
2nd Prize Rs.7000/- 68906
3rd Prize Rs.3500/-
08904 16199 17398 25465 35014
44584 52609 61924 74698 83669
4th Prize Rs.200/-
1481 2649 4242 4448 6214 8089 8709
9458 9588 9761
5th Prize Rs.100/-
4140 4533 4923 5490 6078 6159 6439
7807 8315 9917
6th Prize Rs.50/-
0156 2000 3249 5333 6603 7561 9135
0244 2091 3273 5358 6616 8080 9251
0613 2160 3384 5450 6638 8222 9327
0751 2175 3538 5484 6906 8415 9357
0765 2251 3662 5645 6927 8524 9363
0770 2293 3810 5652 6963 8565 9371
1286 2684 3825 5788 6982 8578 9475
1443 2763 4190 5811 6989 8625 9497
1520 2765 4225 5968 7068 8634 9616
1595 2786 4365 6018 7103 8743 9938
1686 2832 4740 6115 7136 8746
1768 2908 4791 6345 7145 8749
1801 3015 4911 6430 7274 8903
1853 3083 4949 6515 7509 8929
1987 3188 5306 6560 7546 9097

**SWARNALAXMI LION DIAMOND FRIDAY**
DrawDate on:19/08/22

SWARNALAXMI SERIES Dr No:148
1st Prize Rs.50000/- 929315
2nd Prize Rs.7000/- 86758
3rd Prize Rs.3500/-
18744 29620 31579 42519 53310
53971 64730 75937 86891 97118
4th Prize Rs.200/-
0126 3884 4623 5487 6393 7299 8231
9110 9241 9735
5th Prize Rs.100/-
0570 3687 4854 5498 6757 7576 8187
8771 8836 9149
6th Prize Rs.50/-
0260 1425 2920 4832 6384 7327 8596
0273 1486 3064 4835 6397 7574 8751
0333 1632 3185 4943 6464 7631 9269
0377 1726 3202 5467 6534 7729 9306
0592 1768 3266 5544 6575 7730 9393
0735 1910 3411 5622 6610 7874 9604
0757 2165 3482 5868 6735 7949 9711
0843 2449 3592 5918 6842 7967 9730
1078 2522 3954 6023 6971 8043 9802
1092 2548 4036 6062 7000 8109 9997
1097 2650 4213 6131 7052 8168
1213 2705 4473 6309 7097 8225
1232 2709 4482 6313 7133 8248
1253 2759 4661 6365 7273 8404
1366 2909 4764 6370 7308 8472

DAY - LION SERIES Dr No:7
1st Prize Rs.50000/- 863452
2nd Prize Rs.7000/- 96342
3rd Prize Rs.3500/-
17472 28439 39371 41252 41928
52622 63966 74706 85311 96956
4th Prize Rs.200/-
1136 2405 3367 4388 4914 7827 7937
8565 9503 9793
5th Prize Rs.100/-
1940 2168 3992 5791 6372 7621 9092
9450 9552 9572
6th Prize Rs.50/-
0096 1396 2800 4154 6206 7884 9147
0115 1445 3046 4232 6303 7902 9306
0173 1458 3109 4415 6347 7951 9327
0325 1526 3159 4539 6693 8085 9405
0367 1645 3172 4570 6757 8134 9461
0375 1699 3206 4606 6758 8209 9515
0405 1856 3551 4608 7072 8252 9569
0448 1959 3583 4795 7170 8351 9570
0605 2041 3630 4896 7278 8590 9686
0606 2141 3643 5016 7481 8611 9791
0640 2346 3665 5229 7511 8682
0674 2362 3877 5473 7541 8697
0782 2514 3935 5614 7745 8800
1095 2657 4066 5894 7749 8870
1386 2694 4143 6034 7815 8988

# లిక్కర్ దందా!

కమిషనర్ అర్వ గోపీకృష్ణ ప్రధాన నిందితునిగా సిబిఐ చేర్చింది. మొత్తం 11 పేజీల ఎఫ్ఐఆర్‌లో అవినీతి, నేరపూరిత కుట్ర, ఖాతాల్లో అవకతవకలకు పాల్పడటం వంటివాటికి పాల్పడ్డారని సిబిఐ ఆరోపించింది. ఢిల్లీలో గతేడాది నవంబరులో కేజ్రీవాల్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన అబ్కారీ విధానంలో అనేక అవకతవకలు జరిగాయన్న ఆరోపణలు వచ్చిన విషయం విదితమే. మద్యం విధానంలో నిబంధనల ఉల్లం ఘన జరగడంతో పాటు విధానరమైన లోపాలున్నట్లు ఢిల్లీ ప్రధాన కార్యదర్శి నివేదిక ఇచ్చారు. టెండర్ల విధానంలో కొందరికి ఆయాచిత లబ్ధి చేకూరేలా నిర్ణయాలు తీసుకున్నట్లు నివేదికలో పేర్కొన్నారు. దీంతో ఈ ఉల్లంఘనలపై దర్యాప్తు చేపట్టాలని ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా, కేంద్ర దర్యాప్తుకు సిఫార్సు చేశారు. ఈ వ్యవహారంలో ఎక్సైజ్‌శాఖకు ఇన్‌ఛార్జ్‌గా ఉన్న మనీశ్ సిసోడియా పాత్రనూ అందులో ప్రస్తావించారు. ఈ క్రమంలోనే ఎఫ్ఐఆర్ నమోదు చేసిన సిబిఐ దర్యాప్తులో భాగంగా శుక్రవారం సోదాలు చేపట్టింది. సిసోడియా నివాసం, కార్యాలయంతో పాటు మాజీ ఎక్సైజ్ కమిషనర్ గోపీకృష్ణ తదితరుల ఇళ్లల్లో తనిఖీలు జరుపుతోది. సిబిఐ దాడుల విషయాన్ని మనీశ్ సిసోడియా ట్విట్టర్ వేదికగా ధృవీకరించారు. 'మా ఇంట్లో సిబిఐ అధికారులకు స్వాగతం పలికాం. దర్యాప్తునకు మా వైపు నుంచి పూర్తి సహకారం అందిస్తాం. అప్పుడే నిజానిజాలు త్వరగా బయటకు వస్తాయి. అప్పటి వరకూ నా మీద ఎన్నికేసులు పెట్టినా ఏమీ జరగదు. ఉత్తమ విద్యకోసం నేను చేస్తోన్నకృషిని ఎవరూ ఆపలేరు.

అయితే దేశం కోసం మంచి పనులు చేస్తోన్న వారిని ఇలా వేధించడం దురదృ ష్టకరం. అందుకే మన దేశం నంబర్ వన్‌గా మారలేకపోతోంది' అని సిసోడియా మండిపడ్డారు. కొంతమంది కావాలనే ఢిల్లీలో విద్య, వైద్య శాఖలపై ఆరోపణలుచేస్తున్నారని ఈ సందర్భంగా మంత్రి అన్నారు. అయితే అవన్నీ తప్పుడు ఆరోప ణలేనని, నిజాలన్నీ కోర్టులోనే బయటకు వస్తాయ న్నారు. అదే సమయంలో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ట్విట్టర్ వేదికగా స్పందించారు. 'ఢిల్లీ, ఎడ్యుకేషన్ మోడల్‌ను మెచ్చుకుంటూ అమెరికాలోని అతిపెద్ద వార్తా పత్రిక న్యూయార్క్ టైమ్స్ మొదటి పేజీలో మనీశ్ ఫోటోతో కూడినకథనం వేసినరోజే కేంద్రం ఆయనఇంటికి సిబిఐనిపంపించింది.సిబిఐని మేం స్వాగతిస్తున్నాం. పూర్తిగా సహకరిస్తాం. గతంలో కూడా మేం ఎన్నో పరీక్షలు, దాడులు ఎదుర్కొన్నాం. కానీ ఏమీ బయటకు రాలేదు. ఇప్పుడూ ఏమీ రాదు అని ట్వీట్ చేశారు. మరోవైపు సిసోడియా జైలుకు వెళ్లడం ఖాయం అని బిజెపి విమర్శిస్తోంది. ఆప్ అవినీతికి పాల్పడడం ఇదే తొలిసారి కాదని, ఢిల్లీ ఎక్సైజ్ పాలసీలో భారీ అవినీతి జరిగిందని కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ విమర్శించారు. అప్పటికి ఎక్సైజ్ మంత్రిగా డిప్యూటీ సిఎం మనీష్ సిసోడియా ఉన్నారు. గోపికృష్ణ కమిషనర్‌గాను, ఆనంద్ తివారి డిప్యూటి కమిషనర్, పంకజ్ భట్నాగర్ అసిస్టెంట్ కమిషనర్‌గా బాద్యతలు నిర్వహించారని సిబిఐ ఆరోపణలుచేసింది. మద్యం కంపెనీలు, మధ్యవర్తులు ఈ కొత్త ఎక్సైజ్ పాలసీ రూపకల్పనలో కీలకంగా పనిచేసారని, వారి ఒత్తిళ్ళ,ప్రమేయంతోనే వీటిని ఎక్కువ నిర్వహించినట్లు తెలిపారు. సిసోడియా సన్నిహితుడు అమిత్ అరోరా, దినేష్ అరోరా, అర్జున్ పాండేలు లిక్కర్ లైసెన్సులనుంచి కమిషన్‌లు వసూలుచేసారని, ఎన్నికైన ప్రజాప్రతినిదులకు వీటిని అందచేసారని సిబిఐ ఆరోపించింది. సిసోడియా ఎక్సైజ్‌మంత్రిగా ఉన్న కాలంలోనే కొత్త మద్యం పాలసీని ప్రవేశపెట్టారని, లెఫ్టినెంట్ గవర్నర్ అనుమతి అవసరం లేకుండానే ఢిల్లీలోమద్యం విక్రయించుకునేవిధంగా కొత్తపాలసీని రూపొందించారు. ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వ ప్రతినిధిగా ఉన్న లెఫ్టినెంట్ గవర్నర్‌కు తెలియకపోవడంపైనే గవర్నర్ వినోద్ కుమార్ సక్సేనా సిబిఐ విచారణకు ఆదేశించిన సంగతి తెలిసిందే. గవర్నర్ సక్సేనా ఇచ్చిన సిఫారసుతోనే ఎఫ్ఐఆర్‌ను నమోదుచేసి సిబిఐ సిసోడియా నివాసంలో విస్తృత తనిఖీలుచేపట్టింది. న్యూయార్క్‌టైమ్స్‌లో ముఖచిత్ర కథనం సిసోడియాపై వచ్చిందని, ఈ కక్షతోనే బిజెపి ప్రభుత్వం ఆయన్ను టార్గెట్‌చేసిందని ఆప్ ఆరోపించింది. బిజెపి ఇప్పటికే దర్యాప్తుసంస్థలను వినియోగించి ఆప్‌ను భయపెడుతోందని, కేజ్రీవాల్ రానున్న ఎన్నికల్లో ప్రధానిమోడీకి ప్రధాన పోటీదారుగా నిలుస్తారన్న భయంతోనే ఈదర్యాప్తుసంస్థలను ఉపయోగించి భయకంపితులను చేయాలని చూస్తోందని ఆప్ ఆరోపించింది.

## సిబిఐ ఎఫ్ఐఆర్‌లో సిసోడియా సహా 15 మంది నిందితులు

ఢిల్లీ లెఫ్టినెంట్‌గవర్నర్ వినోద్‌కుమార్ సక్సేనా ఇచ్చిన ఆదేశాలమేరకు సిబిఐ నమోదుచేసిన కేసులో ఢిల్లీ ఉపముఖ్యమంత్రి మనిష్ సిసోడియాతోపాటు ఎక్సైజ్ ఉన్నతాధికారులు, బ్రోకర్లు, దళారులు, మద్యం వ్యాపా రులు అనేకమంది ఉన్నారు. మొత్తం సిసోడియాతోసహా 15 మందిపై సిబిఐ ఎఫ్ఐఆర్ నమోదుచేసింది. కమిషనర్ అరవగోపీకృష్ణ, డిప్యూటి కమిషనర్ ఆనంద్ తివారి, అసిస్టెంట్ కమిషనర్ పంకజ్ భట్నాగర్, ఈవెంట్ కంపెనీ ఓన్లీ మచ్‌లౌడర్ అధినేత విజయ్‌నాయర్, పెమోద్‌రికార్డ్ సంస్థ మాజీ ఉద్యోగి మనోజ్ రాయ్, బ్రిడ్‌కో సేల్స్ సంస్థ డైరెక్టర్ అమన్‌దీప్ ధాల్, ఇండోస్పిరిట్‌గ్రూప్ సంస్థ ఎండి సమీర్ మహేంద్రు, బడ్డీ రిటైల్ ప్రైవేటుసంస్థ డైరెక్టర్ అమిత్ అరోరా, అలాగే బడ్డీ రిటైల్ ప్రైవేట్‌లిమిటెడ్ సంస్థపైనా ఎఫ్ఐఆర్ నమోదు చేసారు. దినేష్ అరోరా, మెస్సర్స్ మహదేవ్ లిక్కర్స్, మహదేవ్ లిక్కర్స్ అధీకృత సంతకందారు సన్నీ మార్వా,మరో మద్యం వ్యాపారి అరుణ్ రామచంద్రపిళ్లై, తెలంగాణలోని కోకాపేటకు చెందిన సుశీరియాల్టీ, నేషనల్ మీడియా సెంటర్ ప్రతినిధి అర్జున్‌పాండే, ఇతర గుర్తుతెలియన ప్రైవేటు వ్యక్తులు, ప్రభుత్వ ఉద్యోగులపైనా కేసులు నమోదు చేస్తున్నట్లు సిబిఐ తన ఎఫ్ఐఆర్‌లో వివరించింది.

## వారం - వర్జ్యం

**20-8-2022 శనివారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
శ్రావణ మాసం, కృష్ణ పక్షం, శార్ది మఖ
నవమి రా.1-48; రోహిణి పూర్తి
వర్జ్యం రా.9-39 ల 11-22
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** వృథా ఖర్చులు అధికం. దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి.

**వృషభం:** దూరపు బంధువుల రాక సంతోషం కలిగిస్తుంది. వాహన యోగం.

**మిథునం:** అకారణంగా ఆందోళన చెందుతారు. ధార్మిక చర్చల్లో పాల్గొంటారు.

**కర్కాటకం:** వృథా కాలక్షేపం చేస్తారు. స్త్రీలకు ఆరోగ్య సమస్యలు వుంటాయి.

**సింహం:** తాహతుకు మించిన రుణాలు చేస్తారు. చిరు వ్యాపారులకు లాభం.

**కన్య:** పేరు ప్రతిష్ఠలు ఇనుమడిస్తాయి. స్త్రీలు స్థిరాస్తులు కొనుగోలు చేస్తారు.

**తుల:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ధార్మిక చింతన అలవడుతుంది. గృహ ప్రాప్తి.

**వృశ్చికం:** సాహిత్య సభల్లో పాల్గొంటారు. విదేశీయాన కోరిక తీరే సూచనలున్నాయి.

**ధనుస్సు:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. వృత్తి విద్యాకోర్సుల్లో చేరతారు.

**మకరం:** మొండి బకాయిలు వసూలు. ఉద్యోగులకు పదోన్నతి/స్థాన చలనం.

**కుంభం:** వ్యాపారులకు సామాన్యం. ముఖ్యమైన పనులు వాయిదా.

**మీనం:** ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



## సామరస్య భావనతో కలిసి పనిచేద్దాం

### రైల్వే సిబ్బందితో సద్భావన దినోత్సవ ప్రతిజ్ఞ చేయించిన ఎడిఆర్ఎం బి.మురళీకృష్ణ

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 19 ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ పరిమితులకు లోబడి, ఎలాంటి భేదాభిప్రాయాలకు, హింసలకు తావు లేకుండా సామరస్యంతో క్రియా శీలకంగా స్నేహపూర్వక వాతావరణంలో చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించేందుకు శాయశక్తుల కృషి చేస్తామని అదనపు డివిఆర్ఎం బి.మురళీ కృష్ణ రైల్వే సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు. భారత మాజీ ప్రధాని దివంగత రాజీవ్ గాంధీ 78వ జన్మదినం సందర్భంగా స్థానిక డివిజనల్ కార్యాలయం ఆవరణంలో జరిగిన సద్భావన దినోత్సవ కార్యక్రమంలో ఆయన రైల్వే సిబ్బందితో ప్రతిజ్ఞ చేయిస్తూ.. జాతీయ సమైక్యతకు అవరోధాలైనా, మతోన్మాదం, కులతత్వం, ప్రాంతీయ వాదం, భాషోన్మాదాలకు అతీతంగా ప్రజలలో సామరస్య భావనతో కలిసి పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ డిపిఒ అను రాగ్ వార్ద్, డిపిఒ సయ్యద్‌నూర్ ఉల్ హక్, ఎ పిఒలు కిశోర్‌కుమార్, సిల్వకు మార్; సీనియర్ డిసిఎం పశాంత్‌కుమార్, సీనియర్ డిఇఎన్ వామన మూర్తి, సీనియర్ డిఇఇ బండ్ల నరేష , సీనియర్ డివిజనల్ పర్యావరణ, గృహ సంరక్ష అధికారిశీతల బన్సల్, చీఫ్ స్టాఫ్ వెల్ఫేర్ ఇన్స్‌పెక్టర్ (సమన్వయం)షేక్ ఖాదర్ వలి,కార్మికసంఘాల ప్రతినిధులు మల్లికార్జున, రాజశేఖర్, డివిజనల్ కార్యాలయం లోని అన్ని విభాగాల సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తక్కువ ఖర్చుతో ఎలక్ట్రికల్-పెట్రోలుతో స్కూటీ తయారీ



### యువకుడు వినూత్న ప్రయోగం

**రాజవొమ్మంగి, ఆగస్టు 19, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజుజిల్లా రాజ వొమ్మంగి మండలకేంద్రంలో సామన సురేష్ అనే యువకుడు తక్కువ ఖర్చుతో ఎలక్ట్రికల్, పెట్రోల్ రెండూ ఉపయోగపడే స్కూటీని తయారు చేసి అందరినీ ఆశ్చర్యానికి గురిచేసి అభినందనలను అందుకుంటున్నాడు. సురేష్ మాట్లాడుతూ తన సోదరికోసం యాక్టివ్ స్కూటీకి రూ.28వేలు వెచ్చించి తెచ్చిన ఎలక్ట్రికల్ సామాగ్రిని ఏర్పాటు చేసామన్నారు. రూ.10లు విద్యుత్ చార్జింగ్‌తో 60 కి.మీ. ఈ స్కూటీపై ప్రయాణం చేసే అవకాశం ఉందని, ఒకవేళ స్కూటీ ఆగిపోతే పెట్రోల్ ట్యాంక్‌లో నింపితే దానితో ప్రయాణం చేసేలా రెండు విధాలుగా తయారు చేసినట్లు సురేష్ అన్నారు. గతంలో ఎలక్ట్రికల్ సైకిల్‌ను కూడా సురేష్ తయారు చేయడం జరిగింది. రోజురోజుకూ పెరుగుతున్న ఇంధన ధరలు నేపథ్యంలో ఈ స్కూటీ సామాన్యుడుకి ఉపయోగకరమే మరి.

## నేడు సిజెఐ జస్టిస్ రమణకు 'పట్టా'భిషేకం

### నాగార్జున వర్సిటీ స్నాతకోత్సవంలో ప్రదానం

### గవర్నర్ హరిచందన్‌చే గౌరవ డాక్టరేట్ అందజేత



**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఆగస్టు 19, ప్రభాతవార్త:** భారత అత్యున్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణకు నేడు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో జరిగే 37, 38వ స్నాతకోత్సంతో గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేయనున్నారు. విశ్వవిద్యాలయ ఛాన్సలర్ హోదాలో గవర్నర్ బిశ్వ భూషణ్ హరిచందన్ నేతృత్వంలో స్నాతకోత్సవంజరుగుతుంది. ఉదయం 11.30గం.లకు ప్రారంభమయ్యే స్నాతకోత్సవంలో జస్టిస్ ఎన్.వి.రమణ ముఖ్య అతిధిగా పాల్గొని సందేశం ఇవ్వనున్నారు. స్నాతకోత్సవానికి సంబందించి అన్ని ఏర్పాట్లను వైస్‌ఛాన్సలర్ ఆచార్య పి.రాజశేఖర్ పూర్తిచేశారు.శుక్రవారం ముందస్తు స్నాతకోత్సవంను విజయవంతంగానిర్వహించారు. స్నాతకోత్సవం నిర్వహణకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండారెవిన్యూ,పోలీస్ యంత్రాంగాలు కట్టుదిట్ట చర్యలు తీసుకుంటున్నారు.

**నాటి విద్యార్థి నేడు ముఖ్యఅతిధి:** వర్సిటీ పూర్వ విద్యార్థిగా ఇక్కడ న్యాయశాస్త్ర కోర్సుచేసిన జస్టిస్ ఎన్.వి.రమణ అనతి కాలంలోనే న్యాయవాదిగా, న్యాయమూర్తిగా ఎదిగారు. న్యాయస్థానాలకు వచ్చే కేసులను చాలా క్షుణ్ణంగా పరిశీలించే గుణం ఆయనలో ఉంది. దేశంలో ఉన్న ఆయా రాష్ట్రాల హైకోర్టుల్లో ఖాళీగా న్యాయమూర్తుల పోస్టుల భర్తీలో ప్రత్యేక శ్రద్ధ చూపిన వ్యక్తిగా జస్టిస్ రమణ నిలుస్తారు. కేసుల విచారణలో ధైర్యంగా, సాహసవంతమైన నిర్ణయాలు తీసుకునేవారు. ఏఎన్‌యు పూర్వ విద్యార్థిగా ఉన్న ఆయన నేడు దేశఅత్యున్నత న్యాయస్థానంకు ఛీఫ్ జస్టిస్‌గా ఉన్నారు. అటువంటి ప్రతిభావంతున్ని గౌరవించి సముచ్ఛిత స్థానం కల్పించేందుకు ఏఎన్‌యు ముందుకు వచ్చింది.

## ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్టణం ఫెర్రీ ఘాట్ వద్ద ఆరుగురు విద్యార్థులు గల్లంతు

### ఐదుగురిని రక్షించిన ఎన్టీఆర్ఎఫ్ సిబ్బంది, స్థానికులు

**విజయవాడ,ఆగస్టు19,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్టణం ఫెర్రీ ఘాట్ వద్ద ఆరుగురు విద్యార్థులు కృష్ణా,గోదావరి నది సంగమ ప్రాంతంలో గల్లంతయ్యారు.అయితే వెంటనే అప్రమత్తమైన ఎన్టీఆర్ఎఫ్ సిబ్బంది,స్ధానికులు అక్కడకు చేరుకుని వెంటనే అయిదుగురు విద్యార్థులను కాపాడారు.ఒక విద్యార్ధి ఆచూకీకోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.వీరందరు కొండపల్లి బి కాలనీకి చెందిన వారిగా గుర్తించారు.గల్లంతయిన ఒక విద్యార్ధి పేరు లోకేష్‌గా స్ధానికులు తెలిపారు. మొత్తం విద్యార్దులు కొండపల్లి జిల్లా పరిషత్ స్కూల్లో చదువుతున్న విద్యార్దులు.వీరంతా ఇంట్లో తల్లిదండ్రులకు తెలపకుండా ఫెర్రీకి స్నానాకి వచ్చారు. వారు నీటిలో దిగిన వెంటనే వరద ప్రవాహం ఎక్కువడడంతో గాలింపు చర్యలుకష్టంగా ఉన్నట్లు ఎన్టీఆర్ఎఫ్ సిబ్బంది తెలిపారు.గల్లంతయిన విద్యార్ధి లోకేష్ తల్లిదండ్రులు కుమారుని ఆచూకి తెలియకపోవడంతో విలపిస్తున్నారు.

## ప్రస్తుత రాజకీయపరిస్థితుల్లో గాంధీ ఆత్మకథ చదవాలి

### ఆప్తమిత్రుడు,అపూర్వసహోదరుడు భూమన కరుణ :సుప్రీంకోర్టు సిజె జస్టిస్ రమణ వ్యాఖ్యలు

**తిరుపతి,ఆగస్టు 19ప్రభాతవార్తప్రతినిధి:** మన వుదు మహాత్ముడుగా మారిన గాంధీ చరిత్రను వాస్తవాలకు అనుగుణంగా ప్రమాణించారని, ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ గాంధీ ఆత్మకథ చదవాలని సుప్రీంకోర్టు ప్రధా న న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వి రమణ కోరారు. భవిష్యత్ తరాలకు సత్యశోధన మహాత్ముని ఆత్మకథ అనువాదం పుస్తకాన్ని ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి తీసుకురావడం అభినందనీయ మన్నారు. శుక్రవారం తిరుపతికి సమీపంలోని ఓ హోటల్‌లో ఈ పుస్తకాన్ని జస్టిస్ ఎన్‌వి రమణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ గాంధీ చరిత్రను వాస్తవాలకు అనుగుణంగా ప్రస్తుత రాజ కీయపరిస్థితుల్లో ప్రమాణించడం కరుణా కర్‌రెడ్డికే సాధ్యమైం దన్నారు. ఈ పుస్తక ఆవి ష్కరణకు ముఖ్యఅతిధిగా పిలవడం సంతోషంగా వుందన్నారు. ప్రస్తుత రాజకీయ పరిస్థి తుల్లో నిజం చెప్పడం ఎంత కష్టమో , చేసిన తప్పును అందరి సమక్షంలో సభావేదికగా ఒప్పుకోవడం అనేది భూమన కరుణాకర్‌రెడ్డి నిబద్ధతలో నాకు మాటలు రావడంలేదని, ఏ విధంగా గౌరవించా లో కూడా అర్ధంకావడంలేదని అన్నారు.



**భూమన కరుణను ప్రశంసలతో ముంచెత్తిన జస్టిస్ రమణ:** తిరుపతిలో గాంధీపై పుస్తక ఆవిష్కరణ చేసిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వి రమణ తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డిని ప్రశంసించారు. కరుణాకర్‌రెడ్డిని ఈనాడైన రీతిలో ప్రశంసించారు. నాకు ఆప్తమిత్రులు, అపూర్వసహోదరుడు భూమన కరుణాకర్‌రెడ్డి అని సంబోధించారు. రాజకీయాల్లో కరుణాకర్‌రెడ్డి నిర్మోహమాటంగా ఉంటూ నెట్టుకురావడం గొప్పవిషయం మ న్నారు. కరుణాకర్‌రెడ్డిని ప్రస్తుత పార్టీగాని, గతంలో ఉన్న పార్టీగానీ సరైన రీతిలో ఉప యోగించుకోలేదని నా అభిప్రాయమన్నారు. నిర్మోహమాటంగా ఉండే కరుణాకర్‌రెడ్డిని ఎం దుకు పెద్దపదవులు వరించలేదో అర్థంకాలేదని అన్నారు. రాజకీయంగా ఇబ్బందులు వస్తాయని తెలిసినా ఎప్పుడూ కరుణాకర్‌రెడ్డి నాకు ఆత్మీయ సహోదరుడిగానే ఉంటారన్నారు. నాకు ఆత్మీయసోదరుడుతో సమానమని జస్టిస్ రమణ పొగిడారు. గతంలో తుడ ఛైర్మన్‌గా ఉన్నప్పుడు తిరుపతిలో తెలుగు మహా సభలు నిర్వహించారని, మరోసారి తెలుగుమహాస భలు తిరుపతిలో నిర్వహించాలని కరుణాకర్ రెడ్డిని కోరుతున్నానని అన్నారు. నైతికతో కూడిన రాజకీ యాలు చేసే ఉద్యమానికి కరుణాకర్‌రెడ్డి నాయకత్వం వహించాలని జస్టిస్ రమణ పిలుపునిచ్చారు. అనంతరం కరుణాకర్‌రెడ్డి కూడా గాంధీ జీవితచరిత్ర విశేషాలను వివరించారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఇఒ ఎవి ధర్మారెడ్డి, మూడు జిల్లాల కలెక్టర్లు వెంకటరమణా రెడ్డి (తిరుపతి), ఎం.హరినారాయణన్ (చిత్తూరు), పిఎస్ గిరీషా (అన్నమయ్య), తిరుపతి నగర మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ అనుపమ అంజలి ,పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## పిహెచ్‌సిలకు చేరని మందులు..గిరిజనుల ఇబ్బందులు

### అల్లూరి జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రులకు మందులను సరఫరా చేసే సెంట్రల్ డ్రగ్ స్టోర్ ఎక్కడ..

**రాజవొమ్మంగి, అగస్టు 19, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రులను జిల్లా కేంద్రం నుండి మందులను సరఫరా చేసే సెంట్రల్ డ్రగ్ స్టోర్ ఏర్పాటు చేయకపోవడంతో పిహెచసిలకు వచ్చే రోగులు, గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలో మొత్తం 62 పిహెచ్‌సిలు, 5 సిహెచ్‌సిలు, రంపచోడవరం, అరకులో ఏరియా హాస్పటల్స్ ఉన్నాయి. ప్రతీ మూడు నెలలకొకసారి ఆన్‌లైన్ ఇండెంట్ ప్రకారం మందులు పిహెచ్‌సిలకు చేరే పద్ధతి జిల్లా విభజనకు ముందు సకాలంలో జరిగేది. జూలై, అగస్టు, సెప్టెంబరు నెలలకు కలిపి పిహెచ్‌సిలకు చేరాల్సిన మందులు ఇంకా రాలేదు. జిల్లాలో డ్రగ్ స్టోర్‌లో ఆన్‌లైన్ పంపిన జాబితా మందులు లేనప్పుడు నాన్‌అవైల్‌బులిటీ (ఎన్.ఓ.సి) తీసుకుని పిహెచ్‌సిల బడ్జెట్ నుండి ఆమందులను కొనుగోలు చేసే సౌలభ్యం ఉండేది. జిల్లాలో అసలు డ్రగ్ స్టోర్ లేనప్పుడు లేని మందులకు ఎన్.ఓసి ఎలా ఇస్తారు.. పిహెచ్‌సిల మెయింటినెన్స్‌కి ఇచ్చిన నిధులు లేవు. ఈవిషయాలపై అల్లూరి జిల్లా వైద్యాధికారిణి డా.బి. సుజాతను ప్రభాతవార్త ఫోన్‌లో వివరణ కోరగా రంపచోడవరం డివిజన్ పరిధిలో హాస్పటల్స్‌కు కాకినాడ, పాడేరు డివిజన్‌కు విశాఖపట్నం డ్రగ్ స్టోర్ నుండి మందులు సరఫరా జరుగుతుందని అన్నారు. పిహెచ్‌సిల మెయింటినెన్స్ నిధులు, అల్లూరి జిల్లా కేంద్రంలో డ్రగ్‌స్టోర్ ఏర్పాటుకు ప్రతిపాదనలను పంపామన్నారు. విస్తారంగా కురుస్తున్న వర్షాలు వలన టైపాయిడ్ బారిన పడివారు పిహెచ్‌సిలకు వస్తున్న రోగులు సంఖ్య పెరుగుతుంది. టైపాయిడ్ తీవ్రతను బట్టి టాగ్జిమ్ అనే ఇంజక్షన్లు ఒక రోగికి ఐదు రోజులు పాటు 10 ఇంజక్షన్లు చేయాలి. ప్రభుత్వ ఉచిత వైద్యానికి వచ్చే గిరిజనులు మందులను బయట కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.

గ్యాస్ట్రిక్ సమస్యకు పాం టాప్, రేంటాక్ అనే మందులు పిహెచ్‌సి ఉండాలి. ఆమందులు లేక పోతే ఒక్కో మాత్రరూ.5లు వంతున మందులు షాపుల్లో కొనుక్కోవలసి వస్తోంది. పారాసిట్‌మాల్, టిటి ఇంజక్షన్లు ఇలా మందులు కొరత ఉన్నా వైద్యసిబ్బంది బయటకు చెప్పలేక అంతర్మథనం చెందుతున్నారు. అల్లూ రి జిల్లాలోగల ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు, వైద్యసిబ్బంది సమస్య ఉంది. అల్లూరి జిల్లా కేంద్రం దూరాబారమైన గిరిజనులకు వైద్య సమస్యలు జిల్లా కేంద్రంకు చేరడం కష్టతరమే.







## టిడిపి నేతల వాహనాలను అడ్డుకున్న పోలీసులు

**పలాస, ఆగస్టు 19 ప్రభాతవార్త:** పలాస మండలం లక్ష్మీపురం టోల్‌గేట్ వద్ద టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు, జిల్లా ఎంపి రామ్మోహన్‌నాయుడు, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీషలను పోలీసులుభారీగా మోహరించి వారి వాహనాలను అడ్డుకున్నారు. పలాసలో టీడీపీ కౌన్సిలర్ గురిటి సూర్యనారాయణ నివాస గృహాన్ని గురువారం రాత్రి తొలగించేందుకు మున్సిపల్ అధికారులు, రెవెన్యూ సిబ్బంది సిద్ధంకావడంతో ఆ ప్రాంతంలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఈ సందర్భంగా పలాసకౌన్సిలర్ నివాస గృహానికి వెళ్లేందుకు వచ్చిన అచ్చెన్నాయుడు,రామ్మోహన్‌నాయుడు, గౌతు శిరీషలను లక్ష్మీపురం టోల్‌గేట్ వద్ద నోటీసు ఇచ్చారు. అరెస్ట్ చేసి టెక్కలి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

## శివయ్య దర్శనానికి వచ్చి తిరిగిరాని లోకాలకు..

### తమిళనాడు వాసుల విషాదం

**శ్రీకాళహస్తి,ఆగస్టు 19 ప్రభాతవార్త:** సుదూరప్రాంతం నుంచి వాయులింగేశ్వరుని దర్శనానికి వచ్చి తిరుగు పయనంలో తిరిగిరాని లోకాలకు చేరిన ఓ భక్తుని ఉదంతం. ఓ భక్తుడు టూరిస్టు బస్టాండు గోడపడి గాయపడి ఏరియా ఆసుపత్రికి తరలించగా అక్కడ మృతి చెందగా మరో ముగ్గురు గాయపడ్డారు. ఈ సంఘటన టూరిస్టుబస్టాండులో చూపరులను కూడ కంటతడిపెట్టించింది. వివరాలు ఇలా ఉన్నాయి. తమిళనాడులోని ధర్మపురికి జిల్లా పెన్నాగరం తాలూకా మన్నేరి సంజీవపుర గ్రామానికి చెందిన 50 మంది పుణ్యక్షేత్రాల దర్శనాలకు బయలు దేరారు. తిరుమలేశుని దర్శించుకొని శుక్రవారం శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చారు. టూరిస్టు బస్టాండులో బస్సును పార్కింగ్ చేసి తిరుగు పయనమయ్యారు.ఈ సందర్భంగా బస్సుల్లో కొందరు ఎక్కగ మరి కొందరి కోసం మృతి చెందిన వ్యక్తి మరి కొందరు వేచి ఉన్నారు. అయితే డ్రైవర్ బస్సును మూవ్ చేయగా బస్సు అదుపుతప్పి బస్టాండు గోడను ఢీకొంది. దాంతో గోడ కూలింది. అక్కడే ఉన్న పెరి యస్వామి(55) తీవ్ర గాయాలకు గురయ్యారు. కామరాజ్(36), ముని యప్ప(40)లు కూడా గాయపడ్డారు. అయితే ఏరియా ఆసుపత్రికి తరలించేలోపు పొన్నుస్వామి మృతి చెం దారు.మృతుడు పెరియస్వామికి నలుగురు బిడ్డలు రెండవ కూతురుతో తీర్థ యాత్రలకు వచ్చినట్లు సమాచారం.



ఏరియా ఆస్పత్రిలో గాయపడి చికిత్స పొందుతున్న వారితోనూ,ఎస్ఐతో చర్చిస్తున్న ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు

**ఛైర్మెన్ పరామర్శ:** శుక్రవారం దేవస్థానం టూరిస్టుబస్టాండు వద్ద టూరిస్టుబస్టాండులో బస్సు ఢీకొని గోడ కూలగా ఈప్రమాదంలో తమిళనాడుకు చెందిన భక్తులు గాయ పడినట్లు సమాచారం తెలుసుకున్న ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు బోర్డు సభ్యులు బాధితులున్న ఏరియా ఆసుపత్రికి వద్ద చేరు కున్నారు. మృతిచెందిన పెరియస్వామి మృత దేహానికి సత్వరం పోస్టు మార్టం జరిపి స్వస్థలానికి వెళ్ళటానికి అవసరమైన ఏర్పాట్లకు సంబంధించి అర్బన్ పోలీసులతో ఛైర్మెన్ చర్చించారు. అలాగే గాయపడ్డ వారికి మెరుగైన వైద్యసేవల కోసం అధికారులతో చర్చించారు. అయితే దేవస్థానం అంబులెన్స్ పంపే అవకాశం లేనందువల్ల ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు తన సొంత సొమ్ములు రూ.17వేలతో పొన్ను స్వామి మృతదేహాన్ని వారి స్వగ్రామానికి పంపటానికి ఏర్పాట్లు చేసారు.బస్సులోని ఇతర భక్తులకు శివసదన్‌లో బస వసతి ఏర్పాటు చేసి అన్న ప్రసాదాలు అందించారు. ఆయనతో పాటు బోర్డు సభ్యులు మున్నా రాయల్,జయశ్యాం రాయల్, పసల సుమతి,ప్రకాశం పంతులు, చింతామణి పాండు తదితరులున్నారు.



## వచ్చే జనవరికి కర్ణాటక సత్రాలు అందుబాటులోకి

### తిరుమలలో కర్ణాటక సిఎం బసవరాజ్‌బొమ్మై

**తిరుమల,ఆగస్టు 19ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకొండపై కర్నాటకప్రభుత్వం 20కోట్లతో నిర్మిస్తున్న కర్నాటకసత్రాలు మొదటి బ్లాక్, కల్యాణమండపం 2023 జనవరినాటికి అందుబాటులోకి తీసుకువచ్చేలా చూస్తామని కర్నాటక ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై తెలిపారు. కర్నాటక ప్రభుత్వానికి తిరుమలలో టిటిడి స్థలం కేటాయించడం,ఆ స్థలంలో విశాలమైన సత్రాలను కర్నాటక ప్రభుత్వం నిర్మిస్తోంది. ఈ పనులను పరిశీలించడానికి, వెంకన్న ఆశీస్సులందుకునేందుకు శుక్రవారంఉదయం కర్నాటక ముఖ్యమంత్రి బసవరాజ్‌బొమ్మై, మాజీ ముఖ్యమంత్రి యడ్యూరప్ప ఇద్దరూ తిరుమలకు చేరుకున్నారు. తొలుత ఉదయం విఐపి బ్రేక్‌దర్శనాల సమయంలో ఆలయంలోనికి చేరుకుని వీరివురూ వెంకన్నను దర్శించుకున్నారు. టిటిడిఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఓ ఏవి ధర్మారెడ్డి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.అనంతరం తిరుమలలో నిర్మాణంలో ఉన్న కర్నాటక సత్రాలను పరిశీలించారు. ఈ నిర్మాణపనులు గురించి టిటిడి సిఇ నాగేశ్వర రావును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి సివిఎస్ఓ నరసింహాకిశోర్, టిటిడి బోర్డు సభ్యుడు విశ్వనాథరెడ్డి, కర్నాటక దేవాదాయశాఖ కమిషనర్ రోహిణిసింధూరి, టిటిడి ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, ఈఈ జగన్మోహన్‌రెడ్డి, పిఆర్ఓ డాక్టర్ తలారి రవి పాల్గొన్నారు.



## కష్టజీవి దివంగత గుత్తా మునిరత్నం

### సుప్రీంకోర్టు సిజె జస్టిస్ రమణ

**తిరుపతి,ఆగస్టు 19ప్రభాతవార్తప్రతినిధి:** కష్టజీవి, సామాజిక కార్యకర్త రాష్ట్రీయ సేవాసమితి వ్యవస్థాపకుడు దివంగత గుత్తా మునిరత్నంనాయుడు అని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వి రమణ పేర్కొన్నారు. ఆయన స్థాపించిన రాస్‌సంస్థ ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రజలకు సేవలందించి అంకితం చేయాలని అన్నారు. గ్రామీణ ప్రజలు, వ్యవసాయంపై రైతులకు రాస్ అండగా ఉండాలని, పట్టణ పేదల సమస్యలకు పరిష్కారం చూపాలని ,విభిన్న ప్రతిభావంతులకు తోడుగా ఉండాలని రాస్ సంస్థ స్థాపించారన్నారు. ఎన్‌జి రంగా, వినోబాబావే, రాజగోపాలనాయుడు వంటి స్వాతంత్ర్యసమరయోధుల ఆశీర్వాదంతో రాస్‌సంస్థ ఉన్నత స్థితిలో దాదాపు 21 కార్యక్రమాలను ఆంధ్ర ప్రదేశ్, తమిళనాడు, ఒరిస్సా రాష్ట్రాల్లో వేలామందికి మార్గదర్శిగా నిలిచి సేవలందించిందని కొనియాడారు. సొంతలాభం కొంతమానుకునిపొరుగువారికి తోడ్పడవోయ్ అనే నీతి అందరి హృదయాల్లో దివంగత మునిరత్నంనాయుడు స్థానం సంపాదించారని ఘనంగా నివాళులర్పిస్తున్నానని అన్నారు. అంతకు ముందు తిరుపతి నగరంలోని ఏఐఆర్ బైపాస్‌మార్గంలో ఉన్న రాస్ ప్రధాన కార్యాలయంలో గుత్తామునిరత్నం విగ్రహాన్ని జస్టిస్ ఎన్‌వి రమణ ఆవిష్కరించారు. రాస్ ముద్రించిన సేవా కార్యక్రమాల పుస్తకాన్ని ఆయన విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రాస్ సంస్థ సుందరవడివేలు, ప్రధాన కార్యదర్శి ఎస్,వెంకటరత్నం, రాస్ సంక్షేమ సంస్థల ప్రతినిధులు నాగరాజు,రాస్ సంయుక్త కార్యదర్శి మమత, కార్యనిర్వాహకమిటీ సభ్యులు రాజశేఖర్ నాయుడు, బాలాజీనాయుడు,డాక్టర్ కె.మహేందర్‌రెడ్డి,ఎస్.రామ్‌ప్రసాద్‌రెడ్డి, బాలాజీ చౌదరి, వెంకటరమణచౌదరి, మహిళా సంఘాల సభ్యులు, రైతులు పాల్గొన్నారు.



## ప్రతి ఆలయం, ఇంట్లో గోపూజ జరగాలి

### గోకులాష్టమి వేడుకల్లో టిటిడి ఛైర్మన్ సుబ్బారెడ్డి

**తిరుమల,ఆగస్టు 19ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ సనాతన ధర్మంలో గోమాతకు విశిష్టస్థానం ఉందని, ఒక్కగోకులాష్టమిరోజునేగాక ప్రతిరోజూ తెలుగురాష్ట్రాల్లోని ప్రతి ఆలయం, ఇంట్లో గోపూజ జరగాలని టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి ఉద్ఘాటించారు. టిటిడి లక్ష్యం కూడా ఇదేనన్నారు. గోపూజ నిర్వహించే ఆలయాలకు ఆర్థికవనరులు లేకుంటే వాటికి తోడ్పాడు అందించే ఆలోచన చేస్తామని అన్నారు. శుక్రవారం గోకులాష్టమి సందర్భంగా అలిపిరి సప్తగిరిగోప్రదక్షణశాలలో గోపూజ మహోత్సవం నిర్వహించారు. గోమందిరానికి చేరుకుని గోవుకు, దూడకు పూజలు చేసి దాణా తినిపించారు. పూలమాలలు వేసి నూతన వస్త్రాలు సమర్పించారు. స్వామివారి ఆశీస్సులతో సనాతన ధర్మం మరింత విస్తృతం చేయాలనే తలంపుతో గోపూజ చేయాలన్నారు. గో ఆధారిత వ్యవసాయానికి ప్రోత్సాహం ఇస్తూ ఆలయంలో గోఆధారిత పంటల నుంచి సేకరించిన ధాన్యంతో శ్రీవారికి నైవేద్యం సమర్పిస్తున్నామన్నారు. అంతకుముందు కళాకారుల కోలాటలు, భజన బృందాలు ఘనంగా స్వాగతం పలికాయి.కార్యక్రమంలో టిటిడి పాలకమండలి సభ్యులు పోకల అశోక్‌కుమార్, మొరంశెట్టి రాములు, చెన్నైస్థానిక సలహా మండలిఅధ్యక్షుడు శేఖర్‌రెడ్డి,ఎస్‌వి గోసంరక్షణ కమిటీసభ్యుడు రామ్‌సు నీల్ రెడ్డి, తిరుపతి జెఇఓ సదాభార్గవి,వీరబ్రహ్మం,సివిఎస్ఓ నరసింహకిశోర్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అనంతబాబుపై హత్యకేసులో చార్జిషీట్ దాఖలు

**ప్రభాతవార్త బ్యూరో కాకినాడ, ఆగస్టు19 ప్రభాతవార్త:** ఎమ్మెల్సీ అనంతబాబు మాజీ కారు డ్రైవర్, ఎస్సీ యువకుడు వీధి సుబ్రమణ్యంను అనంతబాబు హత్య చేసిన కేసులో పోలీసులు రాజమండ్రి ఎస్సీ, ఎస్టీ కోర్టులో చార్జి షీట్‌ను దాఖలు చేసారు. వ్యూహాత్మకంగా చివరి నిముషంలో పోలీసులు చార్జీ షీట్‌ను దాఖలు చేసారని న్యాయవాది ముప్పాళ్ళ సుబ్బారావు ఆరోపించారు. డ్రైవర్ సుబ్రమణ్యంను హత్య చేసిన కేసులో మేనెల 23 తేదీన ఎమ్మెల్సీ అనంతబాబును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అప్పటి నుండి రాజమండ్రి కేంద్ర కారాగారంలో అనంతబాబు రిమాండ్ ఖైదీగా ఉన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగులకు నేటికీ అమలుకాని పిఆర్‌సి

### ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లే యోచనలో ఉద్యోగులు

### యాజమాన్యం ఏకపక్ష నిర్ణయాలు మార్చుకోవాలి

### జెఎసి కన్వీనర్లు దామోదరరావు, శ్రీనివాసరావులు



**పాలకొండ, ఆగస్టు 19 ప్రభాతవార్త:** ఎపిఎస్ఆర్‌టిసి ఉద్యోగులకు ప్రభుత్వం ప్రకటించిన పిఆర్‌సి విధానం నేటికీ అమలు కాలేదని ఆర్‌టిసి ఉద్యోగులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు తమ సమస్యలపై ఏకరువు పెట్టేందుకు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లే యోచనలో ఉద్యోగులు ఉన్నట్టు, దీనికోసం లిఖితపూర్వక వినతిపత్రం ద్వారా విన్నపానికి సన్నద్ధమవుతున్నట్టు ఆర్‌టిసి జెఎసి కన్వీనర్లు పలిశెట్టి దామోదర రావు, వై.శ్రీనివాసరావు, కో-కన్వీనర్లు సిహెచ్ సుందరయ్య, వైఎస్‌రావు, జెఎసి నాయకులు ఎన్ఎంయుఎ, ఇయు రాష్ట్ర అధ్యక్షులు పివి.రమణారెడ్డి, వైవిరావులు తెలిపారు. శుక్రవారం ఆర్‌టిసి జెఎసి నాయకుల గూగుల్ మీట్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగుల సం తకాల సేకరణ అనంతరం ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డికి జిల్లా కలెక్టర్ల ద్వారా ఉద్యోగుల వినతిపత్రాలు పంపిన తరువాత తదుపరి రాష్ట్రస్థాయిలో జెఎసి సమావేశం ఏర్పాటు చేసి చేపట్టబోయే కార్యాచరణను ప్రకటించాలని నిర్ణయం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆర్‌టిసిను విలీనం చేసిన తరువాత కార్మికులందరూ ఎంతో ఆనందం వ్యక్తం చేశారన్నారు. తమకు ఎన్నో ప్రయోజనాలు కలుగుగాయన్న ఆశతో ఎదురుచూస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులకు వస్తున్న ఓల్డ్ పెన్షన్, ఇతర సౌకర్యాలు, ప్రయోజనాలు, జీతభత్యాలు వస్తాయని ఆశిస్తే అవి నేటికీ అమలు కాకపోవడంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. ఉద్యోగుల ప్రయోజనాలకోసం డబ్బులతో ఏర్పాటు చేసుకున్న ఎస్ఆర్‌బిఎస్/ఎస్‌బిటి వంటి సంక్షేమ పథకాలు కూడా ఏకపక్షంగా నిలుపుదల చేయడం విచారకరమన్నారు. అంతేకాకుండా వైద్యసౌకర్యాలు, అలవెన్సులు, ఇన్సెంటివ్ స్కీమ్స్ నిలుపదల చేస్తున్నారన్నారు. ఆర్‌టిసి మేనేజ్‌మెంట్ ఉద్యోగులకు నష్టం కలిగించే నిర్ణయాలు ఆర్టీసీలో ఉన్న ఉద్యోగ సంఘాలతో ఎటువంటి చర్యలు జరపకుండా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం ఎంతవరకు న్యాయమని విమర్శించారు. ఇవన్నీ ప్రభుత్వ ఆదేశాలని, తామేమీ చేయలేమని ప్రభు త్వంపై యాజమాన్యం నెట్టివేయడం బాధాకరమన్నారు. మేనేజ్‌మెంట్ తీసుకున్న నిర్ణయాలతో ఉదో ్యగులలో రోజురోజుకు అసంతృప్తి నెలకొంటుందని, ఉద్యోగులను బలవంతంగా ఆర్టీసీ యాజమాన్యం ఉద్యమం వైపుకు నెట్టుతున్నట్టుగా కనిపిస్తోందని ఆరోపించారు.

ఎపిఎస్ఆర్‌టిసి సమస్య లపై ఉద్యోగులు ఇప్పటికే ఆర్టీసీ, ప్రభుత్వ అధికారులకు ఎన్నో మార్లు వినతులు ఇచ్చినా సరే ఏ ఒక్కరూ ఈ 52వేల మంది ఉద్యోగుల కష్టాలను, ఇబ్బందులను, ఆవేదనలను వినిపించుకోవడం లేదన్నారు. ఈనెల 20న ఆర్టీసీ ఎండికు మరోమారు వినతిపత్రం ఇచ్చి 21 నుండి 28 వరకు ఆర్టీసీలో పని చేస్తున్న అన్ని కేటగిరి ఉద్యోగులే 26 జిల్లాల కలెక్టర్ల ద్వారా ముఖ్యమంత్రికి అందేవిధంగా వినతిపత్రాలు సమర్పించడం జరుగు తుందన్నారు. ఈ సమావేశంలో జెఎసిలో ఉన్న 14 సంఘాల నాయకులతో పాటు ఓస్వా నుండి ఎ శివప్ర సాద్, యునిటైట్ వర్కర్సు యూనియన్ నుండి శ్రీనివాసరావు, ఎస్‌సి/ఎస్‌టి/బిసి వెల్ఫేర్ అసో సియేషన్ నాయకులు రాజు, బహుజన వర్కర్ల యూని యన్ నాయకులు శ్యామ్‌సన్, అభ్యుదయ అసోసియేషన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


VMRDA VISAKHAPATNAM METROPOLITAN REGION DEVELOPMENT AUTHORITY

"e" Procurement Tender Notice

VMRDA invites the following tender on "e" Procurement Platform

| Sl.Nos. | Tender Notice Nos. | ECV in Rs. | Last Date |
|---|---|---|---|
| 1 | 26/2022-23/SE/EE-I/VMRDA, Dt. 18-08-2022 | 70,55,646/- | 26-08-2022 |
| 2 | 27/2022-23/SE/EE-I/VMRDA, Dt. 18-08-2022 | 70,44,938/- | 26-08-2022 |
| 3 | 28/2022-23/SE/EE-I/VMRDA, Dt. 18-08-2022 | 52,27,727/- | 26-08-2022 |
| 4 | 29/2022-23/SE/EE-I/VMRDA, Dt. 18-08-2022 | 52,27,727/- | 26-08-2022 |
| 5 | 30/2022-23/SE/EE-I/VMRDA, Dt. 18-08-2022 | 56,42,500/- | 26-08-2022 |
| 6 | 31/2022-23/SE/EE-I/VMRDA, Dt. 18-08-2022 | 55,04,878/- | 26-08-2022 |
| 7 | 32/2022-23/SE/EE-I/VMRDA, Dt. 18-08-2022 | 41,13,010/- | 26-08-2022 |
| 8 | 33/2022-23/SE/EE-I/VMRDA, Dt. 18-08-2022 | 51,15,028/- | 26-08-2022 |

For details logon to www.apeprocurement.gov.in

Sd/- Metropolitan Commissioner, VMRDA

20-8Pg4:Layout 1 8/20/22 12:08 AM Page 1



వార్త


ఎన్నడూ ఆశపడనివాడు
ఎప్పటికీ అసంతృప్తికి గురికాడు.

-ఎం.గోర్కి

# భాగ్యనగర వాసుల బాధలు!

హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చి దిద్దాలని ఒకపక్క తెలంగాణ పాలకులు శక్తివంచన లేకుండా కృషి చేస్తుంటే మరొకపక్క కొందరు అధికారుల, దళారుల అవినీతి, నిర్లక్ష్యం, ఆశ్రితపక్షపాతంతో భాగ్యనగరం ప్రతిష్ఠకు మచ్చ పడుతున్నదేమోననిపిస్తున్నది. హైదరాబాద్‌లో ఇటీవల కురుస్తున్న వర్షాలతో జరుగుతున్న బీభత్సం అంతాఇంతా కాదు. జనజీవనం అతలాకుతలం అవుతున్నది. ప్రధాన రహదారులతోసహా అనేక రోడ్లు చెరువులను తలపించాయి. వర్షపునీరు వందలాది ఇళ్లల్లోకి చొచ్చుకువచ్చింది. కాలనీలకుకాలనీలే ఖాళీచేసి పోవాల్సివస్తున్నది. ఇక ట్రాఫిక్ గురించి చెప్పక్కర్లేదు. అటు మురికి నీరు, ఇటు వరద నీరు రోడ్లపైకిరావడంతో ఎక్కడ వాహనాలు అక్కడ ఆగిపోవడం గంటల కొద్దీ ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతున్నది. కొన్ని ప్రాంతాల్లో చిన్న చిన్న వర్షాలకు కూడా ఈ పరిస్థితి ఏర్పడుతున్నది. ప్రధానంగా ఆఫీసులకు వెళ్లే ఉద్యోగులు, ప్రయాణాలకు ముందుగా టిక్కెట్లు రిజర్వు చేసుకొని వెళుతున్నవారు పడుతున్నఇబ్బందులు, టెన్షన్ అంతాఇంతా కాదు. మరొకపక్క పాలకనేతలు సంబంధిత అధికారులతో సమీక్షలు, సమావేశాలు జరిపి యుద్ధప్రాతిపదిక మీద చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇస్తూనే ఉన్నారు. వర్షాల వల్ల భారీగా నష్టపోయినవారికి అంతోఇంతో సహాయం అందిస్తున్నారు. వరదల బీభత్సంలో చిక్కుకున్నవారిని పలువురు మంత్రులు, అధికారులు పరామర్శిస్తూనే ఉన్నారు. కొన్ని సందర్భాల్లో స్వచ్ఛంద సంస్థలు బాధితులకు చేయూతనిస్తూనే ఉన్నాయి. దక్షిణ భారతదేశంలోనే గుర్తింపు పొందిన హైదరాబాద్ నగరం ఈ పరిస్థితి నుంచి ఎందుకు బయటపడలేకపోతున్నది? ప్రకృతిచేస్తున్న బీభత్సం సరే కానీ ఆ బీభత్సాన్ని ఎదుర్కొని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపై లేదా?ప్రకృతి కంటే తోటి మానవుడు చేస్తున్న కార్యకలాపాల వల్లనే నష్టాలు పెరుగుతున్నాయని, ప్రజలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయనే వాదనను కొట్టివేయలేం. స్థానిక సంస్థలకు ఆదర్శంగా, అనుకరణీయంగా ఉండాల్సిన ఈ కార్పొరేషన్ పరిస్థితి గత రెండుమూడు దశాబ్దాలుగా దినదినం దిగజారిపోతున్నదేమోననిపిస్తున్నది. ఒకపక్క రోడ్ల వెడల్పుతో భవనాలను కూలగొడుతున్నారు. మరొకపక్క నడిరోడ్డుపై ఇల్లు నిర్మించినా పట్టించుకోవడం లేదు. నిబంధనలకు విరుద్ధంగా, ఇష్టానుసారంగా కార్పొరేషన్ నుంచి పొందిన ప్లాన్‌లలో మార్పులు చేసి నిర్మించుకోవడం పరిపాటి అయిపోయింది. ఏకంగా చెరువులను ఆక్రమించుకొని ప్లాట్లు చేసి అమ్ముకున్నారు. హైదరాబాద్ నగరంలో దాదాపు వందకుపైగా చెరువులు అదృశ్యమయ్యాయని చెప్పొచ్చు. ఈ చెరువుల లోతట్టులో నిర్మించిన కాలనీలో ఉండే ప్రజలకే అసలు సమస్య. ఆ నీరు వారం పదిరోజుల పాటు కూడా బయటకు వెళ్లలేకపోతున్నది. కాల్వలు కూడా ఆక్రమణకు గురయ్యాయి. ఈ కాల్వల ఆక్రమణల వల్లనే ఈ పరిస్థితి దాపురిస్తుందనేది కాదన లేని వాస్తవం. హుస్సేన్‌సాగర్ నుండి మూసీ వరకు వెళ్తున్న కాల్వను ఒక్కసారి పరిశీలిస్తే ఏమేరకు ఆక్రమణలు జరిగాయో చెప్పకనే చెబుతుంది.ఇక డ్రైనేజీ పైపుల సైజు పెంచకుండా ఇష్టానుసారంగా వందల సంఖ్యలో బహుళ అంతస్తుల భవనాలకు అనుమతులు ఇచ్చారు. దీంతో కొన్ని ప్రాంతాల్లో మురికినీరు పైపుల్లో పట్టక రోడ్లపైకి ప్రవహిస్తున్నది. ఈ పరిస్థితుల్లో వర్షపు నీరు కలవడంతో రోడ్లు చెరువులను తలపిస్తూ పొంగిపొర్లుతున్నాయి. ఈ పరిణామాలు దోమలకు స్థావరాలై మలేరియా, డెంగ్యూ, స్వైన్‌ఫ్లూ, చికన్‌గున్యా, ఫ్లూ వంటి రోగాలతోపాటు కేన్సర్, గుండెజబ్బులను శక్తివంచన లేకుండాపెంచుతున్నాయి. వీటి నిర్మూలనకు వాడే మందుల గూర్చి మరిచిపోయారనే చెప్పొచ్చు.నగరపౌరుల సౌకర్యార్థం కార్పొరేషన్ యేటా వందలాది కోట్లు వెచ్చిస్తున్నది. ఈ నిధులన్నీ ఏమైపోతున్నాయో సామాన్యులకు అర్థంకాదు. బోఫోర్స్, జెఎమ్ఎమ్ లాంటి కుంభకోణాలను ఎన్నింటినో వెలుగు తీస్తున్నా వందలాది కోట్లు మూడోకంటికి తెలియకుండా ఖర్చుపెడుతున్న కొందరు అధికారులను అభినందించాల్సిందే. కొన్నిరోడ్లు మాత్రం గతంలో కంటే అత్యంత పరిశుభ్రంగా ఉంచుతున్నారు. ముఖ్యమంత్రి, మంత్రులు, ఉన్నతాధికారులు తరచుగా పర్యటించే రోడ్లు మాత్రం ఎప్పటికప్పుడు మరమ్మతులు చేస్తూ ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చూసుకోగలుగుతున్నారు. అక్రమ నిర్మాణాలు ప్రధానంగా మురికి కాల్వలను ఆక్రమించి కట్టిన భవనాలను కూలగొట్టేందుకు చాలాసార్లు ప్రయత్నాలు చేశారు.ఒకటి, రెండు నిర్మాణాలు కూలగొట్టగానే రాజకీయజోక్యమో, మరే కారణాలో మోకానీ అర్థాంతరంగా ఆగిపోతున్నాయి.ఇది ఇప్పటికిప్పుడు ప్రారంభమైంది కాదు గత రెండు,మూడుదశాబ్దాలుగా కొనసాగుతూనే ఉంది. గతంలో ఇలాంటి పరిస్థితే వచ్చినప్పుడు అప్పటి ముఖ్యమంత్రి విలేకరుల బృందంతో నగరాన్ని పర్యటించి నాలాలపై నిర్మితమైన ఇళ్లు, చెరువు మధ్యలో ఉన్నభవనాలను చూసి విస్తుపోయారు. ఏది ఏమైనా వీటన్నింటిని తొలగిస్తామని, నీరు సాఫీగా వెళ్లేందుకు ఏర్పాట్లు చేస్తామని ఎంతటివారు ఉన్నా వెనుకంజ వేసే ప్రసక్తే లేదని అక్కడికక్కడే ప్రకటనలు ఇచ్చారు. అవి ప్రకటనలకే పరిమితమైపోయాయి. లాభదాయకంగా ఉండే కాల్వల పూడిక తీయడం తప్ప ఇతర కార్యక్రమాలు ఏమీ చేపట్టలేకపోతున్నారు. ఇక గల్లీల పరిస్థితి చెప్పక్కర్లేదు. అన్నీఇన్నీ ఆక్రమణలు కావు. ఎవరు ఏమీ చెప్పినా మురికినీటి వ్యవస్థను ప్రక్షాళన చేయకుండా ఆక్రమణలను తొలగించకుండా ఉన్నంతకాలం సమస్య అంతకంతకు పెరుగుతుందే తప్ప తగ్గే అవకాశం లేదు.

నైతిక విలువలు విడిచిపెట్టి పూజచేసినా, జపం చేసినా, ధ్యానం చేసినా అది భక్తి కాదు. రాక్షసభక్తి.



బెర్నార్డ్ షా

శత్రువుని జయించినవాడు విజేతకాడు. శత్రుత్వాన్ని జయించినవాడే నిజమైన విజేత.



స్వామి వివేకానంద

## ప్రజావాక్కు

### యువ వేదికలు ఏర్పాటు చేయాలి

యువకులు మానసికంగా, శారీరకంగా ఉండాలంటే వ్యాయామం ఎంతో అవసరం. చరిత్ర చూస్తే రాజుల కాలంలో ప్రతి గ్రామంలో మల్ల యుద్ధపోటీలు,కుస్తీలు, కబడ్డీ లాంటి శారీరక శ్రమకలిగే క్రీడలు ఉన్నాయి. నేడు సాంకేతిక సమాచార విప్లవం పల్లెలకుపాకి అంతర్జాలానికి అలవాటుపడి యువకులు కేవలం ఆన్‌లైన్ జూదం, రాత్రిపగలు మొబైల్ గేమ్స్, ఫోర్నో చిత్రాలు చూడటం వలన గ్రామీణ ప్రాంతాల్లో కూడా స్త్రీలపై, బాలికలపై వివాహిత స్త్రీలపై అత్యాచారాలు జరగడం సిగ్గుచేటు. బలిష్టమైన దేహంలోనే బలమైన మెదడు ఉంటుంది. నేటి యువకులకు సరైన శిక్షణ లేక జీవిత లక్ష్యం సాధించలేక అక్రమమార్గాల ద్వారా త్వరగా ధనవంతులుగా కావచ్చని దారి తప్పుతున్నారు. మరి కొంతమంది తాను అనుకున్నది సాధించలేదని ఆత్మన్యూనతా భావంతో ఆత్మహత్యలకు పాల్పడటం జరుగుతుంది. నేటి గ్రామీణ యువతరానికి పటిష్టమైన విద్య, శిక్షణ, వ్యాయామం ప్రభుత్వాలు ప్రోత్సాహం అందిస్తే ఎన్నో విజయాలు సాధిస్తారని చరిత్ర చెబుతుంది.

-ఆళవందార్ వేణుమాధవ్, హైదరాబాద్

### అన్ని మతాలు ఒక్కటే

ఇటీవల కాలంలో మనదేశంలో కొన్ని రాజకీయశక్తులు మన దేశాన్ని కులాల పేరుమీద, మతాల పేరుమీద, రాజకీయాలు చేస్తున్నారు. ఇది మంచిదికాదు. ఏకులమైనా , ఏ మతమైనా మంచిని పెంచే విధంగా ఉండాలి. భగవద్గీత, ఖురాన్, బైబిల్ అన్ని పవిత్ర గ్రంథాలే. హిందువులు, ముస్లింలు, క్రైస్తవులు అందరూ సోదరభావంతో ఉండాలి. ఇతర మతాలను కించపరచకూడదు. ముస్లింలు పవిత్రంగా భావించే అజ్మీర్‌దర్గాకు హిందువులు వెళుతున్నారు.దేవాలయాల దర్శనం ముస్లింలు చేసుకుంటున్నారు. ఏదిఏమైనా సర్వమానవ సౌభ్రాతృత్వం అవసరం.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, మునగాల,సూర్యాపేటజిల్లా

### వైద్య సదుపాయాలు అంతంతమాత్రమే!

రాష్ట్రం విడిపోయి ఎనిమిది సంవత్సరాలు అయినా మెరుగైన వైద్యం కోసం పక్క రాష్ట్రాలకు పోవాల్సి రావడం విచారకరం. మంత్రులు,గెజిటెడ్ ఆఫీసర్స్, స్థితిమంతులు ఎక్కడికైనా వెళ్లి వైద్యం చేయించుకోగలరు. మరి పేద, మధ్యతరగతి ప్రజలకు రాష్ట్రంలో సరైన వైద్యం అందక, ఇతర రాష్ట్రాలకుపోయి వైద్యంచేయించుకునే ఆర్థిక పరిస్థితిలేక ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి.పేదల సంక్షేమం పత్రికల్లో భారీ ప్రకటనలకే పరిమితం అవుతుంది.

-గరిమెళ్లరామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### రాష్ట్ర ఆర్థిక నిర్వహణ అస్తవ్యస్తం!

రాష్ట్ర ప్రభుత్వం బకాయిలు చెల్లించకపోవడంతో విద్యుత్ కొనుగోళ్లపై కేంద్రం నిషేధం విధించింది. ఉద్యోగులకు 20 వేల కోట్ల రూపాయల బకాయిలు ఉన్నట్లు ఉద్యోగ సంఘాల నేతలు గగ్గోలు పెడుతున్నారు. ఇప్పటికే ఓపోలీసు ఉద్యోగి టి.ఎ.డి.ఎల బకాయిలు చెల్లించాలని రోడ్డెక్కడంచూశాం.పలు ప్రభుత్వ శాఖల్లో బకాయిలు పేరుకుపోయి సరఫరాలు, సేవలు ఆపేస్తున్నారు. అందినకాడికి అప్పులు తెస్తున్నారు. పన్నుల భారం ఏ రాష్ట్రంలోనూ లేనంతగా మోపారు. అయినా ఆర్థిక పరిస్థితి దయనీయంగా ఉందంటే చాలా సందేహాలకు తావిస్తోంది. కాగ్ ఆడుగుతున్న వివరాలు సరిగా ఇవ్వడం లేదన్న వార్తలు వస్తున్నాయి. ప్రభుత్వంలో జవాబుదారీతనం పూర్తిగా కొరవడింది.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### సహజత్వాన్ని కోల్పోతున్న విద్య

స్వాతంత్య్రం వచ్చి 70 సంవత్సరాలు దాటినా విద్యారంగం అనేక రాష్ట్రాలలో ప్రభుత్వాల అలసత్వం వల్ల నిర్లక్ష్యానికి గుర్తులుగా గోడలు లేని బడులు, బాత్‌రూమ్‌లు, ఆటస్థలాలు లేని బిల్డింగులు, అందుబాటులోలేని ఉపాధ్యాయుల, మరీ స్తోమతలేని పేదపిల్లలుతప్ప కాస్తంతఅప్పు చేయగలిగిన మధ్యతరగతి కుటుంబాలు సైతం సౌకర్యాల లేమి వల్ల ప్రభుత్వ పాఠశాలలవైపు మొగ్గుచూపక కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలను ఆశ్రయిస్తున్నాయి. పుస్తకాల మోత, ఫీజుల వాతతో నడ్డి విరిగిన విద్యారంగంలో పిల్లలను చదివించలేని తల్లిదండ్రులు అప్పులతో మానసిక ఒత్తిడికి గురై ఆత్మహత్యల దాకా వెళ్లిన సందర్భాలున్నాయి.అక్కరకురాని ప్రభుత్వ పాఠశాలలు, అందుబాటులోలేని ప్రైవేట్ విద్య, మరోవైపు తల్లిదండ్రులు ఒత్తిడులు వెరసి భవిష్యత్తుపై ఆందోళనతో ర్యాంకులను మాత్రమే దృష్టిలోపెట్టుకొని బట్టీయం లేదా కాపీయింగ్‌కు పాల్పడుతున్నారు.

-జోస్యుల వేణుగోపాల్, హైదరాబాద్

### గెలుపు ఖాయమా?

తెలంగాణలో బిజెపికి సొంతబలం లేదు. పార్టీని గెలిపించి అధికారంలోకి తీసుకురాగల నాయకులూ లేరు. అందుకే ఆ పార్టీ వారు కాంగ్రెస్, టి.ఆర్.ఎస్ పార్టీల నాయకులను తమ పార్టీలో చేర్చుకుంటున్నారు. అధికారం పొందటం కోసం వారిపై ఆధారపడుతున్నారు. తెలంగాణలో ఎలాగో అలాగా పాగ వేయాలని చూస్తున్నారు. అయితే ఇతర పార్టీల నుంచి ఎంతో మంది నాయకులను లాక్కుపోయినా తెలంగాణలో బిజెపి గెలుపు అనుమానమే.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఇంటిపోరుతోనే కాంగ్రెస్‌కు చేటలు

**పార్టీ బలహీనమవుతున్నా పట్టించుకోవడం లేదు. అందరూ చేసినట్లే మేమూ చేస్తాం. అందరికి ఎలా జరిగితే మాకు అలానే ఉంటుంది. 'ఏడ్చేదానికి మొగుడొస్తే నాకు మొగుడొస్తాడని అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పెద్దలు వాస్తవ పరిస్థితిని గ్రహించాలి. వారందరిని హృదయాలు పరిశుభ్రం చేసుకొని త్రికరణశుద్ధిగా ఏకం కావాలని కోరుకోవడం లేదు. మనసులో ఎలా ఉన్నా కనీసం బహిరంగంగా తామంతా ఒక్కటే అన్నట్లుగా వ్యవహరించాలి. ప్రజలకు కావాల్సింది కంటికి కనపడని అంతరంగిక భావాలు కాదు. కంటి ముందు కనపడే దృశ్యం. సమైక్యంగా ఉన్నా లేకపోయినా ఐక్యంగా ఉన్నట్లు కన్పించే ప్రయత్నం చేస్తారని, చేయాలని కాంగ్రెస్ అభిమానులు ఆశిస్తున్నారు.**

దామెర్ల సాయిబాబ

తివిరి ఇసుమున తైలంబు తీయవచ్చునేమోకానీ కాంగ్రెస్ నాయకులను ఒక తాటిమీదకు తీసుకురావడం బ్రహ్మతరం కూడా కాదేమోననిపిస్తున్నది. అవమానకర వరుస పరాజయాల తర్వాత కూడా కొందరి కాంగ్రెస్ నేతల ప్రవర్తనలో మార్పు రాకపోవడం దురదృష్టకరం. అటు హస్తినలోని అధిష్ఠానం పరిస్థితి చూసినా, ఇటు రాష్ట్రాల్లో చూసినా ఏమాత్రం ఆశాజనకంగా కన్పించడం లేదు. ముఖ్యంగా తెలంగాణలో ప్రస్తుతం జరగబోతున్న మునుగోడు ఉప ఎన్నికల్లోనైనా కాంగ్రెస్‌వాదులు కలిసికట్టుగా పనిచేసే అవకాశం కనుచూపుమేరలో కన్పించడం లేదు. కొందరు నాయకులు పడుతున్న పాట్లు, చేస్తున్న ఫీట్లు, వ్యక్తపరుస్తున్న అభిప్రాయాలు కాంగ్రెస్ అభిమానుల్లో ఆవేదన కలిగిస్తున్నాయి. సొంత పార్టీ నేతలపై విమర్శలు, ఆరోపణలు, అస్త్రాలు సంధించడం కొందరికి పరిపాటిగా మారిపోయింది. క్రమశిక్షణ అనేది ఏనాడో కాంగ్రెస్‌వాదులు మరిచిపోయారు. ముఠాలు, గ్రూపులు, వర్గాలు పెంచుకుంటూ పార్టీ భవిష్యత్ గూర్చి పట్టించుకోకుండా ఒకరికొకరు విమర్శించుకోవడంలోనే పుణ్యకాలం గడిపేస్తున్నారు. కొందరైతే తాము ఎలాగూ ఎదగలేరు, ఎదిగేవారిని ఎదగనివ్వరు. ఎండ్రికిచ్చల సంస్కృతి నుండి బయటపడలేకపోతున్నారు. దీనికి ఢిల్లీ నేతలు వ్యవహరిస్తున్న తీరు ఏమాత్రం తీసిపోవడం లేదు. గ్రూపులను, ముఠాలను ప్రోత్సహించడంలో అధిష్ఠానవర్గం తనవంతు పాత్ర యధావిధిగా పోషిస్తూనే ఉన్నది. ఏదీ చెప్పరు, ఏమీ చేయరు, రాష్ట్రంలోనివారిని మనశ్శాంతిగా బతకనివ్వరు. అందరిని టెన్షన్‌లో పెట్టి ఎవరి ఊహలకు వారిని వదిలిపెట్టడం అధిష్ఠానవర్గానికి అలవాటుగా మారిపోయింది. లేకుంటేమిటి తెలంగాణకు సంబంధించి మునుగోడు ఉప ఎన్నికలు సెమిఫైనల్స్‌గా తీసుకొని అటు టిఆర్ఎస్, ఇటు బిజెపి సర్వశక్తులొడ్డుతున్నాయి. ఇప్పటికే అనేకమంది కిందిస్థాయి నేతలను తమవైపు తిప్పుకునేందుకు ఎవరికివారు ఎత్తులు, పైఎత్తులు వేస్తూనే ఉన్నారు. లక్షలాది రూపాయలు ఎరవేస్తున్నారు. శనివారం టిఆర్ఎస్ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు భారీ బహిరంగ సభలో ప్రసంగించబోతున్నారు. ఇక బిజెపికూడా ఈ ఎన్నికలను ప్రతిష్టాకరంగా తీసుకున్నది. ఆదివారం భారీ బహిరంగసభను ఏర్పాటు చేశారు. ఆ సభకు కేంద్ర హోంమంత్రి, బిజెపి కీలకనేత అమిత్‌షా స్వయంగా వస్తున్నారు. ఇతర పార్టీల్లోని నేతలను ఆకర్షించేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు. ఆ రెండు పార్టీలు ప్రతిష్టాకరంగా తీసుకొని ప్రయత్నాలు చేస్తుంటే కాంగ్రెస్ పార్టీలో ఒకరిపైఒకరు అసమ్మతులు, ఆరోపణలు చేసుకుంటూ కాలం గడుపుతుండడం దురదృష్టకరం. వాస్తవంగా చూస్తే మునుగోడు కాంగ్రెస్‌కు కంచుకోట. ప్రస్తుతం ఆ సీటు కాంగ్రెస్‌దే. కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన రాజగోపాల్‌రెడ్డి శాసన సభ్యత్వానికి, కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఆదివారం అమిత్‌షా సమక్షంలో ఆయన బిజెపిలో చేరబోతున్నారు. ఏరకంగా చూసినా ఇది కాంగ్రెస్ సీటే. కానీ తమ సీటును దక్కించుకొనేందుకు కాంగ్రెస్ నేతలందరూ సమైక్యంగా, త్రికరణశుద్ధిగా ప్రయత్నం చేయడంలేదు. పైగా అంతర్గతపోరులో సతమతమవుతున్నారు. రేవంత్‌రెడ్డి పార్టీ పగ్గాలు చేపట్టిన తర్వాత ఆశించిన మేరకు కాకపోయినా యువతలో కొంత మార్పు వచ్చిందని చెప్పొచ్చు.కొన్ని ప్రాంతాల్లో, కొన్నివర్గాల్లో నూతనోత్సాహాన్ని తీసుకువచ్చారు. ముఖ్యంగా ఆయన ఉపన్యాసాల పట్ల యువత కొంతమేరకు ఆకర్షితులవుతున్నది. కానీ ఎందుకో ఆయన మాటల్లో తొందరపడుతున్నారు. ఆలోచనారహితంగా మాట్లాడుతున్నారేమోననిపిస్తున్నది.ఇటీవల రెడ్డి కులసంఘం సమావేశంలో మాట్లాడుతూ చేసిన వ్యాఖ్యలు తీవ్ర విమర్శలకు తావిచ్చాయి. ఆయన ఏ ఉద్దేశ్యంతో చేశారోకానీ అవి పార్టీకి నష్టం తెచ్చేవిగా పరిణమించాయి. కాలుజారితే వెనక్కి తీసుకోవచ్చు, మాట జారితే మాత్రం చేయగల్గింది ఏమీఉండదు.దీన్ని సరిదిద్దుకోవడానికి ఎంత కష్టపడాల్సి వస్తుందో అనుభవం మీదకానీ ఆయనకు తెలిసిరాదు.

ఒక్క మాట

అలాగే రెండు,మూడు సందర్భాల్లో కొందరి నాయకులనుఉద్దేశించి ఆయన అనాలోచితంగా చేసినవ్యాఖ్యలు వివాదాస్పదంఅయ్యాయి. ఆయన్ను చూసి అదే దూకుడుతో కొందరు నేతలు మాట్లాడుతున్నారు. దీంతో పార్టీలోని సీనియర్ నాయకులకు దూరమవుతున్నారు. నాయకత్వం అంటే తాను నడవడమే కాదు అందరిని కలుపుకొని సమన్వయపరచుకొంటూ నడిపించాలి. ఆ లోపం కన్పిస్తున్నది.ఇలా మాటలతో, లేక ఇతరకారణాలతో అలిగి అటకెక్కిన వారిని బుజ్జగించి, బతిమాలి, భంగపడి క్షమాపణలు చెప్పుకోవడంలోనే రేవంత్‌రెడ్డి చిక్కిశల్యమైపోతున్నాడు. అలుగుటయే ఎరుగని అజాతశత్రువైన, నిఖార్సైన కాంగ్రెసు నాయకుడు మర్రి శశిధర్‌రెడ్డి కూడా పత్రికల ముందుకువచ్చి రేవంత్‌రెడ్డిపై విమర్శనాస్త్రాలు సంధించారు.ఇక హస్తిన పెద్దల చెవుల్లో ఇండ్లు కట్టుకొని చెప్పే వారు ఎలాగూ ఉండనే ఉన్నారు. ప్రత్యర్థుల విమర్శలను ఎదుర్కొనక తప్పదు.కానీ సొంతపార్టీవారే ఆయనపై తీవ్ర ఆరోపణలుచేస్తే ఇతర పార్టీలకు ఎంత అలుసుగా ఉంటుందో ఆలోచించడం లేదు. కానీ ఆయనతోపాటు పార్టీకి ఎంత దెబ్బతగులుతుందో కాంగ్రెస్ పార్టీపేరుతో పదవులు అనుభవించిన వారు విస్మరించడం బాధాకరం. పార్టీ అంతరంగిక విషయాలు అంతరంగికంగానే పరిష్కరించుకోవాలి. కాంగ్రెస్ నాయకులు పరస్పరం విమర్శించుకోవడం, కార్యకర్తలను నిర్వీర్యం చేయడం పార్టీని మరింత బలహీనపరుస్తుందనేది నిర్వివాదం. అయితే నూటముప్పైఏళ్ల సుదీర్ఘచరిత్ర కలిగిన కాంగ్రెస్ లాంటి పెద్దపార్టీలో ఇలాంటివి జరగడం సహజమేనని పెద్దలు సమర్థించుకుంటుంటారు. కానీ ప్రజల్లో చాలాచైతన్యం వచ్చిందనే విషయం ఈ పెద్దలు విస్మరిస్తున్నారు. ఎలక్ట్రానిక్, సోషల్ మీడియాలు క్షణాల మీద ప్రజలకు సమాచారాన్ని అందచేస్తున్నాయి. ఇలాంటి నాయకుల ప్రవర్తన ముఖ్యంగా యువకుల్లో బాగా ప్రభావం చూపుతున్నది. కొత్తగా పార్టీల్లో ఉన్నయువతరం కూడా ఇదేబాటలో పయనించేందుకు ప్రయత్నించడం బాధాకరం. రాజకీయాల్లో కప్పదాట్లు అదుపుతప్పిపోతున్నాయి.అభివృద్ధికోసమనో, ప్రజలకు మరింతసేవ అందించేందుకనో పార్టీ మారుతున్నట్టు పైకి ఎన్నిచెప్పినా పదవుల వ్యామోహంతోనో డబ్బుల మూటలకో, స్వలాభాలకే పార్టీలు మారుతున్నారనేది అందరికి తెలిసిందే. కాంగ్రెసు పార్టీకి సంబంధించినంతవరకు ఈ జాడ్యం ఎక్కువగా ఉంది. కష్టం కల్గినప్పుడు పోవచ్చు, ఇష్టం కల్గినప్పుడు రావచ్చు అనేది కాంగ్రెస్‌నేతలకు బాగా ఒంటబట్టింది.మరికొందరైతే ప్రత్యర్థి పార్టీలతో లోపాయికారి ఒప్పందం చేసుకొంటున్నారనే ఆరోపణలు కూడా విన్పిస్తున్నాయి. ఇవన్నీ ప్రజలకు తెలియనివి కావు. అందుకే తమ ఓట్లతో గెలిచి అమ్ముడుపోయే నాయకులకు ఓట్లు వేసేకంటే అదేదో ఆ ప్రత్యర్థి పార్టీ అభ్యర్థికే ఓటు వేస్తే సరిపోతుందనే అభిప్రాయం ఇటీవల ప్రజల్లో బలపడిపోతున్నది.కాంగ్రెస్‌పార్టీ నేటికీ సజీవంగాఉందంటే ఆనాడు స్వాతంత్ర్యసమరంలో పెద్దలుచేసిన త్యాగమే. ఆ తర్వాత ఇందిరాగాంధీ, పేదప్రజల అభ్యున్నతికోసం చేపట్టిన సంస్కరణలు నేటికీ కాంగ్రెస్‌కు కొన్నివర్గాల మనస్సుల్లో స్థానం సంపాదించి పెట్టాయి.కానీ ఆ వర్గాలు కూడా క్రమేపీ దూరమవుతున్నవిషయం ఇటీవల జరిగిన,జరుగుతున్న ఎన్నికలు చెప్పకనే చెబుతున్నాయి. పార్టీ బలహీనమవుతున్నా పట్టించుకోవడం లేదు. అందరూ చేసినట్లే మేమూ చేస్తాం. అందరికి ఎలా జరిగితే మాకు అలానే ఉంటుంది. 'ఏడ్చేదానికి మొగుడొస్తే నాకు మొగు డొస్తాడని' అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు.ఇప్పటికైనా కాంగ్రెస్ పెద్దలు వాస్తవ పరిస్థితిని గ్రహించాలి. వారందరిని హృదయాలు పరిశుభ్రం చేసుకొని త్రికరణశుద్ధిగా ఏకంకావాలని కోరుకోవడం లేదు. మనసులో ఎలాఉన్నా కనీసం బహిరంగంగా తామంతా ఒక్కటే అన్నట్లుగా వ్యవహరించాలి. ప్రజలకు కావాల్సింది కంటికి కనపడని అంతరంగిక భావాలు కాదు.కంటిముందు కనపడే దృశ్యం. సమైక్యంగా ఉన్నాలేకపోయినా ఐక్యంగా ఉన్నట్లు కన్పించే ప్రయత్నం చేస్తారని, చేయాలని కాంగ్రెస్ అభిమానులు ఆశిస్తున్నారు. ●

# తైవాన్‌కు మద్దతు పలుకుతున్న అమెరికా

కనుమ ఎల్లారెడ్డి

ఆగ్నేయ ఆసియాలో తైవాన్ స్వతంత్ర దేశమే అయినా అది మా ప్రాంతమేనని చైనా వాదిస్తోంది. తైవాన్ మళ్లీ తమలో కలుపుకోవాలని చైనా ఉవ్విళ్లూరుతుంది. అయితే తైవాన్ వాసులు చైనాలో కలవడానికి ఇష్టపడటం లేదు. అక్కడ పౌరులు తాము తైవాన్‌లోనే ఉంటాం అని చెప్పడం చైనాకు మంట కలిగిస్తోంది. ఈదిశలో అది అమెరికా సహాయం కోరింది. అమెరికా, తైవాన్‌కు అన్ని విధాలా సహాయసహకారాలు అందిస్తామనిహామీ ఇచ్చింది. అందునిమిత్తం అమెరికా ప్రతినిధుల స్పీకర్ నాన్సీ తైవాన్‌లో పర్యటించారు. తైవాన్‌లో అమెరికా స్పీకర్ పర్యటన రద్దు చేసుకోవాల్సిందే అని చైనా ప్రకటించినా అమెరికా అది లెక్కచేయలేదు. ప్రస్తుతం ఇదే రెండు దేశాల మధ్య ఆజ్యం పోస్తోంది. తైవాన్‌కు అమెరికా మద్దతు పూర్తిగా ఉంది. చైనా ఏమాత్రం దాడి చేసినా తిప్పికొట్టగలుగుతాం అని తైవాన్ ప్రకటించడం అమెరికా భరోసాతోనే. అమెరికా అండ తైవాన్‌కు ఎప్పుడూ ఉంటుంది. అది తెలిసే చైనా, తైవాన్ చుట్టూ తన సేనలను మోహరించడం కేవలం తైవాన్‌ను భయభ్రాంతులకు గురి చేయడమే తప్పా మరేమి కాదు. తైవాన్ ఆ విధంగా భయపెడితే అదిదారి కొస్తుందని చైనా తలచినట్లు ఉంది. దానికి తైవాన్ ఏమాత్రం వెరవలేదు. పైగా ధీటుగా ఎదుర్కొంటామని చైనాకు జవాబు ఇచ్చింది. ప్రస్తుతం తైవాన్‌లో పరిస్థితులు ఉద్రిక్తంగా ఉన్నా తైవాన్ వాసులు అక్కడి ప్రభుత్వం అమెరికా అండతో ధైర్యంగా తమ కార్యకలాపాలు చేసుకుంటున్నారు. ఇదే చైనాకు కంటగింపు అయింది. ఒకవేళ చైనా, అమెరికా యుద్ధం వస్తే తీవ్రంగా నష్టపోయేది చైనాయే. అందుకే అదివెనుకంజ వేస్తోంది. చైనా కేవలం అగ్రరాజ్యాన్ని భయపెట్టడం తప్పా మరేమి చేయలేదు. అమెరికాతో యుద్ధం చేసే శక్తి చైనాకు లేదు. అత్యంత ఆధునిక అణ్వస్త్రాలు, క్షిపణులు అమెరికాకు తప్పా మరే దేశానికి లేవు. అందుకే చైనా ఆలోచనలో పడింది. ఈ నేపథ్యంలో దక్షిణ ఆసియాలో శ్రీలంకలోని హాంబన్‌టొటో నౌకాశ్రయంలో చైనాకు



చెందిన నౌక యువాన్ వాంగ్-5నౌక శ్రీలంక సహకారంతో అక్కడ తిష్టవేసింది. మొదట్లో శ్రీలంక చైనా నౌకకు ఆతిథ్యం ఇవ్వలేనని స్పష్టం చేసినా ప్రస్తుత శ్రీలంక ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ఒప్పుకోక తప్పలేదు.మీరు మాకు సహకరిస్తే మీ దేశానికి భారీ రుణసహాయం ఇస్తామని చైనా ఎరచూపింది. పైగా మా నౌక దేశ భద్రతకు ముప్పుకాదు అని పరోక్షంగా భారత్,అమెరికాకు చెప్పినట్లయింది. దక్షిణ ఆసియాలో ముందు దెబ్బతీయాలంటే భారత్‌ను కట్టడి చేయాలనే లక్ష్యంతోనే అది శ్రీలంక నౌకాశ్రయంలో చేరింది. దీనికి భారత్ ఏమాత్రం కలవరపడలేదు.పరిస్థితి ఆచితూచి తన అడుగు వేయాలని ఆలోచిస్తోంది. శ్రీలంక, చైనా దేశాలు సముద్ర పరిశోధనలో సహకరించుకుంటాయని పేర్కొన్నారు. దానికి శ్రీలంక సమ్మతించింది. ఈ నౌక హంబన టొటో చేరుకోగానే శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమ్‌సింగేతోపాటు దాదాపు పదిపార్టీల అధ్యక్షులు పాల్గొనటం విశేషం.ఈ సందర్భంగా రెండు దేశాలుతమ జాతీయ గీతాలు ఆలపించడం, నృత్యప్రదర్శనలు జరిపినట్లు వెల్లడించారు. యువాన్ వాంగ్ నౌకలో వివిధ దేశాల భద్రతకు సంబంధించిన అన్ని విషయాలు పసిగట్టగలవని, అది ఎందుకు శ్రీలంక తీరానికి వచ్చిందో, ఏ అవసర నిమిత్తం వచ్చిందో లేక భారత్ తైవాన్ దేశాలను భయభ్రాంతులకు గురి చేయడానికి వచ్చిందో, లేక యువాన్ వాంగ్‌నౌక శ్రీలంకకు ఏవిధమైన సహాయసహకారాలు అందిస్తుందో ఇక కొద్దిరోజులలో తెలుస్తుంది. అయితే చైనా నౌక ప్రస్తుతం చమురు నింపుకోవడం, ఇతర అవసరాలు తీర్చుకోవడానికి కొంత సమయం పడుతుందని వెల్లడించింది. అమెరికా మాత్రం ఈ నౌకవల్ల ఏభయం లేదని, భారత్, తైవాన్‌లకు అభయమిచ్చింది.తైవాన్ పార్లమెంట్‌లో యువాన్‌లో కూడా ఈనౌక పట్ల చర్చలు మొదలయ్యాయి. ఇక అన్నింటికీ తైవాన్‌కు అమెరికా అండనే పెద్దభద్రత అని పరిశీలకులు వ్యాఖ్యనం.ఎట్టిపరిస్థితుల్లోను తైవాన్‌ను చైనా ఆక్రమించుకోలేదని, ముఖ్యంగా అక్కడి పౌరులు సుముఖంగా లేరని అమెరికా చెబుతోంది. దీనికితోడు తైవాన్ వాసులు కూడా చైనా చర్యల పట్ల విముఖత చూపడం, దానికి అమెరికా అండగా నిలబడటం చైనా జీర్ణించుకోలేకపోతోంది. ●

# ప్రపంచాన్ని వెంటాడుతున్న ఆకలి సమస్య

పి.రావు

తాజాగా ఐక్యరాజ్యసమితి అనుబంధ సంస్థ ఫుడ్అండ్ అగ్రికల్చర్ విడుదల చేసిన నివేదిక ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా 230 కోట్ల మంది ఆహార భద్రత సంక్షోభంలో కూరుకుపోయారు అని, సుమారు ప్రతీరోజు 100 కోట్ల మంది ఆహారం లేక ఆకలికేకలు వేస్తూ అలమటిస్తున్నట్లు నివేదిక పేర్కొంది. 2015లో ఐక్యరాజ్యసమితి చేసిన తీర్మానం ప్రకారం, సుస్థిర అభివృద్ధి లక్ష్యాల్లో భాగంగా ప్రపంచ జనాభా అందరికీ 2030 నాటికి ఆహారం అందివ్వాలి. అయితే ప్రపంచాన్ని 2019 నుంచి నేటివరకూ పట్టిపీడిస్తున్న కరోనావలన, సంపూర్ణ ఆహారం,పోషకాహారం అందరికీ అందుబాటులోకి తేవాలి అన్న లక్ష్యం అటకెక్కింది. మొత్తం ప్రపంచ దేశాల లక్ష్యాలు, ఆర్థిక, ఆరోగ్య, విద్యావ్యవస్థల తీరుతెన్నులు తలకిందులు చేసింది. అన్నిరంగాలు కుదేలై, నేటికీ కోలుకోని పరిస్థితి నెలకొంది. ఇక భారతదేశంలో నేటికీ 23కోట్ల మంది ఆకలితో అలమటిస్తున్నారు. భారత్‌లో 71 శాతం జనాభా అనగా 90కోట్ల మంది పోషకాహారం తీసుకోలేని పరిస్థితి నెలకొని ఉంది. దీనికి ప్రధాన కారణం పేదరికం, నిరుద్యోగం. దీనికితోడు గత మూడు సంవత్సరాలుగా వెంటాడుతున్న కరోనా వైరస్. కరోనా కాలంలో లాక్‌డౌన్ ప్రకటించడంతో దేశంలో ఉన్న వివిధ పరిశ్రమలు మూతపడ్డాయి. దాంతో అనేక చోట్ల పనిచేస్తున్న లక్షలాదివలస కార్మికులు జీవితాలు దుర్భరం అయ్యాయి. ఉద్యోగ ఉపాధి అవకాశాలు కోల్పోయి కనీస అవసరాలు తీర్చుకోలేని పరిస్థితి ఏర్పడింది. నేటికీ ఈ పరిస్థితులు చక్కబడలేదు. దీంతో పేదరికం మరింతగా పెరిగింది. తినడానికి తిండి లేని పరిస్థితిలో అనేక కోట్లమంది నెట్టివేయబడ్డారు. కేంద్ర ప్రభుత్వం ఉచిత ఆహార ధాన్యాలు సరఫరా చేయడం వలన అనేక రాష్ట్రాలు సంక్షేమపథకాలు, రాయితీలు,పెన్షన్‌లు మంజూరు చేయడం వలన మరణాల రేటు తగ్గింది అని చెప్పొచ్చు. కానీ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కోల్పోవడం వలన ఆహార సమస్య, పోషకాహారం లోపం మాత్రం వెంటాడుతుంది. ప్రపంచవ్యాప్తంగా సంభవిస్తున్న వాతావరణ మార్పులు,ఇటీవల జరుగుతున్న రష్యా, ఉక్రెయిన్ యుద్ధంతో ఆహార ధాన్యాల సరఫరా చైన్ తెగిపోవడంతో ఆహార సమస్యలు మరింత క్షీణించడంతో ప్రపంచ జనాభా ఆకలితో అల్లాడిపోతున్నారు. ఆహార ధాన్యాలు, వివిధ రకాల వస్తువులు సరుకులుఎగుమతుల్లో సమస్యలు ఏర్పడినాయి. పూర్తి స్థాయిలో నేటికీ అనేక పరిశ్రమలు పనిచేయడం లేదు. ఉత్పత్తి రంగాలు కుదేలై,ఉద్యోగ, ఉపాధి లేక అనేక మంది వలసబాట పడుతున్నారు. ఆదాయాలు క్షీణించడం మొదలైంది. అనారోగ్యం పాలవుతున్నారు. ముఖ్యంగా మహిళలు బాలికలు, గర్భిణీ స్త్రీలు,



బాలింతలు పోషకాహారం లోపంతోపాటు రక్తహీనత ఎక్కువగా ఉంటుంది. దీంతో శిశుమరణాలు సంభవిస్తున్నాయి. అనారోగ్యాలు వెంటాడుతున్నాయి. ప్రపంచంలో ప్రతీ ముగ్గురులో ఒకరు పోషకాహారం లేనివారుగా ఉన్నారు అని 'ఫుడ్ అండ్అగ్రికల్చర్ సంస్థ' తెలిపింది. చమురు ధరలు పెరగడం వల్ల నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. దీంతో ప్రజలు ఏమీ కొనలేని పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ఒకవైపు ఆర్థిక సంక్షోభం మరొకపక్క వాతావరణ మార్పుల వలన సమస్త ప్రపంచ మానవాళి చరిత్రలో ఎన్నడూ చూడని విపత్కర పరిస్థితుల్లో చిక్కుకుంది. రోదసిలో విహారం చేస్తున్న దేశాల్లో అనగా అభివృద్ధి చెందిన దేశాలు కూడా ఆహార సమస్యలు, ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, అనారోగ్యంతో బాధపడుతున్నాయి. కరోనా వైరస్ వివిధ వేరియంట్లు, మంకీఫాక్స్, వైరల్ ఫీవర్స్, అనేక రకాల అసమతౌల్యాలతో ప్రపంచ దేశాలు బాధపడుతున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో 2030 నాటికి అందరికీ ఆహారం అనే లక్ష్యం ఎండమావే అనే భావన అందరిలో కలుగుతుంది. అదే సమయంలో ప్రపంచ జనాభా కూడా తగ్గుముఖం పడుతుంది. ముఖ్యంగా రష్యా, చైనా వంటి దేశాల్లో ఈ మార్పు ప్రస్ఫుటంగా కనపడుతుంది. అందుచేతనే ఇటీవల రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ 10 మందికిపైగా జన్మనిచ్చే తల్లులకు భారత కరెన్సీలో 13 లక్షల రూపాయల బహుమతి, మదర్ హీరోయిన్ బిరుదు ప్రదానం చేస్తామని తెలిపారు. ముఖ్యంగా ఆహార సంక్షోభం, ఆకలికేకలు తరిమికొట్టడానికి పోషకాహారం అందరికీ అందించడం కోసం ప్రపంచ దేశాలు అన్నీ ఒకరికి ఒకరు మానవతా దృక్పథంతో సహకరించుకోవాలి. వ్యవసాయరంగం అభివృద్ధికి కృషి చేయాలి. రైతులకు రాయితీలు, మౌలిక సదుపాయాలు, రుణాల మంజూరు చేయాలి. కనీస మద్దతు ధర అన్ని పంటలకు ప్రకటించాలి. నకిలీ విత్తనాలు ఎరువుల పట్ల నిఘా ఉంచాలి. రైతులకు సబ్సిడీలు ఇచ్చి, పంటబీమా అమలు చేయాలి. స్టోరేజ్‌హౌస్, శీతల గిడ్డంగులు అవసరం మేరకు అందుబాటులోకి తేవాలి. రైతులు కూడా ఆహార ధాన్యాలు పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలి. లాభాలు వచ్చే వాణిజ్య పంటల సాగుకు తక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి. ఈ విషయంలో ప్రభుత్వాలు రైతులకు తగిన సహాయం చేయాలి. లాభాల బాటలో రైతులు ఉండేటట్లు చూడాలి.మనలాంటి దేశంలో కౌలురైతులకు అన్ని రకాల సహాయ సహకారాలు ప్రభుత్వాలు అందివ్వాలి. కార్పొరేట్ పెద్దల కోసం కాకుండా, కర్షకులు, కార్మికుల శ్రేయస్సుకోసం ప్రభుత్వాలు పని చేయాలి. ప్రతీ దేశం తమతమ దేశంలో ప్రతీపౌరుడికి మూడు పూటలా తిండి, మంచినీరు, విద్యవైద్యం, కనీస అవసరాలు లభించేటట్లు, ఉపాధి అవకాశాలు కల్పించాలి. ప్రభుత్వాల పాలన ప్రజాస్వామ్య విధంగా, పౌరులు అందరికీ అన్ని వసతులు అందే విధంగా ఉండాలి. అప్పుడు మాత్రమే నిజమైన అభివృద్ధి చెందిన దేశాలుగా ప్రపంచవ్యాప్తంగా మన్ననలను పొందుతాయి. అదే సమయంలో మనలను వెంటాడుతున్న ఆహార, పోషకాహార సమస్యలకు చెల్లుచీటి ఇచ్చినవారు అవుతారు. ఇదే వాస్తవ అభివృద్ధి అని అందరూ గ్రహించాలి. ●

20-08Pg5exHMNWJQETCAK:Layout 1 8/20/22 12:48 AM Page 1



### అదుపు తప్పిన ల్యాండింగ్

# గాల్లోనే విమానాలు ఢీ



**వాషింగ్టన్, ఆగస్టు 19:** అమెరికాలో విమాన ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో పలువురు ప్రయాణికులు దుర్మరణం పాలయ్యారు. మృతుల సంఖ్య అధికారికంగా తెలియరావట్లేదు. ముగ్గురు మరణించినట్లు అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్, ట్రాన్స్‌పోర్టేషన్ సేఫ్టీ బోర్డ్ అధికారులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. సహాయక చర్యలు చేపట్టారు. రెండు తేలికపాటి విమానాలు భూమికి 200 మీటర్ల ఎత్తులో గాల్లోనే ఢీ కొట్టుకోవడంతో ఈ ప్రమాదం సంభవించింది. పసిఫిక్ టైమ్ జోన్ ప్రకారం కాలిఫోర్నియాలోని వాట్సన్‌విల్లే మున్సిపల్ ఎయిర్‌పోర్ట్‌లో ల్యాండింగ్ చేయడానికి ప్రయత్నించిన సమయంలో ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. ఈ రెండు కూడా సెస్నా రకానికి చెందినవి. ఒకటి సింగిల్ ఇంజిన్, మరొకటి డబుల్ ఇంజిన్‌తో నడిచేవి. ప్రమాద సమయంలో సెస్నా 152లో ఇద్దరు. సెస్నా 340 ఎయిర్‌క్రాఫ్ట్‌లో నలుగురు ప్రయాణికులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. దాదాపుగా ఒకే సమయానికి పైలెట్లేట్ల ల్యాండింగ్ కోసం ప్రయత్నించడం వల్ల ఈ ప్రమాదం సంభవించి ఉండొచ్చని నేషనల్ ట్రాన్స్‌పోర్టేషన్ సేఫ్టీ బోర్డ్ అధికారులు అంచనా వేశారు. అనుకున్న విధంగా వాటిని ల్యాండ్ చేయకపోవడం, వేగాన్ని అంచనా వేయడంతో విఫలం కావడం ప్రమాదానికి దారి తీసి ఉంటాయని పేర్కొంటున్నారు.

ప్రమాదం తీవ్రతకు ఒక తేలికపాటి విమానం ఎయిర్‌పోర్ట్‌కు దూరంగా కుప్పకూలింది. మరొకటి విమానాశ్రయంలోని హ్యాంగర్ వద్ద ధ్వంసమైంది. పెద్ద శబ్ధంతో విమానాలు ఢీ కొట్టుకున్నాయని వాట్సన్‌విల్లే ఎయిర్‌పోర్ట్ అధికారులు పేర్కొన్నారు.

దట్టమైన పొగ వెలువడిందని, శకలాలు విసిరేసినట్లుగా చెల్లాచెదురుగా పడ్డాయని చెప్పారు. అందులో ప్రయాణించిన వారెవ్వరూ జీవించి ఉండే అవకాశం లేదని వివరించారు.

# బిజెపి ఇరికిస్తుంది జాగ్రత్త

## మంత్రులకు మమత కీలక ఆదేశాలు



**కోల్‌కతా, ఆగస్టు 19:** జాగ్రత్తగా ఉండండి..స్టింగ్ ఆపరేషన్ నిర్వహిస్తారంటూ తన కేబినెట్ మంత్రులను హెచ్చరించారు బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ తర్వాత జరిగిన తొలి సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశారు. బిజెపి ఏజెన్సీలు ఇప్పుడు చాలా కష్టపడి పనిచేస్తున్నాయి. వారు మన ప్రతి కదలికను గమనిస్తున్నాయి. బిజెపి ట్రాప్ చేయాలని చేస్తోంది. చాలా చాలా జాగ్రత్తగా ఉండండి అంటూ హెచ్చరించారు. కేంద్ర దర్యాప్తు సంస్థలచే నిశితంగా పర్యవేక్షిస్తున్నారని, తన ప్రభుత్వ ప్రతినిధులుగా క్లీన్ ఇమేజ్‌తో ఉండాలన్నారు. ప్రజా జీవితంలో ఉండే మీకు క్లీన్ ఇమేజ్ ప్రాముఖ్యత గురించి చెప్పాల్సిన అవసరం లేదు. అయినా ఇది అత్యవసరం అఐంటూ పలు సూచనలు చేశారు. ఫైల్‌ను క్షుణ్ణంగా చదవకుండా ఎవరూ ఎక్కడా సంతకం చేయవద్దని ముఖ్యమంత్రి ఆదేశించారు. సాదా తెల్లకాగితంపై వ్రాసిన ఏదీ సంతకంచేయరాదు. సంతకం పైన, కింద వేరే ఏదైనా రాయగలిగే స్థలం లేకుండా జాగ్రత్త వహించాలి. అదే సమయంలో మంత్రుల కార్లలో ఎరుపు, నీలం రంగు లైట్లను నిషేధించిన విషయాన్ని కూడా ముఖ్యమంత్రి గుర్తుచేశారు. ఆమె సూచనల మేరకు కోల్‌కతాలో ఏ మంత్రి పోలీసు-పైలట్‌ను తీసుకెళ్లకూడదు. జిల్లా మంత్రులు హైవే మీదుగా వచ్చిన తర్వాత కోల్‌కతాలోకి ప్రవేశించే ముందు పైలట్‌ను వదిలివేయాలి. అదేవిధంగా కోల్‌కతా మంత్రులుగా ఉన్నవారు కోల్‌కతా సరిహద్దు దాటే ముందు పైలట్‌ను తీసుకెళ్లొద్దని సూచించారు.

### లక్షల్లోనే పెరుగుతున్న

# కొత్త కేసులు

## ప్రపంచదేశాల్లో 59.92 కోట్లమందికి కరోనా

### 64.67 లక్షలకు పెరిగిన మృతులు

**జెనీవా, ఆగస్టు 19:** ప్రపంచదేశాల్లో కరోనా మళ్లీ ఉధృతమవుతోంది. రోజురోజుకూ లక్షల్లోనే కొత్తకేసులునమోదవుతున్నాయి. గడచిన ఒక్కరోజులోనే 5.37 లక్షల కేసులునమోదు అయ్యాయి. ప్రతి పదిలక్షల జనాభాలో 76,875 మందికి వైరస్ సోకుతుంటే 830 మంది చనిపోతున్నారు. ప్రపంచదేశాల్లో శుక్రవారం నాటికి మొత్తం 59.92 కోట్లమందికి కరోనాసోకి 64.67 లక్షలమంది చనిపోయారు. మరో 44,143 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలపరంగా 57.32 కోట్లకేసులు రికవరీ కాగా మరో 1.95కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 2.19 కోట్లమందికి కరోనాసోకితే వారిలో 18.94 లక్షలమంది చనిపోయారు. మరో 9427 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 21.23కోట్లకుపైగా నమోదుకాగా మరో 53.59 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.30 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.16 లక్షలమంది చనిపోయారు. మరో 9845 మందిపరిస్థితి విషమంగా ఉంది.



# తండ్రి మరణంతో సైన్యంలో చేరలేకపోయా..

## రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

**ఇంఫాల్, ఆగస్టు 19:** సైన్యంలో చేరి దేశ సేవ చేయాలని తాను చిన్ననాటి నుంచి కలలు కన్నానని, అయితే కుటుంబ పరిస్థితుల కారణంగా చేరలేకపోయానని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఈశాన్య రాష్ట్రం మణిపుర్‌లో పర్యటిస్తోన్న ఆయన అక్కడి ఇన్‌స్పెక్టర్ జనరల్ అస్సాం రైఫిల్స్ (సౌత్) ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అస్సాం రైఫిల్స్, రెడ్ షీల్డ్ డివిజన్ బృందాలను ఉద్దేశిస్తూ ప్రసంగించిన ఆయన తన వ్యక్తిగత విషయాలను పంచుకున్నారు. ‘ నా జీవితంలో జరిగిన ఓ సంఘటనను మీతో పంచుకోవాలనుకుంటున్నా, నాకు చిన్ననాటి నుంచి ఆర్మీలో చేరాలనే కోరిక ఉండేది. అందుకు సన్నద్ధమయ్యాను కూడా. ఒకసారి షార్ట్ సర్వీస్ కమిషన్ పరీక్షకు దరఖాస్తు చేసుకుని రాత పరీక్షకు మాజరయ్యా. అయితే కుటుంబంలో ఎదురైన అనుకోని పరిస్థితులు, నా తండ్రి మరణంతో నేను సైన్యంలో చేరలేకపోయా’ అని రాజ్‌నాథ్ నాటి సంగతులను గుర్తుచేసుకుంటూ ఒకింత భావోద్వేగానికి గురయ్యారు. ఆర్మీ యూనిఫామ్‌కు ఒక ఛరిష్మా ఉంటుందని ఆయన అన్నారు. సైనిక దుస్తులను చిన్న పిల్లవాడికి ఇచ్చినా అతడి వ్యక్తిత్వంలో దేశభక్తితో కూడిన మార్పు కనిపిస్తుందన్నారు. ఈ సందర్భంగా సైనికుల శౌర్యపరాక్రమాలను రాజ్‌నాథ్ కొనియాడారు.‘ నేను ఎక్కడికి వెళ్లినా కచ్చితంగా అక్కడి జవాన్లను కలుస్తాను. దేశ రక్షణ కోసం ప్రాణాలకు తెగించి పోరాడుతున్న మిమ్మల్ని కలవడం నాకు ఎంతో గర్వంగా ఉంటుంది. డాక్టర్లు, ఇంజినీర్లు, ఛార్టెడ్ అకౌంటెంట్లు దేశానికి ఓ మార్గంలో సేవ చేస్తున్నారు. కానీ మీరు నిర్వహించే బాధ్యతలు ఓ వృత్తికంటే, సేవకంటే కూడా ఎంతో ఎక్కువ అని నేను విశ్వసిస్తా’ అని కేంద్ర మంత్రి ప్రశంసించారు.

# యుపిలో స్కూలు ఫీజు కట్టలేదని చితకబాదిన టీచర్

## ఆసుపత్రిలో చికిత్సపొందుతూ విద్యార్థి మృతి

**లక్నో, ఆగస్టు 19:** గతంలో రాజస్థాన్ జలాలూర్‌లో జరిగినటువంటి సంఘటనే ఉత్తరప్రదేశ్‌లోనూ జరిగింది. ఉత్తరప్రదేశ్ శ్రావస్తి జిల్లాలో మూడో తరగతి చదువుతున్న విద్యార్థిని స్కూల్ ఫీజు కట్టలేదని తీవ్రంగా కొట్టాడు. గాయాలతో ఇంటికెళ్లిన విద్యార్థిని కుటుంబ సభ్యులు బహ్రెచ్‌లోని ఆసుపత్రిలో తరలించారు. తీవ్రంగా గాయపడిన బాలుడు చికిత్స పొందుతూ మరణించాడు. ఈ ఘటన శ్రావస్తి సిరిసియా పోలీస్‌స్టేషన్ పరిధిలోని పండిట్ బ్రాహ్మిన్ ఉచత్తమ్ మాధ్యమిక్ పాఠశాలలో జరిగినట్లు పోలీసులు చెప్పారు. బాధిత బాలుడు బ్రిజేష్ విశ్వకర్మ మామ పోలీసులకు ఫిర్యాదు చేసిన మేరకు శ్రావస్తి పోలీసు అధికారులు టీచర్‌పై ఐపిసి సెక్షన్ కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు. శ్రావస్తి సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అరవింద్ కె మౌర్య మాట్లాడుతూ మూడో తరగతి చదువుతున్న 13 ఏళ్ల బాలుడిని ఆగస్టు 8న స్కూల్ టీచర్ తీవ్రంగా కొట్టడంతో ఆగస్టు 17ని బహ్రైచ్ ఆసుపత్రిలో కన్నుమూసాడని తమకు ఫిర్యాదు అందడంతో కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. స్కూలు ఫీజు కట్టలేదని ఉపాధ్యాయుడు పిల్లవాడిని చితకబాదాడని కుటుంబ సభ్యులు చెప్పారన్నారు. స్కూలు టీచర్ అనుపమ్ పాఠక్ పిల్లవాడిని ఫీజు తేలేదని విచక్షణారహితంగా కొట్టడంతో దెబ్బలకు తట్టుకోలేక టీచర్‌ను దయచూపమని కోరినప్పటికీ వీపు మీద తీవ్రంగా కొట్టాడని దాంతో పిల్లవాడు స్పృహతప్పి పడిపోయాడరన్నారు. స్పృహలోకి వచ్చిన పిల్లవాడిని స్కూలు ప్రిన్సిపల్ కూడా కొట్టాడని విషయాన్నంతా పిల్లవాడు కుటుంబ సభ్యులకు చెప్పాడన్నారు. పిల్లవాడి పరిస్థితి చూసిన కుటుంబసభ్యులు మెడికల్ కాలేజీకి చెందిన బహ్రైచ్ ఆసుపత్రికి తరలించారని స్థానికులు చెప్పారు. తీవ్రగాయాలతో చావుబతుకుల మధ్య ఎనిమిది రోజులపాటు పోరాటం చేసిన బాలుడు చివరికి కన్నుమూసాడన్నారు. బాధిత బాలుడి సోదరుడు రాజేష్ విశ్వకర్మ మాట్లాడుతూ స్కూల్‌ఫీజు రూ.250 రూపాయలు ఆన్‌లైన్‌లో కట్టానని. కానీ స్కూలు టీచర్ అది చూసుకోకుండా తన సోదరుడిని కొట్టాడన్నారు. ఆయన కొట్టిన దెబ్బలకు ఒక చేయి విరిగిందని, శరీరంలోపలి భాగంలో రక్తస్రావం అయినందునే చనిపోయాడని ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరపాలని బాధిత విద్యార్థి కుటుంబంతోపాటు స్థానికులు భింగసిర్సియా మార్గ్ వద్ద ఆందోళన చేపట్టారు.

# పవర్‌గ్రిడ్ ఆపరేషన్స్ డైరెక్టర్‌గా రవీంద్రకుమార్ త్యాగి

**న్యూఢిల్లీ, ఆగస్టు 19:** కేంద్ర పవర్‌గ్రిడ్‌కార్పొరేషన్ ఆపరేషన్స్ డైరెక్టర్‌గా రవీంద్రకుమార్ త్యాగి బాద్యతలు స్వీకరించారు. 32 ఏళ్లపాటు పవర్‌ట్రాన్స్‌మిషన్ వ్యవస్థలో అనుభవం ఉనన త్యాగి 26 ఏళ్లపాటు ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ విభాగంలోనే పనిచేసారు. సబ్‌స్టేషన్లు, ట్రాన్స్‌మిషన్‌లైన్ల విభాగాల్లో అనేక ప్రభుత్వరంగ సంస్థల్లోని విద్యుత్ విభాగాల్లోనే పనిచేసారు. ఎన్‌టిపిసి, పవర్‌గ్రిడ్‌కార్పొరేషన్లలోకూడా కీలక హోదాల్లో పనిచేసారు. పవర్‌గ్రిడ్‌లోకూడా అనేక హోదాల్లోపనిచేసారు. అసెట్‌మేనేజ్‌మెంట్, ఇంజనీరింగ్, బిజినెస్ డెవలప్‌మెంట్, టెలికామ్,లోడ్ డిస్పాచ్&కమ్యూనికేషన్, ఎన్‌టామ్‌సి, భద్రత, డిఎంఎస్ విభాగాల్లో పనిచేసారు. అంతకుముందు ఆయన ఈశాన్యప్రాంతాల పవర్‌గ్రిడ్‌కు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గాపనిచేసారు. అసెట్‌మేనేజ్‌మెంట్, ప్రాజెక్టు అమలు, ఫైనాన్స్, కమర్షియల్, వివిధప్రాంతీయ హోదాల్లో పనిచేసారు. పంజాబ్ ఇంజనీరింగ్‌కళాశాలనుంచి ఎలక్ట్రికల్ ఇంజనీరుగా పట్టా అందుకున్న తర్వాత ఐఐటి ఢిల్లీనుంచి ఎనర్జీ స్టడీస్‌లో ఎంటెక్‌పూర్తిచేసారు. అమెరికాలోని పెన్సిల్వేనియా కార్నెగీ మెల్లన్ వర్సిటీ స్కాలర్‌గా కూడా గుర్తింపుపొందారు. మొత్తం 50కిపైగా ఆయన సాంకేతిక పరిశోధన పత్రాలను జాతీయ అంతర్జాతీయ సదస్సుల్లో ప్రవేశపెట్టారు. ఇటీవలే ఆయనకు 2022 సంవత్సరానికిగాను ప్రతిష్టాత్మక 1906 అవార్డు అందుకున్నారు. అంతర్జాతీయ ఎలక్ట్రోటెక్నికల్ కమిషన్‌కు ఆయన అందించిన సేవలకు తార్కాణంగా టిసి122లో ఆయన అల్ట్రా హై వోల్టేజి ఆల్టర్నేటింగ్ కరెంట్ ట్రాన్స్‌మిషన్ వ్యవస్థలపై పరిశోధనలునిర్వహించారు. అలాగే పారిస్ ప్రతిష్టాత్మక అవార్డు సిఐజిఆర్‌ని అందుకున్న అరుదైన వ్యక్తుల్లో త్యాగి కూడా ఉన్నారు. 2018 సంవత్సరంలో ట్రాన్స్‌మిషన్ వ్యవస్థలు సాంకేతికప్రమాణాలు పెంపొందించే కమిటీలో సభ్యుడిగాకూడా పనిచేసారు.




# ఒక్కరోజులో కరోనా కేసులు 15,754, మృతులు 47 మంది

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,43,14,618

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్ ఆగస్టు19:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశ వ్యాప్తంగా 15,754కేసులు నమోదయ్యాయి. 47మంది మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,43,14,618కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,36,85,535 మంది కోలుకోగా 1,01,830మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,27,253కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

# విచారణ అవమానంతోనే రాజీనామా..

**కోల్‌కతా, ఆగస్టు19:** బికినీ ధరించి ఇన్‌స్టాగ్రామ్‌లో ఫొటోలు పెట్టిన కారణంగా ఓ మహిళా ప్రొఫెసర్ ఉద్యోగం కోల్పోయిన వార్త ఈ మధ్యకాలంలో వైరల్ అయింది. గత అక్టోబర్‌లో జరిగిన ఆ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ క్రమంలో ప్రొఫెసర్‌గా వైదొలిగిన మహిళ మీడియా ముందు తన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాసంస్థ చేపట్టిన విచారణతో తానెంతో నలిగిపోయానంటూ వాపోయారు. గత అక్టోబర్‌లో విద్యాసంస్థ ‘ కంగారు కోర్టు’లో నిర్వహించిన విచారణ నాకు విరక్తి, భయాన్ని పుట్టించాయి. అవమానంతో చితికిపోయా. నా ఇన్‌స్టాగ్రాం చిత్రాలను ఉద్దేశించి తీవ్రంగా విమర్శించారు. నేను ఇన్‌స్టా ఖాతాలో ఎంపిక చేసిన కొంత మందికి వాటిని షేర్ చేశాను. వాటిపై నన్ను గంటపాటు విచారించారు. బలవంతంగా రాజీనామా చేసేలా ఒత్తిడి చేశారు అంటూ ఆవేదన చెందారు. కోల్‌కతాలోని ప్రముఖ సెయింట్ జేవియర్స్ యూనివర్సిటీలో బిఎ ఇంగ్లీష్‌లో పట్టాపొందిన ఆమె తర్వాత ఎంఎ పూర్తి చేశారు. 2020లో యూరోపియన్ యూనివర్సిటీలో డాక్టరేట్ పొందారు. తర్వాత తాను చదివిన జేవియర్స్ యూనివర్సిటీలోనే గత ఆగస్టులోనే అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఉద్యోగం పొందారు. ఈ ఉద్యోగంతో కరోనా వేళ కోల్‌కతాలోని తన కుటుంబానికి దగ్గరగా ఉండేందుకు అవకాశం ఏర్పడిందని ఆమె సంతోషించారు. తనకు ఇష్టమైన పాఠ్యాంశాలు బోధించేందుకు వీలు పడటంతో ఆనందపడ్డారు కానీ అయితే చాలా త్వరగా ఈ ప్రయాణాన్ని దారుణంగా ముగించాల్సి వచ్చింది. అది ఇప్పటికీ కంపరమైన పీడ కలలాగే ఉంది. విచారణ సమయంలో వారు పేర్కొన్న ఫిర్యాదు నా వ్యక్తిత్వాన్ని తగ్గించి, నన్నొక చెడు మహిళగా చిత్రీకరించింది. విచారణ సమయంలో ప్యానెల్‌లో అయిదుగురు మహిళలు కూడా ఉన్నారు. అది నన్ను ఇంకా బాధించింది. ఈ వార్త వెలుగులోకి వచ్చిన తర్వాత నుంచి నా చుట్టూ కొన్ని వ్యాఖ్యలు వినిపించాయి. వారు తొలగించేవరకు వేచి చూడకుండా ఎందుకు రాజీనామా చేశావని కొందరు నన్ను ప్రశ్నించారు. నా స్థానంలో మీరు ఉండగలరా? నేను వారిని అడుగుతున్నాను. నేను రాజీనామా చేయకపోతే ఈ చిత్రాలు ఉంచినందుకు క్రిమినల్ కేసు పెడతామన్నారు. ఈ సమయంలో నేను, నా తండ్రి తీవ్ర ఒత్తిడికి గురయ్యాం. నేను ఆర్థికంగా తీవ్ర ఇబ్బంది పడ్డాను. నెలల వ్యవధిలో రెండుసార్లు నా తండ్రి ఆసుపత్రిలో చేరినా ఏ సహాయం చేయలేకపోయాను. ప్రస్తుతం ఢిల్లీలో ఒక చేరినా, గత పది నెలలు నాకొక పీడకలలా మిగిలిపోయాయి. కానీ న్యాయం కోసం నేను పడే తపన అలాగే మిగిలుంది అంటూ తాను అనుభవిస్తోన్న వేదనను వివరించారు. సెయింట్ జేవియర్స్ యూనివర్సిటీకి చెందిన 18 యేళ్ల యువకుడు ఇన్‌స్టాలో తన ప్రొఫెసర్ బికినీలో ఉన్న ఫొటోలు చూడటం అతడి తండ్రి గమనించారు. దీనిపై విశ్వవిద్యాలయానికి ఫిర్యాదు చేశారు. ప్రొఫెసర్‌కు సంబంధించిన కొన్ని అసభ్యకరమైన రీతిలో ఉన్న ఫొటోలను నా కుమారుడు చూడటాన్ని గమనించాను. వాటిని చూసి నిర్ఘాంతపోయాను. ఒక అధ్యాపకురాలు లోదుస్తులు ధరించి సోషల్ మీడియాలో చిత్రాలను అప్‌లోడ్ చేయడం అవమానకరం. ఇలాంటి ఫొటోలో సామాజిక మాధ్యమాల్లో ఉంచి ఆమె తన విద్యార్థులకు ఏం బోధిస్తున్నారు. ఇది అసభ్యకరమైన చర్య అంటూ ఫిర్యాదు పేర్కొన్నారు. దీనిపై విశ్వవిద్యాలయం తీవ్రంగా స్పందించింది. దాంతో ఆమె ఉద్యోగం నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. యూనివర్సిటీ ప్రాంగణంలో డ్రెస్ కోడ్‌కు సంబంధించి తాను ఎలాంటి ఉల్లంఘనలకు పాల్పడలేదని, ఇన్‌స్టా ప్రొఫైల్ కూడా ప్రైవేట్ ఖాతాయేనన్నారు. దాన్ని ఎవరో హ్యాక్ చేశారేమోనని, అందుకే ఆ ఫొటోలు లీకయ్యాయంటూ అదే నెలలో ఆమె పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనవసరంగా తనను ఉద్యోగంలో నుంచి తొలగించారని, విద్యార్థి తండ్రి ఫిర్యాదు కాపీని ఇవ్వాలని కోరుతూ విశ్వవిద్యాలయానికి లీగల్ నోటీసు పంపారు. నోటీసుపై వర్సిటీ స్పందిస్తూ ఇది చెడు ప్రేరేపిత చర్యగా పేర్కొంది. యూనివర్సిటీకి కోలుకోలేని నష్టం కలిగించినందుకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని, రూ.99 కోట్ల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తిరిగి ఆమెకే వర్సిటీ నోటీసులు పంపింది. పెద్దపెద్ద విద్యాసంస్థలు ఉద్యోగుల పట్ల ఈ విధంగా ప్రవర్తించడం శోచనీయమని ఆ సందర్భంగా ఆమె వ్యాఖ్యానించింది.





### రాజకీయాల్లోకి

# చలనచిత్ర నటి త్రిష!

**చెన్నై, ఆగస్టు 19:** దక్షిణాది భాషా చిత్రాల్లో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్న నటి త్రిష తాజాగా రాజకీయాల్లోకి ఎంట్రీ ఇవ్వనున్నారన్న వార్తలు తమిళనాడులో చక్కర్లు కొడుతున్నాయి. సహనటుడు విజయ్‌సేతుపతి సలహామేరకు రాజకీయాల్లోకి ప్రవేశించాలని త్రిష నిర్ణయించుకున్నట్లు తేలింది. ప్రస్తుతం మణిరత్నం తెరకెక్కిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం పొన్నియన్ సెల్వన్‌లో నటిస్తున్న త్రిష పెద్దగా సినిమాల్లోకనిపించడంలేదు. ఈక్రమంలోనే సినీ రంగంలో మంచి గుర్తింపు సంపాదించుకుని తర్వాత రాజకీయాల్లో సత్తా చాటిన మాజీ సిఎం జయలలిత, బిజెపినేత ఖుష్బూల ప్రస్తావన తీసుకొచ్చిన విజయ్ మీరుకూడా రాజకీయాల్లోకి వెళ్లండని త్రిషకు సలహా ఇచ్చినట్లు సమాచారం. ఈ సలహామేరకు రాజకీయ తెరంగ్రేట్రంపై దృష్టిసారించిన త్రిష తాను కాంగ్రెస్ పార్టీలో చేరేందుకే ఇష్టపడుతున్నట్లు ఆమె సన్నిహితులు చెపుతున్నారు. ప్రస్తుతం బిజెపిలో ఉన్న ఖుష్బూ తొలినాళ్లలో కాంగ్రెస్‌తోనే రాజకీయాల్లోకి ప్రవేశించారు. అయితే ఆమధ్యే ఆమె కాంగ్రెస్‌కు రాజీనామాచేసి బిజెపిలో చేరారు. ఈ క్రమంలో తమిళనాడుకు సంబంధించి కాంగ్రెస్‌లో చేరితే మంచి అవకాశాలు చేజిక్కించుకోవచ్చనే అంచనాలతో త్రిష సాగుతున్నట్లు సమాచారం.

### మంత్రిపదవిలో చిక్కులు

# తెచ్చుకుంటున్న తేజ్‌ప్రతాప్

**పాట్నా, ఆగస్టు 19:** బీహార్ కొత్తమంత్రి ఆర్జేడి అధినేత మాజీ ముఖ్యమంత్రి లాలూప్రసాద్ పెద్దకుమారుడు తేజ్‌ప్రతాప్ యాదవ్ చిక్కులు ఎదుర్కొంటున్నారు. ఆయన బావ శైలేష్‌కుమార్ అధికారిక సమావేశాల్లో పాల్గొనడం, తేజ్‌ప్రతాప్ పక్కనే కూర్చుని ఉండటం వంటివి ప్రజా బాహుళ్యంలోకి రావడంతో తేజ్‌ప్రతాప్ విమర్శలు ఎదుర్కొంటున్నాడు. శైలేష్ లాలూ పెద్దకుమార్తె మీసాభారతి భర్త. మీసాభారతి రాజ్యసభ సభ్యురాలిగా ఉన్నారు.
బీహార్ రాష్ట్ర పర్యావరణ నియంత్రణ మండలి సమావేశం నిర్వహిస్తున్న తేజ్‌ప్రతాప్ పక్కనే ఆయన బావ కూర్చుని అధికారులకు సూచనలివ్వడంపై భారీ ఎత్తున ఆరోపణలు వెల్లువెత్తాయి. బిఎస్‌పిసిబి ఛైర్మన్ సీటుకు పక్కనే ఆయన కూర్చోవడంపై అభ్యంతరాలు వ్యక్తం అయ్యాయి.

# బీహార్‌లో నకిలీపోలీస్‌స్టేషన్

## నాటుతుపాకులతో నకిలీల దందా

**పాట్నా,ఆగస్టు 19:** బీహార్‌లో నకిలీపోలీస్‌స్టేషన్‌ను గుర్తించారు. నకిలీపోలీస్‌స్టేషన్‌లో డిఎస్‌పి సహా అందరికీ నియామకాలుజరిగాయి. వారికి నాటు తుపాకులు ఇచ్చి రోడ్లపైకి పంపించాడు. బీహార్‌లో ఓ వ్యక్తి పాల్పడిన ఈ దారుణ ప్రహసనంతో నిజమైన పోలీసులుసైతంముక్కున వేలేసుకుంటున్నారు. చెకింగ్‌లపేరుతో వాహనదారులను భయపెట్టి వారు డబ్బులు గుంజుకునేవారు. ఈ నకిలీపోలీస్‌స్టేషన్‌కు కూతవేటు దూరంలోనే అసలు పోలీస్‌స్టేషన్ ఉన్నా గుర్తించలేకపోవడంగమనార్హం. అయితే నకిలీపోలీస్ కానిస్టేబుల్‌చేతిలో నాటుతుపాకి చూసిన అసలు పోలీసు ఆరాతీయడంతో ఎనిమిది నెలల తర్వాత మొత్తం భాగోతం బైటపడింది. పూర్తి వివరాల్లోకి వెళ్లితే బాంకా జిల్లాకు చెందిన ప్రధాన నిందితుడు భోలా యాదవ్ పోలీస్ ఉద్యోగాలపేరుతో డబ్బులు వసూలుచేసాడు. అనంతరం గెస్ట్‌హౌస్‌లో నకిలీ పోలీస్‌స్టేషన్ ఏర్పాటుచేసాడు. తనకు డబ్బులు వసూలుచేసినవారికి నకిలీ యూనిఫామ్‌లు ఇచ్చి పోలీసులుగా నియమించుకున్నాడు. నాటు తుపాకులు కూడా ఇచ్చాడు. వారుకూడా తాము నిజంగానే పోలీసులు అయిపోయినట్లుసంబరపడ్డారు. తనకు డబ్బులు వసూలుచేసిన అనిత, జూలీలకు కూడా ఉద్యోగులు ఇచ్చాడు. మరో ముగ్గురిని తన ముఠాలోకలుపుకుని వారికి డిఎస్‌సి, ఎస్‌హెచ్‌ఒ లాంటి హోదాలు ఇచ్చేసాడు.



## పురుషులకంటేమహిళలకే లైంగిక భాగస్వాములు ఎక్కువ!

### జాతీయ కుటుంబ ఆరోగ్యసర్వేలో విస్తుపోయే నిజాలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 19:** దేశంలోని స్త్రీపురుషుల లైంగిక భాగస్వామ్యాలకు సంబంధించి జాతీయ కుటుంబ ఆరోగ్యసర్వేలో విస్తుపోయే అంశాలు వెలుగుచూసాయి. సర్వేలో 11 రాష్ట్రాలు,కేంద్రపాలితప్రాంతాల్లో పురుషులకంటే మహిళలు సగటున ఎక్కువమంది లైంగిక భాగస్వాములను కలిగి ఉన్నారు. అదే సమయంలో జీవితభాగస్వామికాని వాళ్లతో సంబంధం ఉన్న పురుషులశాతం నాలుగు ఉంటే మహిళలకు 0.5శాతం మంది ఉన్నట్లు తేలింది. జాతీయ కుటుంబ ఆరోగ్యసర్వే దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాలు, కేంద్రపాలితప్రనాంతాల్లోని 1.1లక్షలమంది మహిళలు లక్షమందిపురుషులపై సర్వేనిర్వహించింది. మహిళల్లో సగటు సెక్స్‌భాగస్వాముల సంఖ్య ఎక్కువగా ఉన్న రాష్ట్రాల్లో రాజస్థాన్, హరియాణా, చండీఘర్, జమ్ముకాశ్మీర్, లడక్, మధ్యప్రదేశ్, అస్సోం, కేరళ, లక్షద్వీప్, పుదుచ్చేరి, తమిళనాడు రాష్ట్రాలున్నాయి. అత్యధికంగా రాజస్థాన్‌లో పురుషులతో పోల్చితే 1.8 వారికి లైంగిక భాగస్వాములుంటే మహిళలకు 3.1 మందితో లైంగిక భాగస్వాములున్నట్లు తేలింది. జాతీయ కుటుంబ ఆరోగ్యసర్వే ఐదో విడత నివేదికను 2019:21 మధ్య దేశవ్యాప్తంగా 28 రాష్ట్రాలు, కేంద్రపాలితప్రాంతాల్లోని 707 జిల్లాల్లో నిర్వహించారు. జాతీయ నివేదిక సామాజిక ఆర్థిక ఇతర నేపథ్య లక్షణాలద్వారా డేటాను కూడా అందిస్తుంది. విధాన రూపకల్పన, సమర్థవంతమైన కార్యక్రమాల అమలుకు ఉపకరిస్తుందని ఆరోగ్యశాఖచెపుతోంది. మేనెలలో విడుదలయిన నివేదికలో దేశంలో సంతానోత్పత్తి రేటు పడిపోయినట్లు వెల్లడి అయింది. సంతానోత్పత్తిరేటు 2.2నుంచి 2.0కి తగ్గినట్లు తెలిపింది.



# అమెరికా గ్రీన్‌కార్డుకోసం గోటబయ దరఖాస్తు

**కొలంబో, ఆగస్టు 19:** శ్రీలంక మాజీ అధ్యక్షుడు తనకు అమెరికా గ్రీన్ కార్డుకావాలని దరఖాస్తుచేసుకున్నారు. తన భార్య కుమారుడితోకలిసి అమెరికాకు తిరిగివచ్చేందుకువీలుగా ఆయన గ్రీన్‌కార్డు కోసం ఎదురుచూస్తున్నట్లు తేలింది. రష్యా మాజీ శ్రీలంక రాయబారి ఉదయంగ వీరతుంగా ఇందుకు సంబంధించి ఈనెల 24 వతేదీ థాయిలాండ్‌లోనే ఉండాలన్న వైఖరిని మార్చుకున్నట్లు తెలుస్తోంది. నవంబరు వరకూ ఇక్కడే కొనసాగాలని ముందు ఆలోచించారు. ఆ తర్వాత తాజాగా తనకుమారుడు భార్యతోకలిసి అమెరికాలో నివసించేందుకే ఆసక్తి చూపుతున్నట్లు తెలిసింది. రెండురోజులక్రితం ఆయన న్యాయవాదులను సంప్రదించిన తర్వాత ఈనెల తర్వాతనే శ్రీలంకకు తిరిగి రావాలని నిర్ణయించుకున్నట్లు కూడా తెలిసింది. అమెరికాలో రాజపక్ష న్యాయవాదులు ఇప్పటికే ఆయనకు అమెరికా గ్రీన్‌కార్డు రప్పించేందుకు అవసరమైన కసరత్తులు ముమ్మరంచేసారని తేలింది. ఎందుకంటే ఆయన భార్య ఇయోమా రాజపక్ష అమెరికా పౌరసత్వం ఉండటంతో రాజపక్షకు గ్రీన్‌కార్డు తీసుకునే యోగ్యత ఉందని తేల్చిచెప్పారు. అలాగే కొలంబోలోని ఆయన న్యాయవాదులుకూడా అదనపు డాక్యుమెంట్లుఅందచేయాల్సి ఉంటుంది. బ్యాంకాక్‌కు చేరుకున్న వెంటనే థాయి పోలీసులు రాజపక్షను భద్రత రీత్యా నివసిస్తున్న గదులకే పరిమితం కావాలనిసూచించారు. శ్రీలంకకు వచ్చినతర్వాత ఆయనకు మాజీ అధ్యక్షుడి హోదాలో ఒక ప్రభుత్వ అతిథిగృహం నిబంధనల మేరకు భద్రత కల్పించాలని కూడా నిర్ణయించింది. ఇందుకు సంబంధించి కేబినెట్‌లో చర్చించాల్సి ఉందని కొందరు ఎంపిలు తెలిపారు. నెలరోజులపాటు సింగపూర్‌లో గడిపిన రాజపక్ష ఆగస్టు 11వ తేదీ బ్యాంకాక్‌కు చేరుకున్నారు. మాల్దీవులు, సింగపూర్ తర్వాత థాయిలాండ్‌లాంటి ఆగ్నేయాసియా దేశంలో శ్రీలంక మాజీ అధ్యక్షుడు ఆశ్రయం తీసుకున్నారు.



# బాలి సదస్సుకు జిన్‌పింగ్, పుతిన్!

**మాస్కో, ఆగస్టు 19:** ఇండోనేషియా రాజధాని బాలీలో నవంబర్‌లో జరగనున్న జీ-20 సదస్సుకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ హాజరు కానున్నారు. ఈ విషయాన్ని ఇండోనేషియా అధ్యక్షుడు జొకో విడొడొ ప్రకటించారు. ఆయన మాట్లాడుతూ జిన్ పింగ్ వస్తున్నారు. అధ్యక్షుడు పుతిన్ కూడా వస్తున్నారు అని చెప్పారు. ఈ ఇద్దరూ జీ-20కి హాజరుకానున్నట్లు చెప్పడానికి తొలి ధృవీకరణ ఇదే. ఉక్రెయిన్‌పై యుద్ధం మొదలుపెట్టిన తర్వాత రష్యా అధ్యక్షుడు హాజరుకానున్న తొలి అంతర్జాతీయ సదస్సు ఇది. ఇక కొవిడ్ వ్యాప్తి మొదలైన తర్వాత 2020 నుంచి షీజిన్‌పింగన దేశం దాటడం ఇదే తొలిసారి. ఈ సమావేశంలో అమెరికా అధ్యక్షుడు కూడా పాల్గొనే అవకాశం ఉండడంతో దీనికి ప్రాధాన్యం నెలకొంది. ఇటీవల కాలంలో చైనా, అమెరికా సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి.

20-08Pg6exHMNWJQE:Layout 1 8/20/22 12:46 AM Page 1



# సామరస్య భావనతో కలిసి పనిచేద్దాం

## - రైల్వే సిబ్బందిచే సద్భావన దినోత్సవ ప్రతిజ్ఞ చేయించిన ఎడిఆర్ఎం మురళీకృష్ణ

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 19 ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ పరిమితులకు లోబడి, ఎలాంటి బేధాభిప్రాయాలకు, హింసలకు తావు లేకుండా సామరస్యంతో క్రియా శీలకంగా స్నేహపూర్వ వాతావరణంలో చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించేందుకు శాయా శక్తుల కృషి చేస్తామని అదనపు డిఆర్ఎం బి.మురళీ కృష్ణ రైల్వే సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు. భారత మాజీ ప్రధాని దివంగత రాజీవ్ గాంధీ 78వ జన్మదినం సందర్భంగా స్థానిక డివిజనల్ కార్యాలయం ఆవరణంలో జరిగిన సద్భావన దినోత్సవం ప్రతిజ్ఞ కార్యక్రమంలో ఆయన రైల్వే సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయిస్తూ.. జాతీయ సమైక్యతకు అవరోధాలైనా, మతోన్మాదం, కులతత్వం, ప్రాంతీయ వాదం, భాషోన్మాదాలకు అతీతంగా ప్రజలలో సామరస్య భావనతో కలిసి పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ డిపిఓ అనురాగ్ వాద్య, డిపిఓ సయ్యద్‌నూర్ ఉల్ హక్, ఎ పిఓలు కిశోర్‌కుమార్, సెల్వకుమార్; సీనియర్ డిసిఎం పశాంత్‌కుమార్, సీనియర్ డిఇఎన్ వామన మూర్తి, సీనియర్ డిఇఇ బండ్ల నరేష , సీనియర్ డివిజనల్ పర్యావరణ, గృహ సంరక్ష అధికారి శీతల బన్సల్, చీఫ్ స్టాఫ్ వెల్ఫేర్ ఇన్స్పెక్టర్ (సమన్వయం)షేక్ ఖాదర్‌వలి, కార్మిక సంఘాల ప్రతినిధులు మల్లికార్జున, రాజశేఖర్, డివిజనల్ కార్యాలయంలోని అన్ని విభాగాల సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పరవాడలో అగ్నిప్రమాదం

## మంటల్లో దుకాణాలు

## రూ. 20 లక్షలు ఆస్తినష్టం



**పరవాడ (విశాఖపట్నం), ఆగస్టు 19, ప్రభాతవార్త :** పూజా సామగ్రి అమ్మె షాపులో మంటలు ఎగిసిపడి పక్కనే ఉన్న మరో 4 షాపులు దగ్ధమైన సంఘటన పరవాడలో శుక్రవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. ఈ అగ్ని ప్రమాదంలో షాపుల్లో ఉన్న అన్ని వస్తువులు కాలిపోయాయి. ఈ ప్రమాదంపై స్థానికులు తెలిపిన వివరాల మేరకు పరవాడ సంతబయలు వద్ద ఉన్న తేలు చలపతిరావుకు చెందిన షాపులో పూజా సామగ్రి అమ్మకాలు చేస్తూ ఉంటారు. రోజులాగే గురువారం రాత్రి వరకు అమ్మకాలు చేసి షాపు మూసివేసి ఇంటికి వెళ్లిపోయారని తెలిపారు.

శుక్రవారం తెల్లవారుజామున సుమారు 2 గంటల ప్రాంతంలో చలపతిరావు షాపులో మంటలు ఏర్పడి అవి పక్కనే ఉన్న గండి లోకేష్ షాపులకు కూడా మంటలు ఎగిసిపడ్డాయి.

దీంతో సమీపంలో ఉన్న వారు మంటలు గుర్తించి ఫార్మాసిటి అగ్నిమాపకం వారికి ఫోన్ చేయగా వెంటనే అగ్నిమాపక వాహనంతో వచ్చి మంటలు అదుపుచేసేందుక3 ప్రయత్నాలు ప్రారంభించారని అయితే పూజా సామగ్రి మంటలు ఎంతకి నిలుపుదల అవకపోవడంతో అనకాపల్లి నుంచి కూడా అగ్నిమాపక వాహనం వచ్చి మంటలను శుక్రవారం ఉదయానికి పూర్తిసా ్థయిలో ఆర్పివేశారు. ప్రమాదానికి కారణం విద్యుత్ షార్టు సర్క్యూట్‌గా ప్రస్తుతానికి గుర్తించారు.

ప్రమాదం జరిగిన ప్రదేశంను వివిధ రాజకీయ పార్టీల నాయకులు పరిశీలించి ప్రమాద కారణాలు అడిగితెల్సుకున్నారు. బాధితులను అన్ని విధాల ఆదుకుంటామని అన్నారు.

# కాణిపాకంలో ప్రమాణం చేసేందుకు సిద్ధమా చంద్రబాబు!

## - ఎప్పటికైనా ధర్మమే జయిస్తుంది
## - దుష్ప్రచారంపై న్యాయపరంగా పోరాడుతాం
## - హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్

**అనంతపురం, ఆగస్టు 19 ప్రభాతవార్త బ్యూరో :** ఓటుకు నోటు కేసులో ఆ డబ్బు తనదికాదని బ్రీఫ్డ్‌మి వాయిస్ తనదికాదని కాణిపాకం వినాయక సన్నిధిలో ప్రమాణం చేసేందుకు టీడీపీ అధ్యక్షులు చంద్రబాబునాయుడు సిద్ధమా అని హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్ సవాల్ విసిరారు. అనంతపురం నగరంలోని ఎంపి గోరంట్ల మాధవ్ నివాసంలో శుక్రవారం ఆయన విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనపై ఫేక్ వీడియో సృష్టించి రాక్షస ఆనందం పొందుతున్న టీడీపీ నేతలకు అమెరికా ఫోరెన్సిక్ ల్యాబ్ రిపోర్టు చెంప పెట్టులా మారిందన్నారు. తనపై ఫేక్ వీడియోను సృష్టించి దుష్ప్రచారం చేసిన టీడీపీ నేతలు అది ఫేక్ వీడియో అని అనంతపురం ఎస్పీ ప్రకటించడంతో దానిని కప్పిపుచ్చుకునేందుకు అమెరికా ఫోరెన్సిక్ ల్యాబ్ రిపోర్టు పేరిట దొంగ సర్టిఫికెట్‌ను తెరపైకి తెచ్చారని, అయితే ఎపి సిఐడి అధికారులు సదరు సర్టిఫికెట్‌లో వారు ప్రచారంచేస్తున్న విధంగా తాము ఇవ్వలేదని చెప్పడంతో ఏమి చేయాలో తెలియక టీడీపీ నేతలు కుడితిలో పడ్డ ఎలుకల్లా తయారైందన్నారు. అయితే తమ తప్పును కప్పి పుచ్చుకునేందుకు మరోమారు బడుగు బలహీన వర్గాలకు చెందిన టీడీపీ నేతలను మీడియా ముందుకు తెస్తున్నారని, ఒక బిసి నేతగా ఆయా నేతలు ఆత్మ విమర్శ చేసుకోవాలని తాను సూచిస్తున్నానన్నారు. ఇదే సందర్భంలో ఓటుకు నోటు కేసులో చంద్రబాబు పాత్రపై వారి అనుకూల మీడియా ఎందుకు చర్చలు పెట్టలేదో ప్రశ్నించాలని, ఆయన సూచించారు. అదే విధంగా గతంలో చంద్రబాబునాయుడు మహిళలపై చేసిన వ్యాఖ్యలు, నారా లోకేష్ విదేశీ యువతులతో అసభ్య కరంగా దిగిన ఫోటోలతో ఎందుకు చర్చ పెట్టలేదో ప్రశ్నించారు. చంద్రబాబునాయుడు ఓటుకు నోటు కేసులో ఇరుక్కుని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజధానిగా హైదరాబాద్ ఉన్నప్పటికీ రాత్రికి రాత్రి విజయవాడకు పారిపోయి వచ్చింది వాస్తవం కాదా అని ఆయన ప్రశ్నించారు. అయితే తాను చంద్రబాబునాయుడుకి ఒకే సవాల్ విసురుతున్నానని, కాణిపాకం వినాయకుని సన్నిధిలో ఓటుకు నోటు కేసులో పట్టుబడ్డ డబ్బు తనదికాదని, బ్రీఫ్డ్‌మి వాయిస్ తనది కాదని ప్రమాణం చేయాలని, ఫేక్ వీడియోలో ఉన్నది తాను కాదని తాను ప్రమాణం చేస్తానని మీరు సిద్ధమా అని సవాల్ విసిరారు. చంద్రబాబునాయుడు ప్రమాణం చేస్తే.. తాను రాజీనామాను అక్కడే చంద్రబాబుకు అందిస్తానని పేర్కొన్నారు. గెలుపు ఓటములు దైవాదీనమని, ప్రజా క్షేత్రంలోకి వచ్చి పోరాటాలు చేసి ప్రజల మద్దతు పొందాలే తప్పా ఇలాంటి ఫేక్ వీడియోలను అడ్డుపెట్టుకుని అధికారంలోకి రావాలనుకోవడం సిగ్గు చేటు అన్నారు. పురానాలాలలో ఒకటే చెబుతున్నాయని, తొలి అధర్మం గెలిచినప్పటికీ చివరికి ధర్మమే గెలుస్తుందని, తన విషయంలో కూడా అదే నిజమైందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. తనపై జరిగిన ప్రచారంపై ఫేక్ వీడియోలపై చట్టపరంగా పోరాడుతానని ఆయన పేర్కొన్నారు. అదే విధంగా కురుబల ఐక్యంగా సంఘటితంగా ఒకటి కావడంతో దిక్కుతెలియని నారా లోకేష్ నేడు కంబలి కప్పుకుని తిరుగుతున్నారని ఎద్దేవా చేస్తూ సమావేశంలో ఫోటోలను ప్రదర్శించారు. సమావేశంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అడ్మిషన్‌కు నోటిఫికేషన్ జారీ

## 30 తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలి - ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి - డాక్టర్ విజయ్ క్రిష్ణ రెడ్డి



**అనంతపురం, ఆగస్టు 19 ప్రభాతవార్త బ్యూరో:** .డా.బిఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో 2022-23 విద్యా సంవత్సరానికి అన్ని కోర్సుల అడ్మిషన్ల నోటిఫికేషన్ జారీ చేశామని, ఆ యూనివర్సిటీ అభ్యాసకుల సహాయ సేవా విభాగం ఇన్‌చార్జ్ డైరెక్టర్ డా.ఎల్. విజయకృష్ణారెడ్డి (ఎల్‌వికె) తెలిపారు. విద్యార్థులు అడ్మిషన్ పొందేందుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు ఈ నెల 30వ తేదిలోగా పంపాలని సూచించారు. అనంతపురంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. డిగ్రీ( బిఎ, బికాం, బిఎస్సీ), పిజి ఎంఎ, ఎంకాం, ఎంఎస్సీతోపాటు ఎంబిఎ వివిధ డిప్లొమా, సర్టిఫికెట్ కోర్సులకు అడ్మిషన్లు జరుగుతున్నాయని తెలియజేశారు. ఆయా కోర్సుల్లో చేరేందుకు కావాల ఇసన అర్హతలు, ఇతర వివరాల కోసం (డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. బ్యూరోఆన్‌లైన్. ఇన్)పోర్టల్, (డబ్ల్యుడబ్ల్యు డబ్ల్యు.బ్యూరో. ఆన్లఐన్.ఇన్) యూనివర్సిటీ వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చని తెలిపారు. ఇంటర్మీడియెట్, దానికి సమానమైన విద్యార్హత కలిగిన వారు డిగ్రీలో అడ్మిషన్ పొందేందుకు అర్హులని తెలిపారు. అడ్మిషన్ పొందగోరు విద్యార్థులు దరఖాస్తును ఆన్‌లైన్‌లో పూరించాల్సి ఉంటుందని తెలియజేశారు. అందుబాటులో ఉన్న ఏదైనా ఇంటర్నెట్‌కేంద్రంలో (డబ్ల్యుడబ్ల్యు.బిఆర్ఎఓన్‌లైన్.ఇన్) పోర్టల్‌ను ఓపెన్ చేస్తే విశ్వవిద్యాలయం అడ్మిషన్ దరఖాస్తు లింక్ ఉంటుందని తెలిపారు. ఆ లింక్‌పైన క్లిక్ చేయగానే దరఖాస్తు ఓపెన్ అవుతుందని, విద్యార్థి తన పూర్తి వ్యక్తిగత వివరాలు నమోదు చేసి ఫోటో స్కాన్ చేసి అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందని వివరించారు. ఫోటోను అప్‌లోడ్ చేసేందుకు ఒక తెల్లకాగితం పైన దానిని అతికించి, దానికింద సంతకం చేసి స్కాన్ చేయాలని సూచించారు. అప్‌లోడ్ చేసిన దరఖాస్తు ప్రిటెడ్ కాపీ పైన తొమ్మిది అంకెల సంఖ్య దానంతటదే వస్తుందని తెలిపారు. ప్రింటు తీసుకున్న దరఖాస్తులో ఒక ఫోటో అంటించుకుని అన్ని సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీ, ఒరిజినల్స్‌తో అధ్యయన కేంద్రానికి వచ్చి పరిశీలన చేయించుకోవాలని వివరించారు. అధ్యయన కేంద్రంలో సర్టిఫికెట్ల పరిశీలన అనంతరం విద్యార్థి మొబైల్‌కు యూనివర్సిటీ నుంచి ఫీజు చెల్లించాల్సిందిగా సందేశం వస్తుందని, దరఖాస్తుపైన ఉండే తొమ్మిది అంకెల సంఖ్య ఆధారంగా ఆన్‌లైన్ కేంద్రాల్లో ఫీజు చెల్లించి రశీదు పొందాలని సూచించారు. బ్యాంకు డెబిట్ కార్డు,క్రెడిట్ కార్డు ద్వారా కూడా ఫీజు చెల్లించే వీలుందని తె లి పా ర ు . విద్యార్థులు తమ వ్యక్తిగత వివరాలు పేరు, తండ్రిపేరు, ఇంటిపేరు, చిరు నామా, పుట్టిన తేదీ, వయ స్సు, విద్యా ర్హతలు వంటి వాటిలో ఎలాంటి పొరపాట్లు లేకుండా (అక్షరదోషాలు లేకుండా) జాగ్రత్తగా పూర్తి చేయించాలని వివరించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో విస్తృతంగా నెట్‌వర్క్ (కేంద్రాలు) ఉన్న టి.ఎస్.ఆన్‌లైన్, ఎపి ఆన్‌లైన్ సంస్థతో ఫీజు చెల్లించేలా అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ఒప్పందం చేసుకుందని వివరించారు. అధ్యయన కేంద్రాలను ఎంపిక చేసుకునేందుకు వీలుగా యూనివర్సిటీ ముద్రించిన బుక్‌లెట్‌ను విద్యార్థులకు ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. అన్ని అధ్యయన కేంద్రాల్లోనూ బుక్‌లెట్లు అందుబాటులో ఉన్నాయని వివరించారు. పరీక్ష దరఖాస్తులు, సర్టిఫికెట్ల కసం దరఖాస్తులు కూడా ఆన్‌లైన్ ద్వారా పంపే వెసులుబాటు ఉందని తెలిపారు.



## గుత్తి - ధర్మవరం ప్రాజెక్టులో భాగంగా తాటిచెర్ల జంగాలపల్లి విద్యుదీకరణ డబ్లింగ్ పూర్తి

**హైదరాబాద్ ఆగస్టు 19 ప్రభాతవార్త :** గుత్తి - ధర్మవరం డబ్లింగ్ విద్యుదీకరణ ప్రాజెక్టులో భాగంగా తాటిచర్ల మరియు జెంగాలపల్లి మధ్య 18.8 కిలో మీటర్ల మేర విద్యుదీకరణతో సహా డబ్లింగ్ పనులు పూర్తయ్యాయి. ఆంధ్రప్రదేశ్ కర్నాటక రాష్ట్రాల రైల్వే అనుసంధానంలో గుత్తి - ధర్మవరం డబ్లింగ్ ప్రాజెక్టు దమ రైల్వేకు చాలా కీలకమైనంది. బెంగళూరుతో రెండు తెలుగు రాష్ట్రాలను అనుసంధానించడంలో ఈ లైను ప్రధానమైనది. తాజాగా తాటిచర్ల జంగాలపల్లి మధ్య 19 కిలో మీటర్ల పనులు పూర్తవ్వడంతో రైళ్ల రాకపోకలకు 79 కిలో మీటర్ల డబుల్ లైన్ సెక్షన్ అందుబాటులోకి వచ్చింది. ఈ ప్రాజెక్టు మొత్తం పూర్తయితే సింగిల్ లైన్ సెక్షన్‌లో రద్దీ తగ్గుతుంది. మరియు బెంగళూరు వైపు మరిన్ని ప్రయాణికుల, సరుకు రవాణా రైళ్లను నడపవచ్చు. ఇదే సమయంలో నైరుతి రైల్వే పరిధిలోని ధర్మవరం - బెంగళూరు మధ్య డబుల్ లైన్ పనులు కూడా వేగంగా జరుగుతూ కొన్ని భాగాలలో ఇప్పటికే పూర్తయినాయి. ఇది ప్రయాణికులు, మరియు సరుకు రవాణా రంగానికి సంబంధించి స్థానికులకు కూడా ఎంతగానో తోడ్పాటుగాఉండనుంది. తాటిచర్ల- జంగాలపల్లి మధ్య డబుల్ లైన్ పనులు పూర్తి చేయడంలో చురుకుగా పాల్గొన్న దక్షిణ మధ్య రైల్వే మరియు రైల్ ఇండియా టెక్నికల్ అండ్ ఎకానామిక్స్ సర్వీస్ బృందాలకు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ ఇంఛార్జీ అరుణ్ కుమార్ జైన్ అభినందించారు. ప్రధానమైన ఈ సెక్షన్‌లో డబ్లింగ్ పనులతో రైలు రవాణా సామర్థ్యం మెరుగవుతుందని మరియు అదనంగా ఇంకొన్ని రైళ్లను నడపడానికి అవకాశాలు ఉంటాయని జనరల్ మేనేజర్ ఇంఛార్జీ అరుణ్ కుమార్ జైన్ అన్నారు.

# అందుబాటులో గుంతకల్లు-ధర్మవరం సెక్షన్ డబ్లింగ్ విద్యుత్ రైలు మార్గం

## తాటిచెర్ల-అనంతపురం-జంగాలపల్లి మధ్య 110 కి.మీ.లతో నడిపేందుకు గ్రీన్‌సిగ్నల్ - దక్షిణ మధ్య రైల్వే డిఎం ఎకె జైన్



**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 19 ప్రభాతవార్త:** ఉత్తర-దక్షిణ ప్రాంతాల మధ్య రాకపోకలు సాగంచే ప్రయాణికుల సౌకర్యార్థం, ఆంధ్రప్రదేశ్‌లోని, అనంతపురం జిల్లాలోని తాటిచెర్ల-అనంతపురం-జంగాలపల్లి స్టేషన్‌ల మధ్య తాజాగా నిర్మాణం పూర్తైన డబ్లింగ్ విద్యుత్ రైలు మార్గం అందుబాటులోకి వచ్చిందని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ ప్రకటించారు. జోన్ పరిధిలోని గుంతకలుల డివిజన్, గుత్తి-ధర్మవరం సెన్ తాటిచెర్ల-అనంతపురం-ప్రసన్నాయనపల్లి-జంగాలపల్లిల మధ్య కొత్తగా నిర్మించిన 18.8 రూట్ కిలోమీటర్ల ఎగువ రైలు మార్గాన్ని భారతయరైల్వే ముఖ్య భద్రతా కమిషనర్ శైలేష్ కుమార్ పాఠక్ గురువారం విస్తృత తనికీలు నిర్వహించిన విషయం పాఠకులకు విధితమే. గుత్తి-ధర్మవరం డబ్లింగ్ అండ్ విద్యుదీకరణ ప్రాజెక్టులో భాగంగా తాటిచర్ల, జంగాలపల్లిల మధ్య 18.8 కిలోమీటర్ల మేర విద్యుదీకరణతో సహా డబ్లింగ్ పనులు విజయవంతంగా పూర్తయినాయి. ఈ డబ్లింగ్ లైన్ సెక్షన్‌లో గరిష్టంగా గంటకు 110 కి.మీ వేగంతో రైళ్లను నడిపించడానికి అనుమతించబడింది. దీంతో గుత్తి నుంచి చిగిచెర్ల వరకు 79 కి.మీలు డబ్ల్ లైన్ అనుసంధానం ఏర్పడింది. చిగిచర్ల-ధర్మవరం మధ్య 11 కిలోమీటర్ల సెక్షన్‌లో మిగిలిన పనులు వేగవంతంగా సాగుతున్నాయి. దీంతో మొత్తంగా ఈ ప్రాజెక్టు పనులు త్వరగా పూర్తవుతాయి. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల రైల్వే అనుసంధానంలో గుత్తి-ధర్మవరం డబ్లింగ్ ప్రాజెక్టు చాలా కీలకమైంది. కర్ణాటక రాజధాని అయిన బెంగుళూరుతో రెండు తెలుగు రాష్ట్రాలను అనుసంధానించడంతో ఈ లైన్ ప్రధానమైంది. 90 కిలోమీటర్ల గుత్తి-ధర్మవరం ప్రాజెక్టు డబ్లింగ్, విద్యుదీకరణ ప్రాజెక్టు పనులు రైల్ ఇండియా టెక్నికల్, ఎకనామిక్ సర్వీస్(ఆర్ఐటిఈఎస్) వారిచే చేపట్టబడ్డాయి. ఈ ప్రాజెక్టుకు మంజూరైన వ్యయం రూ.636.38 కోట్లు, ఈ ప్రాజెక్టు పూర్తిగా రైల్వే నిధులతో చేపట్టారు. మొత్తం 90 కి.మీ ప్రాజెక్టుల్లో కల్లూరు-గార్లదిన్నె సెక్షన్ మధ్య 11 కి.మీ మేర డబ్లింగ్, విద్యుదీకరణ 2019 సెప్టెంబర్‌లో పూర్తయింది. చిగిచెర్ల, జంగాలపల్లి మధ్య 11 కి.మీ డబ్లింగ్, విద్యుదీకరణ పనులు 2020 జూన్‌లో పూర్తయినాయి. గార్లదిన్నె-తాటిచర్ల మధ్య 10 కిలోమీట పనులు 2020 నవంబర్‌లో పూర్తయ్యాయి. ఇప్పుడు, తాటి చర్ల, జంగాలపల్లి మధ్య 19 కి.మీ పనులు పూర్తవడంతో రైళ్ల రాకపోకలకు 79 కి.మీ డబుల్ లైన్ సెక్షన్ అందుబాటులోకి వచ్చింది. ఈ ప్రాజెక్టు మొత్తం పూర్తయితే, సింగిల్ లైన్ సెక్షన్‌లో రద్దీ తగ్గుతుంది. బెంగుళూరు వైపు మరిన్ని ప్రయాణికులు, సరుకు రవాణా రైళ్లను నడవవచ్చు. ఇదే సమయంలో నైరుతి రైల్వే పరిధిలోని ధర్మవరం-బెంగుళూరు మధ్య డబుల్ లైన్ పనులు కూడా వేగంగా జరుగుతూ కొన్ని భాగాలలో ఇప్పటికే పూర్తయినాయి. ఇది ప్రయాణికులు, సరుకు రవాణా రంగానికి సంబంధించి స్తానికులకు ఎంతో తోడ్పాటుగాఉంటుంది. తాటిచర్ల, జంగాలపల్లి మధ్య డబ్ల్ లైన్ పనులు పూర్తి చేయడంలో చురుకుగా పాల్గొన్న దక్షజణ మధ్య రైల్వే, రైల్ ఇండియా టెక్నికల్ అండ్ ఎ కానామిక్స్ సర్వీస్ (ఆర్ఐటిఈఎన్) బృందాలను దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ (ఇన్‌చార్జ్) శ్రీ అరుణ కుమార్ జైన్ అభినందించారు. ప్రధాన మైన ఈ సెక్షన్‌లో డబ్లింగ్ పనులతో రైలు రవాణా సామర్థ్యం మెరుగవుతుందని, అదనంగా ఇంకొన్ని రైళ్లను నడపడానికి అవకాశాలుంటాయని జనరల్ మేనేజర్ అన్నారు.



# బిజెపి ప్రభుత్వం కేంద్ర నిఘా సంస్థలను దుర్వినియోగం చేస్తోంది

## సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు ఎ.విజయరాఘవన్

**చిక్కడపల్లి, ఆగస్టు 19 ప్రభాతవార్త:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కేంద్ర నిఘా సంస్థలను దుర్వినియోగం చేస్తోందని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు ఎ.విజయరాఘవన్ విమర్శించారు. శుక్రవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగిన సిపిఎం రాష్ట్ర కమిటీ సమావేశానికి పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా విజయరాఘవన్ మాట్లాడుతూ కేంద్ర నిఘా సంస్థలను బిజెపి రాజకీయంగా వాడుకుంటోందని, ప్రతిపక్షపార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఆ సంస్థలను ప్రయోగిస్తోందని, ఇందులో భాగంగానే ఢిల్లీలో ఆ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఇంటిపై సిబిఐ దాడుల విషయాన్ని ప్రస్తావించారు. కేరళలోని ఎల్‌డిఎఫ్ ప్రభుత్వంపైనా డబ్బు, కేంద్ర సంస్థలను మోదీ సర్కార్ ఉపయోగిస్తున్న తీరును వివరించారు. గత కేరళ ప్రభుత్వంలోని ఆర్థికశాఖ మంత్రిపైనా వాటిని ప్రయోగించారని, ఈ నేపథ్యంలో ఆయన హైకోర్టును ఆశ్రయించి తనపై పెట్టిన కేసులకు సంబంధించిన ఆదారాలను చూపాలని అడిగారని గుర్తు చేశారు. మరోవైపు నిత్యావసర సరుకులపైనా, ఆహార పదార్థాలపైనా జీఎస్టీ భారాలు మోపీ సామాన్యులు కనీస అవసరాలు తీర్చుకోలేని పరిస్తితిని మోదీ ప్రభుత్వం కల్పించిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ల ఆధాయాలు పెంచేలా మోదీ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, అదే సమయంలో ప్రజల మధ్య మత విభజన సాగుతోందని చెప్పారు. బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక వామపక్ష, ప్రజాతంత్ర శక్తులు పోరాటం చేస్తున్నామని అన్నారు.

## సీట్ల కేటాయింపులో పనితీరే ప్రామాణికం.. గెలిచే వారికే టిక్కెట్లు

## అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జీలతో భేటీలో పార్టీ అధినేత చంద్రబాబు



**మంగళగిరి, ఆగస్టు 19, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్‌చార్జీలతో పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు రివ్యూలు కొనసాగుతున్నాయి. ఇన్‌చార్జీలను యాక్టివేట్ చేసేందుకు అధినేత ఈ ముఖాముఖీ సమీక్షలు నిర్వహిస్తున్నారు.గత మూడు రోజుల్లో 14మంది ఇన్‌చార్జీలతో ముఖాముఖీ భేటీలు నిర్వహించారు.రానున్న రోజుల్లో అందరితో ఈ రివ్యూలు కొనసాగుతాయి అని చెప్పారు.పార్టీ సభ్యత్వ నమోదు,ఓటర్ లిస్టు పరిశీలన,నియోజకవర్గస్థాయిలో పార్టీ కమిటీల నియామకం,బాదుడే బాదుడు నిర్వహణ, గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతం ,సొంత సోషల్ మీడియా వేదికల ఏర్పాటు,ప్రజా సమస్యలపై స్థానికంగా పోరాటాలు వంటి మొత్తం 9అంశాలపై నేతలతో అధినేత సమీక్ష చేశారు.పార్టీ కార్యక్రమాల నిర్వహణతోపాటు సభ్యత్వ నమోదు వంటి అంశాల్లో వెనుకబడి ఉన్న వారికి గట్టి సూచనలు చేశారు.పనితీరు ఆధారంగానే ఎన్నికల్లో సీట్లు దక్కుతాయనే విషయాని ఏస్థాయి నేతలు అయినా గుర్తు పెటుటకోవాలన్నారు.సీట్ల కేటాయింపుకు ఇన్‌చార్జీ పనితీరు మాత్రమే ప్రాతిపదికగా ఉంటుందని,అన్నీ పరిశీలించిన తర్వాత మాత్రమే సీట్లు ప్రకటన ఉంటుందని అధినేత రివ్యూల్లో స్పష్టంచేశారు.పైస్థాయి కమిటీ నుంచి సెక్షన్ ఇన్‌చార్జీ వరకు వారి బాద్యతలను పూర్తిగా నెరవేర్చాలని అన్నారు.నేతలు చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని తనవద్ద నున్న డాటా ఆధారంగా విశ్లేషించి,ఆయా కార్యక్రమాలు ఎందుకు నిర్వహించలేదో చెప్పాలని కొందరునేతలను వివరణ కోరారు.రానున్న రోజుల్లో కూడా పూర్తిస్థాయిలో ఈ రివ్యూలు కొనసాగుతాయని చంద్రబాబు తెలిపారు.

# వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు

## వేడుకగా సాముహిక వరలక్ష్మి వ్రతం



**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 20, ప్రభాతవార్త:** అమ్మలగన్న అమ్మ బెజవాడ దుర్గమ్మ వరలక్ష్మి మాతగా శుక్రవారం పూజలందుకున్నారు. శ్రావణమాసం సందర్భంగా మూడవ శుక్రవారం నిర్వహించిన సాముహిక వరలక్ష్మి వ్రత పూజల్లో విశేషసంఖ్యలో మహిళలు పాల్గొని దుర్గమ్మను భక్తులను అనుగ్రహించే వరలక్ష్మి మాతగా పూజించి తమ భక్తి ప్రపత్తులను చాటుకున్నారు. కార్యక్రమంలో ఇఒ ధర్బముళ్ల భ్రమరాంబ పాల్గొన్నారు.

**- వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు:**


దుర్గమ్మ ఆలయంలో వైభవంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు లింగంబొట్ల దుర్గాప్రసాద్ తదితర అర్చక బృందం శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత కృష్ణునికి షోడశోపచారాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇఒ ధర్బముళ్ళ భ్రమరాంబ గోమాతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి గోమాతకు గ్రాసం అందజేశారు. అలాగే సాయంత్రం రాజగోపుర ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా ఇఒ ఉత్సాహంగా పాల్గొని ఉట్టి కొట్టారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

**- నిత్యాన్నదానానికి విరాళం:**

దుర్గమ్మ ఆలయంలోజరిగే నిత్యాన్న దాన పథకానికి విజయవాడకు చెందిన కృష్ణారావు దంపతులు శుక్రవారం రు.1,00,116లను విరాళంగా అందజేశారు. వారికి శ్రీ అమ్మవారి దర్శనం ఏర్పాట్లు చేసిన అధికారులు అనంతరం ప్రసాదం, శేషవస్త్రం, శ్రీ అమ్మవారి జాపిక అందజేయగా వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**- దుర్గమ్మ సేవలో రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్:**

దుర్గమ్మను శుక్రవారం రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని వీరభద్రం దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ మర్యాదలతో ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శ్రీ అమ్మవారి దర్శనం ఏర్పాట్లు చేసిన అధికారులు అనంతరం ప్రసాదం, శేషవస్త్రం, శ్రీ అమ్మవారి జాపిక అందజేయగా వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.



# కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆడారి ఆనంద్‌కుమార్

అల్లిపురం, ఆగస్టు 19, ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ ఏ.మల్లికార్జునను శుక్రవారం ఆయన కార్యాలయంలో పశ్చిమ నియోజకవర్గం ఇంచార్జి ఆడారి ఆనంద్‌కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. కలెక్టర్ మల్లికార్జునను శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం నియోజకవర్గంలో గల సమస్యలను, ప్రభుత్వ పథకాల అమలుతీరు గురించి కలెక్టర్ మల్లికార్జునకు సవివరంగా నివేదించారు.

# ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



ప్రభాతవార్త, విశాఖపట్నం

భగవాన్ శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు నగర వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. శుక్రవారం నగరంలోని పలు ఆలయాలు, కృష్ణ మందిరాల్లో భక్తులు జగన్నాథ బలభద్ర, సుభద్ర మూర్తులకు గోకులంలో జరిగే విధంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. హరేకృష్ణ, హరేకృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే అంటూ భక్తుల జయ జయధ్యానాల మధ్య ఆలయ పరిసరాలన్నీ మార్మోగాయి. చిన్నారులకు రాధాకృష్ణ వేషధారణ పోటీలు, కోలాటాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

## సీఎంఆర్‌లో 216 రకాల స్వీట్స్‌తో కృష్ణాష్టమి వేడుకలు...

నగరంలోని జిల్లా జడ్జి కోర్టు ఎదురుగాగల సీఎంఆర్ షాపింగ్‌మాల్‌లో శుక్రవారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. సంస్థ అధినేత మావూరి వెంకటరమణ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. 216 రకాల స్వీట్లను స్వామికి వేడుకలు నిర్వహించడం విశేషం.





# ఏపీలో విద్యాభివృద్ధి కార్యక్రమాలు భేష్

## గోవా ఉన్నత విద్యామండలి ప్రశంస

### : ట్విట్టర్ వేదికగా రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి

ప్రభాతవార్త, విశాఖపట్నం



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలుచేస్తున్న విద్యాభివృద్ధి కార్యక్రమాలు అద్భుతంగా ఉన్నాయని గోవా రాష్ట్ర ఉన్నత విద్యామండలి ప్రతినిధులు ప్రశంసించారని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు ట్విట్టర్ వేదికగా శుక్రవారం పలు అంశాలపై ప్రస్తావించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ విద్యాభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించిన గోవా బృందం జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన కింద విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న సాయాన్ని అభినందించిందని ఆయన ట్విట్టర్‌లో పేర్కొన్నారు. నూతన విద్యావిధానం- 2020ని అమలు చేయడంలో ఏపీ కృషిని కొనియాడారని పేర్కొన్నారు. ఏపీ విద్యావిధానం దేశానికే ఆదర్శమని ఇప్పటికే అనేక రాష్ట్రాలు ప్రశంసించిన విషయాన్ని గుర్తుచేశారు.

### సంక్షేమ పథకాలతో సామాజిక న్యాయం...

సంక్షేమ పథకాలు సామాజిక న్యాయాన్ని అందిస్తాయని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. సమాజంలో పేద ధనిక వర్గాల మధ్య వ్యత్యాసాన్ని తగ్గించే ఎటువంటి సంక్షేమ పథకమైనా అది ఉచితం కిందకు రాదని అన్నారు.

### రాష్ట్రంలో పరుగులు పెడుతున్న పారిశ్రామిక ప్రగతి...

రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతి పరుగులు పెడుతోందని విజయసాయిరెడ్డి తెలిపారు. మూడేళ్ళ వ్యవధిలోనే 98 మెగా పరిశ్రమాలు, 31,671 ఎంఎస్ఎంఈలు ఏర్పాటయ్యాయని. రాబోయే ఒకటి రెండేళ్ళలో మరో 56 అతిభారీ, భారీ పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయని ఆయన తెలిపారు.

### బాబు దోచుకున్న 6 లక్షల కోట్ల సంగతేంటి ?

కారు కొనాలంటే భార్య ఫైనాన్స్ చేయాలన్న లోకేష్ మాటలు నవ్వు పుట్టిస్తున్నాయి. మీ నాన్న దోచుకున్న ఆరు లక్షల కోట్లు ఏదైనా చారిటీకి దానం చేశారు ? అని లోకేష్‌ను ప్రశ్నించారు. వందల కోట్ల ఆస్తి నీపేరుతో ఉంది. పసివాడైన నీ కుమారుడు దేవా మిగతా11లో

# విశాఖ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక అవసరం


## రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు



ప్రభాతవార్త, విశాఖపట్నం

విశాఖ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక అవసరమని, అందుకు తగ్గట్టుగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విశాఖపై ప్రత్యేక శ్రద్ధతో విశాఖ యువతీ యువకుల్లో వివిధ రంగాల్లో నైపుణ్యం పెంచడం ద్వారా వారు స్వయం సమృద్ధి సాధించి భవిష్యత్‌లో గొప్ప పారిశ్రామిక వేత్తలు గాను, గొప్ప ఉద్యోగాలు సాధించడం ద్వారా అత్యున్నత అభివృద్ధి పథాన పయనించడం కోసం కేంద్రం ఇండియన్ ఇన్సిట్యూట్ ప్రారంభించడం జరిగిందని రాజ్యసభ సభ్యులు, జీబీపీ సీనియర్ నేత జీవీఎల్ నరసింహారావు అన్నారు. ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ ఆవరణలోని ఐఐఎం ఇనిస్టిట్యూట్‌ను ఆయన సందర్శించి డైరెక్టర్ ప్రొఫెసర్ ఎం.చంద్రశేఖర్, సిబ్బంది, అధ్యాపక సిబ్బందితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖతో పాటు రాష్ట్రాభివృద్ధికి కేంద్ర ప్రత్యేక ప్రణాళికలు మిగతా11లో

## రానున్న 48 గంటల వరకు సముద్రం అల్లకల్లోలం



విశాఖపట్నం, ఆగస్టు 19, ప్రభాతవార్త

రానున్న 48 గంటల వరకు సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని వాతావరణ శాఖ తెలిపింది. బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారిందని, అది పశ్చిమబెంగాల్‌తో పాటు ఒడిశా వైపు పయనిస్తుందని, దాని ప్రభావం వల్ల విశాఖ పరిసర ప్రాంతాల్లో వర్షాలు కురుస్తాయి. వాయుగుండం క్రమేపీ బలహీనపడవచ్చునని భూభాగంలోకి వెళ్లిపోవచ్చని, దాని ప్రభావంతో శుక్రవారం జల్లులతో కూడా వర్షాలు పడ్డాయి. అదేవిధంగా శనివారం కూడా వర్షం పడనున్నదని వాతావరణ శాఖ పేర్కొంది. 20 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయి. ఉమ్మడి ఉత్తరాంధ్ర జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో కూడా ఇదే పరిస్థితి ఉంటుందని వాతావరణ శాఖ తెలిపింది.

# అగ్నిప్రమాదం

- 4 షాపులు దగ్ధం
- ఆస్తినష్టం సుమారు రూ. 20 లక్షలు



పరవాడ, ఆగస్టు 19, ప్రభాతవార్త

పూజా సామగ్రి అమ్మే షాపులో మంటలు ఎగిసిపడి పక్కనే ఉన్న మరో 4 షాపులు దగ్ధమైన సంఘటన పరవాడలో శుక్రవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. ఈ అగ్ని ప్రమాదంలో షాపుల్లో ఉన్న అన్ని వస్తువులు కాలిపోయాయి. ఈ ప్రమాదంపై స్థానికులు తెలిపిన వివరాల మేరకు పరవాడ సంతబయలు వద్ద ఉన్న తేలు చలపతిరావుకు చెందిన షాపులో పూజా సామగ్రి అమ్మకాలు చేస్తూ ఉంటారు. రోజులాగే గురువారం రాత్రి వరకు అమ్మకాలు చేసి షాపు మూసివేసి ఇంటికి వెళ్లిపోయారని తెలిపారు. శుక్రవారం తెల్లవారుజామున సుమారు 2 గంటల ప్రాంతంలో చలపతిరావు షాపులో మంటలు ఏర్పడి అవి పక్కనే ఉన్న గండి లోకేష్ షాపులకు కూడా మంటలు ఎగిసిపడ్డాయి. దీంతో సమీపంలో ఉన్న వారు మంటలు గుర్తించి ఫార్మాసిటి అగ్నిమాపకం వారికి ఫోన్ చేయగా వెంటనే అగ్నిమాపక వాహనంతో వచ్చి మంటలు అదుపుచేసేందుకు ప్రయత్నాలు ప్రారంభించారని అయితే పూజా సామగ్రి మంటలు ఎంతకి నిలుపుదల అవకపోవడంతో అనకాపల్లి నుంచి కూడా అగ్నిమాపక వాహనం వచ్చి మంటలను శుక్రవారం ఉదయానికి పూర్తిస్థాయిలో ఆర్పివేశారు. ప్రమాదానికి కారణం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌గా ప్రస్తుతానికి గుర్తించారు. ప్రమాదం జరిగిన ప్రదేశంను వివిధ రాజకీయ పార్టీల నాయకులు పరిశీలించి ప్రమాద కారణాలు అడిగితెల్సుకున్నారు. బాధితులను అన్ని విధాల ఆదుకుంటామని అన్నారు.

## శ్రీకృష్ణాష్టమి పర్వదినం పురస్కరించుకొని పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్



అల్లిపురం, ఆగస్టు 19, ప్రభాతవార్త

శ్రీకృష్ణాష్టమి సందర్భంగా ఇసుకతోట, గోకుల్‌పార్క్, పూర్ణామార్కెట్, పాత గోపాలపట్నం, వెంకటాపురం, భీమన్నదొరపాలెం, వేపాడు ప్రాంతాలలో జరిగిన కృష్ణాష్టమి పూజా వేడుకల్లో విశాఖ ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ కృష్ణుడు అంటే ఆకర్షించేవాడని అర్ధం అని ఆకర్షణ మిగతా11లో



# దొంగలకు బేడీలు

గాజువాక, ఆరిలోవ, ద్వారక, త్రీ టౌన్ పిఎస్ పరిధిలో నేరాలకు పాల్పడిన చోరులు - చైన్ స్నాచర్ అరెస్ట్...- ఫ్రీ ఫైర్ గేమ్స్ కోసం నేరస్తులుగా మారిన బాలురు- పనిచేసే చోట కన్నం వేసిన దొంగకు అరదండాలు
- బంగారం కొన్నట్టు నమ్మిస్తూ నేరాలకు పాల్పడిన ఇద్దరికి రిమాండ్
- ముగ్గురు జేబు దొంగల అరెస్ట్




(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)

విశాఖ నగరంలో గాజువాక, ఆరిలోవ ద్వారక, త్రీటౌన్ పోలీస్ స్టేషన్ల పరిధిలో వివిధ నేరాలకు పాల్పడిన నేరస్తులకు అరెస్ట్ చేసి జైలుకు పంపారు. ఈ అరెస్ట్‌లకు సంభందించిన వివరాలను శుక్రవారం సిటీ పోలీస్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో క్రైమ్ డిసిపి నాగన్న తెలియజేశారు.

### చైన్ స్నాచర్ అరెస్ట్...

ఆరిలోవ పోలీస్‌స్టేషన్ పరిధిలో చైన్ స్నాచింగ్‌కి పాల్పడిన నిందితున్ని పోలీసు అరెస్టు చేశారు. ఆరిలోవ పోలీస్ స్టేషన్ పరిధి, దారపాలెంలో గవర లక్ష్మీ తన కొడుకుతో కలిసి ఒక టిఫిన్ షాప్ నడుపుతున్నారు. ఈ నేపథ్యంలో ఈనెల 16వ తేదీ మధ్యాహ్నం 1 గంట సమయంలో గవరలక్ష్మీ ఇంటిబయట నిల్చొని ఉంది. ఆ సమయంలో ఓ వ్యక్తి బైకుపై ఆమె వద్దకు వచ్చి మంచి నీళ్లు కావాలని అడిగాడు. నీళ్లు ఇచ్చేలోపే ఆమె మెడలో ఉన్న బంగారు పుస్తలత్రాడు, నల్లపూసలను లాక్కొని అక్కడినుంచి తన బైకుతో సహా పరారయ్యాడు. దీంతో బాధితురాలి కొడుకు గవర వెంకట విజయక ఫిర్యాదు మిగతా11లో

# ప్రజల మెచ్చిన నాయకురాలిగా రూపాంతరం...

# ‘అను’ నిత్యం ప్రజలతో మమేకం..!

‘దర్పం’ దరిచేరనివ్వరు... తండ్రికి చేదోడి వాదోడిగా వుంటూ...

ప్రజా సేవకే అంకితమవుతున్న ‘బూడి’ పెద్ద కుమార్తె, కె.కోటపాడు జడ్పీటీసీ ఈర్లె అనురాధ



వార్త 8లో..

తండ్రి బూడితో అనురాధ (ఫైల్ ఫోటో)

## పేటలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



**పాయకరావుపేట, ఆగష్టు 19 ప్రభాతవార్త**

పాయకరావుపేటలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. పట్టణ కృష్ణవీదిలో ఉన్న శ్రీకృష్ణుని ఆలయంలో భక్తులు విశేషంగా స్వామివిగ్రహాన్ని దర్శించారు. ఇక్కడ శ్రీకృష్ణ యాదవయువజనసంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి నవరాత్రి మహోత్సవాలు నిర్వహి స్తున్నారు. ఈకార్యక్రమంలో భాగంగా నేటిరోజు కలశస్థాపన, పూజా కార్యక్రమాలు జరిగాయి. టిడిపి రాష్ట్రమహిళాఅధ్యక్షురాలు వంగలపూడి అనిత అలాగే బీజేపీరాష్ట్ర కార్యవర్గ సభ్యులుతోటనగేష్ స్వామిని దర్శించిన వారిలో ఉన్నారు. పట్టణంలో నాగరా జుపేట,శ్రీపాండురంగదేవస్థానం వద్ద శ్రీకృష్ణాష్టమి వేడుకలను పురస్కరించుకుని భక్తులు దర్శించి ప్రత్యేకపూజలు ఆచరించారు.

## ఎస్‌నర్సాపురంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు



**పాయకరావుపేటరూరల్, ఆగష్టు 19 ప్రభాతవార్త**

ఎస్‌నర్సా పురం గ్రామంలో శుకృవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు యాదవసంఘం పెద్దలు కమిటీ సభ్యులసమక్షంలో ఘనంగా జరిగాయి. ఉదయం నుంచే భక్తులు గ్రామంలో ఉన్న శ్రీకృష్ణుని ఆలయం సందర్శించిప్రత్యేక పూజలు ఆచరించారు. కోలాటం, చిడతలు వంటి కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీకృష్ణాష్టమి వేడుకలు పురస్కరించుకుని గ్రామంలో భారీఅన్నదాన కార్యక్రమం చేపట్టారు. ప్రతిఏటా కృష్ణాష్టవివేడుకలు సంధర్భంగా భక్తిశ్రద్ధలతో కమిటీసభ్యులు, గ్రామపెద్దల ఆధ్వర్యంలో విశేషంగా కార్యక్రమాలుజరుగుతాయని ఎం తాసు తెలిపారు. అఖిలభారతయాదవ్‌మహాసభ తూగోజిల్లా అధ్యక్షులు కుండలిసాయికుమార్, మంచాలగోపి, శ్రీకృష్ణాలయంలో శ్రీకృష్ణుని విగ్రహాన్ని దర్శించిన వారిలో ఉన్నారు. కమిటీసభ్యులు,గ్రామపెద్దలు ఉన్నారు.

## బాలకృష్ణుడు వేషదారణలో రోహిత్



**పాయకరావుపేట, ఆగష్టు 19 ప్రభాతవార్త**

శ్రీకృష్ణాష్టమి వేడుకలు పురస్కరించుకుని పాయకరావుపేట దుర్గానగర్‌కోలనీ ప్రాంతానికిరోహిత్ బాలబాలకృష్ణుడు వేషదారణలో అ ందరికీ ముదు ్దలొలికించాడు. తలపై నెమలిఫింఛం,చేతిలో పిల్లనగ్రోవిలతో చూసేవారందరికీ కనువిందు చేసాడు. శ్రీకృష్ణాష్టమివేడుకలలో భాగంగా తమపిల్లలకు తల్లిదండ్రులు శ్రీకృష్ణునిగా వేషదారణ అలంకరించి మురిసిపోతుంటారు.

## రాజానగరంను సందర్శించిన జిల్లా వైద్యబృందం

### వైరల్ జ్వరాలపై ఆరా



**పాయకరావుపేటరూరల్, ఆగష్టు 19 ప్రభాతవార్త**

వైరల్‌జ్వరాలతో అల్లల్లాడుతున్న పాయకరావుపేట మండలం రాజానగరంగ్రామాన్ని జిల్లావైద్యఆరోగ్యశాఖాధికారి హేమంత్ ఆదేశాలమేరకు డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ వీర జ్యోతి, జిల్లామలేరియాఅధికారి కెవరహాలదొర వీరంతా శుకృవారం గ్రామపరిసరప్రాంతాలను పర్యవేక్షించారు. శ్రీరామపురం వైద్యాధికారిణి కెకావ్యను జ్వరాలు వ్యాపిం చేందుకు గలముఖ్యకారణాలు అడిగితెలుసుకున్నారు. గ్రామంలో నీరునిల్వఉన్న ప్రాంతాలను పరిశీలించారు. లార్వా విషయంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఇంటి పరిసరాలు పరిశుభ్రంగాఉంచుకోవాలని నీటినిల్వలపై ప్రతిఒక్కరూ మూతలు ఉండేలా చూసుకోవాలన్నారు. దోమలు వృద్ధిచెందకుండా తగిన జాగ్రత్తలు పాటించాల న్నారు. పాఠశాల ఎదురుగా పాడుబడిన నూతిలో చెత్తాచెదారం ఉండటంతో పరిశీలించారు. మలేరియా ఇంచార్జి నోడల్‌ఆఫీసర్‌పిఎన్‌వివిఎస్ ప్రసాద్ మమాట్లాడుతూ గ్రామంలో 379ఇండ్లు ఉండగా 1724మంది జనాభాగా ఉన్నారన్నారు. ప్రతి ఇంటికి వెళ్ళి అవగాహన కల్పిసస్తున్నట్లు చెప్పారు. ఎటువంటి అనారోగ్య లక్షణాలు కన్పించినా వెంటనే రామాలయం వద్ద ఏర్పాటుచేసిన మెడికల్‌క్యాంపు వద్దకు వచ్చిపరీక్షలు చేసుకుని వైద్యసహాయం పొందాలన్నారు. ఈకార్యక్రమంలో పోగ్రాంఅధికారి డాక్టర్ మురళీకృష్ణ పిజెఎంఆర్‌పి నాయుడు, ఆర్‌జెబాలాజీసింగ్, హెల్తుసూపర్‌వైజర్ సూర్య నారాయణ,రాజ్యలక్ష్మి, గంపలజ్యోతి, ఆశాకార్యకర్తలు ఉన్నారు.

## విషపదార్ధం సేవించి మహిళ మృతి



**పాయకరావుపేటరూరల్, ఆగష్టు 19 ప్రభాతవార్త**

జీవితంపై విరక్తిచెంది గుర్తుతెలియని విషపదార్ధం సేవించి ఒక మహిళమృతిచెందినట్లు పాయకరావుపేట మహిళాఎస్ఐ శిరీష తెలిపారు. పాయకరావుపేట మండలం రాజవరంగ్రామానికి చెందిన దుర్గమ్మకు 7ఏళ్ళక్రితం వివాహం జరిగింది. ఒక మగసంతానం. అయితే దుర్గమ్మకు ఏడాదిక్రితంనుండి మతిస్థిమితం సరిగ్గాలేనందున చికిత్సపొందుతున్నట్లు తెలిపారు.19వతేదీ తెల్లవారు ప్రాంతం ఒంటిగంటసమయంలో ఇంటినుండి బైటకు వెళ్ళి రాజానగరంగ్రామం సముద్రసమీపాన ఏదో గుర్తుతెలియని విషపదార్ధం సేవించి మృతిచెందినట్లుతెలిపారు. ఈవిషయంపై కేసునమోదుచేసి దర్యాప్తుచేస్తున్నట్లు ఎస్ఐశిరీష తెలియచేసారు.

## భారతి స్కూల్‌లో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**ఆరిలోవ, ఆగస్టు 19, ప్రభాతవార్త**

స్థానిక 11వ వార్డు ఆరిలోవ భారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో పాఠశాల అధినేత ఎం.వి.రావు నేతృత్వంలో గురువారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాల వేదిక పై శ్రీకృష్ణుని ప్రతిమను ఏర్పాటు చేసి ధూప దీప నైవేద్యములతో స్వామి వారికి ఎంతో భక్తి శ్రద్ధలతో చిన్నారులు, ఉపాధ్యాయులు పూజలు నిర్వహించారు. 'ముద్దులాడే యశోద' గేయానికి చిన్నారులు ప్రదర్శించిన నృత్యం అందరిని అలరించింది. ఉట్టిని కొట్టే సన్నివేశం అద్యంతం ఆసక్తిని రేకెత్తించింది. శ్రీకృష్ణుడు గోపికల వేషధారణలోచిన్నారులు చూడముచ్చట గొలిపారు.

## పట్టణ ప్రణాళిక అధికారులు ఫిర్యాదులు పట్టించుకోరూ...



**గాజువాక, ఆగష్టు19, ప్రభాతవార్త**

జీవీఎంసీ 86,87వార్డుల్లో ఉన్న అనధికార నిర్మాణాలు నిబంధనలుకి విరుద్ధంగా జరుగుతున్న నిర్మాణాలు పై పదుల సంఖ్యలో ఫిర్యాదులు వస్తున్నాయి. జీవీఎంసీ జోనల్ పట్టణ ప్రణాళిక అధికారులు చర్యలుల్లో జాప్యంతో నిర్మాణాలు కొనసాగుతున్నాయి. 87వ వార్డు గణేష్‌నగర్ సచివాలయం పరిధిలో అనధికారికంగా వ్యాపార సముదాయం ఏర్పాటు చేశారు. అయితే సచివాలయం కార్యదర్శి అండతో చర్యలు తీసుకోకుండా నిర్మాణం పూర్తి చేశారు. అదే సచివాలయంకి ఎదురుగా గెడ్డలో నిర్మాణం చేస్తున్నప్పటికీ చర్యలు లేవు. జీవీఎంసీ 86వ వార్డు దువ్వాడ వెళ్ళే ప్రధాన రోడ్డులో సినిమా హాల్‌కి ఎదురుగా అనుమతిలేని అదనపు అంతస్థు నిర్మాణం జరుగుతుంది. అదే రోడ్డులో ఒక ప్రయివేట్ హోటల్‌కి ఎదురుగా మూడు అనధికార సెల్లార్ నిర్మాణాలు జరుగుతున్నాయి. నేటి వరకు వాటికి కనీసం నోటీసు కూడా ఇవ్వకుండా నిర్మాణాలు పూర్తి చేస్తున్నారు. అదే ప్రధాన రోడ్డులో శ్రీకృష్ణనగర్‌కి సమీపంలో నిబంధనలుకి విరుద్ధంగా విస్తరణ రోడ్డుని కలుపుకొని నిర్మాణం జరుగుతుంది. తక్కువ విస్తీరణకి అనుమతి పొంది నిబంధనలు అతిక్రమించి నిర్మాణం పూర్తి అవుతుంది. స్థానిక కూర్మన్నపాలెం సచివాలయంకి కూతవేటు దూరంలోనే సచివాలయం వెనుక వైపే అనధికార అదనపు అంతస్థు నిర్మాణం జరుగుతుంది. ఇలా పదుల సంఖ్యలో నిర్మాణాలు జరుగుతుండటంతో ఫిర్యాదులు వస్తున్న అధికారులు చర్యలు మాత్రం శూన్యం. ఈ నిర్మాణాలు అన్ని సచివాలయం సిబ్బంది అండతో కొనసాగడంకొంత మంది పట్టణ ప్రణాళిక అధికారులే వీరికి అండగా వ్యవహరించడంతో నిర్మా ణాలు జరుగుతున్నాయి అని విమర్శలు వినిపిస్తు న్నాయి. ఏసీబీ అధికారులు గాజువాక జోనల్ పట్టణ ప్రణాళిక పై దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు. ఇకనైనా చర్యలు తీసుకుంటారో లేదో వేచిచూడాలి.



## పంచగ్రామాల భూములు దేవస్థానంవి కాదు

### ఈ సమస్యపై అన్ని అంశాలను కోర్టు దృష్టికి తెస్తాం : సీపీఎం

**విశాఖపట్నం, ఆగస్టు 19, ప్రభాతవార్త**

పంచగ్రామాల భూముల విషయంలో హైకోర్టులో వాదనలు జరిగినట్టు, దానిపై దేవస్థానం భూమిని మీరెలా రెగ్యులరైజ్ చేస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించినట్టు, ఈనెల 25న మళ్లీ ఈ కేసు విచారిస్తామని ప్రకటించడంపై శుక్రవారం తీవ్రంగా స్పందించింది. ఈ కేసులో ఉన్న పెద్ద లోపమేమిటంటే, అటు వాది, ఇటు ప్రతివాదిలిద్దరూ కూడా ఈ భూములన్నీ సింహాచలం దేవస్థానినివేనని ఆమోదించినవారేనని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు తెలిపారు. అటువంటిప్పుడు కోర్టు ఆ అభిప్రాయానికి రావడం సహజమేనన్నారు. కానీ అసలు వాస్తవమేమిటంటే, ఈ భూములు దేవస్థానినివేమీ కాదున్నారు. ఈ భూములపై 1996-97 సంవత్సరాల్లో పెందుర్తి, చినగదిలి తహశీల్దార్లు దేవస్థానానికి ఇచ్చిన పట్టాలు మినహా, దేవస్థానం వద్ద మరే ఇతర ఆధారాలు లేవున్నారు. ఈ పట్టాలు చెల్లవని, ఇదే హైకోర్టు ఆదేశానుసారం వేసిన కేసులో 2010లోనే విశాఖ ఆర్డీఓ తీర్పు చెప్పారన్నారు. మళ్లీ సమగ్ర సర్వే చేపట్టమని ఆర్డర్ జారీ చేశారన్నారు. ప్రభుత్వం నియమించిన ముగ్గురు సభ్యుల ఉన్నతాధికార్ల కమిటీ కూడా ఈ పట్టాలు సక్రమం కాదని నివేదించిందన్నారు. దీనిపై కూడా ప్రభుత్వం నేటికీ ఏ చర్య తీసుకోలేదన్నారు. 1903 గిల్‌న్ సర్వే తర్వాత ఈ భూములపై ఇప్పటివరకు ఎటువంటి అధికారిక సమగ్ర సర్వే జగరలేదన్నారు. ఆ సర్వే రిపోర్టులో రైతుల హక్కులపై స్పష్టమైన ఆధారాలున్నాయని, కానీ దేవస్థానం వద్దే ఏ ఆధారాలు లేవున్నారు. ఈ వాస్తవాలన్నింటినీ హైకోర్టు దృష్టికి తీసుకువెళ్తామన్నారు. ఈ విషయాలన్నీ పరిగణలోకి తీసుకున్న తర్వాత మాత్రమే కోర్టు అంతిమ తీర్పు వెలువడుతుందని భావిస్తున్నామని ఆయన అభిప్రాయపడ్డారు.

## సింహాద్రి చారిటబుల్ ట్రస్ట్ ప్రారంభం

**గాజువాక, ఆగష్టు19, ప్రభాతవార్త.**



విద్య, వైద్యం, పేద ప్రజల ఆకలి తీర్చాలనే సంకల్పం ఉండటం కొందరికే సాధ్యం అని గాజువాక నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జీవీఎంసీ 87వ వార్డు వడ్లపూడి ఎస్.కన్వెన్షన్ హాల్‌లో సింహాద్రి చారిటబుల్ ట్రస్టు ప్రారంభిం చారు. సింహాద్రి ఇండస్ట్రీస్ ఎస్టేట్స్ అధినేత సిగిలపల్లి రవి జన్మదినం సందర్భంగా ట్రస్టు ఏర్పాటు చేశారు. ముఖ్య అతిధిగా హాజరయిన దేవన్‌రెడ్డి మాట్లాడుతూ ఎప్పుడు ప్రజలకు నిస్వార్ధంగా సేవ చేయాలని తపన పడే వ్యక్తి ట్రస్టు ఏర్పాటు చేయటం అభినందనీయం అన్నారు. ముందుగా ట్రస్టు ఫౌండర్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ట్రస్టు ఫౌండర్ రవి, ట్రస్టు చైర్మన్ కవితని సన్మానించారు. కార్యక్రమంలో డీవీ అప్పారావు, లక్కరాజు, రామారావు, బొడ్డ గోవింద్ పాల్గొన్నారు.

## సచివాలయం సిబ్బందే స్పందనలో ఫిర్యాదు?

**గాజువాక, ఆగష్టు19, ప్రభాతవార్త**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజలు సమస్యలు పరిష్కరించాలని ఏర్పాటు చేసిన స్పందన కార్యక్రమంని కొంత మంది స్వార్ధపూర్వకంగా వినియోగిస్తున్నారు. స్పందనలో ఫిర్యాదు చేస్తే పరిష్కరించే అధికారులలో భాగంగా సచివాలయం సిబ్బందే కాసులుకి కక్కుర్తిపడి సచివాలయం నుండి అంతర్జాలంలో స్పందనలో ఫిర్యాదు చేయటం కొసమెరుపు. అయితే వసూల్‌కి పాల్పడటానికే ఇటువంటివి చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. అనధికార నిర్మాణం పై స్పందనలో ఫిర్యాదు చేసి ఫిర్యాదు వచ్చింది అంటూ నిర్మాణదారులు దగ్గరకి తనకి అనుకూలంగా ఉండే వారిని పంపించి వసూల్‌కి పాల్పడుతున్నారు. ఇది తెలిసిన సదరు గణేష్‌నగర్ సచివాలయం మిగిలిన కార్యదర్శులు కంగుతిన్నారు. అయితే ఇటువంటి ఫిర్యాదులతో ఉన్నతాధికారులకి సైతం విసుగిచ్చేసింది. రెండేళ్ళగా ఒక నిర్మాణంకి కూడా నోటీసు ఇవ్వకుండా జీవీఎంసీ చైన్‌మెన్, సచివాలయం కార్యదర్శి ఉమ్మడిగా వసూల్‌కి పాల్పడుతున్నారని బహిరంగంగా విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. ఇకనైనా సంభందిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు

## రాధే కృష్ణా... రాధా కృష్ణులు వేషదారణలో ఆకట్టుకున్న చిన్నారులు

**గాజువాక, ఆగష్టు19, ప్రభాతవార్త**





పారిశ్రామిక ప్రాంతంలో శుక్రవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. అక్కిరెడ్డిపాలెం ప్రాంతానికి చెందిన సాహితీ, సంజనలు రాధాకృష్ణులు వేషదారణలో అలరించారు. రాధిక వేషంలో ఉన్న సాహితీని కృష్ణు డు వేషదారణలో ఉన్న సంజన ఆటపట్టిస్తూ అందరినీ మంత్రముగ్దులను చేసింది. అలాగే మల్కాపురంకి చెందిన 4ఏళ్ల ఆదిత్య చిన్నికృష్ణుడిగా అందరినీ అలరించాడు. చిన్ని చిన్ని అడుగులతో ముద్దుముద్దగా మాట్లాడుతూ ఔరా అనిపించాడు.

## శ్రీసాయి శర్వాణీలో కృష్ణాష్టమి వేడుకలు



**గాజువాక, ఆగష్టు19, ప్రభాతవార్త.**

అక్కిరెడ్డిపాలెం శ్రీసాయి శర్వాణీ పాఠశాలలో శుక్రవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. చిన్నారులు రాధా కృష్ణుల వేషధారణలో అందరినీ అలరించారు. పాఠశాల కర్సపాండెంట్ మౌళి మాష్టారు శ్రీకృష్ణుడి జీవిత చరిత్రను విద్యార్ధులకు వివరించారు. కృష్ణాష్టమిని ఎందుకు జరుపుకుంటారో తెలిపారు. అనంతరం ఉట్టి కొట్టె కార్యక్రమం సందడిగా జరిగింది. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ భార్గవి, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**గాజువాక, ఆగష్టు19, ప్రభాతవార్త**



జీవీఎంసీ 86వ వార్డు రాసాలమ్మకాలనీ యాదవసంఘం సభ్యులు ఆధ్వర్యంలో శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్ర మంలో వార్డు కార్పొరేటర్ లేళ్ల కోటేశ్వరరావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ సుఖ: సంతోషాలతో ఆనందంగా ఉండాలని ఆ కృష్ణుడు దీవెనలు అందరికీ కలగాలని కోరుకున్నాని అన్నారు. కార్య క్రమంలో కాలనీ పెద్దలు ఒమ్మి అప్పలనాయుడు, బొడ్డ రమణ, ముద్ద మురళీమోహన్, టీవీ నాయుడు, దర్బార్ రమేష్, బొట్ట పాలవెల్లి, బరినికాన రమణ, నెల్లూరి శ్రీను, నెల్లూరి ప్రసాద్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సన్ స్కూల్లో కృష్ణాష్టమి వేడుకలు

**భీమునిపట్నం, ఆగస్టు 19 ప్రభాతవార్త**



శ్రీకృష్ణాష్టమి జన్మదినంను పురస్కరించుకుని స్థానిక సన్ స్కూల్లో చిన్నారులు కృష్ణ, యశోద, గోపిక, రాధ వేషధారణలతో చక్కగా అలంకరించుకుని ఆహుతులను అలరింపచేశారు. చక్కని పాటలు, నృత్యాలు, ముద్దులొలికే పలుకులతో ప్రాంగణమంతా పండుగ వాతావరణంతో అలరించింది. కార్యక్రమంలో సన్ స్కూల్ కరస్పాంరెడంట్ కైతపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులందరికీ విద్యతో పాటు మన భారతదేశ సంస్కృుతి సాంప్రదాయాలు కూడా తెలియపరచాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని తెలియజేస్తూ అందరికీ కృష్ణాష్టమి శుబాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో సన్ స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**గాజువాక, ఆగష్టు19, ప్రభాతవార్త**



గాజువాక శ్రీనగర్ గోవర్ధన్‌గిరి ఆలయంలో కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు సూర్యనారాయణ, సహదేవరావు ఆధ్వర్యంలో వేదపండితులు భూషనశర్మ ప్రత్యేక పూజలు చేశారు. ముఖ్య అతిధిగా బిజెపి గాజువాక కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి నర్సింగరావు ,జ్యోతి దంపతులు పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు అనంతరం తీర్ధ ప్రసాదాలను స్వీకరించారు. కార్యక్రమంలో పుష్పలత, కట్టాపద్మ, నాగేశ్వరరావు, ఆలయ కమిటీ పెద్దలు ముఖేశ్వరరావు, గోవిందరావు, శ్రీనివాసరాజు, లక్ష్మణ్‌రాజు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అచ్చెంనాయుడు కాలనీలో బాదుడే బాదుడు కార్యక్రమం



**గాజువాక, ఆగష్టు19, ప్రభాతవార్త.**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాలతో పశ్చిమని యోజకవర్గం శాసన సభ్యులు గణబాబు సూచనల మేరకు 62వ వార్డు ప్రకాశ్‌నగర్, అచ్చెంనాయుడు కాలనీలలో రాష్ట్ర ఎస్సీ సెల అధికార ప్రతినిధి నీలాపు జోగి ఆధ్వర్యంలో గురు, శుక్రవారాలు బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం అధిక ధరలతో ప్రజలను ఎలా ఇబ్బందులకు గురి చేస్తుందో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మాలిబాబు, డొప్ప సన్యాసిరావు, ఎ.చంద్రశేఖర్‌రావు, కె.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ సత్తెమ్మతల్లి పండగ గోడపత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే నాగిరెడ్డి



**గాజువాక, ఆగష్టు19, ప్రభాతవార్త.**

శ్రీశ్రీశ్రీ సత్తెమ్మతల్లి పండగ మహోత్సవం సందర్బంగా శుక్రవారం గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి చేతుల మీదుగా శ్రీ సత్తమ్మతల్లి గౌరీ సేవా సంఘం ఆధ్వర్యంలో గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత రెండున్నర సంవత్సరాలుగా శ్రీసత్తెమ్మతల్లి పండగ మహోత్సవాలు జరగలేదని ఈ సంవత్సరం శుక్రవారం నుండి ఆదివారం వరుకు మూడు రోజుల పాటూ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని ఆఖరి రోజు తెల్లవారు జామునుండే అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు కుంకుమార్చనలు జరుపుతారని అలాగే సాయింకాలం 4గంటల నుండి నేల వేషాలు, తప్పుడుగుళ్ళు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని ఈ తల్లిని దర్శించేందుకు పరిసర ప్రాంత భక్తులు తండోపతండోలుగా వస్తారని వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుంగా ఆలయ కమిటీ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ సూరిశెట్టి శివ, సత్తమ్మతల్లి ఉత్సవ కమిటీ పర్యవేక్షకులు రమణ, మద్దాల అప్పారావు, ఆలయ కమిటీ సభ్యులు కాండ్రేగుల హరినాథ్, భీశెట్టి సింహాచలం నాయుడు, మల్ల నర్సింగరావు, శరగడం కోటి, మల్ల ఆదినారాయణ, శరగడం వెంకటరమణ, పెతకంశెట్టి జోగ అప్పారావు, మొల్లెటి రామఅప్పలనాయుడు, కోయిలాడ పెద్ద అప్పారావు, కోయిలాడ రమణ, జి.మల్ల సత్తిబాబు, కోయిలాడకుమార్, కాండ్రేగుల శివ, నంగిశెట్టి శ్రీను, జగదీష్, లోకనాధం,ఈరోజు గణేష్, కోరుకొండ మంగ పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ సత్తెమ్మతల్లి అమ్మవారి ఆలయంలో 108 కలశాలతో కుంకుమ పూజలు

**గాజువాక, ఆగష్టు19, ప్రభాతవార్త.**



శ్రీశ్రీశ్రీ సత్తెమ్మతల్లి పండగ మహోత్సవంలో భాగంగా మొదటి రోజు శుక్రవారం 108కలశాలతో అమ్మవారికి కుంకుమ పూజలు సత్తమ్మతల్లి గౌరీ సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. పూజలో ప్రతీ ఒక్కరూ పాల్గొని అమ్మవారికి కుంకుమ పూజలు చేసి తల్లి కృపకు పాత్రులు అయ్యారు. అనంతరం ఘట్టాలు ఊరేగింపు నిర్వ హించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ సూరిశెట్టి శివ, సత్తమ్మతల్లి ఉత్సవ కమిటీ పర్యవేక్షకులు రమణ, మద్దాల అప్పారావు, ఆలయ కమిటీ సభ్యులు కాండ్రేగుల హరినాథ్, భీశెట్టి సింహాచలం నాయుడు, మల్ల నర్సింగరావు, శరగడం కోటి, మల్ల ఆదినారాయణ, శరగడం వెంకటరమణ, పెతకంశెట్టి జోగ అప్పారావు, మొల్లెటి రామ అప్పలనాయుడు, కోయిలాడ పెద్ద అప్పారావు, కోయిలాడ రమణ, జి.మల్ల సత్తిబాబు, కోయిలాడ కుమార్, కాండ్రేగుల శివ, కోరుకొండ మంగ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీకృష్ణాలయంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**నక్కపల్లి, ఆగష్టు 19 ప్రభాతవార్త**

శ్రీకృష్ణాష్టమి వేడుకలు పురస్కరించుకుని ఎస్‌రాయవరం మండలం కొత్తపోలవరం శ్రీకృష్ణాలయంలో శుకృవారం ప్రత్యేక పూజలు ఆచరించారు. బీజేపీ నియోజకవర్గకన్వీనర్‌న్యాయవాది ధూళినూకరాజు ఈసంధర్భంగా తెలియచేస్తూ ప్రతిఏటా శ్రీకృష్ణాష్టవివేడుకలు శ్రీకృష్ణాలయంలో ఘనంగా జరుగుతాయన్నారు. ఈసంధర్భంగా అన్నదానసంతర్పణకార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. శ్రీకృష్ణునికి ప్రీతిపాత్రమైన అటుకులను భక్తులు నైవేద్యంగా సమర్పించుకున్నట్లు ధూళినూకరాజు తెలిపారు.

## 'అను' నిత్యం ప్రజలతో మమేకం..!



(ఫైల్ ఫోటో)

**(ప్రభాతవార్త-విశాఖపట్నం)**

ఎదిగే కొలిదీ ఒదిగి వుండాలనే తత్వం ఆమెది... తండ్రి కీలక పదవిలో వున్నా, దర్పం అనేది తన దరిచేరనివ్వరు... ప్రజల మెచ్చిన తండ్రికి చేదోడి వాదోడిగా వుంటూ.. ఆ ప్రజలతో 'అను' నిత్యం మమేకమవుతూ, క్షేత్ర స్థాయి సమస్యలపై 'పోరు' సాగిం చడమే కాదు... ఆ సమస్యలను పరిష్కరించేవరకు నిద్రపోని ఆమె ఎవరో కాదు... రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మాడుగుల ఎమ్మెల్యే బూడి ముత్యాలనాయుడు పెద్ద కుమార్తె అనకాపల్లి జిల్లా, కె.కో టపాడు మండలం జడ్పీటీసీ ఈర్లె అనురాధ. తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ... ఆయన ఆశయాలకు అనుగుణంగా.. చేదోడి వాదోడిగా వుంటూ... ప్రజల కష్టాల్లో పాలుపంచుకుంటూ.. ప్రజా సేవకు అంకితమవుతూ... తన తండ్రికి మరింత పేరు ప్రఖ్యాతలు తెచ్చేందుకు అహర్నిశలు కృషిచేస్తున్నారామె. 'పదవి'తో దర్పానికి పోకూడదు.. ఆ పదవి బాధ్యతతో కూడినదిగా భావించాలం టారా మె. ఆ పదవి ద్వారా పది మందికి మేలు చేసిన నాడే సార్ధకత అనేది వుంటోందంటారామె. రాజకీయ వారసత్వమనేది తాత, తండ్రుల నుంచి కాదు... ప్రజల మెచ్చిన సేవకు రాలుగా వుంటే... ఆ ప్రజలే రాజకీయంగా గుర్తింపు నిస్తారంటారు ఈర్లె అనురాధ. వి.మాడుగుల నియో జకవర్గంలో ఏ గ్రామానికి వెళ్లినా.. బూడి ముత్యాల నాయుడు పెద్ద కుమార్తెగా ఈర్లె అనురాధను తెలియని వారుండరు. ఆయా గ్రామాల్లో క్షేత్ర స్థాయి ప్రజల్ని ఏ ఒక్కర్ని అడిగినా చెబుతారామె కోసం. వివరాలోకెళ్తే.... ఈర్లె అనురాధ ప్రాధమిక విద్యను భీమిలి మండలంలోని కేథడ్రల్ పాఠశాలలో, ఉన్నత విద్యను ఎంవీపీ పబ్లిక్ పాఠశాలలో, ఇంటర్ విద్యను శ్రీచైతన్య విద్యా సంస్థలో పూర్తిచేశారు. ఇంటర్ విద్య అయిన వెంటనే వివాహమైన ఆమె.. విద్యను మాత్రం ఆపలేదు. దూరవిద్య ద్వారా డిగ్రీని కూడా పూర్తి చేశారు. ప్రస్తుతం పీజీ చేసేందుకు సిద్ధమవుతునా న్నరామె. ఆమె తాత సర్పంచ్‌గా కొనసాగారు. తండ్రి బూడి ముత్యాలనాయుడు కూడా అదే గ్రామానికి సర్పెంచ్‌గా సేవలందించడం ద్వారా ప్రస్తుతం రాజకీయంగా ఉన్నతమైన ఉపముఖ్యమంత్రి పదవిలో కొనసాగుతున్నారు.

### పాదయాత్ర.. ఓదార్పు యాత్రల్లోనూ.. తాను సైతం!

స్వర్గీయ వైఎస్సార్ చేపట్టిన పాదయాత్రలోనూ... వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేపట్టిన ఓదార్పుయాత్ర, షర్మిల ఆ తరువాత జగన్మోహన్‌రెడ్డి చేపట్టిన పాదయాత్రలోనూ భాగస్వామ్యమయ్యారు బూడి ముత్యాలనాయుడు పెద్ద కుమార్తె అయిన ఈర్లె అనురాధ. 2014లో వైఎస్సార్‌సీపీ నుంచి వి.మాడగుల నియోజకవర్గం నుంచి బరిలోకి దిగిన తండ్రి బూడి ముత్యాలనాయుడుకు మద్దతుగా ప్రచార బరిలోకి దిగారు ఆయన పెద్ద కుమార్తె ఈర్లె అనురాధ. ఆ ఎన్నికల్లో గ్రామ, గ్రామాన్న విస్తృతంగా ప్రచారం చేశారామె. ఆ ఎన్నికల్లో అత్యధిక మేజా ర్టీతో ఆమె తండ్రి బూడి విజయం సాధించి నప్ప టికీ... ఆ పార్టీ ప్రతిపక్ష పా త్ర అవలంభిం చాల్సి వచ్చింది. ప్రతిపక్షంలో వున్నప్పటికీ... అధికారంలో వున్న టీడీపీ ఆ నియోజకవర్గం అభివృద్ధికి సహా య నిరాకరణ చేస్తూ... ఆ ప్రభుత్వం 'బూడి'ని కాస్త ఇబ్బందులకు గురిచేసిందని చెప్పకతప్పదు. ఆ సమయంలో తండ్రికి అండగా వుంటూ, ఆయన బాగోగులను చూసుకుంటూ... ప్రజా సమస్యలపై 'పోరు' సాగిస్తూ, పార్టీ ప్రతిష్టకు కృషి చేయడంలో ఈర్లె అను రాధ భాగస్వామ్యమయ్యారనడంలో ఎటువంటి సందేహం లేదు. 20 19లో జరిగిన ఎన్నికల్లోనూ తండ్రి బూడి ముత్యాలనాయుడుకు మద్దతుగా విస్తృతంగా ప్రచారం చేపట్టారు. ఏ గ్రామానికి వెళ్లినా... అక్కడున్న ప్రజలతో మమేకమవుతా... ఆ ప్రజలకు మరింత దగ్గరయ్యారు ఈర్లె అనురాధ. ఆ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా బూడి ముత్యాలనాయుడ్ని అత్యధిక మేజార్టీతో గెలిపించడంలో కీలకపాత్ర వహించారు తన పెద్ద కుమార్తె ఈర్లె అనురాధ. తండ్రికి చేదోడి, వాదోడిగా వుంటూ, ఆయన కష్టాల్లో పాలుపంచుకోవాలన్నదే తన ముందున్న కర్తవ్యంగా భావించే ఈర్లె అనురాధ తప్పనిసరిస్థితుల్లో ప్రత్యక్ష రాజకీయాల్లో కాలుమోపాల్సి వచ్చింది. 2020లో జరిగిన జడ్పీటీసీ ఎన్నికల్లో సడన్‌గా అనకాపల్లి జిల్లా కె.కోటపాడు మండలం నుంచి బరిలోకి దిగారామె. తండ్రి బుడి ముత్యాలనాయుడు తోడ్పాటు... ప్రజలకు చేసిన సేవలతో జడ్పీటీసీగా అత్యధిక మేజార్టీతో విజయం సాధించారు ఈర్లె అనురాధ.



(ఫైల్ ఫోటో)



(ఫైల్ ఫోటో)

### ఏ కష్టమొచ్చినా.. తానున్నానంటూ...

ఏ కష్టమొచ్చినా... తానున్నానంటూ... ఆ ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుంటారు బూడి ముత్యాలనాయుడు పెద్ద కుమార్తె ఈర్లె అనురాధ. 'అను' నిత్యం ఆ ప్రజలకు అందుబాటులో వుంటూ.. వైద్య పరంగా వారితో పాటు ఆస్పత్రులు చుట్టూ పరుగులుతీస్తారు ఈర్లె అనురాధ. కోవిడ్ సమయంలో ఆ నియోజకవర్గం ప్రజలకు తానున్నానంటూ... అభయమివ్వడమే కాదు... కేజిహెచ్‌లో తానే స్వయంగా వుంటూ ఆ కోవిడ్ బారిన పడిన వారికి ఏమి కావాలంటే వాటిని అందజేసిన ఈర్లె అనురాధపై మరింత అభిమానాన్ని పెంచుకున్నారు ఆ నియోజకవర్గం ప్రజలు.

### గడప గడపకూ..

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'గడప గడపకూ మన ప్రభుత్వం'తో ప్రజల చెంతకు వెళ్తున్న బూడి ముత్యాలనాయుడు పెద్ద కుమార్తె, కె.కోటపాడు జడ్పీటీసీ ఈర్లె అనురాధకు బ్రహ్మరథం పడుతున్నారు. ఆయా గ్రామాల్లో ప్రతి గడపకూ వెళ్తూ... 'జగనన్న' చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ.. ప్రజల చెంతకు వెళ్తున్నారామె. ఏ గ్రామానికి వెళ్లినా.. అప్యాయంగా పలకరించడమే కాదు... ఆ ప్రజలతో మమేకమవుతూ తండ్రి తగ్గ తనయురాలుగా నిలుస్తున్నారు ఈర్లె అనురాధ. జనం మెచ్చిన నాయకురాలుగా... బూడి ముత్యాలనాయుడు అడుగుజాడల్లో క్రమశిక్షణ కలిగిన నాయకురాలుగా... ఎదిగే కొలదీ ఒదిగి వుండాలనే తత్వం కలిగిన అనురాధను భవిష్యత్ రాజకీయాల్లో ఉన్నతపాత్ర వహించాలని కోరుకుంటున్నారు ఆ నియోజకవర్గం ప్రజలు.

## శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో 4వ వారం శ్రావణలక్ష్మి పూజలు



అల్లిపురం, ఆగస్టు 19, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర జిల్లాల ఇలవేల్పు శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో శ్రావణ మాసం సందర్భంగా జరుగు శ్రావణలక్ష్మి ప్రత్యేక పూజలు గురువారం శ్రీఅమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. శ్రీ అమ్మవారికి దేవస్థానంలో ముత్తైదువులతో పవిత్ర శ్రావణమాసంలో నార్వహించే ఉచిత సామూహిక శ్రావణలక్ష్మీ ్మ ప్రత్యేకపూజలు శుక్రవారం ఉదయం నుంచి నిర్వహించారు. ఈ పూజలో 100 మంది భక్తులు పాల్గొన్నారు. వీరికి శ్రీఅమ్మవారి డాలర్ ప్రసాదం అందజేశారు. వీరికి శ్రీ అమ్మవారి డాలర్ ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహాణాధికారిణి కె శిరీష ధర్మకర్తల మండలి చైర్మన్ కె సింహాచలం ధర్మకర్తలు బొదిలపాటి సత్యరూపవాణి, ఏ ధనలత, ఏం అశోక్‌కుమార్, బి వెంకటరత్నం, బి అనురాధ, ఎస్ సతీష్, వి మారుతిప్రసాద్, ఎన్‌ఎస్‌ఎస్ సుబ్రహ్మణ్యం, ఎస్ సురేష్ ఎక్స్ అఫిసియో మెంబర్ కె శ్రీనివాస్ ప్రత్యేక ఆహ్వానితులు ఏ వి రామకృష్ణరావు జి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. ఉచిత సామూహిక శ్రావణలక్ష్మీ ప్రత్యేక పూజలు ఈనెల 26న ఉదయం 6.30కు నిర్వహించబడును. కావున ఆసక్తి గల భక్తులు దేవస్థానం కార్యాలయంలో లభ్యమగు దరఖాస్తులు పూర్తి చేసి తిరిగి కార్యాలయంలో అప్పగించి పూజకు హాజరు కావలసినదిగా కోరడమైనది.

## శ్రీకృష్ణ లీలామృతమే కృష్ణాష్టమి

### హిందూ ధర్మానికి నవభారత నిర్మాణానికి శ్రీకృష్ణుడే మూలపురుషుడు

### బీజేపీ వైద్యవిభాగం కన్వీనర్ రూపాకుల

అల్లిపురం, ఆగస్టు 19, ప్రభాతవార్త




శ్రీగాయిత్రి వెల్ఫేర్ కల్చరల్ యూత్ అకాడమీ ప్రకృతి చికిత్సాలయం మహారాణిపేట ఆవరణలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రూపాకుల రవికుమార్ పాల్గొని మాట్లాడుతూ పండుగల దేశ ఐక్యతను ప్రతి రూపాలని కృష్ణాష్టమి సందర్భంగా ప్రతి వీధిలోనూ ఉట్టిలు కొడుతూ స్త్రీ పురుష వయోభేదం లేకుండా అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొంటారని అన్నారు. ఇది భారతీయ ప్రాచీన సంస్కృతిలో ఒక భాగమని మన సంస్కృతిని కాపాడవలసిన బాధ్యత మనదే అని అన్నారు. ఈ కార్యక్రమంలో గోపికవేషధారులు జయంతి ఫణికాత్య క్షీరాబ్దిదుతి, డాక్టర్ లక్ష్మీనారాయణ, ఎస్ శ్రీలక్ష్మీ, ప్రభల భారతి, ఎస్.మహేష్, ఎస్.చాతుర్య, గేదెల శ్రీహరి, మంగ రమణ, కొండమ్మ, బంగారమ్మ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో నగర మేయర్



ఆరిలోవ, ఆగస్టు 19, ప్రభాతవార్త

శ్రీకృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక 12వ వార్డు పెదగదిలి సాలిపేట శ్రీ బాలమురళి కృష్ణ యాదవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిధిగా నగర మేయర్ గొలగాని హారివెంకటకుమారి శ్రీనివాస్ దంపతులు హాజరయ్యారు. సంఘం కమిటీ సభ్యులు మేయర్ దంపతులకు పూలమాలలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ శ్రీ మహా విష్ణువు లోకోద్ధరణకు ఒక్కొక్క యుగంలో ఒక్కొక్క అవతారమెత్తి ధర్మాన్ని రక్షించారని, ద్వాపరయుగంలో శ్రీమహా విష్ణువు ఎనిమిదవ అవతారం శ్రీకృష్ణ అవతారమని, శ్రీముఖ నామ సంవత్సరం శ్రావణమాసం బహుళ అష్టమి నాడు రోహిణి నక్షత్రంలో దేవకి వసుదేవుల అష్ట గర్భములో సరసాలలో అర్ధరాత్రి జన్మించారని తెలిపారు. ఆయన చేసిన ప్రతి కార్యం లోక రక్షణకే చేశారని మహాభారతాన్ని ధర్మం వైపు ముందుండి నడిపించే గెలిపించారని తెలిపారు. ఆయన లీలలు అమోఘమని, సకల జీవుల్నీ ప్రేమించారని తెలిపారు.

## శ్రీ సత్యసాయి విద్యావిహార్ స్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలు



అల్లిపురం, ఆగస్టు 19, ప్రభాతవార్త

ఎంవిపికాలనీలో వున్న సాంస్కృతిక కార్యక్రమాలతో అత్యంత వైభవంగా శ్రీకృష్ణాష్టమి జరుపుకున్న శ్రీ సత్యసాయి విద్యావిహార్ స్కూలు విద్యార్థులు కృష్ణాష్టమి సందర్భంగా శుక్రవారం ఎంవి పి కాలనీలోని శ్రీసత్యసాయి విద్యావిహార్ స్కూలు విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ విశేషంగా అలరించాయి. విద్యార్థులు కృష్ణుడు, గోపికల వేషధారణలో అందరినీ అలరించారు. చిన్నారులు ఉట్టి కొట్టే పండుగ కూడా నిర్వహించారు. చిన్నారుల అద్భుత ప్రతిభను శ్రీసత్యసాయి విద్యా విహార్ ప్రిన్సిపాల్ అయ్యగారి కౌసల్య ప్రశంసించారు.

## ఘనంగా ఇస్కాన్ ప్రాంగణంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



అల్లిపురం, ఆగస్టు 19, ప్రభాతవార్త

అంతర్జాతీయ శ్రీకృష్ణ చైతన్య సేవాసంస్థ ఇస్కాన్ ప్రాంగణంలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు జరిగాయి. శ్రీ రాధాకృష్ణ మూర్తులు, సుభద్రా బలబద్ర సమేత శ్రీజగన్నాధ స్వామివారిని సర్వాంగ సుందరంగా అలకరించి సాంప్రదాయ రీతిలో అర్చనలు నిర్వహించారు. అనంతరం మాయాపూర్ భక్త బృందం సామూహికంగా హరే కృష్ణ మహామంత్ర సంకీర్తన మధురంగా నిర్వహించిన ఉట్టి కొట్టే సంబరం చిన్నారులచే విచిత్ర వేషధారణ వివిధ సంస్కృతిక సంస్థలచే ఏర్పాటు చేసిన కోలాటం జానపద నృత్యం, కూచిపూడి నృత్య ప్రదర్శన కూడిన పోటీలు ఆద్యంతం అందరినీ ఆకట్టుకున్నాయి. ఇస్కాన్ విశాఖ నగర శాఖ అధ్యక్షులు సాంబదాస్ శ్రీకృష్ణ పరమాత్ముని దివ్య అవతార విశిష్టతను తన ప్రవచనం ద్వారా భక్తులకు తెలిపారు. రాత్రి 12 గంటలకు నిర్వహించిన ఉయ్యాల ఉత్సవం ఆధ్యాత్మిక చైతన్యాన్ని దివ అనుభూతిని కలిగించింది. వేడుకగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాతాజీ నీతాయ సేవిని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్, విజెఎఫ్ అధ్యక్షులు అప్పన్న, ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు, ఇస్కాన్ జీవితకాల సభ్యులు దాతలు అర్చకులు సేవకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి వాల్తేరు సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ కార్యవర్గ సమావేశం




(ప్రభాతవార్త, విశాఖపట్నం)

జిల్లా స్థాయి వాల్తేరు సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో వాల్తేరు సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ నూతన అధ్యక్ష పదవికి గాను మామిడి రమణని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా జగదీష్‌బాబు, విశిష్ట అతిధులుగా చంద్రశేఖర్ వచ్చేశారు. కార్యవర్గ సమావేశంలో మొత్తం సభ్యులు తమ అంగీకారం ఏకగ్రీవంగా తెలియజేశారు. అనంతరం అభినందన సభ ఏర్పాటు చేసి నూతనంగా ఎన్నికైన అసోసియేషన్ అధ్యక్షులు మామిడి రమణ, ప్రత్యేక ఆహ్వానితులు జగదీష్‌బాబును, విశిష్ట అతిధితో చంద్రశేఖర్‌ను కార్యవర్గ సభ్యులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ విషయాన్ని అసోసియేషన్ కార్యదర్శి ఎన్.సూర్యనారాయణ తెలియజేశారు.

## లక్ష గాజులు, ముత్యాల వస్త్రాలంకరణలో కన్యకాపరమేశ్వరి

అల్లిపురం, ఆగస్టు 19, ప్రభాతవార్త



విశాఖనగరం వన్‌టౌన్ కురుపాం మార్కెట్ ప్రాంతంలో వెలసియున్న కన్యకాపరమేశ్వరి దేవాలయంలో జరుగుతున్న శ్రావణమాస ఉత్సవాల్లో భాగంగా నాల్గవ శుక్రవారం అమ్మవారు లక్ష గాజులు, ముత్యాల వస్త్రాలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలో అమ్మవారి మూలవిరాట్‌కు తెల్లవారు జామున నుంచి శుద్ధజలం, పాలు, పెరుగు, తేనె, గంధం పసుపు, పంచదార వంటి 108 ద్రవ్యాలు వివిధ రకాల పండ్ల రసాలతో ప్రత్యేక క్షీరాభిషేకం నిర్వహించిన పిదప అమ్మవారికి ప్రత్యేక పూజలు గావించి అమ్మవారికి ముత్యాల వస్త్రాలంకరణలో భక్తులకు దర్శనం కల్పించినట్లు కన్యకాపరమేశ్వరి దేవస్థానం సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఆరిశెట్టి దినకర్, గ్రంధి రామకృష్ణారావు తెలిపారు. దేవాలయ ప్రాంగణంలో మహిళలు సామూహిక లలితాసహస్రనామ



పారాయణం చేసిన పిదప దేవస్థాన ఆస్థాన పురోహితులు ఆర్‌బి బి కుమార్‌శర్మ నేతృత్వంలో సుమారు 300 మంది మహిళల చేత సామూహిక శ్రచక్రసహిత కుంకుమ పూజలు, లక్ష గాజులతో ప్రత్యేక పూజలు నిర్వహించినట్టు తెలిపారు. ఆలయ మండపంలో ఏర్పాటు చేసిన వాసవి మాత ఉత్సవ విగ్రహానికి గాజులతో ప్రత్యేక అలంకరణ చేశారు. సామూహిక పూజలు అనంతరం గాజులు కుంకుమ మహిళలు పూజలు చేసిన లక్ష గాజులను అమ్మవారి మూలవిరాట్టుకు సమర్పించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నట్లు ప్రత్యేకంగా ఉత్సవ కమిటీ ఉపసంఘ చైర్మన్ పాలూరి వరప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్యకాపరమేశ్వరి దేవస్థానం సంఘం కోశాధికారి సుగ్గు శివకుమార్, మహిళా విభాగం సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గీతం పూర్వవిద్యార్థుల రజతోత్సవ కలయిక




రుషికొండ, ఆగస్టు 19, ప్రభాతవార్త

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో 1997 సంవత్సరంలో ఇంజనీరింగ్, మేనేజ్‌మెంట్ కోర్సులు అభ్యసించి దేశ విదేశాలలో స్థిరపడ్డ పూర్వవిద్యార్థులు గీతం నుంచి డిగ్రీలు అందుకుని 25 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా రజతోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గీతం వ్యవస్థాపకులు స్వర్గీయ ఎమ్‌వివిఎస్ మూర్తి విగ్రహానికి నివాళులు అర్పించి ఆయన గీతం అభివృద్ధికి చేసిన కృషిని కొనియాడారు. తాము గీతంలో విద్యాభ్యాసం చేసినప్పటికి నేటికి జరిగిన అభివృద్ధి ప్రశంసించారు. తాము చదివిన విభాగాలను ప్రయోగశాలలను, తరగతి గదులను పరిశీలించి గత స్మృతులను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా తమకు విద్యాభ్యాసం చేసిన అధ్యాపకులను తరగతి గదులను పరిశీలించి గత స్మృతులను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా తమకు విద్యాభ్యాసం చేసిన అధ్యాపకులను పేరు పేరునా తలచుకుని సన్మానించారు. ఈ సందర్భంగా జరిగినకార్యక్రమంలో గీతం అధ్యక్షుడు ఎమ్ శ్రీభరత్ మాట్లాడుతూ గీతం విద్యాసంస్థకు పేరు ప్రఖ్యాతులు రావడంలో పూర్వవిద్యార్థుల పాత్ర ఉందన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయాన్ని 2040 సంవత్సరం నాటికి ప్రపంచ ప్రఖ్యాత విద్యా సంస్థలలో ఒకటిగా తీర్చిదిద్దే ప్రణాళికలో ఉన్నామని దీనికి పూర్వ విద్యార్థుల సహకారం అవసరం అని తెలిపారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పెద్దఎత్తున హజరయ్యారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు.

## నేత్రపర్వంగా 'శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

విశాఖపట్నం, ఆగస్టు 19, ప్రభాతవార్త



స్థానిక 39వ వార్డు పరిధి, వాడవీధిలో వున్న శ్రీస్వామి వివేకానంద సంస్థలో శుక్రవారం శ్రీకృష్ణుని జన్మాష్టమి వేడుకలు నేత్రపర్వంగా జరిగాయి. ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ జహీర్ అహ్మద్, కళాఆస్పత్రి అధినేత డాక్టర్ రమణమూర్తి, రౌండ్ టేబుల్ సేవాసంస్థ చైర్మన్ మక్సూద్ అహ్మద్ తదితరులు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. 1008 లడ్డూలతో నైవేద్యం సమర్పించారు. మధ్యాహ్నం జరిగిన శ్రీకృష్ణుని అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పెద్దసంఖ్యలో భక్తులు స్వామివారి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. భగవద్గీత పారాయణం, అష్టోత్తర శతనామావళి, సంకీర్తనలు ఆలాపన కార్యక్రమాలను భక్తితో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు సూరాడ అప్పారావు, బండారు గజపతి స్వామి, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణా కళాశాలను సందర్శించిన అమెరికన్ కాన్సులేట్ జనరల్ ప్రతినిధులు




అల్లిపురం, ఆగస్టు 19, ప్రభాతవార్త

స్థానిక డాక్టర్ విఎస్ కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అమెరికన్ కాన్సులేట్ జనరల్ హైదరాబాద్ ప్రతినిధులైన సలీం ఖాదర్, జో క్రిస్టఫర్ విచ్చేశారు. వారు కళాశాలను సందర్శించిన తర్వాత కళాశాల అధ్యాపకులతో సంభాషించారు. ఆంధ్రప్రదేశ్ విశ్వకళాపరిషత్‌లో గల అమెరికన్ కార్నర్ ద్వారా యూత్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్స్ స్టూడెంట్స్‌కు అధ్యాపకులకు ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ వర్క్‌షాప్స్ నిర్వహిం చగలమన్నారు. ఆంగ్ల భాషా ప్రావీణ్యమును అభివృద్ధి చేసే కార్యక్రమాలను అమెరికన్ కార్నర్ అనుసంధానంతో చేయవచ్చని అన్నారు. భారతదేశంలాంటి దేశాల్లో డిజాస్టర్ మేనేజ్మెంట్ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ.విజయబాబు, వైస్ ప్రిన్సిపాల్ డా.సివియస్‌యస్‌ఎస్ శాస్త్రి, ఆంగ్ల విభాగాధిపతి డాక్టర్ వి సుధీర్, జెకేసి కోఆర్డినేటర్ డాక్టర్ జి రాజశేఖర్, ఐ క్యూ ఎసి కోఆర్డినేటర్డాక్టర్ సిహెచ్ లలిత, డిఆర్సి కోఆర్డినేటర్ డా.జయ, డా.ఎస్వీ రామారావు, ఉషాజ్యోతి, డా.జి శ్రీనివాస్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న తిప్పల దేవన్‌రెడ్డి

గాజువాక, ఆగస్టు19, ప్రభాతవార్త



జీవీఎంసీ 87వ వార్డులో కణితి సేవా సంఘం, బొట్టవానిపాలెం గుడి కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి హాజరయ్యారు. శ్రీకృష్ణుడుకి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం తీర్ధ ప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకృష్ణుడి జీవిత చరిత్రను ప్రతీ ఒక్కరూ తెలుసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో నాయకులు బొడ్డ గోవింద్, కోమటి శ్రీను, ప్రగడ వేణుబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ బ్యాంక్ సరస్వతి పార్కు బ్రాంచ్‌లో కస్టమర్స్ డే మీట్



అల్లిపురం, ఆగస్టు 19, ప్రభాతవార్త

ఇండియన్ బ్యాంక్ 115 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా డాబాగార్డెన్స్ సరస్వతి పార్క్ బ్రాంచ్‌లో కస్టమర్ డే మీట్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఖాతాదారులకు అందించే సేవల గురించి సైబర్ నేరాలు పట్ల అవగాహన తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి, బ్యాంకు అందించే రుణాలు, ఫిక్స్‌డ్ డిపాజిట్లు మొదలగు అంశాలపై రీజయన్ జోనల్ మేనేజరు సిహెచ్.వెంకటరమణ, బ్రాంచ్ మేనేజర్ శివప్రసాద్ పలు సూచనలతో కస్టమర్లకు అవగాహన కల్పించారు. అదేవిధంగా కస్టమర్లకు బ్యాంక్ ఉద్యోగులు అందరూ నాణ్యమైన సేవలను అందించి ఖాతాదారుల నమ్మకాన్ని సంపాదించేవిధంగా కృషి చేయాలని కోరారు. అదేవిధంగా ఈ కస్టమర్స్ డే మీట్ కార్యక్రమాన్ని ఇండియన్ బ్యాంక్ విశాఖ రీజియన్‌లోని అన్ని బ్రాంచ్‌లలో నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో కస్టమర్లు, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీప్రకాష్ విద్యానికేతన్‌లో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం



అల్లిపురం, ఆగస్టు 19, ప్రభాతవార్త

శ్రీప్రకాష్ విద్యా నికేతన్ ప్రతీ సంవత్సరం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం ఈసారి కూడా ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ప్రముఖ చాయచిత్రగ్రహకులు బి కె అగర్వాల్ ఫెలో ఇండియా ఇంటర్నేషనల్ ఫోటోగ్రఫీ కౌన్సిల్, బి ఏ ఎన్ ఎన్ నందా ద హిందు చీఫ్ న్యూస్ ఫోటోగ్రఫర్, కె ఆర్ దీపక్, డాక్టర్ ఉమేష్‌మహన్‌శెట్టి డైరెక్టర్ హోమీ బాబా క్యాన్సర్ ఆసుపత్రి, రీసెర్చ్ సెంటర్ తదితరులు పాల్గొన్నారు. శ్రీప్రకాష్ విద్యార్థులకు జరిగిన ఫోటోగ్రఫీ పోటీలకు గాను 1400 ఫోటోల వరకూ సేకరించడం జరిగింది. సీనియర్, జూనియర్ విభాగాల నుంచి 300 మంది విద్యార్థులు పోటీలో పాల్గొనడం జరిగింది. జూనియర్ విభాగానికి గానూ విశాఖ వుడాపార్క్, ఫిషర్‌మెన్ ఆఫ్ వైజాగ్ అంశాలను సీనియర్ విభాగానికి గాను హెరిటేజ్ ఆఫ్ వైజాగ్, ప్లాస్టిక్ అనర్ధం అనే అంశాలను ఇచ్చారు. విద్యార్థులు ఎంతో శ్రమపడి తమ సృజనాత్మక శక్తిని జోడించి మంచి మంచి చిత్రాలను తీయడం జరిగింది. వీటినుంచి ప్రధమ ద్వితీయ, తృతీయ స్థానాలను, కన్సోలేషన్ ప్రైజులకు ఎంపిక చేయడం జరిగింది. ఫోటోగ్రఫీ దినోత్సవం కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిధిలుగా అగర్వాల్ మాట్లాడుతూ ఫోటోగ్రఫీ మెళుకువలను తెలియజేశారు. కెఆర్ దీపక్ పవర్‌పాయింట్ ప్రెజంటేషన్‌తో, కోవిడ్ కష్టసమయంలో తీసిన ఫోటోలను అడవులలో జంతుజాలం మధ్య ఎంతో ధైర్యంతో తీసిన, క్రీడలకు సంబంధించిన ఫోటోలను విద్యార్థులకు చూపించారు. తీసిన ఫోటోగ్రఫీలను ప్రదర్శించారు. బిఏఎన్ నంద కెరియర్ అండ్ ఫోటోగ్రఫీ గురించి మాట్లాడారు. ఫోటోగ్రఫీకి మంచి భవిష్యత్ ఉందని సైటింఫిక్ పరిశ్రమల ప్రకటనలు, వెడ్డింగ్ మొదలగు అనేక రంగాల్లో ఫోటోగ్రఫీ అవసరమైందని అన్నారు. డాక్టర్ ఉమేష్ మహ ంతీ మాట్లాడుతూ పిల్లలు తీసిన ఫోటోల్లో నేను మంచి మానవత్వమున్న ఆలోచనని చూశాను, ప్లాస్టిక్ వాడకం ద్వారా జీవజాలానికి వచ్చే నష్టం చక్కగా చూపెట్టారని అన్నారు. చివరగా పాఠశాల డైరెక్టర్ చిట్టూరి వాసుప్రకాష్, విద్యార్థుల సృజనాత్మకశక్తిని ప్రశంసిస్తూ అభినందించారు. ముఖ్యఅతిధుల చేతులమీదుగా విజేతలైన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. ముఖ్యఅతిధులను పాఠశాల డైరెక్టర్ చిట్టూరి వాసుప్రకాష్ ఘనంగా సత్కరించారు.

## ఇండియన్ పెంటెకోస్టల్ చర్చిలో పేద మహిళలకు కుట్టుమిషన్ పంపిణీ

### ఆంధ్రప్రదేశ్ క్రిస్టియన్ మైనార్టీ ఫెనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ జాన్‌వెస్లీ



అల్లిపురం, ఆగస్టు 19, ప్రభాతవార్త

జైలురోడ్డు నందు వున్న ఇండియన్ పెంటెకోస్టల్ చర్చిలో సిఎల్‌సి మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో పేద మహిళలకు కుట్టుమిషన్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఆంధ్రప్రదేశ్ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ బొల్లవరపు జాన్‌వెస్లీ హాజరయ్యారు ముందుగా కార్యక్రమ నిర్వాహకులు సుధీర్ మహంతి, జాన్వవెస్లీని ఘనంగా సత్కరించారు. అనంతరం జాన్‌వెస్లీ చేతుల మీదుగా కుట్టుమిషన్‌లు 50మంది మహిళలకు 50 కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. అదేవిధంగా సెక్స్ వర్కర్లు, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. సుధీర్ ఇలాంటి కార్యక్రమాలు చేయడం గొప్ప విషయమని సుధీర్‌ను ఆదర్శంగా తీసుకుని మంత్రిత్వ శాఖలు ఇలాంటి సమాజానికి మేలు చేస్తాయని జాన్‌వెస్లీ సూచించారు.

## శ్రీనగర్‌లోని మానసా అపార్ట్‌మెంట్‌లో శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలు

అల్లిపురం, ఆగస్టు 19, ప్రభాతవార్త



శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా శ్రీనగర్‌లోని మానసా అపార్ట్‌మెంట్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణారాధికల విగ్రహానికి అపార్ట్‌మెంట్ వాస్తవ్యులు శ్రీ స్వామివారికి విశేష పూజా కార్యక్రమాధులు నిర్వహించారు. ఇందులో భాగంగా శ్రీ స్వామివారికి పంచామృతాభిషేకాలు, వివిధ రకాలు పూలతోను, వివిధ రకాల పండ్లు ఫలాలతోను, వివిధ ప్రసాదాలతోను శ్రీ స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. మహిళలు అందరూ శ్రీ లలితా సహస్రనామములు, విష్ణుసహస్రనామాలు వంటివి పఠించారు. అనంతరం పిల్లలు అందరూ ఉట్టికొట్టే కార్యక్రమం కూడా ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులందరికీ ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాలు అన్ని పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో శ్రీ స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. పిల్లలు అందరూ విచిత్ర వేషధారణ, గోపికలుగా అలంకరించారు. శ్రీ రాధకృష్ణస్వామి వారి కృపా భక్తులందరిపై వుండాలని మానసా అపార్ట్‌మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కోరారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

### శ్రీకృష్ణతత్వంపై రామకృష్ణనంద ప్రవచనం



భీమునిపట్నం, ఆగస్టు 19, ప్రభాతవార్త

లోకంలో సమస్య మనవాడిని భగవంతుడు శ్రీకృష్ణుడు నడిపించే విషయాలను వడ్లపూడి రామకృష్ణనంద స్వామి తన అనర్గళమైన ఉపన్యాసంతో భక్తులను అలరింపచేశారు. శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని బ్యాంకు కాలనీ రాధిక రెసిడెన్షియల్ భవనంలో రామకృష్ణ కృష్ణ తత్వంపై జరిగిన ప్రవచనానికి భక్తులు విశేషంగా హాజరైనారు. రామకృష్ణానంద తన అద్భుత గానంతో భక్తుల హృదయాలను రంజింపచేశారు. ఆధ్యాత్మిక వేత్త ప్రముఖ వ్యాపారి రాధిక అచ్చెరామ అన భవనంలో ప్రత్యేకంగా నిర్మించిన ఆధ్యాత్మిక హాలులో రామకృష్ణానంద ప్రవచనం జరిగింది. రామకృష్ణ నంద కృష్ణుడి లీలు చెబుతూ సర్వం కృష్ణమయం అన్నారు. డిఆర్‌డిఎ చైర్మన్ భీమిలి జెడ్పీటీసీ గాడు వెంకటప్పుడు, పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు మాదా బత్తుల గురునాథరావు, సింగన్న చంద్ సర్పంచ్ జివి నారయణ తదితరులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

★ I, SHEIK SABHANABEGUM W/O Shaik Anwar Hussain R/o 13-30-42/8, FNO GF-5, Blu J Moughal Apts., Bheemunipatnam, Visakh patnam, Changing my Name from Sheik Sabhanabegum To Shaik Shabana W/o Shaik Anwar Hussain henceforth being called as **SHAIK SHABANA** for all purposes.

(RO.No.25745)

**వార్త**

**రిపోర్టర్లు కావలెను**

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

— 35 ఏళ్ళ లోపు వయస్సు — స్థానికంగా నివాసం — డిగ్రీ

**రిపోర్టర్లు కావలెను**

అనంతగిరి ప్రాంతానికి రిపోర్టర్ కావలెను. అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 24-08-2022 బుధవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

'వార్త' కార్యాలయము

ఎన్ఆర్ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం

ఫోన్లు 9848306312

## అరకు కాఫీ ప్రాజెక్టుకు రాష్ట్రానికి మొదటి బహుమతి

**పాడేరు, ఆగస్టు 19 (ప్రభాతవార్త**



ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ బయో సోషల్ రీసర్చ్ అండ్ డెవలప్మెంట్ కలకత్తా, సెంటర్ ఆఫ్ ఎక్స్లెన్స్గా గిరిజన మంత్రిత్వశాఖ భారత ప్రభుత్వం చే గుర్తింపబడిన ఆంత్రోపాలోజికల్ సర్వే ఆఫ్ ఇండియా, ఎస్సీఎస్టీఆర్టిఐ ఒడిస్సా వారిసహాయ సహకారంతో ఆగస్టు 9 నుంచి 11 వరకు ఐబ్రాండ్ క్యాంపస్ కలకత్తాలో క్లైమేట్ రిసిలియంట్ లైవ్హుడ్ డెవలప్మెంట్ బ్లెండింగ్ ఇండిజీనస్ నాలెజ్ విత్ అప్రోప్రి యేట్ టెక్నాలజీ మరియు ఎంపావర్ వుమెన్ అనే అంశంపై జరిగిన నేషనల్ కన్వెన్షన్లో 14 రాష్ట్రాలు పాల్గొనగా ఆంధ్రప్రదేశ్ నుంచి సతక బుల్లిబాబు, చైర్మన్ ట్రైకార్, ముగ్గురు డైరెక్టర్లు, పి.చిన్నపదొర, ఎం.రామకృష్ణ, ఎస్.ఈశ్వరమ్మ, సిపి మణికుమారి, జనరల్ మేనేజర్ పాల్గొన్నారు. ఈ కన్వెన్షలో బ్రాండింగ్ ట్రైబల్ లైవ్హుడ్ అనే అంశంలో అరకు కాఫీ ప్రాజెక్టుపై చేసిన ప్రెజెంటేషన్కి గాను రాష్ట్రానికి మొదటి బహుమతి లభించింది. ఈ సందర్భంగా కాంతిలాల్ దండే, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి, ఎం.జాహ్నవి, గిరిజన సంక్షేమ శాఖ సంచాలకులు ఈస రవీంద్రబాబు, మేనేజింగ్ డైరెక్టర్, ట్రైకార్ వారు కన్వెన్షన్కు హాజరైన సభ్యులకు అభినందనలు తెలిపారు.

## జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా సోమెలి సింహాచలం



**పాడేరు, ఆగస్టు 19 (ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్జిఎఫ్ఐ) జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా సోమెలి సింహాచలం, పిడి దిగుమోదపుట్టుని డిఈఓ రమేష్ నియామక ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. 2 సం.ల పాటు ఈ బాధ్యతలో కొనసాగే అవకాశం ఉందని ఆయన తెలిపారు.



## జనసేన పార్టీలో పలువురు చేరిక

**పాడేరు, ఆగస్టు19, (ప్రభాతవార్త**

జి.మాడుగుల మండలంలో గల బీరం, నుర్మాతి, బోయితేలి, కుంతుర్ల పంచాయితీల నుంచి సుమారు 100 మంది జి.మాడుగుల మండల అధ్యక్షులు మసాడి భీమన్న అధ్యక్షులు తెరవడా వెంకట రమణ, జనసేన నాయకులు తల్లే త్రిమూర్తుల యొక్క ఆధ్వర్యంలో శుక్రవారం జనసేనపార్టీ కార్యాలయంలో జనసేనపార్టీ అరకు పాడేరు పార్లమెంట్ ఇన్చార్జ్ డా.వంపురు గంగులయ్య చేతుల మీదుగా జనసేన పార్టీ కండువాలు కప్పుకుని పార్టీలో చేరారు. జనసేన పార్టీ డా.వంపూరు గంగులయ్య, పాడేరు మండల అధ్యక్షులు నందొలి మురళీకృష్ణ, జీ.మాడుగుల మండల అధ్యక్షులు మశాడీ భీమన్న, పాడేరు మండల ఉపాధ్యక్షులు సాలెబు అశోక్, కిల్లో అశోక్ కుమార్, సి.హెచ్.అనిల్ కుమార్, పాంగి సూర్యారావు, వంతాల ఈశ్వర్ రాయుడు, తల్లే త్రిమూర్తులు, తల్లే కృష్ణమూర్తి, కొర్ర లక్ష్మణ రావు, పాల్గొన్నారు.

## 300 కేజీలు గంజాయి పట్టివేత... ముగ్గురు అరెస్ట్

**పాడేరు, ఆగస్టు19, (ప్రభాతవార్త**



హుకుంపేట ఎస్ఐ పాపినాయుడు, సిబ్బంది, ఎస్ఇబి సిబ్బంది కలసి కామయ్యపేట వద్ద గంజాయితో వెళ్తున్న ఎక్స్యువి 500ను స్వాధీనం చేసుకొని వెహికల్లో వున్న 300 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఉత్తప్రదేశ్కి చెందిన మహ్మద్ ఇమ్రాన్(32), మహ మ్మద్ సోను, 30(30), వారికి పైలట్గా వెళ్తున్న ముంచుంగిపుట్టుకి చెందిన కిముడు గనేశ్వరారవు (44) అరెస్టు చేశారు. వారి వద్ద నుండి ఒక పిస్టోల్ను కూడా స్వాధీనం చేసుకున్నారు. పాడేరు సీఐ బి.సుధాకర్ కేసు దర్యాప్తు చేస్తున్నారు. ముద్దాయిలను రిమాండ్కి పంపించడం జరిగిందని తెలిపారు.



## శిశుమరణాలపై దర్యాప్తు

**పాడేరు, ఆగస్టు19, (ప్రభాతవార్త**

ఈదులపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గల వంట్ల మామిడి సచివాలయం పరిధి గుర్రగరువులో జరిగిన శిశు మరణాలను స్పందిస్తూ జిల్లా కలెక్టర్ అల్లూరి సీతారామ రాజు జిల్లా పాడేరు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి వారి ఆదేశానుసారం శుక్రవారం ఉదయం గుర్రగరువు గ్రామాన్ని సందర్శించడం జరిగిందని డా.టి.విశ్వేశ్వరరావు నాయుడు, డి.టి.సి.ఓ అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు వారు తెలియజేసారు. ఆయన మాట్లాడుతూ పాంగి ప్రవీణ్ సింగారి కుమార్తె పాంగి ప్రవల్లిక 2 నెలలు చిన్నారి, పాంగి గోవింద్, శ్రీమతి శాంతి కుమార్తె అగు పాంగి నిత్య 3 నెలల చిన్నారి మృతికి గల కారణాలను వారి తల్లి దండ్రులకు, గ్రామస్తులకు క్షుణ్ణంగా అడిగి తెలుసుకోవడం జరిగిందని పూర్తి వివరాలను ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు తెలియజేసారు. జిల్లా డి.టి.సి.ఓ డా.టి.విశ్వేశ్వర రావు నాయుడు, ఈదులపాలెం పిహెచ్సి సిబ్బంది పాల్గొన్నారు.

## పాడేరు ఐటీడీపీ పీవో రోణంకి గోపాలకృష్ణను తక్షణమే బదిలీ చేయాలి

**ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి కూడ రాధాకృష్ణ**

**పాడేరు, ఆగస్టు 19 (ప్రభాతవార్త**



పాడేరు ఐటీడీఏ పీవో రోణంకి గోపాలకృష్ణను పాడేరు ఐటీడీఏ నుండి తక్షణమే బదిలీ చేయాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి కూడ రాధాకృష్ణ డిమాండ్ చేశారు. పాడేరు ఐటీడీఏ పీవో గోణంకి గోపాలకృష్ణ పాడేరు ఐటీడీఏ పీవోగా బాధ్యతలు చేపట్టిన నుండి ఆదివాసుల పట్ల వివక్ష చూపుతున్నారని అన్నారు. గిరిజన ఎస్టీ కమిటీ మెంబర్ సభ్యురాలైన జయవరం లిల్లీశ్వర మత్యరాస విశ్వేశ్వర రాజుకి కొర్ర రామలక్ష్మికి వేడుకలకి పిలవకుండ, ఐటీడీఏ గవర్నింగ్ బాడీ సభ్యులైన ఏజెన్సీ జెడ్పీటీసీ, ఎంపీపీలను ఆహ్వానించని గిరిజన వ్యతిరేకి ఐటీడీఏ పీవోను వెంటనే సరెండర్ చేయాలని డిమాండ్ చేశారు. ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మువ్వాల లక్ష్మణరావు, రాజు చంటి పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీకృష్ణజన్మాష్టమి

**మాడుగుల, ఆగస్టు 19 (ప్రభాతవార్త**

స్వేచ్ఛ్ పార్క్లో శుక్రవారం పార్క్ అధ్యక్షుడు సనల వరప్రసాద్ పర్యవేక్షణలో శ్రీకృష్ణజన్మాష్టమిని నిర్వహించారు. మురళీనగర్ పరిసరాలకు చెందిన చిన్నారులు, శ్రీకృష్ణుడు, గోపిక వేషధారణలో అలరించారు. భరత నాట్యం, కూచిపూడి నృత్యాలు ప్రదర్శించారు. సంప్రదాయ ఫ్యాన్సీ డ్రెస్ పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలిచిన పుజ్జాశ్రీ, మాన్యత లక్ష్మి, వర్షారెడ్డికు పార్క్ అధ్యక్షుడు వరప్రసాద్ బహుమతులు అందించారు. ఉట్టి కొట్టు ఉత్సవంలో వందలాది మంది ప్రజలు పాల్గొన్నారు. పార్క్ కార్యదర్శి బి.సూర్యనారాయణ, జాయింట్ సెక్రటరీలు నాగరాజు, బి.టి.ప్రసాదు కనకరాజు, చంద్రమౌళి పాల్గొన్నారు.

## గొట్టివాడ శ్రీకృష్ణాష్టమి వేడుకలో పైలా ప్రసాదరావు

**మాడుగుల, ఆగస్టు 19 (ప్రభాతవార్త**



మాడుగుల మండలం గొట్టివాడ అగ్రహారంలో జరిగిన శ్రీ కృష్ణాష్టమి వేడుకల్లో మాడుగుల నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు హాజరయ్యారు. ఉప సర్పంచ్ మార్తి దేముళ్ళు, సీరా శ్రీను, మాజీ సర్పంచ్ మువ్వల గంగునాయుడు, దేవర రమేష్, మువ్వల నాగేష్, ఒమ్మి అప్పారావు, వియ్యపు మణి వెంకట అప్పారావు, యువత పాల్గొన్నారు.

**సాగరం కాలనీలో పైలాకు సత్కారం**

మాడుగుల మండలం సాగరం కాలనీలో శ్రీకృష్ణ జయంతి సందర్భంగా జరిగిన పూజా కార్యక్రమంలో మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పైలా ప్రసాదరావుకు శాలువ కప్పి గ్రామ పెద్దలు సత్కరించారు.

## వర్షంలో గడపగడపకు మన ప్రభుత్వం

**ముంచంగిపుట్టు, ఆగస్టు 19 (ప్రభాతవార్త**



ఉదయం నుంచి ఏకధాటిగా కురుస్తున్న భారీ వర్షం, మరోవైపు ఈదురుగాలులు అయినా సరే పట్టు విడవకుండా గొడుగులు చేతపట్టి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. అరకు ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ జెడ్పీ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్రలు, మండలంలో గల జర్జుల పంచాయితీ పెద్ద తమ్మెంగుల, అంబపడ, పోటలద, బలడ, సిందిపుట్టు గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వంలో పాల్గొన్నారు. గ్రామాల్లో గిరిజనులంతా ఎమ్మెల్యే, జెడ్పీ చైర్ పర్సన్కు పూలమాలలు వేసి బ్రహ్మరథం పట్టారు. సంక్షేమ పథకాలు ఇంటికే నేరుగా అందుతున్నాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఫాల్గుణ మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. ఎంపీపీ అరిసెల సీతమ్మ, వైసీపీ మండల అధ్యక్షులు పిసుపల్లి కార్జున్, సర్పంచులు, పార్తిమ్మ, రమేష్, ఎంపీటీసీ సుబ్బలక్ష్మి, ఎంపీడీవో ఏవివి కుమార్, తహశీల్దార్ నరసమ్మ, వైసీపీ మండల నేతల పద్మారావు, జగన్నాథం, గోపాల్, దాసు, జయదేవ్, కొండలరావు, అప్పారావు, బాబూరావు, జగన్, రాంబాబు, ఈఓ పీఆర్డీ చిన్నారావు, వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి పసుపు అలంకరణ మహోత్సవాలు



**మాడుగుల ఆగస్టు 19 (ప్రభాతవార్త**


శ్రావణమాసం నాలుగో వారం పరిష్కరించుకొని శుక్రవారం మాడుగుల మండలం జంపినలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని పసుపు కొమ్ములతో అలంకరించి ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు కుంకుమ పూజలు నిర్వహించారు. మాడుగుల చీడికాడ బుచ్చయ్యపేట రావికమతం మండలం చెందిన సుమారు 600 మంది వనితలు అమ్మవారిని దర్శించుకున్నారు. వాసవి జిల్లా గవర్నర్ ఎస్.శ్రీనివాస్రావు అధికార పర్యటనలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ పుట్ట మోహన్రావు, వాసవి క్లబ్ అధ్యక్షుడు శ్రీనాథ్ కన్నయ్య శెట్టి, జోన్ చైర్మన్ అనప గడ్డి హరి, సభ్యులు, మేడిశెట్టి అర్జున్ రావు, రావాల సతీష్, పుట్టా ప్రసాద్, ఎం.మురళి, ఏ.వెంకటరమణ, పుట్ట ప్రకాష్, కే.గున్నయ్య శెట్టి, బి.సత్యారావు, ఎస్.సతీష్, నాచు అప్పారావు, అనప గడ్డ అప్పారావు, పుట్ట పైడిరాజు, పుట్ట ప్రకాష్ పాల్గొన్నారు.

## కొత్తపల్లిలో ఘనంగా శ్రావణ శుక్రవారం పూజలు



**మాడుగుల ఆగస్టు 19 (ప్రభాతవార్త**

శ్రావణమాసం నాలుగో వారం పురస్కరించుకొని చీకటి మండలం కొత్తపల్లి గ్రామంలో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో చీడికాడ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించారు. వాసవి క్లబ్ అధ్యక్షుడు బి.కొండలరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చీడికాడ, దేవరపల్లి మండలాల చెందిన వాసవి క్లబ్ సభ్యులు పాల్గొని అమ్మవారికి కుంకుమ పూజ నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. క్లబ్బు ప్రతినిధులు, ఎస్.వెంకటేష్, పి.నానాజీ, డి.శ్రీను, ఏ.నానాజీ, ఎస్.అప్పారావు, వెంకటేశు, ఈశ్వరరావు, పి.రామ్ కుమార్, ఎస్.సత్యారావు తదితరులు పాల్గొన్నారు.



## చిన్ని కృష్ణ వేషధారణలో చిన్నారులు

**మాడుగుల ఆగస్టు 19 (ప్రభాతవార్త**

శ్రీ కృష్ణాష్టమి పురస్కరించుకొని పలువు తల్లిదండ్రులు వారి పిల్లలను శ్రీకృష్ణుడిగా తయారుచేసి ఆనందపడ్డారు. మాడుగుల గ్రామానికి చెందిన పుట్టా రామకృష్ణ సత్యవాణి దంపతుల కుమారుడు కుమార్తె లిక్కి, కేదార్, మోదమాంబ కాలనీ చెందిన షీలా అరుణ్ కుమార్ మహేశ్వరి దంపతుల కుమార్తెలు గీతాశ్రీ, విశాలతోపాటు దంపతులు తమ పిల్లలను శ్రీకృష్ణుడు తయారుచేసి మురిసిపోయారు. మండలంలో ఎంకోడూరు జంపిన గాదిరాయి కేజే.పురం గ్రామాల్లో కూడా తల్లిదండ్రులు చిన్ని కృష్ణునిగా తయారుచేసి ఆనందపడ్డారు.

## కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న బూడి సతీమణి

**మాడుగుల ఆగస్టు 19, (ప్రభాతవార్త**



మాడుగుల నియోజకవర్గ పరిధిలో గల దేవరాపల్లి మండలం దేవరాపల్లి, పెదనందిపల్లిలో శుక్రవారం జరిగిన శ్రీ కృష్ణాష్టమి వేడుకల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణ అభివృద్ధిశాఖ మంత్రి వర్యులు బూడి ముత్యాల నాయుడు సతీమణి రమణమ్మ, దేవరాపల్లి మండల జెడ్పీటీసీ కర్రి సత్యం, దేవరాపల్లి మండల పరిషత్ మాజీ అధ్యక్షులు కిలపర్తి భాస్కరరావు, దేవరాపల్లి మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూరె బాబురావు, దేవ రాపల్లి మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు రొంగలి నారాయణమ్మతో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవరాపల్లి-2 ఎంపీటీసీ శ్మొల్లి కృష్ణమూర్తి, రైవాడ సర్పంచ్ చల్లా నాయుడు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోటాన వెంకట రమణ, బందం అప్పలరాజు, గాలి దీపక్, ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

## వైసిపి జిల్లా మహిళా అధ్యక్షురాలుగా కర్రి వరలక్ష్మి

**చోడవరం ఆగస్టు 19 (ప్రభాతవార్త**



అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షులుగా యలమంచిలి నియోజవర్గానికి చెందిన కర్రి ఝాన్సీ వరలక్ష్మిని నియమిస్తూ ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కరణం ధర్మశ్రీ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు శుక్రవారం చోడవరంలో గల ధర్మశ్రీ క్యాంప్ కార్యాలయంలో ఆమెకు నియామకపు పత్రాలు అందజేసి సూచనలు చేశారు. నూతనంగా నియామకమైన జిల్లా మహిళా అధ్యక్షురాలు వరలక్ష్మితో పాటు యలమంచిలి నియోజకవర్గం నుంచి వచ్చిన పలువురు వైసీపీ నాయకులు, ధర్మశ్రీని శాలువలతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేశారు.

## ఇంటింటా సంక్షేమం.. గడప గడపకూ మన ప్రభుత్వం : జల్లిపల్లి సుభద్ర

**ముంచంగిపుట్టు, ఆగస్టు 19 (ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే ఇంటింటా సంక్షేమ పథకాలు అమలు చేయడం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలోనే సాధ్యమైందని జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర అన్నారు. ముంచంగిపుట్టు మండలం జర్జుల పంచాయతీ పరిధిలోని బలడ, సోబలడ, అంబపడ, పెద్దతమ్మింగుల, సిందుపుట్టు గ్రామాల్లో జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర, అరకు శాసస సభ్యులు చెట్టి పాల్గుణ సంయుక్తంగా నాయకులు, కార్యకర్తలతో కలసి గడప గడపకూ మన ప్రభుత్వంలి కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ప్రతి గడపకూ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ కష్టసుఖాలను తెలుసుకుంటూ ప్రజా సంక్షేమ పథకాల అమలు తీరు గురించి అడిగి తెలుసుకున్నారు. జర్జుల పంచాయితీ సర్పంచ్ డి.పార్తిమ, ఎంపీపీ అరిసెల సీతమ్మ, వైఎస్ ఆర్సీపీ మండలాధ్యక్షులు పాంగి మల్లికార్జున రావు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు వి.రమేష్, సర్పంచ్లు బాబురావు, నీలకంఠం, గంగాధరం, వైస్ సర్పంచ్ సాదూరం, ఎంపీటీసీలు విజయలక్ష్మి, వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు అరబీరు జగబంధు, మత్స్యలింగం, బాబురావు, సన్యాసిరావు, ఫిత్ బాస్ జగన్నాథం, కొండలరావు, అర్జున్, ఎస్.తిరుపతి, రాంప్రసాద్, అప్పారావు, రఘునాథ్, జయదేవ్, జె.తిరుపతి, కృష్ణమోహన్, నాయకులు పద్మారావు, దాసు, పులిరాజు, రాంప్రసాద్, జగన్నాథం, పడాల్, రాంబాబు, సుందర్రావు, జోగారావు, గోపాల్రావు, జగన్, సురేష్, చందరరావు, అధికారులు ఎంపీడీవో ఏవీవీ కుఆర్, తహశీల్దారు నరసమ్మ, నాయకులు, కార్యకర్తలు, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ముంచంగిపుట్టులో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు




**ముంచంగిపుట్టు ఆగస్టు 19 (ప్రభాతవార్త**

శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా మండలంలో చిన్నారుల తల్లిదండ్రులు వారి పిల్లలని కొంతమంది కృష్ణుడి వేషం మరి కొంతమంది గోపికలు వేషాలతో వేయించి కనులు పండుగగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను నిర్వహించారు. అదేవిధంగా ఇళ్లల్లో కృష్ణుని విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి పిల్లలందరితో ఆటపాటల కార్యక్రమాలు నిర్వహించారు. పూజగదిని ప్రత్యేకంగా అలంకరించి భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమం నిర్వహించారు. కృష్ణుడు గోపికల వేషధారణతో చిన్నారులు అందరినీ ఆకట్టుకున్నారు.

## శ్రీ దుర్గాలమ్మ ఆలయంలో శ్రావణ శుక్రవారం పూజలు

**పి.ఎం.పాలెం, ఆగస్టు 19 (ప్రభాతవార్త**



మధురవాడ చంద్రంపాలెం జాతర గట్టు మీద కొలువై వున్న శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయంలో శుక్రవారం శుభకృత్ నామ సంవత్సరం వర్ష ఋతువు శ్రావణ మాసం కృష్ణ పక్షం అష్టమి (శ్రీ కృష్ణ జన్మాష్టమి) సందర్భంగా అమ్మవారికి నిత్యార్చనతో పూజలు ప్రారంభించి ప్రత్యేక కుంకుమార్చన, పుష్పార్చన, మొదలగు పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు పట్నాల హరి ప్రసాద్ శర్మ, హరి చరణ్, హరి స్వామి తదితరులు ఈ పూజలు జరిపించడం జరిగింది. మధురవాడ నగరంపాలెం వాస్తవ్యులు వివిఎన్ఆర్ కేటరింగ్ ప్రొప్రైటర్ నాగోతి రమేష్, ఉషా దంపతులు, కుటుంబ సభ్యులు ఆర్థిక సహాయంతో శుక్రవారం ఉదయం పులిహోర ప్రసాదమును ఏర్పాటు చేయడం జరిగింది. మధురవాడ భరత్ నగర్ వాస్తవ్యులు మామయ్య, దమయంతి దంపతుల ఆర్థిక సహాయంతో సాయంత్రం తీపి బూంది ప్రసాదం ఏర్పాటు చేయడం జరిగింది. ఆలయ ధర్మకర్త పిల్లా కృష్ణంనాయుడు, శ్రీ దుర్గాలమ్మ ఆలయ కమిటీ అధ్యక్షులు పిల్లా సూరిబాబు, ఉపాధ్యక్షులు పి.వి.జి.అప్పారావు, సెక్రటరీ నాగోతి తాతారావు, కోశాధికారి పిల్లా శ్రీనివాసరావు, సభ్యులు పిల్లా వెంకటరమణ, పోతిన పైడిరాజు, ఎస్.ఆర్.బాబు, పిల్లా మోహన్ శివ కృష్ణ, కేశనకుర్తి అప్పారావు, దుక్క వరం, నాగోతి అప్పలరాజు, గ్రామ పెద్దలు పీస రామారావు, సింహాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు పిల్లా కృష్ణమూర్తి పాత్రుడు ముఖ్య సభ్యులు పిల్లా అప్పన్న, జగుపిల్లి అప్పారావు, జి.కామేష్, జి.రామారావు, పి.సూరి పాత్రుడు, దుక్క వరం, ఎస్.రమేష్, జి. సింహాచలం, పిల్లా రాజు, తదితరులు పాల్గొన్నారు.



## అష్టలక్ష్మీ దేవాలయంలో విశేష పూజలు


**పి.ఎం.పాలెం, ఆగస్టు 19 (ప్రభాతవార్త**

కొమ్మాది అష్టలక్ష్మీ దేవాలయంలో శుక్రవారం విశేష పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున అభిషేక సేవలతో ప్రారంభించి ఆ తర్వాత అష్టలక్ష్మి హోమాన్ని నిర్వహించారు. సాయంత్రం లక్ష్మీనారాయణులు కు వజ్రకవచం అలంకరణ చేసి 108 పట్టు చీరలతో విశేష అలంకరణ చేశారు. పూజా కార్యక్రమాలను ప్రధానఅర్చకులు శ్రీధరస్వామి నిర్వహించారు.

## పారాదీప్ ఫిషింగ్ బోట్లను అనుమతించాలి

**భీమునిపట్నం, ఆగస్టు 19 (ప్రభాతవార్త**

పారాదీప్ పోర్టు అధికారులు, పారాదీప్ పిషింగ్ బోట్ ఓనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ పరిదా, జనరల్ సెక్రటరీ అరబిండ్, ఇతర సభ్యులతో సమావేశం కావడం జరిగింది. ఈ సందర్భంగా తుఫాన్లు, ప్రమాదాలు సమయంలో పారాదీప్ పోర్ట్లోకి విశాఖపట్నం చెందిన ఫిషింగ్ బోట్లను అనుమతించాలని పారాదీప్, యూనియన్ సభ్యులను కోరటం జరిగింది. అదేవిధంగా పరదీప్ ఫిషింగ్ హార్బర్ లో ఉన్న మూడు సొసైటీ పాలక వర్గ సభ్యులతో సమావేశం అయ్యి అక్కడ మత్స్య ఉత్పత్తుల రేట్లు- ఒరిస్సా ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలపై చర్చించడం జరిగింది. పరదీప్ అసోసియేషన్ ప్రెసిడెంట్, సొసైటీ ప్రెసిడెంట్లు దగ్గరుండి ఫిషింగ్ హార్బర్ మొత్తం చూపించి జాతీయ, అంతర్జాతీయ సమావేశాలలో రెండు అసోసియేషన్లు కలిసి పనిచేసే విధంగా కార్యాచరణ రూపొందించాలని, డిసెంబర్లో ఒరిస్సా ప్రభుత్వంతో సబ్సిడీ విషయంలో చేసే సంప్రదింపులు చర్చలలో పాల్గొనాలని పారదీప్ యూనియన్కు సహకరించాలని కోరారు. పారదీప్ యూనియన్ వారిని విశాఖపట్నం ఫిషింగ్ హార్బర్ సందర్శించాలని ఆహ్వానించడం జరిగింది. ఏపీ మెకనైజ్డ్ ఫిషింగ్ బోట్ ఆపరేటర్స్ అసోసియేషన్ పాలక వర్గ సభ్యులను హార్బర్లో అన్ని జట్టిలను చూపించి ప్రమాదాల సమయంలో తప్పనిసరిగా సహకరిస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సభ్యులు ప్రధాన కార్యదర్శి మైలపల్లి లక్ష్మణ రావు కోశాధికారి మైలపల్లి నరసింహులు ఉపాధ్యక్షులు గుంటు దానయ్య, పుక్కళ్ళ ఈశ్వర్, దూడ పోలయ్య, గనగళ్ళ రాజేష్, వాసుపల్లి దాసు, మేడ శివ, చీడిపిల్లి నూకరాజు, తదితరులు పాల్గొన్నారు.



## దుర్గాలమ్మ తల్లికి మహా సంప్రోక్షణ పూజ

**భీమునిపట్నం, ఆగస్టు 19 (ప్రభాతవార్త**

14 గ్రామాల గ్రామ దేవత శ్రీ దుర్గాలమ్మ తల్లికి మహా సంప్రోక్షణ పూజ కార్యక్రమం శుక్రవారం జరపబడినది. ఈ యెక్క కార్యక్రమానికి అన్ని గ్రామాల ప్రజలు అమ్మ వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ యెక్క పూజ కార్యక్రమనికి 14 గ్రామాల పెద్దలు, ప్రజలు, అందరూ కూడా సహకరించారు. వీళ్ళందరికీ ఆలయ కమిటి పెద్దలు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి

**భీమునిపట్నం, ఆగస్టు 19 (ప్రభాతవార్త**



తాటితూరు గ్రామంలో శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా పూజకార్యక్రమంలో భీమునిపట్నం జెడ్పీటీసీ గాడు వెంకటప్పడు, తాటితూరు ప్రెసిడెంట్ ఈశ్వరరావు, ఉండబట్ల చిన్నారావు, పల్లంటి శ్యామ్ సుందరావు, దుంపల ప్రభాకర్ రావు, కోమర రాము, పతివాడ రాంబాబు, మద్దిల గురునాథ రావు యు.చిన్నారావు, పాయల సూర్య నారాయణ మరియు సన్స్ పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



**భీమునిపట్నం, ఆగస్టు 19 (ప్రభాతవార్త**

శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా శుక్రవారం ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్లో జరిగాయి. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీస్ ఆఫ్ అసిస్టెంట్ బ్యూటీ థెరపిస్ట్ కోర్స్ వారు చిన్నారులను శ్రీకృష్ణుని వేషధారణలో తీసుకువచ్చారని చిన్నారులకు బహుమతులను కూడా అందజేయడం జరిగిందని తెలిపారు.

## మార్గమధ్యంలో బిడ్డకు జన్మనిచ్చిన గిరిజన మహిళ

**గూడెంకొత్తవీధి (నర్సీపట్నం) ఆగస్టు 19 (ప్రభాతవార్త**



గూడెంకొత్తవీధి మండలంలో పెదవలస పంచాయితీ పరిధిలో గల పిల్లగొంది గ్రామానికి చెందిన వంతల శాంతి అనే మహిళను పెదవలస, గవర్నమెంట్ ఆసుపత్రికి బైక్ అంబులెన్స్ ద్వారా డ్రైవర్ జోరంగి గాంధీ సహాయంతో తీసుకెళ్తున్న సమయంలో పురిటి నొప్పులు ఎక్కువకావడంతో ఆశ వర్కర్, గ్రామస్తుల సహాయంతో మార్గమధ్యలో పండంటి ఆడ బిడ్డకు జన్మనివ్వడం జరిగింది. పిల్లిగొంది గ్రామానికి వెళ్ళడానికి సరైన రహదారి లేని కారణంగా సకాలంలో అంబులెన్సులు రాలేని పరిస్థితి గ్రామానికి ఉందని వాపోయారు. గర్భిణుల పరిస్థితి అయితే వర్ణించలేని అరణ్య రోధనగా మిగిలిపోతుందని, దీనికి నేడు మార్గమధ్యలో ప్రసవించిన సంఘటనే ప్రత్యక్ష సాక్ష్యమని చెబుతున్నారు. మా గ్రామానికి బీటిరోడ్డు మంజూరు అయిందని చెబుతున్నారే తప్ప పనులు మొదలు పెట్టిన పరిస్థితి కనిపించడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, పాడేరు ఎమ్మెల్యే, మండల నాయకులు స్పందించి వెంటనే రోడ్డు పనులు ప్రారంభం అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంతీయులు కోరుతున్నారు.

## అధికారులరా మా పంట పొలాలను నాశనం చేయొద్దు



**గూడెంకొత్తవీధి (నర్సీపట్నం) ఆగస్టు 19 (ప్రభాతవార్త**

గూడెంకొత్తవీధి మండల కేంద్రానికి సమీపంలో ఉన్న పూజారిపాకలు గ్రామ రైతుల పంట పొలాలు ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు సెంటర్లో దుకాణాల వారు అరకొరగా ఉన్న డ్రైనేజీపై చెత్తాచెదారం వేయడంతో ఆ చెత్తంతా పంట పొలాలకు చేరి వ్యర్థాలతో పూర్తిస్థాయిలో నీరు చేరి వ్యవసాయం చేసుకోవడానికి కూడా అవకాశం లేనంతగా గాజుసీసాలతో, ప్లాస్టిక్ బాటిల్లతో వ్యర్థాలతో నిండిపోయి ఉందని వరినాట్లు వేసినప్పటికీపై నుంచి వచ్చిన వరద కారణంగా పంటంతా నీట మునిగిందని వారు ఆవేదన చెందుతున్నారు. మండల కేంద్రం నుంచి పూర్తి స్థాయిలో డ్రైనేజీ వ్యవస్థ నిర్మించి పారే గడ్డలలో వ్యర్థలంతా కొట్టుకుపోయేలాగ చివరి వరకు డ్రైనేజీ నాళాలు నిర్మించాలని వారు కోరుతున్నారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**పిఎం పాలెం, ఆగస్టు 19 (ప్రభాతవార్త**



కృష్ణాష్టమి వేడుకలు జిల్లావ్యాప్తంగా గురువారం వైభవంగా ప్రారంభమయ్యాయి. చిన్నారుల వేషధారణలు అలరించాయి. ఉట్టికొట్టి రంగులు చల్లుకుంటూ సంబరాలు చేశారు. స్థానిక 7వ వార్డు, మధురవాడ, టైలర్స్ కోలనీలో వేడుకలు అంబరాన్నంటాయి. శ్రీ విజయ దుర్గాదేవి ఆలయం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఉత్సాహంగా ఉట్టికొట్టారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణ, సత్యభామల వేషధారణతో మైమరిపించారు. చిన్నారుల వేషధారణలతో ఫొటోలు దిగుతూ ఆనందాన్ని పంచుకున్నారు.

## ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



**యలమంచిలి, ఆగస్టు 19 (ప్రభాతవార్త**

యలమంచిలి మున్సిపాలిటీలో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం యలమంచిలి మున్సి పాలిటీ పరిధిలో గొల్లలపాలెం ఎర్రవరం, పట్టణంలో కాకి వాని వీధిలో శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎర్రవరం కృష్ణాష్టమి వేడుకల్లో ఎంపీపీ గోవింద్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భారీ ఎత్తున అన్న సమారాధన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ పెట్టా సత్తిబాబు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు భక్తులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అభివృద్ధి శూన్యం : మాజీ మంత్రి అయ్యన్న

**నర్సీపట్నం, ఆగస్టు 19 (ప్రభాతవార్త**



మాజీ సీఎం చంద్రబాబు నాయుడి హయాంలోనే అభివృద్ధి జరిగిందని కానీ నేడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి తన హయాంలోనే పారిశ్రామిక అభివృద్ధి జరిగిందని చెప్పుకోవడం హాస్యాస్పదమన్నారు. రాష్ట్రంలో తుగ్లక్ పరిపాలన కొనసాగుతుందని, రాష్ట్రంలో 18 ఇండస్ట్రీల ఏర్పాటుకు చంద్రబాబు నాయుడు హయాంలో ఎంఓయూపై సంతకాలు జరిగాయని కానీ జగన్ తుగ్లక్ పాలనను దృష్టిలో పెట్టుకుని ప్రక్క రాష్ట్రాలకు తరలి వెళ్లిపోయాయని అన్నారు. ఎన్నో పరిశ్రమలు రాష్ట్రం నుంచి వెళ్లిపోవడం ఎంతో బాధకరమని, ఇక్కడ స్థానికులకు ఉద్యోగావకాశాలు లభిస్తాయని అనుకున్నామని కానీ నేడు నిరుద్యోగ యువత నిరుద్యోగులుగానే మిగిలి పోయారని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి శూన్యమని అన్ని రకాలుగా ప్రజలు సమస్యలను ఎదుర్కొంటున్నారని ఈ మూడు సం.లలో పెట్టుబడులు ఎన్ని వచ్చాయో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

## చెట్టుపల్లి సమీపంలో రోడ్డు ప్రమాదం

### ఇద్దరికి తీవ్ర గాయాలు -మరో ముగ్గురికి స్వల్ప గాయాలు



**నర్సీపట్నం, ఆగస్టు 19 ప్రభాతవార్త**
మండలంలోని చెట్టుపల్లి గ్రామ సమీపంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐదురుగు వ్యక్తులు గాయపడినట్లు నర్సీపట్నం రూరల్ ఎస్సై ఎం.రామారావు తెలిపారు. ఎస్సై, స్థానికుల కథనం ప్రకారం చెట్టుపల్లి గ్రామానికి చెందిన పుల్లేటి నానాజీ (30) శుక్రవారం ఉదయం తొమ్మి ది గం.ల ప్రాంతంలో తాగిన మైకంలో నర్సీపట్నం నుంచి చోడవరం వెళ్లే రహదారిలో ప్యాసింజర్ వ్యానును నడుపుకుంటూ చెట్టుపల్లి వెళుతుండగా ఎదురుగా వస్తున్న మూడు బైకులను ఢీకొట్టడం జరిగింది. ఈ ప్రమాదంలో రోలుగుంట మండలం వెలంకాయలపాలెం గ్రామానికి చెందిన వెలంకాయల అప్పియ్య నాయుడు (35), రోలుగుంట గ్రామానికి చెందిన వప్పల నానాజీ తీవ్రగా యాల పాలయ్యారు. అలాగే చెట్టుపల్లికి చెందిన పిల్లా గోవింద్ (29), పిల్లా రమణమ్మ (50) వెలంకాయలపాలెంకు చెందిన వెలంకాయల రాజేశ్వరి (32)లు స్వల్ప గాయాలపాలయ్యారు. ఈ ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని క్షతగాత్రులను 108లో ఆసుపత్రికి నర్సీపట్నం తరలించారు. కాగా తీవ్రంగా గాయపడిన వెలంకాయల అప్పియ్య నాయుడు, వప్పల నానాజీలు మెరుగైన వైద్యం నిమిత్తం ప్రైవేటు ఆసుపత్రికి బాధితుల కుటుంబ సభ్యులు తరలించారు. కాగా గాయపడిన బాధితులను మండల వైస్ ఎంపీపీ ఇన్నం రమణ, రత్నం పరామర్శించారు. ఈ ప్రమాదానికి కారణమైన వ్యాన్ డ్రైవర్ పుల్లేటి నానాజీని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచినట్టు ఎస్సై రామారావు తెలిపారు.

## ఏపీసీపీఎస్ఈఏ డివిజన్ సమావేశం

**నర్సీపట్నం, ఆగస్టు 19 ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పనిచేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో నేడు స్థానిక జెడ్పీహెచ్ఎస్ నర్సీపట్నం నందు డివిజన్ స్థాయి ఉద్యోగుల సమావేశం ఏపీసీపీఎస్ఈఏ అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి గాడి సూర్యప్రకాష్, కార్యక్రమ సభ్యులు చుక్కల రాము, యూనియన్ నాయకులు పి.వరహాల నాయుడు, పెదపాటి రమణ, వాసు లచ్చ బాబు, ప్రభాకర్‌తో పాటు వివిధ మండలాల సభ్యులు నాయకులు పాల్గొన్నారు. సీపీఎస్ రద్దు కొరకు ఎదురు చూస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులు తీవ్ర అసంతృప్తితో నిరసన తెలియ జేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయులంతా కలిసి రాష్ట్ర రాజధాని కేంద్రం విజయవాడలో సెప్టెంబర్ 1న సీపీఎస్ రద్దు ఓపీఎస్ అమలు కొరుతూ మిలియన్ మార్చ్ కార్యక్రమానికి సిద్ధం అవుతున్నారని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని లేకపోతే రాష్ట్రస్థాయి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## కోటవురట్లలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**కోటవురట్ల(నర్సీపట్నం) ఆగస్టు19, ప్రభాతవార్త**
మండల కేంద్రమైన కోటవురట్లలో శుక్రవారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఉత్సవ కమిటీ సభ్యులు తమ్మలసెట్టి అంజనేయులు, పుత్రారావు ఆధ్వర్యంలో ఉదయం శ్రీ కృష్ణుడికి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. మాజీ ఎమ్మెల్యే డి.వి. సూర్యనారాయణరాజు, వైస్ ఎంపీపీ దత్తుడు సీతబాబు, జెడ్పీటీసీ సిద్ద ఉమాదేవి, సిద్దాబత్తుల సత్తిబాబు, మాజీ సర్పంచ్ సిద్దాబత్తుల నాగేశ్వరావు, మండల టీడీపీ అధ్యక్షుడు జానకి శ్రీను, ఎంపిటిసి బాబు,వార్డు మెంబర్ హరిబాబు తదితరులు శ్రీ కృష్ణుడ్ని దర్శించుకున్నారు. ఆలయం ఆవరణలో చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలతో చేసిన నృత్యాలు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి.

## నర్సీపట్నంలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**నర్సీపట్నం, ఆగస్టు 19 ప్రభాతవార్త**



శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా నర్సీపట్నంలో కృష్ణ బజార్ వద్ద ఉన్న శ్రీకృష్ణ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ కృష్ణుని దర్శనం కొరకు భక్తులు భారీగా తరలి వచ్చారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గొలుసు నరసింహామూర్తి కుటుంబ సభ్యులు, వైసీపీ యూత్ అధ్యక్షుడు దనిమిరెడ్డి ప్రసాద్, రాజేష్ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అంతరా యం లేకుండా ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు చేసి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. సాయంత్రం 3 గం.లకు ఉట్టి కొట్టే కార్యక్రమం ఉంటుందని ప్రధాన అర్చకులు, వైస్ చైర్మన్ నరసింహామూర్తి తెలిపారు.



## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**నర్సీపట్నం, ఆగస్టు 19 ప్రభాతవార్త**
శ్రీకృష్ణాష్టమి సందర్భంగా గబ్బాడ గ్రామంలో శ్రీకృష్ణుని స్వామి వారిని దర్శించుకున్న నర్సీపట్నం శాసనసభ్యులు పెట్ల ఉమా శంకర గణేష్, గొలుగొండ జెడ్పీటీసీ సభ్యులు సుర్ల గిరిబాబు, గ్రామ వైసీపీ నాయకులు వెంకునాయుడు పలువురు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు.

## అభివృద్ధిని ప్రజలు ఆదరిస్తున్నారు : బాలరాజు



**చింతపల్లి(నర్సీపట్నం) ఆగస్టు 19(ప్రభాతవార్త)**
మన్యంలో గతంలో చేసిన అభివృద్ధిని చూసి తనను ప్రజలు ఆదరిస్తున్నారని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, వైకాపా సీనియర్ నాయకుడు బాలరాజు అన్నారు. శుక్రవారం ఆయన స్వగ్రామంలో విలేకరులతో మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తాను గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో వైద్యం, రక్షిత తాగునీరు, రహదారి, రవాణా సౌకర్యాలు నిత్యావసర సరుకుల డిపోల ఏర్పాటు, వంతెనల నిర్మాణాలు, సాగునీరు సౌకర్యం వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయటం వలన నేటికి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలవగలిగానన్నారు. భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకొని విద్యకు అధిక ప్రాధాన్యం ఇవ్వడం జరిగిందన్నారు. చింతపల్లిలో ప్రభుత్వ ఐటిఐ, డిగ్రీ కళాశాల, కొయ్యూరు మండలంలోని మర్రిపాలెంలో మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటు వంటివి ఎన్నో చేయటం వలన నేడు గిరిజన విద్యార్థులు అనేకమంది సచివాలయాల్లో ఉద్యోగాలు సంపాదించడమే కాక ఇతర రంగాలలో కూడా ముందున్నారని తెలిపారు. ఏ మారుమూల ప్రాంతానికి వెళ్ళిన గతంలో తాను చేసిన అభివృద్ధిని ప్రజలు తనకు గుర్తు చేస్తూ ఆదరిస్తున్నారని, ప్రజల ఆశీస్సులతో రాజకీయాలలో ముందుకు సాగుతున్నానని ఆయన తెలిపారు.

## 22న చింతపల్లిలో మంత్రుల పర్యటన



**చింతపల్లి(నర్సీపట్నం) ఆగస్టు 19 ప్రభాతవార్త**
అల్లూరి సీతారామరాజు, అనుచరుల మన్యం పితూరి శత వసంత వేడుకలకు ఈ నెల 22న కేంద్ర, రాష్ట్ర మంత్రులు చింతపల్లి పర్యటనకు వస్తున్నట్టు నేడుల్లో మాజీ ఎమ్మెల్యే వైకాపా నాయకుడు సూర్యనారాయణ రాజు, నేను సైతం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు శివ ప్రసాద్ లు మండల కేంద్రంలోని స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అల్లూరి మన్యం పితూరి జరిపి 100 ఏళ్ళు పూర్తవుతున్నాయన్నారు. చింతపల్లి, జికె వీధి, కొయ్యూరు మండలాల్లో ఆయన నడయాడిన ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు సుమారు రూ.2 కోట్ల నిధులు వెచ్చించి అభివృద్ధి చేసేందుకు కేంద్ర, రాష్ట్ర మంత్రులు ఈ ప్రాంతానికి రావడం జరుగుతుందన్నారు. ప్రజలు ఈ పర్యటనను విజయవంతం చేయవలసిన వారు కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దురియా పుష్పలత, జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య పాల్గొన్నారు.

## కాలువల సమస్యను వెంటనే పరిష్కరించాలి



**యలమంచిలి, ఆగస్టు 19 ప్రభాతవార్త**
యలమంచిలి పట్టణంలో వీధుల్లో చిన్నపాటి వర్షానికి కాలువల నుండి రోడ్డు మీద ప్రవహిస్తున్నాయి. పట్టణ ప్రజలు ఎన్నిసార్లు మున్సిపల్ అధికారులకు మొరపెట్టుకున్నప్పటికి పట్టించుకునే నాధుడు లేడు. ప్రధాన వీధుల్లో కాలువలు సరిగా లేకపోవడంతో ఈ సమస్య ఎక్కువగా ఉందని దీనికి తోడు ప్రస్తుత సీజనల్ వ్యాధులు అధికంగా ఉన్నాయని ఈ మురికి నీరు రోడ్లపై ప్రవహించడంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని కాలనీవాసులు వాపోతున్నారు. ప్రధానంగా మెయిన్ వైపు ఉన్న వీధిలో, గాంధీనగర్ కొర్లపేట జలాలు వీధి వీధుల్లో ఈ సమస్య అధికంగా ఉందని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు స్పందించి ఈ సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని కోరుకుంటున్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**చింతపల్లి(నర్సీపట్నం) ఆగస్టు 19 ప్రభాతవార్త**
నేడు స్థానిక ఏపి ఈపిడిసియల్(విద్యుత్) ఉప స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నామని ఆ శాఖ డిఈఈ పి వేణుగోపాల్ తెలిపారు. చింతపల్లి, జీకేవీధి మండలాల్లో ఉ.9 గం.నుండి సా. 4 గం.వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందన్నారు. నర్సీపట్నం నుండి డౌనూరు వరకు గల 33 కెవి లైన్ మీద ఉన్న చెట్ల కొమ్మలను తొలగించుట, ఇతర నిర్వహణ పనుల నిమిత్తం విద్యుత్ సరఫరా నిలుపుదల చేయడం జరుగుతుందన్నారు. ఈ కారణంగా చింతపల్లి, జీకే వీధి మండలాల్లోని గ్రామాలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనుందని ఆయన తెలిపారు.

## దుర్గాదేవికి పూలతో ప్రత్యేక అలంకరణ



**నర్సీపట్నం, ఆగస్టు 19 ప్రభాతవార్త**
అనకాపల్లి జిల్లా నర్సీపట్నం మున్సిపాలిటీలో ఉన్నటువంటి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవాలయంలో శ్రావణమాసం నాలుగు వారం సందర్భంగా అమ్మవారిని పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించడం జరిగింది. శ్రావణమాసం సందర్భంగా భక్తులు పోటెత్తారు. అమ్మవారిని దర్శించి అమ్మవారి కోరిన కోరికలు తీర్చమని మొక్కులు చెల్లించుకున్న వారు మొక్కులు చెల్లించుకోవడం జరిగింది.

## సిహెచ్ నాగాపురంలో మెడికల్ క్యాంపులు

**గొలుగొండ, ఆగస్టు 19 ప్రభాతవార్త**



సిహెచ్ నాగాపురం గ్రామంలో 104 మెడికల్ క్యాంపు పెట్టడం జరిగింది. రోగులకి బిపి షుగర్ ఫీవర్స్ టెస్టులు చేసి మందులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రఘురాం వైసిపి నాయకులు అప్పన దివాణం, డాక్టర్స్ ఎఎన్ఎం సత్యవతి, ఆశా వర్కర్స్ పాల్గొన్నారు.

## ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు అందజేత



**పిఎం పాలెం, ఆగస్టు 19 ప్రభాతవార్త**
ప్రధానమంత్రి ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు, విశాఖ జిల్లా భీమిలి నియోజకవర్గం అనందపురం మండలంలో వెల్లంకి గ్రామ పంచాయితీలో గారిపేట గ్రామంలో బిజేపి కిసాన్ మోర్చా ఉత్తరాంధ్ర జోన్ సోషల్ మీడియా కన్వీనర్ పి.వి.వి. ప్రసాదరావు పట్నాయక్ చేతులు మీదుగా మురపాల పైడి లక్ష్మి వైఫ్ ఆఫ్ సురేష్ బాబు కుటుంబానికి ప్రధానమంత్రి ఉజ్వల గ్యాస్ కనెక్షన్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజేపి వెల్లంకి బూత్ స్థాయి నాయకులు, పి.సాయి రమేష్, బోర శ్రీను, దుక్క అప్పల సూరి, కొమ్ము శంకర్, బిజేపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రశంస పత్రాన్ని అందుకున్న ట్రాఫిక్ ఎస్ఐ

**యలమంచిలి, ఆగస్టు 19 ప్రభాతవార్త**




యలమంచిలి సర్కిల్ పరిధిలో ట్రాఫిక్ ఎస్ఐగా ఈశ్వరావు బాధ్యతలు స్వీకరించి మొదటి నెలలోనే అత్యధికంగా డ్రంక్ అండ్ డ్రైవ్, ఎంవిఐ కేసుల నమోదు చేసినందుకుగాను అనకాపల్లి జిల్లా ఎస్పీ గౌతమి సాలి నుండి ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. జూలై నెలలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 76. ఎంవిఐ కేసులు 2714 కేసులు నమోదు చేశారు. విధి నిర్వహణలో అంకితభావంతో పని చేయడంతోనే ఈ ప్రశంస పత్రాన్ని అందుకున్నానని ఈశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ గఫూర్, యలమంచిలి టౌన్ ఎస్సై ఆమన్‌రావు రూరల్ ఎస్సై సన్నీబాబు రాంబిల్లి ఎస్ఐ మునగపాక ఎస్సై పాల్గొన్నారు.

## 23న ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్



**యలమంచిలి, ఆగస్టు 19 ప్రభాతవార్త**
విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఈ నెల 23న జరిగే విద్యాసంస్థల రాష్ట్ర బందును విజయవంతం చేయాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు పిలుపునిచ్చారు. యలమంచిలి బీసీ బాయ్స్ కాలేజీ హాస్టల్ లో శుక్రవారం రాష్ట్ర బందులు పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ యలమంచిలి డివిజన్ కార్యదర్శి అయినటువంటి ఎం. బాలాజీ మాట్లాడుతూ నూతన విద్యా విధానం 2020 రద్దు చేయాలని 3,4,5 తరగతుల ఉన్నత పాఠశాలలో విలీనాన్ని ఆపాలని అన్నారు. జీవో లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పాఠ్య నోటు పుస్తకాలను విద్యా కానుక యూనిఫామ్ పూర్తిస్థాయిలో అందించాలని అన్నారు. డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి బైజూస్ ఒప్పందం రద్దుతోపాటు ప్రభుత్వమే ఉచిత ట్యాబులు అందించాలని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో డివిజన్ నాయకులు సింహాద్రి, కౌశిక్ జయ, కార్తీక్ పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : తహశీల్దార్ శాస్త్రి

**నక్కపల్లి, ఆగస్టు 19,ప్రభాతవార్త**



మండలంలోని రెవెన్యూపరమైన సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని ఏ ఒక్కరికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రయత్నిస్తామని తహశీల్దార్ సుబ్రహ్మణ్యశాస్త్రి చెప్పారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అన్నిగ్రామాల్లో వీఆర్వోలకు పూర్తిస్థాయిలో రెవెన్యూ పరమైన సమస్యలపై దృష్టి పెట్టమని చెప్పడం జరిగిందని ప్రజలు కారా ్యలయం చుట్టూ తిరగకుండా పూర్తిస్థాయిలో వారి వద్ద ఉన్న ఆధారాలకు అనుగుణంగా రికార్డులు పూర్తిసా ్థయిలో పరిశీలించి, పరిష్కరించడం జరుగుతుందని ప్రజల సమస్యల పట్ల ఏ ఒక్కరు నిర్లక్ష్యంగా ఉన్న క్షమించేది లేదని తహశీల్దార్ చెప్పారు. ఇప్పటికే స్పందనలో వచ్చిన ప్రతీ ఫిర్యాదును గ్రామస్థాయిలో విచారణ చేసి నివేదికలు సమర్పించడం జరుగుతుందని చెప్పారు. గ్రామస్థాయిలో ఎటువంటి సమస్యలు ఎదురైనా తన దృష్టికి తీసుకురావాలని తహశీల్దార్ కోరారు. ఆర్.ఐ ప్రసాద్ ఉన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడు మృతి



**నక్కపల్లి,ఆగస్టు19,ప్రభాతవార్త**
మండలంలోని ఒడ్డిమెట్ట - గొడిచర్ల జాతీయ రహదారి మధ్యలో శుక్రవారం ఉదయం గుర్తుతెలియని వాహనం ఢీకొట్టిన ప్రమాదంలో ఒక యువకుడు మృతిచెందిన సంఘటన. వివరాలు ఇలా ఉన్నాయి. ప్రకాశం జిల్లా ఒంగోలు సదవవారిపాలెంకు చెందిన సుమారు 20 ఏళ్ల పట్టిబంద సుభాష్ ఏపీ 39 3ఎల్ 5337 బైకుపై విశాఖపట్నం బయలుదేరాడు. విశాఖపట్నంలో హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సు చేస్తున్నాడు. తను ప్రయాణిస్తున్న బైకును గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన వ్యక్తిని ఆస్పత్రికి తరలిస్తుండగా, మార్గం మధ్యలో

## బహుమతులు పంపిణీ

**నక్కపల్లి, ఆగస్టు19,ప్రభాతవార్త:**



కృష్ణమి వేడుకల్లో భాగంగా మండలంలోని వేంపాడులో చిన్నారులకు నిర్వహించిన ఉట్టికొట్టే కార్యక్రమంలో విజేతలకు బహుమతులను అందజేశారు. ముందుగా వేంపాడులో ఉన్న శ్రీకృష్ణుడిని మండలానికి చెందిన యాదవ సంఘం నాయకులు లొడగల చంద్రరావు, శీరం నర్సింహమూర్తి, గొర్ల బాబూరావు, యలమంచిలి తాతబాబులు దర్శించుకున్నారు. అనంతరం పిఏసిఎస్ అధ్యక్షులు అయినంపూడి మణిరాజు, శీరం నర్సింహమూర్తిల చేతులమీదుగా చిన్నారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పల్లా రాంబాబు, నాగరాజు, మొల్లి శ్రీను, టైలర్ రాంబాబు తదితరులు ఉన్నారు.



మండలంలోని వేంపాడులో కృష్ణమి సందర్భంగా విశేష ఆలంకరణతో స్వామివారు భక్తులకు దర్శనమిచ్చిన దృశ్యం. ఈమేరకు ప్రత్యేక పూజలను నిర్వహించిన పల్లా రాంబాబు దంపతులు. (నక్కపల్లి - ప్రభాతవార్త )

## ఏపీలో విద్యాభివృద్ధి కార్యక్రమాలు భేష్

7వపేజీ తరువాయి

పేరున కోట్ల ఆస్తులున్నాయి. ఎవరిని నమ్మించాలని ఎవరి మెప్పు కోసం ఈ డ్రామాలు లోకేష్ అంటూ ఆయన మండిపడ్డారు. ఫేస్ మీడియో, ఫోరెన్సిక్ రిపోర్టులతో పచ్చనేతల దిగజారుడు రాజకీయం... ఫేక్ వీడియోని బ్రిటన్ నుంచి వాట్సాప్‌లో పోస్ట్ చేయించి దాన్ని నమ్మించడానికి ఇప్పుడు అమెరికా నుంచి ఫేక్ ఫోరెన్సిక్ సర్టిఫికెట్ తెప్పించి ప్రజలు అసహ్యించుకునే స్థాయికి పచ్చనేతలు, పచ్చమీడియా దిగజారిపోయారని అన్నారు. పచ్చకుల మీడియా, 40 ఏళ్ళ పార్టీ 2 వారాలుగా అబద్ధపు పీడకలు పేరుస్తున్నా అని గాలికి కొట్టుకుపోతున్నాయని అన్నారు.

**నీతి సూక్తులు చెప్పే అర్హత లోకేష్‌కు లేదు..**

నీతి సూక్తులు చెప్పే ముందు విదేశీ భామలతో నీవు చేసిన సరసాలు, స్విమ్మింగ్ పూల్‌లో వారితో అర్ధనగ్న జలక్రీడలు, ఇతర అనైతిక కార్యకలాపాలు గుర్తు చేసుకో అంటూ విజయసాయిరెడ్డి నారా లోకేష్‌పై మండిపడ్డారు. వాళ్ళని తీసుకొచ్చి డ్రగ్స్, మద్యం తీసుకోలేదని, అనైతిక పనులు జరగలేదని చెప్పించగలవా, నీ నిజాయితీ నిరూపించుకునేందుకు నార్కో టెస్ట్‌కు సిద్ధపడే ధైర్యం లోకేష్‌కు ఉందా అంటూ లోకేష్‌కు ప్రశ్నించారు.

## విశాఖ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక అవసరం

7వ పేజీ తరువాయి

సిద్ధం చేస్తోందన్నారు. ఇందులోభాగంగా స్థానిక యువతకు, మహిళలకు ప్రత్యేక మేనేజ్‌మెంట్ మెలకువలు నేర్పించడం ద్వారా వారు ఆర్థిక సమృద్ధిసాధించే విధంగా ప్రయత్నించాలన్నారు. దీనికి సానుకూలంగా స్పందించిన డైరెక్టర్ చంద్రశేఖర్ సీనియర్ అధ్యాపకులతో జీవీఎల్ సమక్షంలో ఒక సమావేశాన్ని ప్రత్యేకంగా నిర్వహించి దానిలో చర్చించడం ద్వారా విశాఖ అభివృద్ధికి ఒకప్రణాళికను సిద్ధం చేయడానికి నిర్ణయించారు. దీనివల్ల విశాఖ యువతీ యువకుల్లోని నైపుణ్యానికి, వారి ఆలోచనలకు, వారి భవిష్యత్ పట్ల ఆశలకు తగినట్టుగా అవకాశాలను సృష్టించడం, తద్వారా విశాఖ అభివృద్ధి జరుగుతుందని జీవీఎల్ వాఖ్యానించారు. కార్యక్రమంలో జీవీఎల్‌తో పాటు, బీజేపీ జిల్లా పార్టీ అధ్యక్షులు మేడపాటి రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణాష్టమి పర్వదినం పురస్కరించుకొని పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్

7వ పేజీ తరువాయి

కృష్ణుని స్వరూపం స్వభావవమని తెలిపారు. ఈ జాతి సంస్కృతిక ఆధ్యాత్మిక చైతన్యానికి జాతి సాంస్కృతిక వికాసానికి మూలపురుషుడు శ్రీకృష్ణ పరమాత్మ అని అన్నారు. అదేవిధంగా పలుచోట్ల ఆయా ప్రదేశాల్లో జరిగిన అన్నసమారాధన కార్యక్రమంలో కాసేపు భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు. ఈ కార్యక్రమంలో యాదవ సేవా సంఘం పెద్దలు, వైసీపీ నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## దొంగలకు బేడీలు

7వ పేజీ తరువాయి

మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం నేరస్తుడు అల్లిపురం వెంకటేశ్వరమెట్టలో నివాసం ఉంటున్న ఆకుల రాజుగా పోలీసులు గుర్తించారు. నేరస్తుడు తన స్నేహితుడి బైకుని తెచ్చుకొని తన స్నేహితుడికి తెలియకుండా దారపాలెంలో ఏరియాలో తిరుగుతూ నేరం చేయాలనే ముందస్తు ప్రణాళికతో నేరం చేసినట్టు దర్యాప్తులో తేలింది. ఆ సమయంలో గవర లక్ష్మీ జడలో నల్లపూసలు దండలో సగభాగం ఉండిపోగా మిగినలినవి నేరస్తుడు తెంపుకెళ్లాడు. దొంగిలించిన ఆ నాలుగు తులాల బంగారంను స్వాధీనం చేసిన చేసుకొన్నారు. ద్వారక క్రైమ్ సిఐ విజయ్‌కుమార్ ఆరిలోవ ఏస్సై రుక్మంగాదరావు ఇతర సిబ్బందిని క్రైమ్ డిసిపి అభినందించారు.

**ఫ్రీ ఫెర్ ఆన్లైన్ గేమ్స్ కోసం.. నేరస్తులుగా మారారు..**

నాయుడుతోట పెందుర్తికి చెందిన కాంద్రేగుల కోనేటిరావు(66) సెయిల్ నందు ఇంజినీర్‌గా పని చేసి రిటైర్డ్ అయ్యారు. ఈనెల 11న కుటుంబ సభ్యులతో ఢిల్లీలోని తన రెండవ కుమార్తె వద్దకు వెళ్లారు. ఈమేరకు ఈనెల 16న కోనేటిరావుకి ఇంటిపని మనిషి ఫోన్‌చేసి ఇంటి తాళాలు విరగ్గొట్టబడి ఉన్నాయని కారు కూడా కనిపించడం లేదని తెలిపింది. దీంతో 18న తిరిగి వచ్చి చూసుకొనగా కారు దొంగిలించబడినట్టు గుర్తించి పెందుర్తి పోలీసు స్టేషన్ ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన పోలీసులు నేరస్తులు ఇద్దరు బాలురుగా గుర్తించారు. ఇరువురిని అదుపులోకి తీసుకొని తీసుకొన్నారు. కారును నేరమునకు ఉపయోగించిన ఐరణ్ రాడ్ స్క్రూడ్రైవరు సుత్తి, కటింగ్ బ్లెయర్‌లను స్వాధీన పరుచుకుని వారిని జుడిష్యల్ కస్టడీకి తరలించారు. కేసు చేదించిన వెస్ట్ క్రైమ్ సిఐ లూదర్ బాబు అతని బృందాన్ని క్రైమ్ డీసీపీ అభినందించారు. నేరానికి పాల్పడిన బాలురు సినిమాలు షికార్లు ఫ్రీఫైర్ ఆన్లైన్ గేమ్‌కు అలావాటుపడ్డారు. వాటికోసం ఆపిల్ ఐఫోన్ కొనేందుకు దొంగతనాలు చేయ్యాలని నిర్ణయించుకున్నారు. అంధులక్ భాగంగానే ఏవరు లేని ఇంట్లో ప్రవేశించి దొంగతానికి ప్రయత్నించి విలువైన వస్తువుల దొరకకపోవడంతో, కారును దొంగిలించారు ఆ కారులో మరో స్నేహితుడు వంశీ పాటు కారును అమ్మడానికి తిరుగుతూ యాక్సిడెంట్ చేసి కారును డ్యామేజ్ చేశారు.

**పని చేసే చోటే కన్నం వేశాడు**

పనిచేసిన చోట దొంగతనం చేసిన నేరస్థుని పోలీసులు అరెస్ట్ చేశారు. వినకోట హరినాగ శంకర్ గుప్త శ్రీనగర్ కాలనీలో కెమెరా స్పేర్ పార్ట్స్ దుకాణం నడుపుతున్నాడు. పెంటకోట ఆశోక అనే వ్యక్తి ఆ షాప్‌లో గత సంవత్సర కలంగా పని చేస్తున్నాడు. ఈ క్రమంలో పెంటకోట అశోక చెడు అలవాట్లకు బానిసై తనకు వచ్చిన జీతం సరిపోకపోవడటంతో షాప్ నందు కెమెరాలు ఫ్లాష్‌లు లెన్సు, ట్రిగ్గెర్స్, బాటరీలు చార్జర్స్ వంటి వస్తువలు దొంగిలించి సదరు షాప్ యజమానికి తెలియకుండా బయట వ్యక్తలకు తక్కువ ధరలకి అమే మ్రదువాడు. దీంతోషాప్ యజమాని వనకోట హరినాగ శంకర్ గుప్త ద్వారక పోలీసులకు వినకోట హరి ద్వారక పోలీసులకు ఫిర్యాదు చేయగా దర్యాప్తు అన ంతరం నెరస్థుడి అదుపులో తీసుకొని దొంగిలించిన సొత్తును స్వాధీనం చేసుకున్నారు.

**బంగారం కొన్నట్టు నమ్మిస్తూ నేరాలు..**

బంగారం కొనే ముసుగులో నకిలీ బంగారం పెట్టి అసలు బంగారం వస్తువులను దొంగిలించే నేరస్తులకు గాజువాక పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఏడాది మే 3న గాజువాక జి ఆర్టీ జ్యుయలర్స్ షాప్‌కు ఒక మహిళ ఒకవ్యక్తి వచ్చి చైన్ కౌంటర్ దగ్గరకు వెళ్లి చైన్ చూస్తున్నట్లు వాళ్ల బ్యాగ్‌లో వున్న నకిలీ బంగారం వస్తువులను దొంగిలించే నేరస్తులకు గాజువాక పోలీసులు అరెస్ట్ చేశారు. డైవర్ట్ చేసి నకిలీ చైన్‌ను అక్కడ పెట్టారు. తర్వాత అసలు బంగారం చైన్ ను దొంగలించుకొని వెళ్లారు. దీంతో జిఆర్టీ జ్యుయలర్స్ గోల్డ్ షాప్స్‌కు సెక్యూరిటీ ఆఫీసర్‌గా పనిచేసే కణితి చంద్రశేఖర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తన్న సమయంలో గాజువాక ఖజానా జ్యుయలర్స్ వద్ద ఇద్దరు అనుమానిత వ్యక్తులు వచ్చినట్టు సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి వెళ్లి విచారించగా గొంగల వ్యవహారం బయటపడింది. నేరస్తులు ఒకే క్వార్టర్స్‌లో పైన కింద ఇళ్ళలో ఉన్నారు. బాగా పరిచయస్తులు కావడంతో అవసరాలకు వారి సంపాదన సరిపోవవడంతో ఏదైన నేరం చేయాలని నిర్ణయించుకొన్నారు. పథకం ప్రకారం ఇద్దరూ గోల్ట్ షాప్‌లకు నకిలీ బంగారం వస్తువులు పట్టుకొని వెళ్లి అక్కడ బంగారం వస్తువులు కొంటున్నట్టు నంటించి అక్కడ వున్న వారిని మాటలతో పెట్టి వారి వద్ద వున్న నకలీ బంగారం వస్తువు అక్కడ పెట్టేసి అసుల బంగారం వస్తువులు దొంగలించుకొని పోతారు ఇదే తరహాలో ఫోర్ట్‌టౌన్ పోలీస్ స్టేషన్ లిమిట్స్‌లో ఒంకో నేరం చేసినట్టు దర్యాప్తులో తేలింది. నిందితులను నుంచి 36 గ్రాములు బంగారం చైన్ స్వాధీనం చేసుకున్నారు.

**జేబు దొంగల అరెస్ట్**


ఆటోల్లో ప్రయాణిస్తూ జేబు దొంగతనాలకు పాల్పడిన ఇద్దరిని త్రీటౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. పాలవలస సురేష్ ఆటోలో ప్రయాణిస్తుండగా శివ, శ్రీను, రాము అనే ముగ్గురు అతని పర్స్ కాజేశారు. బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయగా నిందితులను కనిపెట్టి అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

## చిప్పాడ దివీస్ స్కిల్ డెవ్‌లప్‌మెంట్ కేంద్రంలో జన్మాష్టమి వేడుకలు

**భీమునిపట్నం, ఆగస్టు 19 ప్రభాతవార్త**
భీమిలి మండలం చిప్పాడ దివీస్ ఫార్మ కంపెనీ స్కిల్ డెవలప్ మెంట్ కేంద్రంలో శుక్రవారం జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బ్యూటీషన్ కోర్సు శిక్షణ పొందేలా మహిళలు వారి పిల్లలచే కృష్ణ వేషధారణ పోటీలు చేయించారు. విజేతలకు దివీస్ ఫార్మ్ సిఎస్ ఆర్ విభాగలకు చెందిన దివీస్ సిఎస్ఆర్ విభాగాధి కారినాగరాజు,బహుమతులు ప్రదానం చేశారు. పిల్లలు పలు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## కృష్ణుడు ఆలయంలో ప్రత్యేక పూజలు

**నక్కపల్లి,ఆగస్టు19,ప్రభాతవార్త**



మండలంలోని నెల్లిపూడి కృష్ణుడి ఆలయంలో కృష్ణమి సందర భ్ంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకల్లో పాల్గొనేందుకు గ్రామానికి వచ్చిన రాష్ట్ర కాపుకార్పోరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, పిఏసిఎస్ అధ్యక్షులు అయినంపూడి మణిరాజులకు సర్పంచ్ కె.సురేష్‌రాజు, యాదవ సంఘం యువకులు స్వాగతం పలికారు. అనంతరం వీసం రామకృష్ణ కృష్ణ భగవాడుని దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఆయనతోపాటు గొడిచర్ల సొసైటీ అధ్యక్షుడు పొడగట్ల పాపారావు, సర్పంచ్ పొడగట్ల వెంకటేశ్వ్రరావు, ఎంపిటిసి తంగెళ్ల కృష్ణ, కురందాసు నాని దర్శించుకున్నారు. శుక్రవారం సాయంత్రం కృష్ణమి పురస్కరించుకొని యువకులు నిర్వహించిన ఉట్టికొట్టే కార్యక్రమం కన్నుల వైభవంగా నిర్వహించారు.

## అంబరాన్నంటిన శ్రీకృష్ణాష్టమి వేడుకలు






**నక్కపల్లి,ఆగస్టు19,ప్రభాతవార్త:**
మండలంలోని పలు గ్రామాల్లో కృష్ణమి వేడుకలు భక్తులు అంభరాన్ని అంటే విధంగా భక్తిశ్రద్దలతో జరుపుకున్నారు. డిఎల్‌పురం, వేంపాడు, నెల్లిపూడి, ఉద్దండుపురం, దేవవరం, జానకయ్యపేట, ఉపమాక శివారు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నారులు శ్రీకృష్ణుడి వేషధారణతో సందడి చేశారు.వేంపాడులో ఉన్న కృష్ణుడి ఆలయంలో చుట్టు ప్రక్కల గ్రామాలకుచెందిన ప్రజలు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇదిలా ఉండగా సాయంత్రం గ్రామాల్లో ఊరేగింపు నిర్వహించిన అనంతరం ఉట్టికొట్టే కార్యక్రమం కన్నుల వైభవంగా జరిగింది. వేంపాడులో చిన్నారులు ఒక భాగంగా పెద్దలు ఒక భాగంగా పోటీపడి ఉట్టిని కొట్టే కార ్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి భక్తులు ఆనందంగా తిలకించారు. శ్రీకృష్ణుడిని పల్లా రాంబాబు, దారబాల అప్పారావు, కుంచే మధు, పల్లా నాగరాజు, పాము గణేశ్వ్రరావు, మొల్లి శ్రీనుతో పాటు పలువురు యాదవ సంఘం పెద్దలు దర్శించుకున్నారు.

20-08Pg7exHMNWJQE:Layout 1 8/20/22 12:51 AM Page 1





యాదాద్రి శ్రీస్వామి వారి దర్శనం అనంతరం తిరువీధుల్లో దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు

## సిఎం కెసిఆర్‌కు అంతా శుభమే జరగాలి

### దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు

**యాదగిరిగుట్ట, ఆగస్టు 19, ప్రభాతవార్త:** అధ్బుత ఆలయాన్ని నిర్మించిన సిఎం కెసిఆర్‌కు అన్నీ శుభాలే కలగాలని దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు తెలిపారు. శుక్రవారం యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహ్మాస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు ఈసందర్భంగా ఆయన ప్రధానాలయంలో శ్రీస్వామి అమ్మవార్లకు మొక్కులు చెల్లించు కున్నారు. ఆలయ మర్యాదలతో అర్చకులు స్వాగతం పలికారు. అష్టోత్తర, సువర్ణ పుష్పార్చన పూజలు చేశారు. ప్రధానార్చకులు నల్లంథీఘల్ లక్ష్మీనరసింహా చార్యులు, ఇతర అర్చక బృందం వేద ఆశీర్వచనం పలికారు. శ్రీస్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి కెసిఆర్‌కు అన్నీ శుభాలే జరగాలని, మహాద్భుతంగా ఆలయ నిర్మాణం చేశారన్నారు. తాను కొత్తగా సినిమా రూపొదించేముందు అదేవిధంగా సినిమా విడుదల సమయంలో స్వామి వారిని దర్శించుకుంటానని తెలిపారు. పూర్తివినోద భరితమైన వాంటెడ్ పండుగాడు అనే సినిమా విడుదలైన సందర్భంగా స్వామి వారి దర్శనం, ఆశీర్వాదం చేసుకున్నట్లు రాఘవేంద్రరావు తెలిపారు.

## రేపిస్టులను వేగంగా అరెస్టు చేసి జైలుకు పంపిన ప్రభుత్వం

### చట్ట ప్రకారం శిక్షించే వరకు

### పోరాడుతుంది: ట్విట్టర్‌లో మంత్రి కెటిఆర్

**హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** నగరంలోని జుబ్లీహిల్స్ రోడ్ నెంబరు.36 లోని అమ్నీషియా పబ్‌కు వచ్చిన బాలికపై కొందరు మైనర్లు అత్యాచార ఘటనలో నిందితులను అరెస్టు చేసి జైలుకు పంపించింది తెలంగాణ ప్రభుత్వం అని మంత్రి కె.తారకరామారావు పేర్కొన్నారు. సోషల్ మీడియాలో వెరీ ట్రోలర్స్‌కు మంత్రి ట్విట్టర్ వేదికగా సమాధానం ఇచ్చారు. హైదరాబాద్‌లో జరిగిన అత్యాచార ఘటనపై ఏం చేసిందని ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. రేపిస్టులను వేగంగా అరెస్టుచేసి జైలుకు పంపింది తెలంగాణ ప్రభుత్వం అన్నారు. 45 రోజుల తరువాత హైకోర్టు వారికి బెయిల్ మంజూరు చేసిందని, ఈ రేపిస్టులను చట్ట ప్రకారం శిక్షించే వరకు పోరాటం చేస్తామన్నారు. జువైనల్ జస్టిస్ యాక్ట్, ఐపిసి, సిఆర్‌పిసిలోని లొసుగుల ఫలితంగా రేపిస్టులు బెయిల్ పొందారని, అందుకే ఈ చట్టాలను సవరించాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఏ రేపిస్టుకు బెయిల్ రాకుండా, దోషిగా తేల్చినప్పుడే మరణించే వరకు జైలులో ఉండాలన్నారు. అదే నిజమైన జీవిత ఖైదుగా కేటిఆర్ అభివర్ణించారు.

ఆగస్టు 15వ తేదీన గుజరాత్‌లో 11 మంది రేపిస్టులను విడుదల చేసిన అంశంపై స్పందించారు. ఇది దేశ అంతరాత్మకు ఓ మాయని మచ్చ అన్నారు. బానో రేప్ కేసులో రేపిస్టులకు పూల మాలలు వేసి, యుద్ధ వీరుల్లా, ఫ్రీడం ఫైటర్లలో సన్మానించడం శోచనీయమన్నారు. బిల్కిస్ బానోకు ఇవాళ ఏం జరిగిందో, రేపు మనలో ఒకరికి ఇలాంటి ఘటన జరిగే అవకాశాలు ఉన్నట్లు మంత్రి మరో ట్విట్టర్‌లో అభిప్రాయపడ్డారు. దేశ ప్రజలు ఈ అంశంపై మేల్కొవాలని పిలుపునిచ్చారు.

## రేపు జిహెచ్‌ఎంసి పార్కుల్లో సంగీత విభావరి

### పురపాలక శాఖ చీఫ్ సెక్రటరీ అరవింద్‌కుమార్

**హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** 75వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వతంత్ర వజ్రోత్సవాలలో భాగంగా ఈనెల 21న 75 జిహెచ్‌ఎంసి పార్కులలో 75 మంది సంగీత విద్వాంసులతో సంగీత విభారి-మార్నింగ్ రాగాస్ ప్రభాత గీతాలాపన కార్యక్రమం ఉంటుందని పురపాలక శాఖ చీఫ్ సెక్రటరీ అరవింద్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8గంటల నుంచి రాత్రి 8గంటల వరకు ఈ ప్రభాత గీతాలాపన విభావరి ప్రదర్శన ఉంటుందన్నారు. చారిత్రక హైదరాబాద్ నగరంలో నిర్వహిస్తున్న ఈ సంగీత విభావరి- మార్నింగ్ రాగాస్‌ను ఆస్వాదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి ఎలాంటి ప్రవేశరుసుము లేదన్నారు. ఉచితంగా మార్నింగ్ రాగాస్‌ను ఆస్వాదించాలన్నారు.

## 25 లేదా 26న టెన్త్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలు

**హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఈ నెల 1 నుంచి 10 వరకు జరిగిన టెన్త్ అడాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలను ఈ నెల 25 లేదా 26న వెల్లడించడానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల మూల్యాంకనం ప్రక్రియ ముగియడంతో.. మూల్యాంకనం అనంతరం ప్రక్రియను అధికారులు కొనసాగిస్తున్నారు. 10వ తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు 55,662 మది దరఖాస్తు చేసుకున్నట్టు ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ పరీక్షలకు ముందు రోజు ప్రకటించారు. టెన్త్ విద్యార్థుల అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల కోసం రాష్ట్ర వ్యాప్తంగా 204 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసి పరీక్షలను నిర్వహించారు. పరీక్షలు సాఫీగా సాగగా.. మూల్యాంకనం తదుపరి పనులను త్వరగా ముగించి ఈ నెల 25 లేదా 26న ఫలితాలను విడుదల చేయడానికి అధికారులు ప్రణాళికను సిద్ధం చేసినట్టు తెలిసింది. ఈ సారి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీకి తక్కువ మంది దరఖాస్తు చేసుకోవడం.. వారిలోనూ కొందరు హాజరు కాకపోవడంతో మూల్యాంకనం ప్రక్రియను త్వరగా ముగించారు. దీంతో ఈ నెల 25 లేదా 26న ఫలితాలను విడుదల చేయనున్నారు.

# ఎల్‌బి స్టేడియంలో వజ్రోత్సవాల ముగింపు ఏర్పాట్ల పరిశీలన

● ప్రభుత్వ ప్రధానకార్యదర్శి సోమేశ్‌కుమార్

**హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** భారత స్వతంత్ర వజ్రోత్సవాల ముగింపు వేడుక లను నిర్వహించే ఎల్‌బి స్టేడియంలో ఏర్పాట్లను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్ శుక్రవారం పరిశీలించారు. ఈనెల 22వ తేదిన మధ్యాహ్నం 3గంటల నుంచి ప్రారంభమయ్యే ఈ ముగింపు ఉత్సవాలకు ముఖ్యమంత్రి కెసిఆర్ ముఖ్యఅతిథిగా హాజరు అవుతారని సిఎస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే ముఖ్యమంత్రితో పాటు మంత్రులు పాల్గొనేందుకు వేదిక, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు మరో వేదికలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ముగింపు వేడుకల్లో శంకర్‌మహదేవన్, శివమణి లాంటి ప్రముఖుల సంగీత విభావరి ఉంటుందన్నారు. దాదాపు 25వేల మందికిపైగా పాల్గొంటారన్నారు. ఈ సమావేశంలో అదనపు డిజి జితేందర్, జిఏడి కార్యదర్శి శేషాద్రి, పంచాయతీరాజ్ కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, అదనపు పోలీసు కమిషనర్ చౌహాన్, ట్రాఫిక్ డిసిపి రంగనాథ్, జిహెచ్‌ఎంసి కమిషనర్ లోకేష్‌కుమార్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అమయ్‌కుమార్, ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ చీఫ్ గణపతి రెడ్డి, టిఎస్ఐఐసి ఎండి నర్సింహారెడ్డి, సమాచార శాఖ డైరక్టర్ రాజమౌళిలు పాల్గొన్నారు.

**శిశువిహార్‌లో పండ్లు, స్వీట్లు పంపిణీ చేసిన సిఎస్**

భారత స్వతంత్ర వజ్రోతవాలలో భాగంగా శుక్రవారం ఉదయం అమీర్‌పేట సమీపంలో శిశు విహార్‌లోని పిల్లలకు పండ్లు, స్వీట్లను పంపిణీ చేశారు. ఈనెల 8వ తేది నుంచి 22వ తేది వరకు నిర్వహిస్తున్న వజ్రోత్సవాలలో భాగంగా నేడు రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున పండ్లు, స్వీట్లు పంపిణీ చేపడుతున్నామన్నారు. అనాథ శరణాలయాలు, ఆసుపత్రులలో ఉండే వారికి పండ్లు, స్వీట్లు పంచడం ద్వారా వారిలో ఒక మానసిక స్థైర్యాన్ని కలుగ చేయడంతో పాటు వారిలో స్వతంత్ర పాత్ర స్ఫూర్తిని కలిగిచేందుకు దోహదపడుతుందన్నారు. ఈ సందర్భంగా శిశు విహార్‌లో ఉన్న వృద్దాశ్రమానికి వెళ్లి వారికి పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. శిశు విహార్‌లో ఉంటున్న అవిభక్త కవలలు, వీణా, వాణిలను కలిసి యోగ క్షేమాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దివ్యాంగులు, బాల బాలికలు ప్రదర్శించిన ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు, పాడిన పాటలను తిలకించారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి దివ్యా దేవరాజన్ పాల్గొన్నారు.



అధికారులతో చర్చలు జరుపుతున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్

# మునుగోడు ఉపఎన్నికల్లో కుటుంబపాలనకు చరమగీతం పాడాలి

● రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్

**బీబీనగర్, ఆగస్టు 19, ప్రభాతవార్త :** మునుగోడు ఉప ఎన్నికలతో రాష్ట్రంలో కుటుంబ అవినీతి పాలనకు చరమగీతం పాడాలని రాజ్యసభ సభ్యుడు, బిజెపి కేంద్ర ఎన్నికల కమిటీ, ఒబిసి సెల్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం గూడూరు గ్రామంలో బిజెపి రాష్ట్ర నాయకుడు గూడూరు నారాయణరెడ్డి నివాస గృహంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కల్వ కుంట్ల కుటుంబం కోసమే కొట్లాడి తెలంగాణ తెచ్చుకున్నట్లు అయిందని ఆవేధన వ్యక్తం చేశారు. రాజకీయ అండదండలతో తప్పించుకునే అవినీతి పరులకు ఎవ్వరూ మద్దతు ఇవ్వకూడదన్నారు. అవినీతి కుటుంబ పార్టీలు రాజ్యాంగబద్ద సంస్థలకు రాజకీయాలను ముడిపెట్టే ప్రయత్నం చేస్తున్నాయని లక్ష్మణ్ విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు వండర్ కాదు బ్లండర్ అని ఆయన విమర్శించారు. కేసిఆర్ కాళేశ్వర్‌రావు కాదు కాజేశ్వర్ రావు అని ఎద్దేవ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు బూడిదలో పోసిన పన్నీరు అయ్యిందని దాని ఆదాయం తెచ్చే ప్రాజెక్టులా అధికార పార్టీ మార్చుకుందని ఆరోపించారు. కేసిఆర్ చేసిన పాపాలు బరించలేక గోదావరి తల్లి కాళేశ్వరాన్ని ముంచి అవినీతిని బహిర్గతం చేసిందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రాజెక్టు నిర్మాణంలో వేల కోట్లు దుర్వినియోగం చేసిన కేసిఆర్‌కు కాళేశ్వర్‌రావు అని కాకుండా కాజేశ్వరావు అని పేరు పెట్టాలని చురుకులంటించారు. టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు రెండు ఒక్కటే అని ఆరోపించారు. 12 మంది ఎమ్మెల్యేలు టిఆర్ఎస్‌లోకి పోయినా స్పందించని కాంగ్రెస్ నైజాన్ని గ్రహించే రాజ్‌గోపాల్‌రెడ్డి బిజెపిలో చేరుతున్నారని అన్నారు. మునుగోడు ఉప ఎన్నికల ఫలితాల అనంతరం రాష్ట్ర రాజకీయ ముఖచిత్రం మారుతుందని లక్ష్మణ్ అభిప్రాయపడ్డారు.



గూడూరు నారాయణరెడ్డి నివాసంలో మీడియాతో మాట్లాడుతున్న బిజెపి రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్

# పవర్ బకాయిలు చెల్లించినా నిషేధం సరికాదు

### ట్రాన్స్‌కో, జెన్‌కో సిఎండి ప్రభాకర్‌రావు

**హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** పవర్ ఎక్స్ఛేంజీ బకాయిల కింద 1,360 కోట్ల రూపాయలను చెల్లించినా విద్యుత్ కొనుగోలు చేయకుండా నిషేధం విధించడం సరికాదని తెలంగాణ ట్రాన్స్‌కో, జెన్‌కో సిఎండి డి ప్రభాకర్‌రావు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇలా చేయడం బాధాకరమన్నారు. బకాయిలు ఉన్నాయనే కారణంగా పవర్ ఎక్స్ఛేంజీలో కరెంట్ కొనుగోలు చేయడాని నిలిపివేస్తూ తీసుకున్న నిర్ణయంపై శుక్రవారం ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, విద్యుత్‌శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి సమీక్ష నిర్వహించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన ఒక నప్రకటన విడుదల చేశారు. విద్యుత్ కొనుగోలు చేయకుండా నిషేధం విధించం వల్ల శుక్రవారం 20 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను పవర్ ఎక్స్ఛేంజ్ నుండి కొనుగోలు చేయలేక పోయామని వెల్లడించారు. విద్యుత్ కొనుగోలు బకాయిలు కట్టినా ఎందుకు ఇలా చేశారో అర్థం కావడం లేదని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎటువంటి నోటీసు ఇవ్వకుండానే విద్యుత్ కొనుగోలు జరపకుండా ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. జెన్‌కో, డిస్కంలకు పవర్ పర్చేస్ విషయంలో ఒప్పందం ఉంటుందని, దీంతో అమ్ముకోవచ్చని తెలిపారు. ప్రజలకు, వినియోగదారులకు సాధ్యమైనంత వరకూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యుత్‌ను సరఫరా చేయాలని సీఎం సూచించినట్లు వివరించారు. రాష్ట్రంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా కరెంటును సరఫరా చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో వర్షాలు బాగా పడడంతో జల విద్యుత్‌ను పూర్తి స్థాయిలో ఉత్పత్తి చేస్తున్నామని వెల్లడించారు. థర్మల్, హైడల్, సోలార్ పవర్ చాలా బాగా ఉత్పత్తి చేస్తున్నామని, ఈ నేపథ్యంలో శుక్రవారం 12214 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ వచ్చినా ఎక్కడా కూడా సరఫరాకు అంతరాయం రాకుండా చేయగలిగామని తెలిపారు.

# మునుగోడు బాధ్యతలు కోమటిరెడ్డి వెంకటరెడ్డికి అప్పగించాలి

● డిమాండ్ చేస్తున్న సీనియర్లు

**హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** మునుగోడు అభ్యర్థుల ఎంపిక విషయంలో కాంగ్రెస్ పార్టీకి ఇబ్బందులు తప్పేలా లేదు. అభ్యర్థిని ఎంపిక చేసే విషయంలో మళ్లీ నేతలు మధ్య దూరం పెరిగింది. ఇప్పటికే తమకు తామే అంటూ పలువురు నేతలు ప్రచారం చేసుకుంటున్నారు. మరోవైపు అధిష్టానం మాత్ర సర్వే నిర్వహించి గెలిచే అకాశాలు ఉన్నవారికి ఇస్తామంటున్నారు.

ఇప్పటికే మునుగోడు కాంగ్రెస్ అభ్యర్థితని నేనే నంటూ మాజీ మంత్రి పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి కుమార్తె స్రవంతి అంటున్నారు. మరోవైపు తమకు అవకాశాలు ఉన్నాయని కైలాష్‌నేత, చల్లా కృష్ణారెడ్డి, పల్లె రవి అంటున్నారు. మునుగోడు అభ్యర్థులను నలుగురు అభ్యర్థితులను పరిగణలోకి తీసుకుంటారా? లేదంటే కొత్త నేతలకు అవకాశం ఇస్తారా అన్నది ప్రస్తుతం సంగ్దితత పరిస్థితులు కనిపిస్తున్నారు. సర్వేలో ఎవరికైతే విజయావ కాశాలు ఉంటాయో, వారికే టికెట్ ఇవ్వాలని టిపిసిసి నిర్ణయించింది. ఇదిలా ఉంటే మునుగోడు లో ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కుటుంబానికి మంచి పట్టు ఉండడంతోపాటు సొంతూరు సైతం అదే కావడంతో అభ్యర్థి ఎంపిక బాధ్యతను కోమటిరెడ్డి వెంకటరెడ్డికి అప్పగించాలని సీనియ ర్‌లు డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని ఆ పార్టీ సీనియర్ నేత వి.హెచ్ బహిరంగంగా వెల్లడించారు.

# మూడేళ్ల నుంచి పత్తాలేని నేతలు రాళ్లు వేస్తున్నారు!

### ఎమ్మెల్యే సీతక్క సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** కాంగ్రెస్ సీనియర్లపై ఎమ్మెల్యే సీతక్క సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్‌లో కొందరు నేతలు పనిచేస్తూ మాట్లాడితే బాగుటుందన్నారు. మూడు సంవత్సరాలుగా ఎక్కడా కనిపించని నేతలు రాళ్లు వేస్తున్నారన్నారు. రేవంత్‌రెడ్డి షీల్డ్ కవర్ పిసిసి ప్రసిడెంట్ కాదన్నారు. మెజారిటీ అభిప్రాయం మేరకు పిసిసి అయ్యారన్నారు. పిసిసి మీద రాళ్లు వేస్తే పార్టీకి నష్టం అన్నారు. సమస్యలు ఉంటే అంతర్గతంగా మాట్లాడుకోవాలన్నారు. శనివారం నిర్వహించే పాదయాత్రలో వెంకటరెడ్డి పాల్గొంటారని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఆహ్వానాలు పంపించడానికి ఇది ఎవరి ఇంట్లో పెళ్లి కాదని, అందరికి గాంధీభవన్ నుంచి ఫోన్‌లు వస్తున్నాయన్నారు. తమకు కూడా గాంధీభవన్ నుంచే ఫోన్లు వచ్చాయన్నారు. పెళ్లి పని చేస్తున్నామని అన్నారు. సొంత తమ్ముడుకావడంతో వెంకటరెడ్డి కొంత ఇబ్బంది ఉండవచ్చునన్నారు. మునుగోడులో తాము ఇంటింటికి వెళ్లి విజ్ఞప్తి చేస్తామని సీతక్క తెలిపారు.

## మున్సిపాలిటీల్లో ఎంఎల్‌హెచ్‌పి పోస్టుల భర్తీకి మార్గదర్శకాలు

### కాంట్రాక్ట్ పద్ధతిలో నియామకాలు

**హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని మున్సిపాలిటీల పరిధిలోని సబ్ సెంటర్లలో మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్ (ఎంఎల్‌హెచ్‌పీ) పోస్టుల భర్తీకి ప్రభుత్వం మార్గదర్శకాలను జారీ చేసింది. ఎంఎల్‌హెచ్‌పీ పోస్టులను కాంట్రాక్ట్ పద్ధతిలో భర్తీ చేయనున్నట్టు వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి ఎస్ఏఎం రిజ్వీ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలను జారీ చేశారు. ఎంబీబీఎస్, బీఏఎంఎస్ పూర్తి చేసిన వారు మాత్రమే ఎంఎల్‌హెచ్‌పీ పోస్టులకు అర్హులని మార్గదర్శకాల్లో పేర్కొన్నారు. రెండు కోర్సుల్లో ఎంబీబీఎస్‌కు ప్రాధాన్యత ఉంటుంది. స్టాఫ్‌నర్స్ పోస్టు కోసం బీఎస్సీ నర్సింగ్ కోర్సును 2020 తరువాత పూర్తిచేసిన వారు.. బీఎస్సీ నర్సింగ్(జీఎన్ఎం) కోర్సును 2020 కంటే ముందు పూర్తిచేసి.. 6 నెలల పాటు కమ్యూనిటీ హెల్త్ బ్రిడ్జి కోర్సు(సీపీసీహెచ్)ను పూర్తిచేసిన వారు అర్హులుగా పేర్కొన్నారు. డాక్టర్లకు రూ. 40,000, స్టాఫ్‌నర్స్‌కు రూ. 29,000 గౌరవ వేతనం ఇవ్వనున్నట్టు మార్గదర్శకాల్లో పేర్కొన్నారు.

## పసి పిల్లలు తాగే పాలపైనా జిఎస్‌టి వేసిన కేంద్రం!

### కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు

**హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్రమోడి ఇచ్చిన ఏ ఒక్క హామి నెరవేర్చలేదని, పసి పిల్లలు తాగే పాలమీద జిఎస్‌టి వేస్తున్నారంటూ కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు మండి పడ్డారు. శుక్రవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. శనివారం రాజీవ్‌జయంతి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శనివారం ఉదయం రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తామన్నారు. అన్ని మతాల వారు సమిష్టిగా ఉండాలని రాజీవ్‌గాంధీ సద్భావన కార్యక్రమం నిర్వహించారన్నారు. కొన్ని మతతత్వ పార్టీలు ఇప్పుడు వచ్చాయన్నారు. మరో వైపు క్రీడా రంగంలో రాణిస్తున్న వారికి ఉత్సాహం పెరగాల న్నారు. 17 సంవత్సరాల నుంచి ప్రతినెల రూ.1000 పారితోషికం ఇస్తున్నానన్నారు. మోడి రెండు కోట్ల ఉద్యోగాలు ఎవరికి ఇవ్వలేదన్నారు. మోడి ఇచ్చిన హామి ఏ ఒక్కటి నెరవేరలేదన్నారు. పసి పిల్లలు తాగే పాలన మీద జిఎస్‌టి వేస్తున్నారన్నారు. రాజీవ్‌గాంధీ చెప్పకుండానే ఉద్యోగాలు ఇచ్చారని, ఆయన గొప్పతనాన్ని ప్రతి గ్రామానికి తీసుకుని వెళ్లాలన్నారు. గుజరాత్‌లో ఊచకోత కోసి చంపిన వాళ్లను జైలు నుంచి విడుదల చేయడం బాధ కలుగుతుందన్నారు. రేపులు, మర్డర్లు చేసిన వారిని విడుదల చేయడం ఏమిటన్నారు. శవయాత్రలో భగవద్గీత పాటలు పెడితే టైర్లు కోస్తామంటూ నోటికి వచ్చినట్లు మాటలు మాట్లాడుతున్నారన్నారు. బిజెపి నేతల భాష అసహ్యం వేస్తుంది. బిజెపి కూడా ఎట్లపడితే అట్లానే మాట్లాడుతున్నారు. బిజెపికి హైప్ తెస్తున్నారు, బిజెపి ఏం చేయలేదన్నారు. చేసిందల్లా కాంగ్రెస్ పార్టీ అన్నారు.

## విద్యావలంటీర్లకు బకాయిపడిన మూడు నెలల వేతనం ఇవ్వండి

### యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనారెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** విద్యా సంవత్సరం ప్రారంభమై దాదాపు మూడు నెలలు కావస్తున్న వేలాది పాఠశాలల్లో లక్షలాది మంది విద్యార్థులు చదువుకుంటున్నాని, ఆ వేలాది పాఠశాలల్లో సరిపడా ఉపాధ్యాయులు లేనందున విద్యార్థులకు తీరని నష్టం వాటిల్లుతుందని యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనా రెడ్డి అన్నారు.



శుక్రవారం టిపిఆర్‌టియు వ్యవస్థాపక అధ్యక్షులు జి.హర్షవర్ధన్‌తో కలిసి శివసేనారెడ్డి ఇంటర్మీడియట్ కమిషనర్ ఉమర్ జలీల్‌కు వినతిపత్రం అందించారు. ఉపాధ్యాయులను నియమిం చలేని పరిస్థితుల్లో ఉన్న నేపత్యంలో గతంలో మాదిరిగా పనిచేసిన 9500 మంది విద్యావాలంటీర్లను రెన్యువల్ చేయాలన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో కొన్ని జిల్లాల్లో గతంలో విద్యావాలంటీర్లకు వారు పనిచేసిన కాలానికి 2019-2020 విద్యా సంవత్సరం జనవరి, ఫిబ్రవరి, మార్చి నెల వేతనాలు రూ.5,38,19,877 వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.



ఆందోళన చేపట్టిన గోల్ఫ్ కోర్సు భూనిర్వాసిత రైతులు

# మళ్లీ ఉద్యమానికి గోల్ఫ్‌కోర్సు భూనిర్వాసితులు

● రైతులకు భూములు తిరిగి ఇవ్వాలని డిమాండ్

**హైదరాబాద్ (గచ్చిబౌలి), ఆగస్టు 19, ప్రభాతవార్త:** నగరంలోని ఖరీదైన ప్రాంతంలో ఉన్న గోల్ఫ్‌కోర్సు కోసం భూములు కోల్పోయిన నిర్వాసితులు మరోసారి ఉద్యమానికి సిద్దమ య్యారు. తాజాగా గోల్ఫ్‌కోర్సు ఎమ్మార్ ప్రాపర్టీస్ వివాదంపై నేషనల్ కంపెనీ లా ట్రిబ్యూనల్(ఎన్‌సిఎల్‌టి) కోర్టు ఉత్తర్వులు విడుదల చేయడంతో రైతులు మరోసారి తమకు న్యాయం చేయాలంటూ ముందుకు వచ్చారు. శుక్రవారం నానక్‌రాంగూడలో సమావేశమైన రైతులు తమ డిమాండ్లను ప్రభుత్వం ద ృష్టికి తీసుకువెళ్తామని, లేనిపక్షంలో భారీ ఆందోళనలకు సిద్దమవుతామని హెచ్చరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మార్ ప్రాపర్టీస్ వ్యవహారంపై ఎన్‌సిఎల్‌టిలో టిఎస్ఐఐసికి అనుకూలంగా గతనెల 25వ తేదీన తీర్పు వచ్చిందని, ఎమ్మార్ ప్రాపర్టీస్ అస్థుల లావాదేవీల మీద నిషేదం విధించిన ఎన్‌సిఎల్‌టి కోర్టు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి నష్టపరిహారం చెల్లించాలంటూ పేర్కొందన్నారు. ఎమ్మార్‌తో కుదుర్చుకున్న ఒప్పందంగాన్ని రద్దు చేయాలని టిఎస్ఐఐసి వాధించగా, దీనిపై నాలుగు వారాల్లో వివరణ ఇవ్వాలని ఆదేశించిందన్నారు. ఎమ్మార్ ప్రాపర్టీస్ షల్ కంపెనీల కారణంగా భూముల కేటాయింపులో భారీ అవకతవకలు చోటుచేసుకున్నాయని ఎన్‌సిఎల్‌టి కోర్టు అభిప్రాయపడిందని పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో నాటి ప్రభుత్వం దాదాపు 84 మంది రైతుల వద్ద నుంచి స్వాధీనం చేసుకొని ఎమ్మఆర్ ప్రాపర్టీస్‌కు కేటాయించిందన్నారు. పొలం మీద పంటలను సైతం కోసుకునే అవకాశం ఇవ్వకుండా బలవంతంగా అప్పటి ప్రభుత్వం వ్యవహరించిందన్నారు. 2002లో నోటిఫికేషన్ ఇచ్చిన ప్రభుత్వం రైతులు కోర్టుల్లో పోరాడుతుండగానే 2008లో బలవంతంగా భూములను స్వాధీనం చేసుకొని ఎమ్మార్ ప్రాపర్టీస్‌కు అప్పగించిందని తెలిపారు. రైతుల పట్టా భూములను బలవంతంగా ఆక్రమించుకున్న నాటి ప్రభుత్వం, ఎమ్మార్ ప్రాపర్టీస్‌లు ఒక్క రూపాయి సైతం నష్టపరిహారం చెల్లించలేదని వాపోయారు. ఎంతోమంది రైతులు కోర్టుల చుట్టూ తిరిగి అప్పులపాలయ్యారని, కొందరు రైతులు కోర్టుల చుట్టు తిరిగేందుకు జీవితాలను త్యాగం చేశారన్నారు. కోర్టుకు హాజరు కావడం కోసం ఢిల్లీకి వెళ్లి అక్కడే కన్నుమూసిన రైతులు ఉన్నారని వాపోయారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ సమయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్రం వచ్చిన వెంటనే రైతుల భూములు తిరిగి వారికే అప్పగిస్తామని హామీ ఇచ్చారన్నారు. కానీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత గత 8ఏళ్లలో ఒక్కసారి సైతం రైతులకు అపాయింట్‌మెంటు ఆవ్వలేదని వాపోయారు. నాడు హీరో క్రిష్ణ, విజయనిర్మల భూములను ఏ విధంగా ఢీనోటిఫై చేశారో అదే విధంగా రైతుల భూములను సైతం ఢీనోటిఫై చేసి తమకు అప్పగించాలని డిమాండ్ చేశారు. రైతుల వద్ద తీసుకున్న భూమి ఇప్పటికీ ఖాళీగానే ఉందని, తమ భూములు తమకు అప్పగించాలని లేదా ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. నిర్వాసిత రైతులకు న్యాయం చేయకపోతే రాబోయే రోజుల్లో భారీ ఎత్తున ఉద్యమానికి సిద్దమవుతామని హెచ్చరించారు.


## రంగాపూర్‌లో చిరుత కలకలం

### బిక్కుబిక్కుమంటున్న ప్రజలు

**నందిగామ, ఆగస్టు 19, ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం రంగాపూర్‌లో చిరుత పులి సంచారం కలకలం రేపింది. అరణ్యం విడిచి జనవాసాల్లోకి రావడంతో ఎప్పుడు ఎనిమిషానా ఏమీ జరుగుతుందోనని జనం ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని భయాందోళనవణతో వణుకుతూ బిక్కుబిక్కుంటున్నారు. ఈ సంఘటపై ప్రత్యక్ష సాక్షి కథనం ప్రకారం రంగాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని సల్వేంద్రిగూడ గ్రామానికి చెందిన నాగుల శేఖర్ గురువారం అర్థరాత్రి సుమారు 12.00 గంటల ప్రాంతంలో తన ప్యాసింజర్‌తోఆటో స్వగ్రామానికి వస్తుండగా మార్గమధ్యలో మల్లయ్య చెరువు కల్వర్టుపై చిరుతపులి పడుకుని ఉందన్నారు. పులి ఉండటాన్ని గమనించి భయంతో వెంటనేఅద్దాలు వేసుకుని వాహనాన్ని వెనకకు తీసుకున్నాడు. వాహనపు లైట్ల వెలుతురును పసిగట్టిన చిరుతపులి కల్వర్టుపై నుంచి దూకి వ్యవసాయ పంట పొలాల్లోకి వెళ్లిపోయిందని శేఖర్ తెలిపాడు. ఈ సంఘటనపై రంగాపూర్ సర్పంచ్ ఎనుగొండ రమేష్‌గౌడ్ శుక్రవారం ఉదయం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రామయ్యకు, ఆలమనల్లు ఫారెస్ట్ అధికారి అజీజ్‌కు సమా చారం అందించారు. అనంతరం ఫారెస్ట్ అధికారి అజీజ్‌తోపాటు శంషాబాద్ డిఆర్ఐ విజయ్‌కుమార్, నందిగామ సర్పంచ్ వెంకట్‌రెడ్డి, జడ్పీవైస్ చైర్మన్ ఈట గణేష్ పోలీసు బృందంతో కలిసి పులి కనిపించిన ప్రదేశాన్ని పరిశీలించి ఆనవాళ్లకోసం గాలించారు. ఏదిఏమైనా పులి సంచారంతో రంగాపూర్, సల్వేంద్రిగూడ గ్రామాల ప్రజలు రైతులు అనుక్షణం భయం నీడన బతుకుతున్నారు.

శ్రీకాకుళం వార్త
శనివారం 20 ఆగస్టు 2022

## ఘనంగా ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం



**పాలకొండ, ఆగస్టు 19 ప్రభాతవార్త :** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పాలకొండ ఫోటో వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా శుక్రవారం నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో భాగంగా కెమెరా సృష్టికర్త లూయిస్ డాగురె చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. అన్ని కళల్లోకి ఫోటోగ్రఫీ ఒక ప్రత్యేక కళ అని అటువంటి కళ ప్రస్తుతం ఎంతో మందికి ఉపాధి కల్పిస్తుండడం ఎంతో మంచి పరిణామమని పలువురు సీనియర్ ఫోటో గ్రాఫర్లు తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ ఫోటోగ్రాఫర్ అయిన వైవిఎస్ పాత్రోను దుశ్వాలువలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను బహూకరించారు. కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్లు మండల నాయుడు, బుజ్జి, చిన్న, విజయకాంత్, తిరుమల, సింహాచలం, సాయి, భాషా, రాజశేఖర్, రవిరాజ్, అయ్యప్ప, మల్లి, రమేష్, గుణ్ణం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీరావు కుటుంబానికి బాసటగా హెల్పింగ్ హేండ్స్



**కవిటి, ఆగష్టు19 ప్రభాతవార్త :** మండలం బల్లిపుట్టుగ గ్రామానికి చెందిన జన్ని డిల్లీరావు కుటుంబానికి బాసటగా హెల్పింగ్ హేండ్స్ బాసటగా నిలిచారు. జన్ని డిల్లీరావు ఇటీవల కాలంలో కిడ్నీ వ్యాధితో మృతిచెందారు. ఆయనకు బార్య బాసంతి తోపాటు ఆరేళ్ళ లోపు ముగ్గురు చిన్నారులు. ఈ కుటుంబ పరిస్థితిని పత్రికల్లో వార్తలు రావడంలో పలువురు స్వచ్ఛందసంస్థలు అలానే యువత, ఉద్యోగులు ముందుకు వచ్చి తమవంతుగా ఆర్థిక సహకారం అందిస్తూ వస్తున్నారు. అందులో బాగంగా శుక్రవారంనాడు కవిటి సిహెచ్ఎన్సి డాక్టరు తుంగాన వెంకటేశ్వరరావు అలానే మండలకోప్షన్ మెంబరు పాండవ చంద్రశేఖర్, హెల్పింగ్ హేండ్స్ ప్రతినిధులు ఈ కుటుంబానికి 17వేల రూపాయిల ఆర్థిక సహకారం అందించి ఆదుకున్నారు.

## తిరుపతి ఇస్కాన్ టెంపుల్‌లో అలరించిన నృత్యాలు




**ఇచ్ఛాపురం, ఆగస్టు 19 ప్రభాతవార్త :** తిరుపతి ఇస్కాన్ టెంపుల్‌లో స్థానిక వెంకటేశ్వర మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ చిన్నారుల నృత్యాలు అలరించాయి. దశావతారం, కోలాటం, తదితర నృత్యాలు నిర్వహించారు. డ్యాన్స్ మాస్టర్ శృతి పట్నాయక్ ఆధ్వర్యంలో శైలు, కావ్య, అంకిత, శ్వేత, రాణి, విజయలక్ష్మి, గీతాంజలి, రాణా, పూజ, ప్రీతి, హారిక, స్రవంతి, స్వాతి మహంతిలు నృత్యాలు ప్రదర్శించారు. అధ్యక్షులు రేవతి, రమణదాస్, ప్రొఫెసర్ నాగరాజు రామారావు, మోహన్‌బాబు, సాంబమూర్తి, ఎ.వి.ప్రసాద్, తదితరులు చిన్నా గురుస్వామి దంపతులు ఏలేశ్వరపు శ్రీనివాస్ దంపతులను ఆశీర్వదించారు.

## పెట్రోల్ బంక్ ఏర్పాటుకు జేసీని కలిసిన డిసిఎంఎస్ ఛైర్మన్



**వీరఘట్టం, ఆగస్టు 19 ప్రభాతవార్త :** డిసిఎంఎస్ ఛైర్మన్ సల్లా సుగుణా దేవరాజ్ శుక్రవారం పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో జాయింట్ కలెక్టర్‌ను కలిసారు. పాలకొండలోని తమ సంస్థ డిసిఎంస్‌కు చెందిన స్థలంలో హెచ్‌పిసి ఎల్ పెట్రోల్ బంకును ఏర్పాటు చేసేందుకు అనుమతి ఇవ్వాల్సిందిగా జేసీని కోరినట్లు ఛైర్మన్ విలేకర్లుకు తెలిపారు. ఇందుకు జేసీ కూడా సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు. ఈయనతో పాటు బిజినెస్ మేనేజర్ పొందర లక్ష్మణరావు, గ్రేడ్ 2 బిఎం మార్పు జగ్గునాయుడు, స్టాఫ్ అసిస్టెంట్ గుండా ప్రసాదరావు తదితరులు ఉన్నారు.

## ఘనంగా ఇప్పిలి జన్మదిన వేడుకలు



**కంచిలి, ఆగస్టు 19 ప్రభాతవార్త :** మండల వైఎస్సార్‌పార్టీ సీనియర్ నాయకుడు, కేశరపడ మాజీ సర్పంచ్ ఇప్పిలి కృష్ణారావు జన్మదిన వేడుకలు ఘనంగా జరుపబడ్డాయి. రాధాకృష్ణ మందిరంలో ఇప్పిలి కేక్ కట్ చేసారు. ముందుగా నర్తు రామారావు చామంతి దంపతులు కృష్ణారావుకు కేక్ తినిపించారు. అనంతరం పాల్గొన్నవారికి కేక్‌తోపాటు మిఠాయిలు తినిపించారు. ఈ కార్యక్రమంలో బదకల మోహనరావు, సోంపేట జెడ్పీటిసి ప్రతినిధి తడక జోగారావు, కవిటి ఎంపిపి కడియాల ప్రకాష్, కొల్లి ఈశ్వరరావు, హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## మౌళిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత



**కోటబొమ్మాళి, ఆగస్టు 19 ప్రభాతవార్త :** మేజర్ పంచాయతీ కోటబొమ్మాళికి మౌళిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు సర్పంచ్ కాళ్ల సంజీవరావు, ఇఒ రఘుపాత్రుని యోగేశ్వరరావులు అన్నారు. గురువారం పంచాయతీ పరిధిలోని రెడ్డికవీధి, ప్రకాష్‌నగర్ కాలనీలో తాగునీటి సౌకర్యం, రోడ్డుకు ఇరువైపులా మురికి కాలువల నిర్మాణం తదితర వసతులు గూర్చి స్థానిక ప్రజలతో చర్చించారు. ప్రజాప్రతినిధులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఇక్కడి ప్రజలకు అన్ని వసతులు కల్పిస్తామని వారు తెలిపారు. వీరితో పాటు ఎంపిటిసి కమ్మకట్టు శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## నేడు తహశీల్దార్ భవనం ప్రారంభం



**జలుమూరు, ఆగస్టు 19 ప్రభాతవార్త :** మండలంలో 90లక్షలు రూపాయల నిధులతో నిర్మించిన నూతన తహశీల్దార్ కార్యాలయంను మాజీ డిప్యూటీ సిఎం, నరసన్నపేట శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాసు ప్రారంభిస్తున్నట్లు ఎమ్మార్ఓ బి.సత్యం తెలిపారు. ఈ కార్యక్రమానికి అధికారులు, మండలంలోని నాయకులు విధిగా హాజరు కావాలని స్థానిక ఎంపిపి వాన గోపి కోరారు. భవనం ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయినట్లు ఆయన తెలిపారు.

## ఎమ్మెల్యే అశోక్‌పై హేయమైన చర్య

**ఇచ్ఛాపురం, ఆగస్టు 19 ప్రభాతవార్త :** ఎమ్మెల్యే బెందాళం అశోక్‌ను పలాస పోలీసులు బలవంతంగా అదుపులోకి తీసుకోవడం హేయమైన చర్య అని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బిసి సాధికార సమితి కన్వీనర్ కొండ శంకర్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యేను కూడా చూడకుండా బలవంతంగా ఇటువంటి చర్యలకు పాల్పడడం బిసి సామాజికవర్గంకు చెందిన వ్యక్తిపై నీచమైన దోరణిలో వ్యవహరించడం బిసిల అహం దెబ్బతినే విధంగా వారి పురోభివృద్ధికి అడ్డు తగులుతున్న ఈ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యగా భావిస్తూ సంఘటనను ఖండిస్తున్నట్లు తెలిపారు.

## ప్రజాస్వామ్యమా...నిరంకుశ రాజ్యమా?

### – ఎమ్మెల్యే డాక్టరు బెందాళం అశోక్ – ఎమ్మెల్యే అశోక్ హౌస్ అరెస్ట్



**కవిటి, ఆగష్టు19ప్రభాతవార్త:** ప్రజాస్వామ్యమా...నిరంకుశ రాజ్యమా? అంటూ ఇచ్ఛాపురం ఎమ్మెల్యే డాక్టరు బెందాళం ఆశోక్ అన్నారు. ఈమేరకు శుక్రవారం మండలం కవిటిపంచాయితీ రామయ్యపుట్టుగలో ఎమ్మెల్యే డాక్టరు బెందాళం ఆశోక్ స్వగృహంలో విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే డాక్టరు బెందాళం ఆశోక్ వ్యంగంగా ధ్వజమెత్తి మాట్లాడారు. గత ముప్పైఏళ్ళలో ఎన్నడూ లేని విధంగా ప్రస్థుత ప్రభుత్వంలో ముఖ్యంగా శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గంలో మంత్రి సీదిరి అప్పలరాజు నియంతలా వ్యవహరిస్తున్న తీరుపై ధ్వజమెత్తారు. నియంతలా పరిపాలించిన ఎందరో కాలగర్భంలో కలిసి పోయారని అన్నారు. పలాసలో మూడుసార్లు కౌన్సిలర్‌గా గెలుపొందిన తెలుగుదేశంనేతపై అధికారులతో నానా అవస్థలుకు గురుచేస్తున్న వైనం నియంత పరిపాలనకు తలపిస్తుందని అన్నారు. రాష్ట్రంలో రైతులు, శ్రామికులు ఇతరత్రాత వ్యక్తులు నానా అవస్థలకు గురౌతుంటే వారిపై చూపించని ప్రేమలు ప్రతిపక్షలు నేతలు, కార్యకర్తలుపై జులుము చేస్తున్న వైనం కడు విడ్డూరంగా ఉందని అన్నారు. ఇటువంటి పరిస్థితులు చూస్తుంటే మనమంతా ప్రజా స్వామ్యంలో ఉన్నామా లేక నిరంకుశ రాజ్యములో బ్రతుకుతున్నామా అంటూ అన్నారు. పలాసలో జరిగిన సంఘటనపై అన్యాయం అంటూ ప్రశ్నిస్తే అక్కడ చేసి అనంతరం మందసలో నన్ను బందించి తెల్లవారి జామున నా స్వగ్రామము రామయ్యపుట్టుగ తీసుకువచ్చి నన్ను ఎటువెళ్ళకుండా పోలీసులు నిర్భదించిన వైనంపై ఆయన విచారం వ్యక్తం చేసారు. అసలు మనము ప్రజాస్వామ్యములో ఉన్నామా లేక రాజుల కాలంలో నిరంకుశ రాజ్యంలో ఉన్నామా అంటూ పదేపదే విచారం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమములో కవిటి, ఇచ్ఛాపురం మండలాలకు చెందిన పలువురు నేతలు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## జగనన్న సీఎం కావడం ప్రజల అదృష్టం

### –ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్



**సంతబొమ్మాళి, ఆగస్టు 19 ప్రభాతవార్త :** జగనన్న సిఎం కావడం వల్లే సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని ఇది ప్రజలు అదృష్టమని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రం సంతబొమ్మాళిలో సచివాలయం 2 పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ కళింగపట్నం లక్ష్మి అధ్యక్షతన శుక్రవారం గ్రామసభ జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ పాదయాత్రలో ప్రజలు పడుతున్న కష్టాలు చూసి చలించిపోయిన జగనన్న సిఎం అయిన వెంటనే నవరత్నాలుతో వారి కష్టాలు నెరవేర్చడం ధ్యేయంగా కంకణం కట్టుకున్నారన్నారు. ఈ రోజు నుంచి ఈ పంచాయతీలో గడపగడపకు వస్తాను, మీకు ఏయే పథకాలు అందుతున్నాయి తెలుసుకుని మీకు ఏమైనా సమస్యలు ఉంటే వాటిని పరిష్కరిస్తానన్నారు. ఈ సందర్భంగా శివరాంపురం గ్రామంలో గడపగడపకు దువ్వాడ వెళ్లి పథకాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి పాల వసంతరెడ్డి, ఎంపిపి మేరుగురాజేశ్వరి, పిఎసిఎస్ అధ్యక్షులు కెల్లి జగన్నాయకులు, ఎంపిపి ప్రతినిధి మేరుగు అప్పారావు, వైస్ ఎంపిపి ప్రతినిధులు పొందల రామకృష్ణ, నక్క భీమారావు, ఎంపిటిసి ప్రతినిధులు, తహశీల్దార్ చలమయ్య, ఎంపిడిఓ ఉమాసుందరి, పలువురు ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్‌లు, అధికారులు, డ్వాక్రా మహిళలు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## రియల్‌మీ నుంచి డజ్లింగ్ డిజైన్‌తో 5జీ రాక్‌స్టార్

**శ్రీకాకుళం, ఆగస్టు 19 ప్రభాతవార్త :** రియల్‌మీ భారతదేశంలో తొందరగా ఎదిగిన స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ అని, ఈ రోజు రియల్‌మీ 9ఐ 5జీ, టెక్ లైఫ్ బడ్స్ ఆవిష్కరణ పరిచయం చేసినట్లు రియల్‌మీ సీఇఓ మాధవ్‌సేథ్ తెలిపారు. రియల్‌మీ 9ఐ 5జీ అనేది లేజర్ లైట్ డిజైన్‌ని ఫీచర్ చేసిందన్నారు. ఇది మీడియా టెక్ డిమెన్సిటీ 810 5జీ చిప్సెట్, రియల్‌మీ టెక్‌లైఫ్ బడ్స్ టి100 అనేవి రియల్‌మీ అత్యంత సరసమైన స్టెమ్ డిజైన్ ఉన్న టీడబ్ల్యుఎస్నీ పరిచయం చేసిందన్నారు. రియల్‌మీ 9ఐ 5జీ అనేది ఆల్ట్రా స్లీమ్ 5జీ స్మార్‌ఫోన్. 8.1 ఎంఎం బాడీ, 187 గ్రాముల బరువు, 5000 ఎంఎహెచ్ బ్యాటరీతో కూడి ఉంటుందన్నారు. దీనికి ఎన్నడూ చూడని స్కీన్ బాడీ నిష్పత్తిని కలిగి ఉంటుందన్నారు.

## యాజీ ఆధ్వర్యంలో ఘనంగా వరలక్ష్మి వ్రతం



**వీరఘట్టం, ఆగస్టు 19 ప్రభాతవార్త :** ప్రముఖ యజ్ఞకర్త ఎస్.వి.ఎల్.ఎన్.శర్మయాజీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక అమ్మవారి ఆలయం ఆవరణలో ఘనంగా వరలక్ష్మి వ్రతాన్ని నిర్వహించారు. అమ్మవారికి విఘ్నేశ్వరపూజ, కుంకుమార్చన, విశేష పూజలు, వరలక్ష్మి వ్రత కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. అష్టోత్తర సహిత ప్రత్యేక పూజలు, సువర్ణ పుష్పార్చన చేశారు. వరలక్ష్మి వ్రతానికి మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల నుంచి మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు

### – సత్వర చర్యలు చేపట్టిన ట్రాన్స్‌కో సిబ్బంది



**పాలకొండ, ఆగస్టు 19 ప్రభాతవార్త :** పాలకొండ మండలంలోని గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పలు విద్యుత్‌స్తంభాలు నేలకొరిగాయి. దీంతో మండలంలోని పలు గ్రామీణ ప్రాంతాలకు విద్యుత్ అంతరాయం ఏర్పడడంతో పాలకొండ విద్యుత్‌శాఖ అధికారులు సత్వర చర్యలు చేపట్టారు. శుక్రవారం నవగాం సబ్‌స్టేషన్ వెనుక, నవగాం గ్రామ పొలాల్లో విద్యుత్ స్తంభం నేలకొరగడంతో సబ్‌ఇంజనీర్ రమేష్, సీనియర్ లైన్ ఇన్‌స్పెక్టర్ కేశవరావు, లైన్‌ఇన్‌స్పెక్టర్ రాజుబాబు, లైన్‌మెన్లు రాంబాబు, నాగరాజు, రమేష్, సింహాచలం, తిరుమలేష్, కుమార్‌లు హుటాహుటీన విద్యుత్ స్తంభాలను నిలబెట్టి విద్యుత్ పునరుద్దరణ చర్యలు చేపట్టారు. అయితే ఒక వైపు వర్షం కురుస్తున్నా సిబ్బంది పనుల్లో నిమగ్నమవ్వడం, విద్యుత్కుఉ అంతరాయం లేకుండా చేయడంతో నవగాం గ్రామ ప్రజలు విద్యుత్‌శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు



**ఇచ్ఛాపురం, ఆగస్టు 19 ప్రభాతవార్త :** అర్బన్ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఇన్‌చార్జ్ ప్రోజెక్ట్ ఆఫీసర్ నాగరాణి, అడిషనల్ ప్రోజెక్ట్ ఆఫీసర్ ఇందిరా సూచనల మేరకు కోఆర్డినేటర్ జగన్మోహన్ రావు ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. కాశీవిశ్వేశ్వరపేట, అప్పన్నపేట, బలరాంపేట, గోదావరిపేట మరియు వికెపేట అంగన్వాడీ కేంద్రాల పరిధిలో అంగన్వాడీ చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధా, గోపికల వేషధారణలతో అలరించారు.

## బలదలో భారీగా మందుగుండు సామాగ్రి పట్టివేత



**కొత్తూరు, ఆగస్టు 19 ప్రభాతవార్త :** మండలంలోని బలద గ్రామంలో శుక్రవారం ఏలంగి రామారావు, చరణ్ దాస్ ఇండ్లపై కొత్తూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎస్.సూర్యచంద్రమౌళి ఆధ్వర్యంలో ఎస్సై మురపాక గోవింద దాడులు జరిపి నిషేదిత మందుగుండు సామాగ్రి పట్టుకున్నారు. మందుగుండు సామాగ్రి తయరు చేస్తున్నారన్న ముందస్తు సమాచారం తెలుసుకున్న పోలీసులు ఆకస్మిక దాడులు చేపట్టారు. ఈ తనిఖీల్లో 48,845 రూపాయల విలువైన మందుగుండు సామాగ్రిని స్వాధీనపర్చుకున్నట్లు కొత్తూరు పోలీసు వర్గాలు తెలియజేశాయి. అనంతరం ఇరువురిపై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

## ఒమన్ దేశంలో చిక్కుకున్న జిల్లా వాసులను స్వదేశానికి రప్పించేందుకు అధికారులతో మాట్లాడిన మంత్రి



**పలాస, ఆగస్టు 19 ప్రభాతవార్త :** ఒమన్ దేశంలో చిక్కుకున్న జిల్లా వాసులను సురక్షితంగా స్వదేశానికి రప్పించేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందని, ఇప్పటికే ఎపిఎన్ ఆర్టియస్ సొసైటీ వారితో మాట్లాడి వారి ద్వారా ఇండియన్ ఎంబసీ అధికారులకు సమాచారం ఇచ్చి, వారితో కూడా మాట్లాడడం జరిగిందని, వీలైనంత త్వరగా వారిని వెనక్కి తీసుకు రావడం జరుగుతుందని మంత్రి అప్పలరాజు తెలిపారు. ఈ విషయంలో బాధితుల తల్లిదండ్రులు ఎవరూ ఆందోళనలు చెందవద్దని, ప్రభుత్వం ఈ విషయం పట్ల దృష్టి సారించిందని జిల్లా ప్రజలకు మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు తెలిపారు.

## మొక్కను నాటండి... కాలుష్యాన్ని నివారించండి

### – గిరిజన రైతులకు మొక్కలు పంపిణీ చేసిన జెడ్పీటిసి



**వీరఘట్టం, ఆగస్టు 19 ప్రభాతవార్త :** మొక్కలు నాటి కాలుష్యాన్ని నివారించాలని తద్వారా ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందని జెడ్పీటిసి జంపు కన్నతల్లి ఉమామహేశ్వరరావు అన్నారు. శుక్రవారం కత్తులకవిటి సచివాలయం పరిధిలోని గిరిజన గ్రామమైన కుంబిడి ఇచ్ఛాపురంలో గిరిజనులకు మొక్కలు పంపిణీ చేసిన సందర్భంగా మాట్లాడారు. గ్రామంలోని గిరిజన రైతులందరికీ సబ్సిడీ ద్వారా జీడి, మామిడి మొక్కలను అందజేశారు. ఈ మొక్కలను శ్రద్ధగా పెంచితే కాలుష్యాన్ని నివారించడంతో పాటు ఆదాయం వచ్చి ఆర్థికంగా నిలదొక్కుకుంటారని ఆమె అన్నారు. వైకాపా ప్రభుత్వం రైతన్నలకు, గిరిపుత్రులకు అండగా ఉంటుందని, గిరిజన గ్రామాల్లో విద్య, వైద్యంతో పాటు మౌళిక సదుపాయాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కొత్తవలస పరిమళ, సర్పంచ్ బిడ్డిక గౌరునాయుడు, కూరంగి ఆనందరావు, ఉద్యానవన అధికారి అమరేశ్వరి, వ్యవసాయశాఖ అసిస్టెంట్ గుణశేఖర్, కార్యదర్శి వసంత్ వైకాపా నాయకులు చంద్రరావు, ధనుంజయరావు, గిరిజనులు, బాధితులు పాల్గొన్నారు.

## ఘనంగా జన్మాష్టమి వేడుకలు



**కంచిలి, ఆగస్టు 19 ప్రభాతవార్త :** శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు కంచిలి మండలంలో శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. స్థానిక రాధాకృష్ణ మందిరంలో ఆలయ కమిటీ ఛైర్మన్ నర్తు రామారావు, చామంతి ఆధ్వర్యంలో పూజలు జరుపబడ్డాయి. ఈ పూజల్లో చుట్టుప్రక్కల నుంచి వందలాది మంది రాధాకృష్ణులను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం శ్రీకృష్ణునికి ఉంజల్ సేవ నిర్వహించారు. కార్యక్రమంలో ఇప్పిలి కృష్ణారావు, బదకల మోహనరావు, సోంపేట జెడ్పీటిసి ప్రతినిధి తడక జోగారావు, కవిటి ఎంపిపి కడియాల ప్రకాష్, కొల్లి ఈశ్వరరావు, హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## జనసైనికునికి అండగా జనసేన



**ఆమదాలవలస, ఆగస్టు 19 ప్రభాతవార్త :** ఆమదాలవలస మండలం కొర్లకోట గ్రామానికి చెందిన జనసైనికుడు దవళ సీతారాం ఇటీవల ప్రమాదానికి గురి కావడంతో విషయం తెలుసుకున్న నియోజకవర్గ ఇన్‌చార్జ్ పేడాడ రామ్మోహనరావు వారిని పరామర్శించి జనసేన పార్టీ ఆ కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అయితే సీతారాం జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ ప్రారంభించిన ఆ పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కలిగి ఉండడంతో రామ్మోహన్ ఆయా బీమా సంస్థల నుంచి జనసేనపార్టీ తరపున 37,520 రూపాయలు విడుదలయ్యేలా బాధ్యత వహించారు. ఈ మొత్తాన్ని చెక్కురూపంలో ఆ కుటుంబానికి శుక్రవారం వారి గ్రామంలో స్థానికుల సమక్షంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆమదాలవలస రోటరీక్లబ్ అధ్యక్షులు పాత్రుని పాపారావు, పేడాడ హేమలత, ఎస్‌విఎస్ పాఠశాల ప్రిన్సిపాల్ ప్రతాప్, అప్పలనాయుడు, సరుబుజ్జిలి జెడ్పీటిసి అభ్యర్థి మురళీమోహన్, కార్యకర్తలు, జనసైనికులు పాల్గొన్నారు.

## రైతులకు రక్షణ, పొదుపు ప్రయోజనాలు ఇచ్చే జుద్వాజి విడుదల

**శ్రీకాకుళం, ఆగస్టు 19 ప్రభాతవార్త :** ప్రపంచంలోనే మొట్టమొదటి డ్రై క్యాప్ టెక్నాలజీ ఆధారిత క్రిమిసంహారక మందు జుద్వాజి అని సల్ఫర్‌మిల్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ బిమల్‌షా తెలిపారు. సల్ఫర్ మిల్స్ లిమిటెడ్ తమ పేటెంట్ పొందిన క్రిమి సంహారక జుద్వాజిని ఇటీవల ఆంధ్రప్రదేశ్ విడుదల చేశామన్నారు. ఇందులోని క్రియాశీల పదార్థాలు సురక్షితంగా పాలిమర్ క్యాప్యూల్‌లో భద్రపరచబడ్డాయన్నారు. ఈ పదార్దాలు మొక్కల ఆకులపై నిర్ణీత వ్యవధిలో చెదరగొట్టబడతాయన్నారు. తెగుళ్లతో పోరాడటానికి మొక్కకు అవసరమైనప్పుడు వాటిని అందుబాటులో ఉంచుతాయన్నారు. జుద్వాజి బోర్ గొంగళిపురుగును సమర్ధవంతంగా ఎదుర్కొంటుందన్నారు. జుద్వాజి వరి, పత్తి, వేరుశనగ, చెరకు, సోయాబీన్, టమోటా, క్యాబేజీ, మిరప, ఉల్లిపాయలతో సహా పంటలపై విస్తృత వర్ణపట తెగుళ్లనుంచి రక్షణ కల్పిస్తుందన్నారు. ఇది ఎకరానికి 270-300 గ్రాములు చొప్పున మొక్కపై పిచికారి చేయాలన్నారు.

# పొన్నియన్ సెల్వన్ తీయటం గర్వంగా ఉంది: మణిరత్నం

ప్రముఖ దర్శకుడు మణిరత్నం దర్శకత్వం వహిస్తున్న ప్రెస్టీజీయస్ సినిమా పొన్నియన్ సెల్వన్ లైకా ప్రొడక్షన్స్, మెడ్రాస్ టాకీస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. రెండు భాగాలుగా విడుదల కానుంది.. పొన్నియన్‌సెల్వన్, పిఎస్1న ప్రపంచ వ్యాప ంగా సెప్టెంబర్ 30న విడుదల చేయ టానికి సన్నాహాలు చేస్తున్నారు.. తమిళ, హిందీ, తెలుగు, కన్నడ, మలయాళ భాషల్లో ఈసిని మాను ఏకకాలంలో విడుదల చేయనున్నారు.. విక్రమ్, జయంరవి, కార్తీ, ఐశ్వర్య రాయ్ బచ్చన్, త్రిష, ఐశ్వర్య లక్ష్మీశరత్‌కుమార్, విక్రమ్ ప్రభు, శోబిత దూళిపాళ్ల ,జయరామ్, ప్రభు తదితరులు కీలకపాత్రల్లో నటిస్తున్నారు.. ఈచిత్రంనుంచి చోళ చోళ అనే పాటను విడుదల చేశారు..ఈ కార్యక్రమం లోతనికెళ్ల భరణి, ప్రకాష్ రాజ్, చియాన్ విక్రమ్, కార్తీ నాజర్, దిల్‌రాజు, సుహాసిని తదితరులు మాట్లాడారు. మణిరత్నం మాట్లాడుతూ, చిరంజీవి గారికి థాంక్స్ చెప్పాలన్నారు.. కానీ అది ఎందుకు అనేది చెప్పను అన్నారు. తర్వాత మీకే తెలుస్తోందన్నారు. రాజమౌళి గారికి థాంక్స్ చెప్పాలన్నారు. ఆయన వల్లే ఇలాటి చిత్రాలు తీయగలమనే ధైర్యం వచ్చిది. రెండు పార్టులుగా ఇలాంటి చిత్రాలు తీసి మెప్పించవచ్చని నిరూపించారు. అందుకే ఆయనకు థాంక్స్ అన్నారు. నాబిడ్డలాంటి ఈచిత్రం ఇక



దిల్‌రాజుగారిదే అన్నారు. ఆయనే తెలుగులో ఈసినిమాను చూసుకోవాలి అన్నారు. తనికెళ్ల భరణిగారికి థాంక్స్ అన్నారు. ఈసినిమాను తీయటం మాకు ఎంతో గర్వంగాఉందన్నారు. ఈచిత్రాన్నిఅందరూ ఎంజాయ్ చేస్తారని ఆశిస్తున్నానని అన్నారు.

# బర్త్‌డేకి మెగా కార్నివాల్




మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగాఉన్నారు.. ఆగస్టు 21న ఆయన నటిస్తున్న తాజామూవీల్లో ఒకటైన గాడ్ ఫాదర్ నుంచి ఫస్ట్‌లుక్ టీజర్ రిలీజ్ కానుండగా, మరుసరి రోజు ఆగస్టు 22న మెగాస్టార్ బర్త్‌డేసందర్భంగా ఇతర సినిమాల నుంచి కూడ సర్‌ప్రైజింగ్ అప్‌డేట్స్ రానున్నట్టు తెలిసింది.. అయితే ఆయన బర్త్‌డే సందర్భంగా ఆరోజున హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో మెగా ఫ్యాన్స్‌కోసం మెగా కార్నివాల్‌పేరుతో ఒక ప్రత్యేక ఈవెంట్‌ను ప్లాన్‌చేశారు.దీని గురించి మెగాబ్రదర్ నాగబాబు , ఈవిధంగా ఒక హీరో అభిమానుల కోసం కార్నివాల్ చేయటం తొలిసారి అన్నారు.తమ ఫ్యామిలీ హీరోలతో పలు ఇతర సినిమా ప్రము ఖులు,నటులు ఈ ఈవెంట్‌కు హాజరవుతారని అన్నారు.ఈ బర్త్‌డే నాడు మెగా ఫ్యాన్స్‌కుఫుల్ ఐ ఫీస్ట్ లభించనున్నట్టు తెలిసింది.

# బాలయ్య 108 రిలీజ్ డేట్ ఫిక్స్?



నందమూరి నటసింహం నందమూరి బాలకృష్ణ తాజాగా తన107వ సినిమాను గోపీచంద్ మలినేనితో కలిసి చేస్తున్న సంగతి తెలిసిందే.. దీనిపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి కూడ.. కాగా ఈచిత్రం సీమ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతోంది. ఇక దీని తర్వాత అయితే పూర్తిగా దీనికిన డిఫరెంట్‌గా దర్శకుడు అనిల్‌కుమార్ రావిపూడితో బాలయ్య తన 108వ చిత్రాన్నిచేయ బోతున్నారు. మరి ఇది కూడ రీసెట్‌గానే అనౌన్స్ కాగా దీనికి సూపర్ స్పందన వచ్చింది.. అయితే ఈసినిమాపై ఇపుడు ఇంట్రెస్టింగ్ టాక్ బయటకు వచ్చింది.దీని ప్రకారం అయితే ఆల్‌రెడీ మేకర్స్ రిలీజ్ డేట్స్‌ను లాక్ చేశారని తెలుస్తోది..ఈచిత్రాన్ని వచ్చే ఏడాది ఏప్రిల్‌లోనే ఈసినిమా రిలీజ్ ఉండొచ్చని భావిస్తున్నారు. ప్రస్తుతానికి ఏప్రిల్ 7న అయితే బాగుంటుందని ఫిక్స్ అయినట్టు సమాచారం.. అధికారిక సమాచారం రావాల్సి ఉంది.


# 'డార్లింగ్స్' సెన్సేషన్ క్రియేట్



బాలీవుడ్ బ్యూటీ ఆలియాభట్ ప్రధాన పాత్రలోనటించిన 'డార్లింగ్స్' సెన్సే షన్ క్రియేట్ చేస్తోంది. సమాజంలోని సున్నితమైన సమస్యను ప్రదర్శిం చినందుకు విమర్శలకు ప్రశంసలుసైతం అందుకుంది.. ఆలియా, విజయ్ వర్మ, షెపాలీ షాలు నటించారు. ఇపుడు ఈచిత్రం నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమి ంగ్ అయిన వరుసగా రెండువారాల పాటు గ్లోబల్ టాప్10 నాన్ ఇంగ్లీష్ చిత్రాల్లో ట్రెండ్‌ను క్రియేట్ చేఊసింది. నెట్‌ఫ్లిక్స్‌లో అత్యధికంగా వీక్షించిన ఆంగ్లేతర భారతీయ చిత్రంగా కూడ పేరొందిందింది.. జస్మీత్ కె. రీన్ దర్శకత్వం వహించారు.

# కృష్ణాష్టమి సర్‌ప్రైజ్


తాజాగా లవ్‌యాక్షన్ ఎమోషనల్ ఎంటర్‌టైనర్ మూవీగా సీతారామం.. సక్సెస్ అందుకుంది... వైజయంతీ మూవీస్ బ్యానర్‌లో హనురాఘవపూడి దర్శకత్వంలో ఈచిత్రం తెరకెక్కింది.. ఈమూవీలో దుల్కర్ సల్మాన్, మృణా ల్ ఠాకూర్ హీరోహీరోయిన్లుగా నటించారు. రష్మిక మందన్నా ముఖ్య పాత్ర పోషించిన సంగతి తెలిసిందే.. ఫస్ట్‌డే ఫస్ట్‌షో నుంచి సూపర్ హిట్ టాక్‌ను సొంతం





చేసుకున్న సీతారామం తెలుగుతోపాటు విడుదలైన అన్ని భాషల్లోకూడ మంచి స్పందన రాబట్టుకుంటోంది.. ఈమేరకు యూనిట్ ఆనందం వ్యక్తంచేస్తూ శ్రీకృష్ణాష్టమి సందర్భంగా ఈ మూవీలోని ఒక ప్రత్యేకమైన సాంగ్‌ను యూట్యూబ్‌లో విడుదలచేసింది.. సినిమాలో ఒక సన్నివేశంలో వచ్చే తరలి తరలి అనే పల్లవితో సాగిన ఈసాంగ్ ఫుల్ వీడియోను తాజాగా విడుదల చేశారు.

# రాబోయే చిత్రంలో ప్రత్యేకతలు

బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ తాజాగా విక్రమ్ వేధా రీమేక్‌లో నటిస్తున్నారు.. ఇందులో మరో హీరో సైఫ్ ఆలీఖాన్ కూడ నటిస్తున్నారు. సెప్టెంబర్ చివరలో ఈచిత్రం విడుదల కానుంది.. దీని తర్వాత దీపిక పడుకొనేతో ఫైటర్ మూవీ చేయబోతున్నారు. కాగా హృతిక్ తాజాగా ప్రీ



ప్రొడక్షన్ వర్క్ జరుపుకుంటున్న ఫైటర్ సైనిక వీరత్వాన్నితెలిపే మూవీగా రూపొందుతోంది. ఈ రెండు సినిమాల తర్వాత ప్రెస్టీజియస్ ప్రాజెక్టు'క్రిష్-4' చేయబోతున్నారు ఆయన.. దాదాపు18 ఏళ్ల క్రితం విడుదలైన కోయి మిల్ గయా మూవీ అప్పట్లోపెద్ద విజయం సాధించింది.. ఆతర్వాత దానికి సీక్వెల్‌గా వచ్చి క్రిష్, మరొక సీక్వెల్ క్రిష్3 కూడ ఘన విజయం అందుకున్నాయి.. అయితే దానికి సీక్వెల్‌గా క్రిష్4 మూవీకోసం ఆయన ఫ్యాన్స్‌తోపాటు ఆడియెన్స్ అందరూ ఎప్పటి నుంచో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.. నిజానికి ఇటీవల ఈ మూవీ కోసం తానుకూడ ఎదురుచూస్తున్నట్టు హృతిక్ తెలిపారు.. దీనికి ప్రారంభం నటీనటులు సాంకేతిక నిపుణులు పలు వివరాలను ఇంకా వెల్లడించాల్సి ఉంది..అయితే విషయం ఏంటంటే ఈమూవీకి సంబంధించి అనేక ప్రత్యేకతలున్నాయని ప్రస్తుతం బాలీవుడ్‌లో ట్రెండ్ అవుతున్నబజ్ ప్రకారం తెలుస్తోంది.. ఈ మూవీ అంతరిక్ష నేపథ్యంలోసాగే టైం ట్రావెల్‌స్టోరీ అని, లానే క్రిష్ తండ్రి రోహిత్ మెహ్రాని టైం ట్రావెల్‌తో వెనక ఇక్క తీసుకురావటం అనే కథాంశంతో ఆసక్తికరంగా ఈ మూవీసాగనుందని తెలిసింది. మొత్తంగా సైన్స్‌ఫిక్షన డ్రామా మూవీగా సాగేసూపర్ హీరో మూవీ అయిన క్రిష్ 4 తప్పకుండా అందరి అంచనాలను మించి ఉండేలా దర్శకుడు రాకేష్ రోషన్ ఇప్పటి నుంచే స్క్రిప్టు విషయంలోపక్కగా జాగ్రత్తలు తీసుకుంటున్నారని తెలిసింది.




# కృష్ణమ్మ నుంచి మెలోడీ సాంగ్

ప్రముఖ దర్శకుడు హరీష్‌శంకర్ చేతులమీదుగా సత్యదేవ్ తాజా చిత్రం కృష్ణమ్మ నుంచి మెలోడీ సాంగ్ ఏమవుతుందో మనో.పాటను విడుదల చేశారు..ఈ లిరికల్ సాంగ్ ఇపుడు అందరినీ ఆకట్టుకుంటోంది.. వైవిధ్యమైన పాత్రలుసినిమాలు చేస్తూ తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో తనదైన స్థానాన్ని దక్కించుకున్న హీరో సత్యదేవ్ తాజా మూవీ కృష్ణమ్మ.. ప్రముఖ దర్శకుడు కొరటాల శివ సమర్పణలో అరుణాచల క్రియేషన్స్ బ్యానర్‌పై వివి గోపాలకృష్ణ దర్శకత్వంలో కృష్ణ కొమ్మలపాటి,



కృష్ణమ్మ ఈచిత్రానిన నిర్మిస్తున్నారు. త్వరలోనే మూవీని థియేటర్లలో విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు.. కాలభైరవ సంగీతం అందిస్తున్నారు. ఈసినిమా నుంచి శుక్రవారం చిత్ర యూనిట్ మెలోడీ సాంగ్‌ను విడుదల చేశారు.. ఈ పాటను ప్రముఖ దర్శకుడు హరీశ్‌శంకర్ రిలీజ్ చేశారు. అనంత శ్రీరామ్ రాసిన ఈపాటను సిద్ శ్రీరామ్ పాడారు. ఇదిలా ఉండగా ఇటీవల విడుదలైన కృష్ణమ్మ టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. సత్యదేవ్ యాక్టింగ్‌లోని ఇన్‌టెన్సిటీ సినిమాపై అంచనాలనుపెంచేశాయి.

# ఇండియన్2 షూట్ ప్లాన్‌లో మార్పు

క్రియేటివ్ జీనిఎస్ శంకర్ షణ్ముగం టాలీవుడ్ మెగాపవర్ స్టార్‌రామ్ చరణ్‌తోఓసినిమా చేస్తున్న సంగతి తెలిసిందే.. తెలుగు పరిశ్రమలోషూట్‌లు ఆగిపోయినందుకు దర్శకుడు ఈ సెప్టెంబర్ నుంచి కమల్‌హాసన్ ఇండియన్ 2తో తన దీర్ఘకాల ప్రాజెక్టును తిరిగి ప్రారంభిస్తారని తెలిసిందే. తాజాగా హాట్ టాపిక్ నడుస్తోది.. ఆగస్టు 24న భారతీయుడు 2 షూట్‌ను ప్రారంబించేందుకు శంకర్ ప్లాన్ చేస్తున్నారు. ఒక చిన్న షెడ్యూల్ జరగనుంది.. ఇందులో ప్రధాన ఆర్టిస్టులు పాల్గొన్నారు. ఇండియన్2ను లైకా ప్రొడక్షన్స్ నిర్మిస్తోంది.. కాగా ఇప్పటికే 70శాతం షూటింగ్ కంప్లీట్ అయ్యింది. కాజల్ అగర్వాల్ హీరోయిన్‌గానటిస్తోంది... కాగా సిద్ధార్థ్, రకుల్‌ప్రీత్‌సింగ్‌కూడ ఈప్రాజెక్టులో ఉన్నారు. ఈచిత్రానికి అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు.

# ఆకట్టుకుంటున్న సాంగ్

జివిఆర్ ఫిల్మ్ మేకర్స్ సమర్పణలో రాజధాని ఆర్ట్ మూవీస్ బ్యానర్‌పై తేజ్ కూరపాటి, అఖిల జంగా వెంకట్ వందెల దర్శకత్వంలోముల్లేటి నాగేశ్వరరావు నిర్మాణసారథ్యంలో ముల్లేటి కమలాక్షి, గుబ్బల వెంకటేశ్వరరావు సంయుక్తంగా నిర్మించినచిత్రం నా వెంట పడుతున్న చిన్నాడెవడమ్మా.. ఈచిత్రం నుంచి విడుదల చేసిన నిలదీస్తుందా అంటూ సాగే ఈ విరహ గీతంతో పాటు



విడుదలైన అన్ని పాటలకు సంగీత ప్రియుల నుంచిఅద్భుతమైన స్పందన వచ్చింది. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని సెప్టెంబర్ 2న ప్రేక్షకులముందుకు ఈచిత్రం రాబోతోంది.. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ ముల్లేటి నాగేశ్వరరావు, , చిత్ర నిర్మాతలు ముల్లేటి కమలాక్షి, గుబ్బల వెంకటేశ్వరరావు, చిత్ర దర్శకుడు వెంకట్ వందెల తదితరులు మాట్లాడారు.

# స్టార్ డైరెక్టర్‌తో

తాజా మూవీ సీతారామంతోతొలిసారిగా డైరెక్టు తెలుగు సినిమా చేసిన మన ఆడియెన్స్ నుంచి మంచి స్పందన వచ్చింది. మాల యాళ నటుడు దుల్కర్ సల్మాన్ తండ్రి మమ్ముట్టి నటవారసుడిగా చిత్రసీమకు ఎంట్రీ ఇచ్చినప్పటికీ కూడ నటుడిగా మొదటి నుంచి తనని తాను ప్రూవ్ చేసుకుని సూపర్‌గా దూసుకుపోతున్న దుల్కర్ సీతారామంలో తన సూపర్ పెర్ఫామెన్స్‌తో అందరి మనసులు దోచుకున్నారు.. లెఫ్టినెంట్ రామ్ క్యారెక్టర్‌లో ఆయన నటనకు ఆడియెన్స్‌తోపాటు విమర్శకుల నుంచి సైతం ప్రశంసలు అందా యి.. అయతే తాజాగా ఆయన మరో టాలీవుడ్ డైరెక్టర్‌కు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారనేది క్రేజీటాలీవుడ్ బజ్ హ్యాపీడేస్, ఫిదా, లవ్‌స్టోరీ సినిమాలతో తనకంటూ స్టార్ డైరెక్టర్‌గాగొప్ప పేరు సొంతం చేసుకుని ప్రస్తుతం ధనుష్‌తో మూవీ చేస్తున్న శేఖర్ కమ్ముల, తన తదుపరి మూవీని దుల్కర్‌తోచేయనున్నారని తెలిసింది., ఈ మూవీకి సంబంధించి ఇద్దరి డిస్కషన్స్ జరిగాయని, త్వరలోనే దీనిపై అఫీషియల్‌గా అనౌన్‌మెంట్ కూడ రానుందని తెలుస్తోంది.



విజయనగరం వార్త 25

శనివారం, 20 ఆగస్టు 2022 | పార్వతీపురం మన్యం


## నెల్లిమర్లలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

### - వందలాది మంది భక్తులతో భారీ ఊరేగింపు



**నెల్లిమర్ల, ఆగస్టు 19 ప్రభాతవార్త :** నెల్లిమర్లలోని ప్రభోధ సేవా సమితి, ఇందూ జ్ఞాన వేదికల సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం నెల్లిమర్లలో శ్రీకృష్ణాష్టమి వేడుకలను పెద్ద ఎత్తున నిర్వహించారు. వందలాది మంది భక్తుల సమక్షంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆధ్యాత్మిక ప్రవచనాలు, జ్ఞానం పాటలు, జ్ఞాన పోటీలు, సత్సంగములు, ఆధ్యాత్మిక నాటికలు, శ్రీకృష్ణ నృత్య ప్రదర్శన నిర్వహించారు. సాయంత్రం శ్రీకృష్ణుని విగ్రహాన్ని పూలతో అలంకరించిన పల్లకిలో ఉంచి ఊరేగింపు కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించారు. చిన్నారులతో కృష్ణుడి వేషదారణతో పాటు కళాకారులతో కోలాట ప్రదర్శన నిర్వహించారు. ఈ ఊరేగింపు దేవాంగుల వీధిలోని కృష్ణుడి వద్దనుంచి ప్రారంభమై అమ్మవారి చదును, కీర్తివీధి, కుమ్మరి వీధి మీదుగా మెయిన్‌రోడ్డుకు చేరింది. అనంతరం మొయిద జంక్షన్‌కు చేరుకుని తిరుగు ముఖంలో ఆర్‌టిసి కాంప్లెక్స్ జంక్షన్ మీదుగా తిరిగి రామతీర్థం జంక్షన్‌కు చేరుకుని ఆలయం వరకు సాగింది. ఊరేగింపు ఆద్యంతం కృష్ణుడి కీర్తనలతో మార్మోగింది. ఈ కార్యక్రమంలో 6వ వార్డు కౌన్సిలర్ లెంక హైమావతితో పాటు టిడిపి జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, టిడిపి నగర పంచాయితీ కమిటీ అధ్యక్షురాలు బయిరెడ్డి లీలావతి, ఉత్సవ నిర్వాహక ప్రతినిధులు గోవిందరావు, శ్రీనివాసరావు, వందలాది మంది భక్తులు, తదితరులు పాల్గొన్నారు. అలాగే నెల్లిమర్లలోని గోపాల కృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో కూడా శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రత్యేక వాహనంలో శ్రీకృష్ణుడి విగ్రహాన్ని ఉంచి నెల్లిమర్లలో ఊరేగింపుచేపట్టారు. ఈకార్యక్రమం సంఘం నాయకులు కారుకొండ పాపారావు, సంతోష్, శ్యామ్, గుడ్డాల సూరి బాబు తదితరుల ఆధ్వర్యంలో జరిగింది. నగర పంచాయితీ వైస్‌చైర్మన్ కారుకొండ వెంకట కృష్ణారావు శ్రీకృష్ణుడి విగ్రహాన్ని దర్శించకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కె.కన్నారావు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మారుతున్న రోజులకు అనుగుణంగా రైతులు అవగాహన



**పాచిపెంట, ఆగస్టు 19 ప్రభాతవార్త :** మారుతున్న రోజులకు అనుగుణంగా రైతులు అవగాహన పెంచుకోవాలని మండల వ్యవసాయాధికారి కె.తిరుపతి రావు రైతులకు సూచించారు. మండ లంలో శుక్రవారం కేసలి గ్రామంలో రైతులతో ఆయన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు మారుతున్న సాంకేతికతను అవగాహన చేసుకుని పంటలకు పురుగుల మందులు ఎరువులు విత్తనాలు వినియోగించు కోవాలని ఆయన రైతులకు సూచించారు. రాబోయే రోజుల్లో అత్యంత ప్రాముఖ్యమైన సాంకేతికత నానోటెక్నాలజీ అని ఈ నానో టెక్నాలజీ ద్వారా తయారైన నానో యూరియా రైతులకు ఎంతో ప్రయోజనకరమని వ్యవసాయ అధికారి కె.తిరుపతి రావు అన్నారు. ప్రపంచంలోనే మొట్టమొదటి సారిగా ఈ నానో యూరియా భారతదేశంలో ఇఫ్కో కుటమి ద్వారా తయారు చేయబడిందని ఈ నానో యూరియాలో నత్రజని మూల పదార్థం సైజు కేవలం 20 నానో మైక్రాన్లు ఉంటుందని యూరియా క్విన్ హైడ్రోస్‌ను కాల్షియం కార్బమైడ్ గుళికకల మీద పిచికారి చేసి నాను యూరియాను తయారు చేస్తారన్నారు. ఒక లీటరు నీటికి నాలుగు మిల్లీలీటర్ల నానో యూరియాను కలిపి ఎదిగిన పంటపై పిచికారి చేసుకుంటే మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాల ద్వారా డ్రోన్లను రాయితీపై అందించడం జరుగుతుందని ఆయన అన్నారు. డ్రోన్ ద్వారా నాను యూరియా పిచికారి అత్యంత సులభతరం అని అన్నారు. అనంతరం గ్రామంలో మొక్కజొన్న పంటను పరిశీలించి రైతులకు ఈ పంట ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు రాకేష్, లక్ష్మణ్, రైతులు పాల్గొన్నారు.

## లారీ ఢీ ఒక వ్యక్తి మృతి



**రామభద్రపురం, ఆగస్టు 19 ప్రభాతవార్త :** మండల పరిధిలోగల ఆరికతోట గ్రామం జాతీయ రహదారిపై రాత్రి 9 గంటలకు ఒక లారీ స్కూటీపై వస్తునన వ్యక్తి ఢీ కొట్టగా వెనుకల చక్రం కింద పడి అక్కడికక్కడే మృతి చెందినట్లు రామభద్రపురం సబ్ ఇనస్పెక్టర్ ఎస్.కృష్ణమూర్తి తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రభుత్వ పాఠశాలలకు నాణ్యమైన ట్యాబ్ అందించండి


**కురుపాం, ఆగస్టు 19 ప్రభాతవార్త :** ప్రభుత్వ ఉపాధ్యాయులకు నూతనంగా అమలు చేస్తున్న పిషియల్ అటెండెన్స్‌ను తాము ఆహ్వానిస్తున్నామని ఎస్.సి, ఎస్.టి ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అద్యక్షుడు సామాల సింహాచలం అన్నారు. అయితే ఇందుకోసం అన్ని ప్రభుత్వ పాఠశాలలకు నాణ్యమైన ట్యాబ్స్, బయోమెట్రిక్ పరికరాలను అందజేయాలని ఎస్.సి, ఎస్.టి ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అద్యక్షులు సామల సింహాచలం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన నాడు-నేడు, అమ్మఒడి, జగనన్న గోరుముద్ద, జగనన్న విద్యాకానుక తదితర కార్యక్రమాలన్నింటినీ ఉపాధ్యాయులు విజయవంతం చేస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వం అమలు చేయాలని ఆదేశించే కార్యక్రమాల కోసం తగిన పరికరాలను ఇవ్వకుండా టీచర్లను బాద్యుల్ని చేయడం బావ్యం కాదని ఆయన పేర్కొన్నారు.

## బలిజపేట -బొబ్బిలి రహదారి పనులు పరిశీలన



**బొబ్బిలి, ఆగస్టు 19 ప్రభాతవార్త :** బొబ్బిలి-బలిజపేట రహదారి పనులను మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీ కృష్ణారావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు శంబంగి వేణుగోపాలనాయుడు పరిశీలించారు. రహదారి విస్థరణ పనులు ఎలా జరుగుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. ఎన్నో ఏళ్ళతరబడి గత ప్రభుత్వాలు పట్టించికోని పనులు స్థానిక ఎమ్మెల్యే, మంత్రి బొత్స సత్స నారాయణ సంపూర్ణ సహకారంతో పనులు ప్రారంబించిన నాటి నుండి శరవేగంగా పనులు జరుగుతున్నాయని చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణ రావు అన్నారు.

## శ్రీకృష్ణ తత్వాన్ని తెలుసుకోవడానికి త్రైత సిద్ధాంత భగవద్గీత ఆధారం



**విజయనగరం (ప్రభాత వార్త) :** ప్రపంచ మానవాళి అందరూ శ్రీకృష్ణ తత్వాన్ని తెలుసుకోవడానికి త్రైత సిద్ధాంత భగవద్గీత చదవాలని విజయనగరం శాసన సభ్యులు కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. ప్రబోధ సేవా సమితి- ఇందు జ్ఞాన వేదిక జిల్లా శాఖ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు శుక్రవారం గురజాడ కళాభారతి ఆవరణలో ప్రారంభమయ్యాయి. ఐదు రోజుల పాటు ఈ వేడుకలు జరగనున్నాయి. దీనికి ముఖ్య అతిధిగా హాజరై శ్రీకృష్ణునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రబోధానంత యోగీశ్వరులు రచించిన వందకు పైగా ఆధ్యాత్మిక గ్రంథాలు, రెండు వసంతాలకు పైగా ఆధ్యాత్మిక ప్రవచనాలు నేడు ప్రపంచమంతా విస్తరించాయన్నారు. ఆయన బోధనలు జీవాత్మ, ఆత్మ, పరమాత్మల గురించి సంపూర్ణంగా త్రైత సిద్ధాంత భగవద్గీత ఆధారంగా తెలుసుకోవచ్చునన్నారు. ప్రతి ఒక్కరూ కూడా ఆధ్యాత్మిక గ్రంథాలు చదవాలని, సేవా తత్పరత కలిగి ఉండాలన్నారు.

## ఘనంగా టిడిపి జిల్లా అధ్యక్షుడు నాగార్జున జన్మదినోత్సవం



**గరివిడి, ఆగస్టు 19 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఆ పార్టీ చీపురుపల్లి నియోజక వర్గ ఇన్‌చార్జ్ కిమిడి నాగార్జున జన్మదినోత్సవ కార్యక్రమం శుక్రవారం చీపురుపల్లిలోని తన స్వగృహంలో ఘనంగా జరిగింది. చీపురుపల్లి నియోజక వర్గంతో పాటు నెల్లిమర్ల, విజయనగరం,గజపతినగరం, రాజాం తదితర ప్రాంతాలకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున చీపురుపల్లి చేరుకుని ఆయన పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పలువురు. దుశ్శాలువలు కప్పి అభినందించారు. అలాగే జ్ఞాపికలను అందజేశారు. నెల్లిమర్ల నియోజక వర్గానికి చెందిన పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్రోతు బంగార్రాజుతో పాటు ఆయన సోదరుడు, భోగాపురం మండల కమిటి అధ్యక్షుడు కర్రోతు సత్యనారాయణ తదితరులు రెండెడ్ల బండిబొమ్మను జ్ఞాపికగా అందజేశారు. అలాగే శుభాకాంక్షలు తెలిపినవారిలో ఆ నియోజక వర్గానికి చెందిన నాయకులు పతివాడ తమ్మినాయుడు, సువ్వాడ రవిశేఖర్, కడగల ఆనంద్‌కుమార్, కంది చంద్రశేఖర్, గేదెల రాజారావు, లెంక అప్పలనాయుడు, పతివాడ తారకరామానాయుడు, అట్టాడ శ్రీదర్, పతివాడ శివరామ విద్యా సాగర్‌నాయుడు, గరివిడి మండల నాయకులు పైల బలరామ్, సారిపాక సురేష్‌కుమార్, ఎజ్జిపురపు సత్యం తదితరులు,కార్యకర్తలు , అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**శృంగవరపుకోట, ఆగస్టు 19 ప్రభాతవార్త :** శ్రీకృష్ణాష్టమి వేడుకలు మండల ప్రజలు శుక్రవారంనాడు అత్యంత ఘనంగా జరుపుకొన్నారు. ప్రతీ ఇంట ప్రత్యేకంగా కృష్ణుడు విగ్రహాలు, పొటోలు వద్ద వెన్న, పాలు, పులిహోర తదితర పదార్థాలను ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. ముఖ్యంగా పాఠశాల కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. మండలంలోని భవానీ నగర్‌లో వరలక్ష్మి సిబిఎస్ఇ స్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషాధారణలతో అందరినీ ఆకట్టుకున్నారు. అలాగే శ్రీ గౌరి విద్యానికేతన్, ఎస్.కోట పలు పాఠశాలలో ఈ వేడుకలు ఘనంగా జరిగాయి. అలాగే కృష్ణాష్టమి వేడుకలు సంద ర్భంగా భర్తాపురం శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం, ఎస్.కోటలో వెంకటేశ్వరస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి. మొత్తంమీద శ్రీ కృష్ణాష్టమి జన్మాష్టమి వేడుకలను మండల ప్రజలు ఘనంగా జరుపుకొంటున్నారు.

## ప్రజలు రుణం తీర్చుకుంటున్న ప్రభుత్వాన్ని దీవించండి



**పూసపాటిరేగ, ఆగస్టు 19 ప్రభాతవార్త :** మండలంలోని సి.హెచ్ అగ్రహారంలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్‌బాబు ప్రతి ఇంటికి వెళ్ళి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై విపులంగా వివరించి ప్రజల రుణం తీర్చుకుంటున్న ప్రభుత్వంపై ప్రజలు అండదండలు ఉండాలని శిరస్సు వంచి నమస్కరిస్తున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు కార్యక్రమంలో పార్టీ కన్వీనర్ పతివాడ అప్పలనాయుడు, ఎంపిపి ప్రతినిధి మహంతి శ్రీనివాసరావు, సత్యనారాయణరాజు, కొత్తకోట శ్రీరాం, ఆకుల మహాలక్ష్మినాయుడు, కోట్ల రఘు, మహంతి జనార్ధన్, సంతాడ శ్రీను, పల్ల సత్యం, బి.సీతారాం, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాడవాడలా కృష్ణాష్టమి వేడుకలు



**కొత్తవలస, ఆగస్టు 19 ప్రభాతవార్త :** మండలంలోని పలు గ్రామాలలో శుక్రవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. చిన్నిపాలెం గ్రామంలో దర్మకర్త ఎస్.అప్పలరాజు ఆధ్వర్యంలోను, అప్పన్న పాలెం గ్రామంలో దర్మకర్త తిక్కాన చినదేముడు అధ్వర్యంలో మంగళపాలెం గ్రామంలో బీష్మ ఆధ్వర్యంలోను, నిమ్మపాలెం కొత్తవలస గ్రామాలలో ఆయా గ్రామస్తుల ఆధ్వర్యలో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అన్నసమారాధన సాయంత్రం ఉట్టుకొట్టే కార్యక్రమం జరిగింది. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పెద్దలతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జిజిఎంపి వినతులు పరిష్కరించాలి



**పార్వతీపురం, ఆగస్టు 19 ప్రభాతవార్త :** గడపగడపకు మన ప్రభుత్వంలో అందిన వినతులు పరిష్కరించుటకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉపముఖ్య మంత్రి, గిరిజన సంక్షేమశాఖ మంత్రి పీడిక రాజన్న దొర అధికారులను ఆదేశించారు. జిల్లాలో వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలపై ప్రజాప్రతినిధులు, అధికారులతో సమీక్షా సమావేశం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం జరిగింది. ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జిల్లాలో పెద్దఎత్తున జరుగుతోందని అందులో ప్రజలు తమ సమస్యలు, గ్రామ సమస్యలపై వినతులు సమర్పిస్తున్నారని వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు. సమస్యల పరిష్కారంపై అధికారులు దృష్టి సారించాలని ఆయన ఆదేశించారు. పనులు సకాలంలో పూర్తి చేయని కాంట్రాక్టర్లపై చర్యలు చేపట్టాలని ఆయన పేర్కొన్నారు. అభివృద్ధి పనులు జాప్యం కారాదని ఆయన స్పష్టం చేశారు. శంకుస్థాపన అనంతరం వెంటనే పనులు పూర్తి కావాలని ఆయన స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ మాట్లాడుతూ సమస్యలు త్వరితగతిన పరిష్కరించి నివేదిక సమర్పించాలని స్పష్టం చేశారు. ఆర్థికేతర సమస్యల పరిష్కారం తక్షణం పరిష్కారాని చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంఠ ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, ఎమ్మెల్యేలు పాముల పుష్పశ్రీవాణి, అలజంగి జోగారావు, విశ్వసరాయి కళావతి, జిల్లా పరిషత్ ఉపాధ్యక్షులు మరిశర్ల బాపూజీ నాయుడు, జాయింట్ కలెక్టర్, పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి ఒ ఆనంద్, సీతంపేట ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి బి.నవ్య, జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, గిరిజన సంక్షేమ శాఖ చీఫ్ ఇంజనీరు, కార్యనిర్వాహక ఇంజనీర్లు జె.శాంతీశ్వరరావు, జి.మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**మెంటాడ, ఆగస్టు 19 ప్రభాతవార్త :** మండలంలోని శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అష్టమినాడు శ్రీకృష్ణుడు జన్మదినం పురస్కరించుకుని వాడ వాడలా వేడుకలు ఉట్టే కొట్టడం సాంప్రదాయ బద్ధంగా వస్తున్నా ఆచరాలను గత స్మృతులు నెమరవేసుకుంటూ నిర్వహించుకోవడం తమ పిల్లలను శ్రీకృష్ణుడులా భావించుకుని సుందర వందనంగా తయారు ఏసి పురవీధుల్లో తిప్పుతూ వస్తున్నారు. ఉదయం నుంచే సాయంత్రం వరకు అష్టమి వేడుకలు చూసిన ప్రజలు ఎంతో ఆనందం వ్యక్తం చేయడం జరిగింది. కృష్ణాష్టమి పూజలు కన్నుల పండువుగా ప్రతి గ్రామంలో నిర్వహించడం జరిగింది.

## ముఖ్యమంత్రిని మనస్ఫూర్తిగా ఆదరించాలి



**బొండపల్లి, ఆగస్టు 19 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి మన స్ఫూర్తిగా ఆదరించాలని విజయనగరం పార్లమెంటు సభ్యులు బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్యలు కోరారు. మండలంలోని గరుగుబిల్లి గ్రామంలో శుక్రవారం గ్రామ సర్పంచ్ బొద్దల కృష్ణవేణి ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. తొలుత ఎం.పి బెల్లాన, ఎమ్మెల్యే బొత్సలు గ్రామస్తులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎం.పి, ఎమ్మెల్యేలు గడపగడపకు వెళ్ళి ప్రజలు సమస్యలను తెలుసుకున్నారు. ఈ సదరర్భంగా గ్రామ సచివాలయాన్ని, రైతుభరోసా కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎ.ఎం.సి చైర్మన్ వేమలి ముత్యాలనాయుడు, ఎంపిపి చల్లచలంనాయుడు, జడ్పీటీసీ రాపాక సూర్యప్రకాశరావు, తహశీల్దార్ శ్రీనివాస మిశ్రా, ఎంపిడిఒ ఎ.వేదవతి, మండల వైసిపి కన్వీనర్ ఈదుబిల్లి కృష్ణ, మండల వ్యవసాయ సలహా సంఘం మండలి చైర్మన్ తాళ్ళపూడి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఫొటోగ్రఫీ సృజనాత్మక కళ : కుసుమంచి సుబ్బారావు



**విజయనగరం (ప్రభాత వార్త) :** ఫొటోగ్రఫీ సృజనాత్మక కళ అని కుసుమంచి ఫౌండేషన్ వ్యవస్థాపకులు సుబ్బారావు అన్నారు. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ గ్రంధాలయ సంఘం విజయనగరం జిల్లా శాఖ అధ్యక్షులు సముద్రాల గురుప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ వార్తా ప్రసారాల్లో ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీ అత్యంత ప్రాధాన్యమైనవని, సమాచారం ప్రజల్లోకి తీసుకు వెళ్లడంలో వారు అద్వితీయ పాత్రను పోషిస్తారని పేర్కొన్నారు. సముద్రాల గురుప్రసాద్ మాట్లాడుతూ రాత్రి, పగలు, ఎండా, వానలతో సంబంధం లేకుండా అహరహం వార్తా సేకరణలో తలమునకలుగా ఉంటూ సమాజంలో ముఖ్యమైన పాత్రను పోషించే వారికి ఈ గౌరవం దక్కాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో పని చేస్తున్న ఫొటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లకు, జిల్లాలో కురు వృద్ధులుగా ఉన్న సీనియర్ ఫొటోగ్రాఫర్‌లకు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి సీనియర్ పాత్రికేయులు జరజాపు శేషగిరి వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

## రాకపోకలకు ఆటంకం కలిగేలా రోడ్లును ఆక్రమిస్తే చర్యలు

### ట్రాఫిక్ డిఎస్పీ ఎల్.మోహనరావు




**విజయనగరం (ప్రభాత వార్త) :** పట్టణంలో రోజురోజుకు వ్యాపారులు ఫుట్ పాత్‌లను ఆక్రమించడం, హదారి పైనే వ్యాపారాలు నిర్వహించడంతో వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని ట్రాఫిక్ డిఎస్పీ ఎల్.మోహనరావు అన్నారు. ఈ ఇబ్బందులను తొలగించేందుకుగాను జిల్లా ఎస్పీ ఎం.దీపిక ఆదేశాలతో విజయనగరం పట్టణంలో ఆక్రమణలకు గురైన ప్రాంతాల్లో శుక్రవారం మున్సిపల్, 1వ పట్టణ, ట్రాఫిక్ పోలీసులు సంయుక్తంగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఇందులో భాగంగా విజయనగరం పట్టణం గంటస్తంభం నుండి కన్యాకాపరమేశ్వరి కోవెల వరకు అధికారులు రహదారులను ఆక్రమిస్తూ వ్యాపారాలు సాగించే వారిపై చర్యలు చేపట్టారు. ప్రజలు, వాహనదారులకు ఎటువంటి ఇబ్బందులు కలిగించకుండా వ్యాపారాలు చేసుకోవాలని అధికారులు సూచించారు. ప్రతీ వ్యాపారి స్వీయ నియంత్రణ పాటించాలని, రహదారిగా నిర్దేశించిన ప్రాంతాన్ని ప్రజలు, వాహనాల రాకపోకలకు పూర్తిగా విడిచిపెట్టాలన్నారు. రహదారిపైకి వచ్చి వ్యాపారాలు సాగించేందుకు అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను, ఇతర ఏర్పాట్లను అధికారులు తొలగించారు. ఈ ప్రత్యేక డ్రైవ్‌లో ట్రాఫిక్ డిఎస్పీ ఎల్.మోహనరావు, 1వ పట్టణ సిఐ బి.వెంకటరావు, ఎస్ఐలు విజయకుమార్, అశోక్ కుమార్, హరిబాబు నాయుడు, భాస్కరరావు, ఎఎస్ఐ నూకరాజు, ఇతర పోలీసు అధికారులు, ఇబ్బంది పాల్గొన్నారు

## సంక్షేమ పథకాలు అందించడమే జగనన్న ధ్యేయం



**గరుగుబిల్లి, ఆగస్టు 19 ప్రభాతవార్త :** మాజీ గిరిజన సంక్షేమశాఖ ఉప ముఖ్యమంత్రి పాముల పుష్పశ్రీవాణి ఆధ్వర్యంలో గడపగడపకు కార్యక్రమం మండలంలోని రాయివలస గ్రామంలో జరిగింది. ఈ సందర్భంగా ఆమె గడప గడపకు వెళుతు ప్రజలకు అవగాహన కల్పిస్తూ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ప్రతి ఒక్క పథకం రైతుభరోసా, అమ్మఒడి, వైఎస్ఆర్ చేయూత ప్రతీ పథకం దళారీ చేతికి వెళ్ళకుండా నేరుగా ఖాతాదారుని అకౌంట్‌లోకే జమవుతున్నాయని వివరించారు. అనంతరం ప్రజలతో మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పథకాలు చేకూరుతాయని మద్యలో దళారీ వ్యవస్థ లేదని తెలియపరిచారు. సచివాలయ సిబ్బందితో మాట్లాడి అర్హత గల ప్రతి ఒక్క అభ్యర్థికి జగనన్న పథకాలు అందించాలని వాలంటీర్స్ ఇంటింటికి వెళ్ళి వారి సమస్యలు తెలుసుకుని వారి సమస్యలపై అధికారులకు తెలియపరచి పని పూర్తి చేయాలన్నారు. పార్టీకి ఎక్కడ లోటు లేకుండా చూసుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వైస్ చైర్మన్ బాపూజీనాయుడు, ఎంపిటిసి, సర్పంచ్, వార్డు మెంబర్స్, సచివా లయ సిబ్బంది, పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జగన్ ప్రభుత్వంలో ధరలకు రెక్కలొచ్చాయి




**సాలూరు, ఆగస్టు 19 ప్రభాతవార్త :** పట్టణ పురపాలిక 25వార్డు బంగారమ్మ పేటకు శుక్రవారం ఉదయం టిడిపి పొలిట్ బ్యూరో సభ్యురాలు గుమ్మడి సంధ్యారాణి పార్టీ శ్రేణులతో కలిసి బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో డ్వాక్రా రుణాలు ఇవ్వకపోగా, ఉపాధి కూడా లేదని, అధిక ధరలతో ఇబ్బందులు పాలవుతున్నామని వార్డు ప్రజలు ఆవేదనతో చెప్పారన్నారు. రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్, విద్యుత్, నిత్యావసర సరుకుల ధరలు, ఆర్టీసీ చార్జీలు, ఎరువుల ధరలు, గ్యాస్ ధరలు, సిమెంటు, ఐరన్ ధరలు, ఇసుక ధరలు, వంట నూనెల ధరలు, చెత్తపన్ను విపరీతంగా పెరిగాయన్నారు. అంతేకాకుండా అర్హులకు అమ్మఒడి అందలేదని, ఒంటరి మహిళల పెన్షన్ కూడా నిలిపివేశారని, మాజీ సిఎం చంద్రబాబు కట్టించిన ఇల్లు ఇవ్వడం లేదని, ఇల్లు బిల్లులు ఇవ్వడం లేదని, కొత్త ఇల్లు మంజూరు చేయడం లేదని ఆరోపించారు. అందుకే రాష్ట్రం అభివృద్ధి కావాలంటే చంద్రబాబును ప్రజలందరూ ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. పట్టణ అద్యక్షుడు చిట్టి, కూనిశెట్టి బీమారావు, రమణ తదితరులు పాల్గొన్నారు.



## అమెజాన్ వారియర్స్ కెప్టెన్‌గా షిమ్రాన్ హెట్మెయిర్

**గయానా:** సిపిఎల్ 2022 సీజన్‌కుగాను గయానా అమెజాన్ వారియర్స్ కెప్టెన్‌గా విండీస్ పవర్ హిట్టర్ షిమ్రాన్ హెట్మెయిర్ ఎంపికయ్యాడు. నికోలస్ పూరన్‌స్థానంలో గయానా సారథిగా హెట్‌మైర్ నియమితుడయ్యాడు. ఈ ఏడాది సీజన్‌లో ట్రిన్‌బాగో నైట్‌రైడర్స్ తరపున నికోలస్ పూరన్ ఆడుతుండటంతో గయానా మేనేజ్‌మెంట్ ఈనిర్ణయం తీసుకుంది. హెట్మెయిర్ 2016లో కరేబియన్ ప్రీమియర్ లీగ్‌లో అరంగేట్రంచేసినప్పటి నుంచి అమెజాన్ వారియర్స్ జట్టులోనే ఉన్నాడు. ఇప్పటివరకూ పూరన్; షోయబ్‌మాలిక్, క్రిస్‌గ్రీన్ కెప్టెన్సీలో గయానాకు ఆడాడు.
కొన్ని సీజన్లనుంచి హెట్మెయిర్ మా జట్టులో కీలక ఆటగాడిగా ఉన్నాడని, ఆతడు నాయకత్వం వహించడానికిఇదే సరైన సమయం అని అమెజాన్ వారియర్స్ చైర్మన్ బాఈ రామ్‌రూప్‌అన్నారు. కాగా కరేబియన్ ప్రీమియర్ లీగ్ ఆగస్టు 31నుంచి ప్రారంభం అవుతోంది. తొలిమ్యాచ్‌లో జమైకా తల్లావాస్, సెయింట్‌కిట్స్ జట్లు తలపడుతున్నాయి.

# రెండుజట్లను ఊరిస్తున్న రికార్డులు

## నేడు టీమిండియా వర్సెస్ జింబాబ్వే రెండో వన్డే



**హరారే:** జింబాబ్వేతో మూడు వన్డేల సిరీస్‌లో మొదటి వన్డేను ఓపెనర్లతోనే ముగించిన భారత్ ఇపుడు శనివారం రెండో వన్డేపై ఫోకస్‌పెట్టింది. ఇప్పటి వరకూ రెండు జట్లమధ్య 64 వన్డేమ్యాచ్‌లు జరిగితే భారత్ 52 మ్యాచ్‌లు గెలిచింది. రెండు జట్లమధ్య రెండు మ్యాచ్‌లు టైగా ముగిసాయి. జిబాంబ్వేలో ఇరుజట్లు 24 మ్యాచ్‌ల్లో తలపడ్డాయి. ఆతిథ్యజట్టు కేవలం నాలుగుసార్లుమ ఆత్రమే గెలిస్తే భారత్ 20సార్లు గెలిచింది. జింబాబ్వే కెప్టెన్ రెగిస్ చకబ్వా వన్డేల్లో 50 క్యాచ్‌లు పూర్తిచేయడానికి ఒక క్యాచ్‌దూరంలో ఉన్నాడు. అన్ని ఫార్మాట్లలో కలిపి 250 ఫోర్లమార్క్ చేరుకోడానికి మరోపది ఫోర్లు చకబ్వా సాధించాలి. జింబాబ్వే స్టార్ ప్లేయర్ సికందర్ రజా కూడా వన్డేలో 3500 పరుగులు మార్క్ చేరుకోడానికి మరో ఐదుపరుగులుచేయాలి. అన్ని ఫార్మాట్‌లలో కలిపి 500 ఫోర్ల మార్క్ చేరుకోడానికి మరో పది ఫోర్లు బాదేయాలి. వన్డే ఇంటర్నేషనల్స్‌లో 50 క్యాచ్‌లను చేరుకోడానికి మరో రెండు క్యాచ్‌లు పట్టాలి. జింబాబ్వే స్టార్ ర్యాన్ బర్ల్ వన్డేలలో 500 పరుగులు పూర్తిచేయడానికి మరో 53 పరుగులుచేయాలి. రిచర్డ్ ఎంగరవ అంతర్జాతీయ క్రికెట్‌లో తన50 మ్యాచ్ ఆడుతున్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో కెఎల్ రాహుల్ 600 ఫోర్ల మార్క్‌చేరుకోడానికి మరో రెండు ఫోర్లు బాదాలి. కుల్దీప్ యాదవ్ ఈమ్యాచ్‌తో తన 100వ అంతర్జాతీయ మ్యాచ్ ఆడుతున్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో వెయ్యిపరుగులుచేయడానికి శుభ్‌మన్‌గిల్‌కు మరో 85 పరుగులు అవసరం. ఇకపోతే రాహుల్, శుభ్‌మన్‌గిల్‌లలో రేపటి మ్యాచ్‌లో 7ఎవరు ఓపెనింగ్‌చేస్తారనేది ఉత్కంఠగా మారింది. జింబాబ్వేపై ధావన్, గిల్ బరిలోకి దిగిపూర్తిగా ఆడితే కెఎల్‌రాహుల్‌కు మ్యాచ్‌ప్రాక్టీస్ దక్కకకపోవచ్చు.



## రొనాల్డోకు బ్రిటన్ పోలీసుల వార్నింగ్

**బ్రిస్‌బేన్:** పోర్చుగల్ ఫుట్‌బాల్ స్టార్‌క్రిస్టియానో రొనాల్డోకు చేదు అనుభవం ఎదురైంది. అభిమానితో దురుసుగా ప్రవర్థించాడని పోలీసులు రొనాల్డోనుహెచ్చరించారు. ఏప్రిల్9న గూడిసన్ పార్క్‌వేదికగా ఎవర్టన్ ఎఫ్‌సి, మాంచెస్టర్‌యునైటెడ్ మధ్య మ్యాచ్‌జరిగింది. ఈమ్యాచ్ రొనాల్డో గాయపడ్డాడు. మ్యాచ్‌ను కూడా 1:0తో ఎవర్టన్ ఎఫ్‌సి కైవసంచేసుకుంది. దీంతో మ్యాచ్‌ఓడిపోయామన్న బాధలో పెవిలియన్ వెళుతున్న రొనాల్డోను కొంతమంది తన ఫోన్ కెమేరాల్లో బంధిస్తున్నారు. ఈక్రమంలోనే ఎవర్టన్ ఎఫ్‌సి అభిమాని ఒకరు రొనాల్డోను ఫోటోతీయాలనిచూసాడు. చిర్రెత్తిన రొనాల్డో ఆవేశంతో ఆతనిఫోన్‌ను నేలకు కొట్టి వెళ్లిపోయాడు. తర్వాత ఆ వ్యక్తికి క్షమాపణచెప్పాడు. రొనాల్డో చర్య తప్పు కిందకే వస్తున్నందున బ్రిటన్ పోలీసులు రొనాల్డోచర్యను సుమోటోగా స్వీకరించి రొనాల్డోను హెచ్చరిస్తూ సందేశం పంపించారు.



## ఐఎల్‌టి20కి షార్జావారియర్స్ టీమ్ రెడీ

**అబూదాబి:** యుఎఇలో జరిగే ఇంటర్నేషనల్ లీగ్ టి20 ఎడిషన్‌కోసం షార్జా వారియర్స్ తన టీమ్ ప్రకటించింది. 14 మంది అంతర్జాతీయ ప్లేయర్లు షార్జా వారియర్స్ తరపున బరిలోకి దిగుతున్నారు. వీరిలో మోయిన్ ఆలీ, డేవిడ్ మలన్, ఎవిన్ లూయిస్, మహ్మద్‌నబీ, క్రిస్‌వోక్స్‌లాంటి స్టార్ ప్లేయర్లుఉన్నారు. ఐసిసిప్రకటించిన కొత్త ఎఫ్‌టిపి ప్రకారం 2023 జనవరి చివరిలోను, ఫిబ్రవరి మొదటి వారంలో దక్షిణాఫ్రికాతో ఇంగ్లండ్‌మూడు వన్డేల సిరీస్ ఆడాల్సి ఉంది. అందువల్ల అదే సమయంలోజరిగే యుఎఇ లీగ్ కొన్ని మ్యాచ్‌లకు మెయిన్ ఆలీ మిస్సయ్యే వీలుంది. అదేటైమ్‌లో దక్షిణాఫ్రికా టి20లీగ్‌లో జోహాన్స్‌సూపర్‌కింగ్స్ తరపున ఆడడానికి సంతకంచేసాడు.
ఇపుడుషార్జా వారియర్స్‌కు సంతకం చేయడంతో ఆతడు సౌతాఫ్రికా లీగ్‌కు ఆడటం డౌటే. ఇకపోతే ఐపిఎల్‌ఫ్రాంచైజీలు ముంబయి ఇండియన్స్ ఆధ్వర్యంలో ఎంఐ ఎమిరేట్స్, షారూఖ్‌ఖాన్ కోల్‌కత్తా నైట్‌రైడర్స్ గ్రూప్ పరిధిలోని అబూదాబి నైట్ రైడర్స్, ఆదాని స్పోర్ట్స్‌లైన్ పరిధిలోని గల్ఫ్ జెయింట్స్, జిఎంఆర్ ఆధ్వర్యంలోని దుబాయ్ క్యాపిటల్స్ తమతమజట్లను సిద్ధంచేసాయి. ఐఎల్‌టి20 ప్రారంభ ఎడిషన్ 2023 జనవరి నుంచి దుబాయ్, అబూదాబి, షార్జావేదికలుగా జరుగుతుంది. మొత్తం ఈలీగ్‌లో 34 మ్యాచ్‌లుంటాయి.
ఐఎల్‌టి20లో తొమ్మిది మంది విదేశీ ఆటగాళ్లు ఆడేందుకు అనుమతి రావడంతో క్రేజ్‌పరంగా ఐఎల్‌టి20 లీగ్‌కు ప్రేక్షకులుకూడా పెరుగుతారు. షార్జావారియర్స్ టీమ్‌లో మొయిన్ ఆలీ, డేవిడ్‌మలన్, వెస్టిండీస్‌నుంచి ఎవిన్‌లూయిస్, ఆఫ్ఘనిస్తాన్‌నుంచి మహ్మద్‌నబీ, ఇంగ్లండ్ నుంచి క్రిస్‌వోక్స్, ఆఫ్ఘనిస్తాన్‌నుంచి నూర్ అహ్మద్, రహ్మానుల్లా గుర్బాజ్, నవీన్ ఉల్‌హక్, ఇంగ్లండ్ నుంచి టామ్ కోహ్లర్ కాడోమర్, క్రిస్ బెంజమిన్, డానీ బ్రిగ్స్, వెస్టిండీస్‌నుంచి మార్క్ దేయల్, ఒమన్‌నుంచి బిలాల్‌ఖాన్, నమీబియానుంచి జెజెస్మిత్‌లుంటారు.

# అమెరికా వీసా కోసం 510 రోజుల నిరీక్షణ

**న్యూఢిల్లీ, ఆగస్టు 19:** అమెరికా వెళ్లానుకునే భారతీయులకు షాకింగ్ న్యూస్. ఎందుకంటే మీకు పర్యాటక వీసా రావాలంటే దాదాపు ఏడాదిన్నరకుపైగా వేచి ఉండాల్సిందే. అమెరికా పర్యాటక వీసా అపాయింట్‌మెంట్ కోసం దాదాపు 500ల రోజులకుపైగా వెయిటింగ్ లిస్ట్ ఉంది. దీంతో నాన్ ఇమ్మిగ్రెంట్ విభాగంలో ఎవరైనా అమెరికా వెళ్లేందుకు ఇప్పుడు దరఖాస్తు చేసుకుంటే వారికి 2024 మార్చి లేదా ఏప్రిల్‌లో వీసా అపాయింట్‌మెంట్ లభిస్తుంది. అది కూడా కచ్చితంగా చెప్పలేం. అంతేకాకుండా స్టూడెంట్ వీసా కోసం దాదాపు 470 రోజులు నిరీక్షించాల్సి వస్తోంది. ఇతర నాన్ ఇమ్మిగ్రెంట్ వీసాల కోసమైతే దాదాపు ఆరున్నర నెలలు వేచి చూడాల్సి రావడం విశేషం. భారత్ నుంచి అమెరికాకు వెళ్లాలనుకునే నిపుణులు, విద్యార్థులు, పర్యాటకుల కోసం అమెరికా ఎంబసీ వివిధ రకాల వీసాలను జారీచేస్తుంది.



ఇందుకోసం దరఖాస్తుదారులకు వీసా అపాయింట్ మెంట్‌కు పట్టే సమయాన్ని అమెరికా ఎంబసీ వెబ్‌సైట్‌లో పొందు పరుస్తుంటుంది. అయితేఆయాఎంబసీ, కాన్సులేట్‌లలో వీసా ఇంటర్వ్యూలను నిర్వహించే సిబ్బంది తదితర అంశాలను బట్టి ఈ సమయాన్ని ప్రతి వారం అప్‌డేట్ చేస్తుంది. భారత్‌లో ఢిల్లీ ఎంబసీతోపాటు హైదరాబాద్, చెన్నై, ముంబై, కోల్‌కతా, బెంగళూరు కాన్సులేట్ల నుంచి వీసా జారీ సేవలు అందిస్తోంది. తాజాగా ఈ కేంద్రాల నుంచి వీసా కోసం నిరీక్షణ సమయాన్ని అమెరికా అధికారిక వెబ్‌సైట్‌లో పరిశీలించగా, ఢిల్లీ ఎంబసి నుంచి పర్యాటక వీసా కోసం దరఖాస్తు చేసుకునే వారు అపాయింట్ మెంట్ కోసం 582 రోజుల పాటు నిరీక్షించాల్సి ఉంటుందని తెలియచేస్తోంది. అదే హైదరాబాద్ నుంచి పర్యాటక వీసా అపాయింట్‌మెంట్ కోసం 582 రోజులు, స్టూడెంట్/ఎక్ఛేంజీ పర్యాటక వీసా కోసం 471 రోజుల పాటు వేచి ఉండాలని చూపిస్తోంది.

## రూ.లక్ష కోట్లకు పసిడి దిగుమతులు

**న్యూఢిల్లీ, ఆగస్టు 19:** దేశ కరెంటు ఖాతా లోటుపై ప్రత్యక్ష ప్రభావం చూపే బంగారం దిగుమతులు ఏప్రిల్-జులై మధ్య 6.4శాతం పెరిగి 12.9 బిలియన్ డాలర్లకు చేరాయి. క్రితం యేడాది ఇదే సమయంలో దిగుమతుల విలువ 12 బిలియన్ డాలర్లుగా నమోదైంది. కేంద్ర వాణిజ్య శాఖ విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం, జులై నెలలో మాత్రం దిగుమతులు 43.6శాతం తగ్గి 2.4బిలియన్ డాలర్లుగా నమోదవ్వడం విశేషం. ఏప్రిల్-జులై మధ్య బంగారం, చమురు దిగుమతులు గణనీయంగా పెరగడం వల్ల వాణిజ్య లోటు రికార్డుస్థాయి అయిన 30 బిలియన్ డాలర్లకు పెరిగింది. క్రితం యేడాది ఇదే సమయంలో ఇది 10.63 బిలియన్ డాలర్లుగా ఉంది. చైనా తర్వాత అత్యధికంగా బంగారం దిగుమతి చేసుకునే దేశం భారత్. ముఖ్యమంగా ఆభరనాల కోసం దేశంలోకి భారీ ఎత్తున పసిడి దిగుమతి అవుతూ ఉంటుంది. ఈ ఆర్థిక సంవత్సరం తొలి నాలుగునెలల్లో రత్నా భరణాల ఎగుమతులు 7శాతం పెరిగి 13.5 బిలియన్ డాలర్లకు చేరాయి. భారీ వాణిజ్య లోటు వల్ల 2021-22 లో దేశ కరెంటుఖాతాలోటు జిడిపిలో 1.2శాతానికి చేరింది. అదే 2020-21లో కరెంటు ఖాతాలో మిగులు నమోదవ్వడం విశేషం. 2021 అక్టోబరు-డిసెంబర్ త్రైమాసికంలో 22.2బిలియన్ డాలర్లతో జిడిపిలో 2.6శాతంగా ఉన్న కరెంటుఖాతాలోటు 2022 జనవరి-మార్చి త్రైమాసికానికి జిడిపిలో 1.5 శాతానికి తగ్గి 13.4బిలియన్ డాలర్లకు చేరింది. దేశ దిగుమతుల విలువ ఎగుమతుల విలువ కంటే ఎక్కువగా ఉంటే అప్పుడు దేశ కరెంటు ఖాతాలో లోటు ఏర్పడుతుంది.



## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | (Rs. Per Kg) | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 85 |
| డ్రెస్డ్ | (Dressed) | 107 |
| విత్ స్కిన్ | (with skin) | 155 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 177 |

## బిఎమ్‌టిసికి టాటా విద్యుత్ బస్సులు

**బెంగళూరు, ఆగస్టు 19:** ప్రముఖ ఆటోమొబైల్ దిగ్గజం టాటా మోటార్స్ జాక్ పాట్ కొట్టేసింది. బెంగళూరు మెట్రోపాలిటన్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ (బిఎమ్‌టిసి) టాటా మోటార్స్ నుంచి 921 ఎలక్ట్రిక్ బస్సులను లీజుకు తీసుకుంటున్నట్లు ప్రకటించింది. ఒప్పందం ప్రకారం, టాటామోటార్స్ 123యేళ్ల పాటు ఎలక్ట్రిక్ వాకర్ల తయారీ, వాటి నిర్వహణ చూసుకోనుంది. కేంద్ర విద్యుత్ మంత్రిత్వశాఖ పరిధిలో కార్యకలాపాలు నిర్వహించే కన్వర్జెన్స్ ఎనర్జీ సర్వీసెస్ లిమిటెడ్ (సిఇఎస్ఎల్)



బిఎమ్‌టిసి కోసం ఎలక్ట్రిక్ బస్సుల తయారీ, వాటి నిర్వహణ కోసం ఆటోమొబైల్ సంస్థల నుంచి బిడ్లను ఆహ్వానించగా, ఆ టెండర్‌ను టాటా దక్కించుకుంది. ఈ సందర్భంగా స్వచ్ఛమైన, సుస్థిరమైన పట్టణ ప్రజా చైతన్యానికి బెంగళూరు పెరుగుతున్న అవసరానికి ఈ ఆర్డర్ అత్యంత కీలకమైందని బిఎంటిసి మేనేజింగ్ డైరెక్టర్ అన్నారు. గ్రాండ్ ఛాలెంట్ ఆఫ్ సిఇఎస్ఎల్ కింద ఎలక్ట్రిక్ బస్సుల కోసం బిఎంటిసి ఆర్డర్ ఇచ్చిందని సిఇఎస్ఎల్ సిఇఒ మహువా ఆచార్య పేర్కొన్నారు. అదే సమయంలో టాటా మోటార్స్ ఎలక్ట్రిక్ బస్సుల కోసం అనేక రాష్ట్ర రవాణా సంస్థ నుంచి ఆర్డర్లను అందుకుంది. గత 30 రోజుల్లో ఢిల్లీ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ నుంచి 1500 ఎలక్ట్రిక్ బస్సులు, పశ్చిమ బెంగాల్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ నుంచి 1,180 ఎలక్ట్రిక్ బస్సులకు ఆర్డర్ దక్కించుకుంది.

## మరోసారి ఆర్‌బిఐ వడ్డీరేట్ల పెంపు ?

# వాణిజ్యం


**ముంబై, ఆగస్టు 19:** ఇప్పటికే వరుసగా మూడు సార్లు రిజర్వ్ బ్యాంకు వడ్డీరేట్లను పెంచడంతో సామాన్యులకు, హౌసింగ్ లోన్ తీసుకున్న మధ్యతరగతి వారికి భారం పెరిగింది. ఈ తరుణంలో వచ్చే నెల సమీక్షా సమావేశంలో కూడా రెపో రేటును మళ్లీ ఆర్‌బిఐ పెంచనున్నట్లు సమాచారం. అయితే రానున్న నెలల్లో ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టే అవకాశం ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. అయితే ఈ తరుణంలో ఏడాది చివరినాటికి వడ్డీరేట్ల పెంపును రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా నిలిపివేయవచ్చని ప్రఖ్యాత రేటింగ్ సంస్థ క్రిసిల్ లిమిటెడ్ ప్రధాన ఆర్థికవేత్త చెప్పారు. ద్రవ్యోల్బణం అంచనా వేసిన విధంగా ప్రవర్తిస్తే భారత్ వడ్డీరేట్ల పెంపు చర్యల చివరిస్థాయికి వచ్చినట్లేనని ధర్మకీర్తి జోషి వెల్లడించారు. సెప్టెంబరు నెలలో రిజర్వ్ బ్యాంకు వడ్డీరేటును కేవలం 25 బేసిస్ పాయింట్ల వరకు మాత్రమే పెంచవచ్చని క్రిసిల్ అంచనాలు చెబుతున్నాయి. దీని తర్వాత యేడాది చివరి నాటికి మరోసారి రేటు పెంపు ఉండవచ్చని తెలుస్తోంది. మే ప్రారంభం నుంచి ఇప్పటి వరకు మొత్తం 140 బేసిస్ పాయింట్ల మేర రేటు పెంపు ఇప్పటివరకు ఉంది. దేశంలో రిటైల్ ద్రవ్యోల్బణం రేటు క్రమంగా తగ్గుతోంది. వరుసగా 34 నెలల పాటు ద్రవ్యోల్బణ లక్ష్యం 4 శాతం కంటే ఎక్కువగా ఉంది. ఏడు వరుస నెలల పాటు 2-6 శాతం టాలరెన్స్ పరిధికి వెలుపల ఉంది. ప్రపంచవ్యాప్తంగా ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యల కారణంగా ఇటీవల గ్లోబల్ కమోడిటీ, ఆహారధరల్లో తగ్గుదల కనిపిస్తోంది. ఈ ఆర్థిక సంవత్సరంలో



రిటైల్ ద్రవ్యోల్బణం 6.8శాతంగా ఉంటుందని క్రిసిల్ అంచనా వేసింది. ఇది ఆర్‌బిఐ అంచనాలకు కొంచెం ఎక్కువ. వచ్చే యేడాది సగటు ద్రవ్యోల్బణం దాదాపు ఐదు శాతంగా ఉంటుందని జోషి తెలిపారు. హాస్పిటాలిటీ, టూరిజం, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, మ్యానుఫ్యాక్చరింగ్ వంటి రంగాల్లో వేగంగా అభివృద్ధి ఉండవచ్చని క్రిసిల్ తెలిపింది. వ్యవసాయం ద్వారా జిడిపికి పెద్దగా దెబ్బ ఉండకపోవచ్చని జోషి అంచనా వేశారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బూస్ట్ కోసం ప్రభుత్వ, ప్రైవేట్ పెట్టుబడులు అవసరమని తెలుస్తోంది.

## స్టాక్ మార్కెట్లకు తప్పని నష్టాలు

**ముంబై, ఆగస్టు 19:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం నష్టాల్లో ముగిసాయి. మధ్యాహ్నం సెషన్‌లో అమ్మకాలు జోరందుకోవడంతో ఒకదశలో సెన్సెక్స్ ఏకంగా 700 పాయింట్లు నష్టపోయింది. చివరికి 651 పాయింట్ల నష్టంతో 59,646 పాయింట్ల వద్ద, నిఫ్టీ కూడా 198 పాయింట్లు నష్టపోయి 17,758పాయింట్ల వద్ద ముగిసింది. ఇండస్ ఇండ్ బ్యాంకు 2.58శాతం, బజాజ్ ఫిన్‌సర్వ్ 2.50శాతం, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా 1.77శాతం చొప్పున క్షీణించాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎన్‌టిపిసి, హిందుస్థాన్ యూని లీవర్, ఐసిఐసిఐ బ్యాంకు, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, బజాజ్ ఫైనాన్స్, మారుతి సుజుకి, ఏసియన్ పెయింట్స్ వంటి షేర్లు నష్టపోయాయి. ఇన్ఫోసిస్, విప్రో, హెచ్‌సి ఎల్ టెక్నాలజీ, టెక్ మహీంద్రా, టిసిఎస్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. డాలరుతో మారకంలోరూపాయి విలువరూ.79.78 వద్ద ఉంది.



## సిర్మా ఎస్‌జిఎస్ టెక్నాలజీ ఐపిఒ 33 రెట్ల బిడ్లు

**న్యూఢిల్లీ, ఆగస్టు 19:** ఇంజినీరింగ్, డిజైన్ కంపెనీ సిర్మా ఎస్‌జిఎస్ టెక్నాలజీ పబ్లిక్ ఇష్యూ విజయవంతమైంది. ఇష్యూ చివరి రోజు కల్లా దాదాపు 33 రెట్లు అధికంగా సబ్‌స్క్రిప్షన్ లభించింది. ఐపిఒలో భాగంగా 2,85,63,816 షేర్లను విక్రయానికి పెట్టగా, 93 కోట్లకుపైగా షేర్ల కోసం దరఖాస్తులు వెల్లువెత్తాయి. వెరసి షేరుకి రూ.209 -220 ధరలో చేపట్టిన ఇష్యూ ద్వారా కంపెనీ రూ.840 కోట్లు సమకూర్చుకుంది. అర్హతగల సంస్థాగత కొనుగోలుదారుల నుంచి 87.6 రెట్లు, సంస్థాగతేతర ఇన్వెస్టర్ల నుంచి 17.5 రెట్లు అధికంగా బిడ్స్ దాఖలయ్యాయి. రిటైల్ ఇన్వెస్టర్ల కోటాలో కూడా 5.5 రెట్లు ఎక్కువగా దరఖాస్తులు లభించాయి. ఇష్యూలో భాగంగా 766 కోట్ల రూపాయల విలువైన ఈక్విటీని తాజాగా జారీ చేయనుండగా, మరో 33.7 లక్షల షేర్లను వాటాదారులు ఆఫర్ చేశారు. ఇష్యూ ముందు రోజు యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి 252 కోట్ల రూపాయలుసమీకరించింది. ఇష్యూ ద్వారా కంపెనీ రెండున్నర నెలల తర్వాత తిరిగి ప్రైమరీ మార్కెట్‌కు జోష్‌ను తీసుకువచ్చినట్లు విశ్లేషకులుపేర్కొన్నారు. ఇంతకు ముందు అంటే మే 24 -26 మధ్య ఏథెర్ ఇండస్ట్రీస్ పబ్లిక్ ఇష్యూ చేపట్టిన విషయం విదితమే.



## ఐపిఒకు డ్రీమ్‌ఫోక్స్

**న్యూఢిల్లీ, ఆగస్టు 19:** విమానాశ్రయ సర్వీసుల అగ్రిగేటర్ ప్లాట్‌ఫామ్ డ్రీమ్‌ఫోక్స్ సర్వీసెస్ లిమిటెడ్ పబ్లిక్ ఇష్యూకి వస్తోంది. ఈ నెల 24న ప్రారంభం కానున్న ఇష్యూ 26న ముగియనుంది. యాంకర్ ఇన్వెస్టర్లకు 23న షేర్లను విక్రయించనుంది. ఐపిఒలో భాగంగా 1.72 కోట్ల ఈక్విటీ షేర్లను ప్రమోటర్లు విక్రయానికి ఉంచనున్నారు. ఇవి ఇషూన్య తదుపరి చెల్లించిన మూలధనంలో 33శాతం వాటాకు సమానం. యూనిఫైడ్ టెక్నాలజీ ప్లాట్‌ఫామ్ ద్వారా ప్రయాణికులకు విమానాశ్రయ సౌకర్యాలను పొందేందుకు డ్రీమ్‌ఫోక్స్ వీలు కల్పిస్తుంది. ఎయిర్‌పోర్ట్ లాంజ్‌లు, ఆహారం, పానీయాలు, స్పా, ట్రాన్సిట్ హోటళ్లు తదితర పలు సర్వీసులను పొందేందుకు వినియోగదారులకు కంపెనీ వీలు కల్పిస్తుంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.